సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+4 వెల: ₹ 5.50

సంపుటి: 17
సంచిక: 38

మంగళవారం 30-4-2024



'ప్రజా ప్రతినిధులు చేయాల్సింది రెండే, ప్రజా సేవలో సమర్థతను చాటుకోవడమా! లేక తప్పుకోవడమా!'



కోల్‌కతా అలవోకగా..

రాణించిన సాల్ట్, వరుణ్.. 7 వికెట్ల తేడాతో ఓడిన ఢిల్లీ - 14లో



గరిష్టానికి ఇన్వెస్టర్ల సంపద

సెన్సెక్స్ 941 పాయింట్లు పైకి.. బుల్ బ్యాక్ ర్యాలీ - 15లో

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



ఫేక్ వీడియోలపై ఉక్కుపాదమే

ఫేక్ వీడియోలతో బీజేపీపై బురద జల్లుతున్నారని.. వాటిని సృష్టించే వారిపై ఉక్కుపాదం మోపుతామని ప్రధాని మోదీ హెచ్చరించారు.

వివరాలు 6లో ▸



'కోటా'లో విద్యార్థి బలవన్మరణం

కోచింగ్‌కు పేరొందిన రాజస్తాన్‌లోని కోటాలో నీట్‌కు ప్రిపేరవుతున్న సుమిత్ పంచాల్ ఆత్మహత్య చేసుకున్నాడు.

వివరాలు 6లో ▸



అమెరికా వర్సిటీల్లో నిరసనలు

గాజాపై ఇజ్రాయెల్ దాడులను వ్యతిరేకిస్తూ అమెరికా వర్సిటీల్లో విద్యార్థులు నిరసనలు చేపట్టగా.. పోలీసులు అరెస్టు చేశారు.

వివరాలు 6లో ▸



తెలంగాణ సీఎంకు నోటీసులు

కేంద్ర హోం మంత్రి అమిత్‌షా డీప్ ఫేక్ వీడియో వ్యవహారంలో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికి ఢిల్లీ పోలీసులు నోటీసులిచ్చారు.

వివరాలు 3లో ▸



సాయంత్రం 4 గంటలకు గుంటూరు జిల్లా పొన్నూరులో జరిగిన సీఎం జగన్ ఎన్నికల ప్రచార సభకు హాజరైన భారీ జనసందోహంలో ఓ భాగం

మళ్లీ విషసర్పం నోట్లో తల పెట్టొద్దు

బాబు చరిత్రే మోసం



చోడవరం, అంబాజీపేట, పొన్నూరు ఎన్నికల ప్రచార సభల్లో సీఎం జగన్ ధ్వజం

- జగన్ పథకాలే నువ్వూ చేస్తానంటున్నావంటే.. ఎవరు లీడర్? ఎవరు బచ్చా?
- జగన్‌కు ఓటు వేస్తేనే పథకాలన్నీ కొనసాగింపు.. ఇంటింటికీ మరింత మంచి
- బాబు వస్తే వర్షాలు గోవిందా! రిజర్వాయర్లలో నీళ్లూ గోవిందా!
- ఇంటింటి అభివృద్ధి కొనసాగింపే మన 2024 మేనిఫెస్టో
- జగన్‌ను ఎందుకు ఓడించాలని అడగండి
- చంద్రబాబుకు ఎందుకు ఓటు వేయాలని గట్టిగా నిలదీయండి.. ఎవరు హీరో... ఎవరు విలన్? ఆలోచించి ఓటేయండి

10లో



'తిరుగు'పాట్లు!

16 చోట్ల పోటీలో రెబల్స్.. 9 చోట్ల టీడీపీ ఉక్కిరి బిక్కిరి

ఏడు చోట్ల బీజేపీ, జనసేన తిరుగుబాటుదారులు

సాక్షి, అమరావతి: టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిని తిరుగుబాటు అభ్యర్థులు హడలెత్తిస్తున్నారు. 16 నియోజకవర్గాల్లో రెబల్స్ పోటీలో ఉండడంతో కూటమి అభ్యర్థులకు కునుకు కరువైంది. వాస్తవానికి 30కిపైగా నియోజకవర్గాల్లో ఈ పరిస్థితి నెలకొనగా నయానో భయానో కొందరిని రేసు నుంచి తప్పించారు. 16 నియోజక వర్గాల్లో మాత్రం రెబల్స్ కూటమి పార్టీలను ధిక్కరించి తాడో పేడో తేల్చుకోవడానికి సిద్ధమయ్యారు. ఇందులో తొమ్మిది చోట్ల టీడీపీ తిరుగుబాటు అభ్యర్థులు ఉండగా.. ఏడు చోట్ల బీజేపీ, జనసేన తిరుగుబాటు అభ్యర్థులు రంగంలో నిలిచారు. తిరుగుబాటు అభ్యర్థులు కొందరికి గాజు గ్లాసు గుర్తు కేటాయించడం గమనార్హం.

రాప్తాడులో రెబల్ పోటు

శ్రీసత్యసాయి జిల్లా రాప్తాడులో సాకే రాజేష్ కుమార్ రెబల్‌గా పోటీలో నిలిచారు. నామినేషన్ ఉపసంహరించుకోవాలని ఆయనపై తీవ్ర ఒత్తిడి చేసినా వెనక్కి తగ్గలేదు. దీంతో అక్కడ టీడీపీ అభ్యర్థి పరిటాల సునీత ఓట్లకు గండి పడటం ఖాయమనే భయం టీడీపీని కలవరపెడుతోంది. నెల్లూరు జిల్లా కావలిలో టీడీపీ రెబల్ పసుపులేటి సుధాకర్ బరిలో దిగారు. సుధాకర్‌కు గాజు గ్లాసు గుర్తు కేటాయించడం టీడీపీకి సంకటంగా మారింది. చిత్తూరు జిల్లా సత్యవేడు స్థానాన్ని మొదటి నుంచి కష్టపడిన తనకు కాకుండా ఫిరాయింపు నేత ఆదిమూలానికి ఇవ్వడంతో జేడీ రాజశేఖర్ తిరుగుబాటు చేసి బరిలో నిలిచారు. అక్కడ అసలే అంతంత మాత్రంగా ఉన్న టీడీపీ పరిస్థితి కుడితిలో పడ్డ ఎలుకలా తయారైంది. ఆ నియోజకవర్గంలోనే టీడీపీని మరో రెబల్ అభ్యర్థి యాతాటి రమేష్‌బాబు బెంబేలెత్తిస్తున్నారు. పలమనేరులో

మిగతా 2వ పేజీలో ▶



డాక్టర్ చదువూ బాబుకు వ్యాపారమే!

- అత్యధిక ప్రయివేట్ మెడికల్ కాలేజీలకు చంద్రబాబు అనుమతి
- నాడు వైద్యవిద్యకు ఫీజుల భారం
- జగన్ ప్రభుత్వంలోనే రుసుముల తగ్గింపు..
- ఫీజుల తగ్గింపును సవాలు చేసిన నారాయణకు కోర్టు మందలింపు.. జరిమానా
- ఏపీ మెడికోస్ పేరెంట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు

16లో

ముస్లింలు, దళితులకు చంద్రబాబు శత్రువు

- రాజకీయ అవకాశవాది చంద్రబాబుకు ముస్లింలపై ప్రేమ లేదు
- టీడీపీ, బీజేపీ, జనసేన మతతత్వ ఫాసిస్టు పార్టీలు
- వారు అధికారంలోకి వస్తే ముస్లిం, దళిత రిజర్వేషన్లు తీసేస్తారు
- ముస్లిం, దళితులకు అండగా నిలిచే సెక్యులర్ నాయకుడు జగన్
- ముస్లింలకు రిజర్వేషన్లు ఇచ్చింది మహానేత వైఎస్సార్
- ఏపీలో బీజేపీ అజెండాను చంద్రబాబు, పవన్ అమలు చేస్తున్నారు
- ఏపీ ప్రజలు సీఎం వైఎస్ జగన్‌కు మద్దతుగా నిలవాలి
- సాక్షి 'ఫేస్ టు ఫేస్'లో ఎంఐఎం అధినేత, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ

3లో



'ఏబీవీ'.. ఎనీటైం బాబు వెంటే

టీడీపీ పొలిటికల్ సర్వీసులో ఐపీఎస్ అధికారి

సదా చంద్రబాబు, ఆ పార్టీ సేవలోనే

గతంలో డేటాచోరీ స్కెచ్‌కు సూత్రధారి

సస్పెన్షన్‌లో ఉన్నా పచ్చపార్టీ సేవలో తరిస్తున్న అధికారి.. టీడీపీ రెబల్స్‌కు బెదిరింపులు

బీజేపీ, జనసేన అసంతృప్త నేతలకు వార్నింగులు.. రాష్ట్రంలో ఓ వివాదాస్పద ఐపీఎస్ అధికారి తీరు ఇదీ

11లో

ఎవరినీ వదిలిపెట్టను..

సోషల్ మీడియాలో ఏబీ వెంకటేశ్వరరావు బెదిరించారు.. ఆయన అలాంటి పోస్టు చేపడితే విచారణ సజావుగా సాగదు

ఆలిండియా సర్వీసెస్ నిబంధనల మేరకే ఆయనపై ప్రభుత్వ చర్యలు

క్రిమినల్ కేసులు తేలేవరకు సస్పెన్షన్ విధించే అధికారం సర్కారుకు ఉంది

క్యాట్‌లో ఏపీ ప్రభుత్వ ఏజీ శ్రీరాం వాదనలు

11లో

ల్యాండ్ టైట్లింగ్ చట్టంపై అన్నీ అపోహలే

రెవెన్యూ, న్యాయపరమైన అంశాలు తెలియనివారు మాట్లాడుతున్నారు

- భూములు లాక్కుంటారనేది శుద్ధ అబద్ధం.. అందరితో సంప్రదించాకే చట్టం అమలు చేస్తాం
- టైట్లింగ్ యాక్ట్, రీ సర్వే, ఈ–స్టాంపింగ్ అద్భుతమైన సంస్కరణలు
- స్టాంప్ పేపర్ల కంటే ఎక్కువ భద్రతా ఫీచర్లతో ఈ–స్టాంపింగ్
- ఇండియన్ ఇంటెలెక్చువల్ ఫోరం రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు



ఇండియన్ ఇంటెలెక్చువల్ ఫోరం ఆధ్వర్యంలో జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న సీఎం సలహాదారు, విశ్రాంత ఐఏఎస్ అధికారి అజేయ కల్లం

సాక్షి, అమరావతి: ల్యాండ్‌టైట్లింగ్ చట్టంపై అవగాహన లేకుండా కొందరు దుర్మార్గ ప్రచారం చేస్తున్నారని ఇండియన్ ఇంటెలెక్చువల్ ఫోరం మండిపడింది. రెవెన్యూ, న్యాయపరమైన అంశాలు తెలియనివారు దీనిపై మాట్లాడుతున్నారని ధ్వజమెత్తింది. ప్రభుత్వం భూములు లాక్కుంటుందనేది శుద్ధ అబద్ధమని తేల్చిచెప్పింది. గుంటూరు జిల్లా తాడేపల్లిలో సోమవారం ఇండియన్ ఇంటెలెక్చువల్ ఫోరం ఆధ్వర్యంలో ల్యాండ్ టైట్లింగ్ చట్టంపై రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ఇందులో సీఎం సలహాదారు, విశ్రాంత ఐఏఎస్ అధికారి అజేయ కల్లం, భూచట్టాల నిపుణుడు సునీల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు. అజేయ కల్లం మాట్లాడుతూ ఈ చట్టంపై హైకోర్టు స్టే ఇచ్చిందని, ఇక ఎలా అమలు చేస్తారని ప్రశ్నించారు. భూముల రీ సర్వే పూర్తయ్యాక టైట్లింగ్ మొదలవుతుందని, అప్పుడే డిక్లరేషన్ జరుగుతుందన్నారు. తీసుకువచ్చే

మిగతా 12వ పేజీలో ▶

అమల్లో లేని ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌పై టీడీపీ దుష్ప్రచారం

ఐవీఆర్ఎస్ కాల్స్‌తో ఓటర్లను తప్పుదారి పట్టిస్తోంది.. చంద్రబాబు, పవన్ కోడ్‌కు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు

ఎన్నికల సంఘానికి వైఎస్సార్‌సీపీ ఫిర్యాదు

12లో

ఇదండీ జగన్



సార్ అందరూ పారిపోతున్నారు! కాస్త ఆ లాంగ్వేజ్ మార్చండీ!!

విశ్వసనీయతే విజయానికి మెట్టు

ఎన్నికల చరిత్ర చెబుతోంది ఇదే..



- 2019 ఎన్నికల్లో రెండే రెండు పేజీలతో మేనిఫెస్టో విడుదల చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్
- అధికారంలోకి వచ్చాక 99 శాతం హామీలు అమలు
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, అగ్రవర్ణ పేదల ఆర్థిక సాధికారతకు నవరత్నాలతో బాటలు
- 2024 ఎన్నికల మేనిఫెస్టోలో మరో ఐదేళ్లు నవరత్నాలను మరింతగా పెంచి కొనసాగిస్తామని హామీ
- విద్య, వైద్య, వ్యవసాయ, పారిశ్రామిక రంగాల్లో సంస్కరణల ద్వారా రాష్ట్ర సమగ్రాభివృద్ధికి భరోసా
- కానీ, సూపర్ సిక్స్.. సూపర్ టెన్ అంటూ చంద్రబాబు రోజుకో అడ్డగోలు హామీ.. 2014లో ఇచ్చిన 650 హామీల్లో ఒక్కటీ అమలుచేయని టీడీపీ అధినేత
- పైగా.. టీడీపీ వెబ్‌సైట్ నుంచి మేనిఫెస్టో మాయం
- సీఎం జగన్ చెప్పాడంటే చేస్తాడని ప్రజల గట్టి నమ్మకం
- అదే సమయంలో బాబు మోసం చేస్తాడన్నది జనం ప్రగాఢ విశ్వాసం

సాక్షి, అమరావతి: ఎన్నికల్లో ప్రభుత్వానికి లేదా పార్టీకి నాయకత్వం వహిస్తున్న నాయకుడికి ప్రజల్లో ఉన్న విశ్వసనీయతే ఆ పార్టీని విజయతీరాలకు చేరుస్తుంది. ఇది రాజకీయ విశ్లేషకులో.. సర్వే సంస్థలో చెబుతున్న మాటకాదు. చరిత్ర చెబుతున్న వాస్తవం. 2019 ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో 99 శాతం అమలుచేసిన సీఎం, వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల్లో విశ్వసనీయతను చాటుకున్నారు. గొంతులేని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, అగ్రవర్ణ పేదలు మరింతగా ఆర్థిక సాధికారత సాధించడమే లక్ష్యంగా గత ఎన్నికల మేనిఫెస్టోలోని నవరత్నాల పథకాలను మరింతగా పెంచి వచ్చే ఐదేళ్లు కొనసాగిస్తామని 2024 ఎన్నికల మేనిఫెస్టోలో సీఎం జగన్ హామీ ఇచ్చారు. విద్య, వైద్య, వ్యవసాయ, పారిశ్రామిక రంగాల్లో సంస్కరణలను కొనసాగిస్తూ.. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి, రాష్ట్ర సమగ్రాభివృద్ధే లక్ష్యంగా పని చేస్తామని అందులో ఆయన స్పష్టంచేశారు. ఇక 2014 ఎన్నికల్లో బీజేపీ, జనసేనతో జట్టుకట్టి 650కి పైగా హామీలిచ్చిన చంద్రబాబు అధికారంలోకి వచ్చాక.. ఏ ఒక్క హామీని అమలుచేయకుండా ప్రజలను మోసం చేశారు. ఇప్పుడు మళ్లీ

మిగతా 2వ పేజీలో ▶

ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ కేంద్రం నిర్ణయం



- ఈ చట్టం అమలు చేయాలని రాష్ట్రాలపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఒత్తిడి తెస్తోంది
- అయినా రాష్ట్రంలో అమలు చేయబోమని ఎప్పుడో చెప్పాం
- టీడీపీవి అబద్ధపు ప్రచారాలు
- పేదలకు భూములు పంచిన నేత జగన్..
- రైతుల భూములతో వ్యాపారం చేసుకున్నది టీడీపీ
- రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు ఆగ్రహం

- వివరాలు 12లో

క్లుప్తంగా...

నేడు సీఎం జగన్ ప్రచార సభలు ఇలా..

- ఉదయం 10 గంటలకు టంగుటూరులో సీఎం జగన్ సభ
- మధ్యాహ్నం 12.30 గంటలకు మైదుకూరులో..
- 3 గంటలకు పీలేరు నియోజకవర్గంలోని కలికిరి సభలో పాల్గొననున్న ముఖ్యమంత్రి

సాక్షి, అమరావతి: వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం మూడు నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి తలశిల రఘురాం తెలిపారు. ఈ షెడ్యూల్‌ను సోమవారం ఆయన విడుదల చేశారు. ఆ వివరాల ప్రకారం.. మంగళవారం ఉదయం 10 గంటలకు ఒంగోలు లోక్‌సభ స్థానం పరిధిలో ఉన్న కొండేపి నియోజకవర్గంలోని టంగుటూరులో జరిగే ప్రచార సభలో.. మధ్యాహ్నం 12.30 గంటలకు కడప లోక్‌సభ స్థానం పరిధిలో ఉన్న మైదుకూరు నియోజకవర్గంలోని మైదుకూరు నాలుగు రోడ్ల జంక్షన్‌లో జరిగే సభలో ముఖ్యమంత్రి పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు రాజంపేట లోక్‌సభ స్థానం పరిధిలో ఉన్న పీలేరు నియోజకవర్గంలోని కలికిరిలో జరిగే ప్రచార సభలో సీఎం జగన్ పాల్గొని ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారు.

ఎన్డీయేకు ఎందుకు ఓటేయాలి?

ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దండు వీరయ్య మాదిగ




కడప రూరల్: మణిపూర్‌లో దళితులపై జరిగిన దమనకాండ ఎన్నటికీ మాయని మచ్చగా మిగిలిపోతుందని, దీనికి బీజేపీ ప్రభుత్వమే కారణమని, అలాంటి మతతత్వ పార్టీతో అంటకాగుతున్న టీడీపీ, జనసేనకు ఎందుకు ఓట్లేయాలని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దండు వీరయ్య మాదిగ ప్రశ్నించారు. కడపలో విలేకరులతో మాట్లాడారు. బాబు నమ్మక ద్రోహి, పోలవరాన్ని ఏటీఎంలా వాడుకున్నాడని మోదీ అన్నారని, మోదీ దొంగ, అసమర్థుడు, భార్య బిడ్డలు లేని వాడు.. దేశాన్ని ఏమి ఉద్ధరిస్తాడని బాబు దుమ్మెత్తిపోశాడని, పాచి పోయిన లడ్డూ లిచ్చారని పవన్‌కళ్యాణ్ ఎద్దేవా చేశాడని.. ఇప్పుడు ఈ ముగ్గురూ ఏ ముఖం పెట్టుకుని జట్టుకట్టారో సమాధానం చెప్పాలన్నారు. బీజేపీ పాలనలో దళితులపై దాడులు పెచ్చరిల్లుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల బరిలో నిలిచిన మాదిగ ప్రతినిధులను చట్టసభల్లోకి పంపడమే ధ్యేయమన్నారు.

సెగలు.. భగభగలు

- ఉధృతమవుతున్న వడగాడ్పులు
- నంద్యాల జిల్లా ఆత్మకూరులో 46 డిగ్రీలు నమోదు
- మే 3వ తేదీ తర్వాత మరింత తీవ్రం

సాక్షి, విశాఖపట్నం: రాష్ట్రంలో రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, వడగాడ్పుల తీవ్రతతో ప్రజలు అల్లాడిపోతున్నారు. సోమవారం రాష్ట్రంలోనే అత్యధికంగా నంద్యాల జిల్లా ఆత్మకూరులో 46 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. అలాగే సింహాద్రిపురం (వైఎస్సార్)లో 45.9, రామభద్రపురం (విజయనగరం) 45.1, కోడుమూరు (కర్నూలు) 44.8, సాలూరు (పార్వతీపురం మన్యం) 44.5, రాపూరు (నెల్లూరు) 44.4, లక్ష్మీనర్సుపేట (శ్రీకాకుళం) 44.3, మార్కాపురం (ప్రకాశం)లో 44.2 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఫలితంగా 59 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు, 78 మండలాల్లో వడగాడ్పులు వీచాయి. మంగళవారం 61 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు, 173 మండలాల్లో వడగాడ్పులు వీయనున్నాయి. వీటిలో శ్రీకాకుళంలో 13, విజయనగరం 24, పార్వతీపురం మన్యం 14, అనకాపల్లి 9, విశాఖ జిల్లాలోని పద్మనాభం మండలంలోనూ తీవ్ర వడగాడ్పులు వీస్తాయని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. అలాగే కోస్తా జిల్లాలోని పలు మండలాల్లో వడగాడ్పులు వీస్తాయని వివరించింది.



ప్రధాన నగరాలు, పట్టణాల్లో సోమవారం నమోదైన ఉష్ణోగ్రతలు

నగరం/పట్టణం	గరిష్ఠం	కనిష్ఠం
రెంటచింతల	45.7	29.0
కర్నూలు	44.3	31.0
కడప	44.0	27.4
విజయనగరం	42.0	37.0
గుంటూరు	42.0	29.0
మార్కాపురం	42.0	28.0
రాజమహేంద్రవరం	42.0	26.0
తిరుపతి	42.0	25.0
విజయవాడ	41.0	28.0
ఏలూరు	41.0	26.0
నెల్లూరు	40.6	27.4
విశాఖపట్నం	37.6	27.4

సామాన్యులే స్టార్ క్యాంపెయినర్లు

- చరిత్రలో ఏ పార్టీ చేయని విధంగా వైఎస్సార్‌సీపీ ఎన్నికల సమరం
- 12 మంది సామాన్యులతో ఎన్నికల సంఘానికి స్టార్ క్యాంపెయినర్ల జాబితా
- వీరంతా నాయకులు కాదు.. నిరుపేదలే • సీఎం జగన్ ప్రభుత్వంలో లబ్ధిదారులు
- ఇతరుల అభ్యున్నతిని కూడా చూసిన వారు
- సీఎం జగన్ ప్రజలకు చేసిన మేలును వివరిస్తూ ప్రచారానికి సిద్ధం



సాక్షి, అమరావతి: స్టార్ క్యాంపెయినర్లు.. ప్రతి పార్టీలోనూ ప్రముఖ నాయకులు వీళ్లు.. సభలకు వస్తారు.. చేతులూపుతారు.. ఏదేదో చెప్పేస్తారు.. వారి పార్టీ వారికి ఓటేయమని కోరుతూ ఓ దండం పెట్టేసి హెలికాప్టర్‌లో, విమానమో ఎక్కేసి వెళ్లిపోతారు. కానీ, జగన్ నేతృత్వంలోని ప్రజల పార్టీ అయిన వైఎస్సార్‌సీపీకి స్టార్లు, స్టార్ క్యాంపెయినర్లు కూడా సామాన్య ప్రజలే. జగన్ ప్రభుత్వం అందించిన చేయూతతో అభివృద్ధి సాధించి, కుటుంబ జీవన ప్రమాణాలను పెంచుకున్న సాధారణ ప్రజలే. చరిత్రలో ఏ పార్టీ చేయని విధంగా ఈ సామాన్యులే స్టార్ క్యాంపెయినర్లుగా వైఎస్సార్‌సీపీ ఎన్నికల సమారానికి సిద్ధమైంది. ఐదేళ్ల పాలనలో ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన వారే తన స్టార్ క్యాంపెయినర్‌లంటూ సీఎం జగన్ ఇప్పటికే స్పష్టంగా చెప్పారు. దీనినే కార్యరూపంలోకి తెస్తూ దేశంలో ఏ పార్టీ కనీసం ఆలోచన కూడా చేయలేని సాహసోపేత నిర్ణయం తీసుకుని, వైఎస్సార్‌సీపీ 12 మంది సామాన్యులతో తన రాష్ట్రస్థాయి స్టార్ క్యాంపెయినర్ల జాబితాను ఎన్నికల కమిషన్‌కు అందజేసింది. వీరంతా జిల్లా, నియోజకవర్గం, మండల, గ్రామ స్థాయిలో ఎన్నికల ప్రచారంలో నిమగ్నమవుతారు. సోమవారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యాలయాన్ని వీరు సందర్శించారు. సీఎం వైఎస్ జగన్‌కు స్టార్ క్యాంపెనర్‌లుగా ఏ విధంగా మారారో వారిలో కొందరు వివరించారు.

50 ఇళ్లకు నేనే ఎమ్మెల్యేగా పనిచేశా



ఈ ప్రభుత్వంలో వలంటీర్‌గా పనిచేశా. నా 50 ఇళ్లకు నేనే ఎమ్మెల్యే అన్నట్లు పనిచేశా. ప్రతి ఇంటికి వారికి ఏ పథకాలు అందాలో వాటన్నింటినీ పక్కాగా అందించాం. అదే ఊరికి చెందిన నాకు ఆ కుటుంబాలు గతంలో ఎలా ఉండేవి, నవరత్నాలతో ఆర్థిక భరోసా అందిన తరువాత ఎలా మారాయో నాకు స్పష్టంగా కనిపించింది. ఈ ఐదేళ్లలో నిజమైన అభివృద్ధిని చూశా. ఆర్థిక కారణాలతో పిల్లలను చదివించుకోలేని ప్రతి కుటుంబానికీ సీఎం వైఎస్ జగన్ అండగా నిలిచారు. భర్త సంపాదన మీద మాత్రమే బతికే ప్రతి అక్కకు, చెల్లెమ్మకు సీఎం జగనన్న అండగా నిలిచి ఆర్థిక భరోసా కల్పించారు. ఏదో ఒక చిరు వ్యాపారం చేసుకునేలా తీర్చిదిద్దారు. ఈ ప్రభుత్వం మహిళలను నిజమైన ఇంటి యజమానిని చేసింది. నా క్లస్టర్‌లోని సగం కుటుంబాలు స్థానికంగా, పక్కనే ఉన్న పట్టణాల్లో సొంత వ్యాపారాలు ప్రారంభించాయి. తద్వారా ప్రతిరోజూ రూ. 1,000 వరకు సంపాదించుకుంటున్నాయి. వారి జీవితాల్లో చాలా మార్పు వచ్చింది. ఒక తల్లిగా ఆలోచిస్తే మా పిల్లలకు అవసరమైన చదువులు, అవసరాలు అన్నీ పాఠశాలల్లో లభిస్తున్నాయి. సీఎం వైఎస్ జగన్ రాష్ట్ర భవిష్యత్తును మారుస్తున్న నాయకుడని నేను నమ్ముతున్నాను.

– ఈశ్వరి, కొండపల్లి, ఎన్టీఆర్ జిల్లా

సీఎం జగన్ చలవతో నా కుమారుడు అమెరికాలో చదువుతున్నాడు



నాకు ఇద్దరు కుమారులు. పెద్దబ్బాయి కిషోర్ డిగ్రీ పూర్తి చేసి ఢిల్లీలోని మారుతి సుజుకీలో ఉద్యోగం చేసేవాడు. అమెరికాలోని కొలంబియా యూనివర్సిటీలో మాస్టర్స్ ఇన్ పొలిటికల్ అఫైర్స్‌లో సీటు సంపాదించాడు. కోర్సు ఫీజు రూ.1.36 కోట్లు అవుతుందన్నారు. ఈ మాట నాకు చెప్పగానే కనీసం రూ. లక్ష అయినా మనం కట్టలేం.. మంచి ఉద్యోగం చూసుకో అని చెప్పా. ఆ తరువాత వైఎస్ జగన్ ప్రభుత్వంలో విదేశీ విద్య పథకం గురించి తెలుసుకుని దరఖాస్తు చేశాం. నా కొడుకు చదువుకు కావాల్సిన డబ్బు విదేశీ విద్య కింద మంజూరైంది. ఇప్పటికే రెండు సెమిస్టర్లు పూర్తి చేసిన నా కుమారుడికి రెండు దఫాలుగా రూ. 50 లక్షలు అందింది. ఇది చూసిన నాకు లక్ష రూపాయలు కట్టలేని నా కుమారుడు ఇంత పెద్ద మొత్తం ఫీజుతో విదేశీ విశ్వవిద్యాలయంలో చదవగలుగుతున్నాడని గర్వంగా అనిపించింది. ఒక్క నా కుమారుడే కాదు.. ఇలా చాలా మంది పేదల పిల్లలు విదేశాల్లోని ప్రఖ్యాత యూనివర్సిటీల్లో ఉన్నత విద్య చదువుతున్నారు. ఇదంతా సీఎం వైఎస్ జగన్ చలవే. అందుకే సీఎం జగన్ కోసం స్టార్ క్యాంపెయినర్ అయ్యాను.

– పండలనేని శివప్రసాద్, మోపిదేవి మండలం, కృష్ణా జిల్లా

సీఎం జగన్ ఆలోచనలకు సంపూర్ణ మద్దతు



జగనన్న చేదోడు అందుకున్న మా ఇంటి పక్కనే నివాసం ఉండే శారద బట్టల షాపు ఏర్పాటు చేసుకుని కుటుంబానికి అండగా నిలుస్తోంది. దాసరి మహాలక్ష్మి అనే మహిళకు భర్త మరణిస్తే రూ. 2 లక్షల బీమా అందింది. దీంతోపాటు పెన్షన్, ఆసరా, అమ్మఒడి పథకాలూ అందుతున్నాయి. మాది కూడా నిరుపేద కుటుంబం. జగనన్న ప్రభుత్వంలో అందిన నవరత్నాలతో రోజు గడవడమే కష్టంగా ఉండే దుస్థితి నుంచి నిలకడ ఆదాయం అందుకునే స్థితికి వచ్చింది. మా కుటుంబాలను ఆర్థికంగా నిలబడేలా ఆదుకున్న ప్రభుత్వానికి మేమెందుకు అండగా నిలవకూడదు? పేదలను పేదరికం నుంచి తప్పించి మెరుగైన జీవితం కల్పించాలనే సీఎం జగన్ ఆలోచనకు మేము సంపూర్ణ మద్దతు ఇస్తున్నాం. అందుకే సీఎం జగన్ కోసం స్టార్ క్యాంపెయినర్‌గా పనిచేసేందుకు ముందుకు వచ్చా.

– ఎ. అనంతలక్ష్మి, రాజమండ్రి సిటీ నియోజకవర్గం, తూర్పు గోదావరి జిల్లా

ప్రభుత్వ పాఠశాలల్ని చూస్తే తేడా తెలుస్తుంది



సీఎం జగన్ పరిపాలన ఏమిటో చెప్పేందుకు రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలే ఉదాహరణ. నేను డిగ్రీ పూర్తి చేసి ఐదేళ్లే అయ్యింది. మేం చదువుకునే సమయంలో ప్రభుత్వ పాఠశాలల్ని, ఇప్పుడు నాడు – నేడు కింద పూర్తిగా మారిన ప్రభుత్వ పాఠశాలలను చూస్తే తేడా అర్థమవుతుంది. అప్పటి ప్రభుత్వ పాఠశాలలు తలుపులు లేక గేట్లు లేక అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా ఉండేవి. కనీసం బాలికలకు టాయిలెట్లు కూడా లేని దుస్థితి. ఇలాంటి స్కూళ్లలో బాలికల విద్య ఎలా ఉంటుందో మనం ఒక్కసారి ఆలోచిస్తే అర్థమవుతుంది. ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలలంటే అంతర్జాతీయ స్థాయి. సకల సౌకర్యాలు, డిజిటల్ క్లాస్ రూంలు, ట్యాబ్‌లతో ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియం విద్యను బోధిస్తున్నారు. మరో పదేళ్లలో ఈ ప్రభుత్వ పాఠశాలల నుంచి బయటికి వచ్చే వారితో రాష్ట్రం మరో ఎత్తుకు ఎదుగుతుంది. ఇంగ్లిష్ చదువులతో కొన్ని లక్షల కుటుంబాల తలరాత మారిపోతుంది. సీఎం జగన్ ప్రభుత్వాన్ని ప్రతి గ్రామానికి తీసుకొచ్చారు. వీటన్నింటినీ ప్రజలకు వివరిస్తాను.

– అన్వర్, నెల్లూరు జిల్లా

ఒక అడుగు ముందుకు వేశాం



ద్విచక్ర వాహనాలకు సీట్ కవర్లు కుట్టే ఒక చిన్న షాపు నాది. రోడ్డు పక్కన పెట్టుకున్నాను. నాకు ముగ్గురు పిల్లలు. నా రోజువారీ సంపాదన కుటుంబ పోషణకే సరిపోతుంది. పిల్లలను బాగా చదివించాలని ఆశ ఉన్నా చదివించే ఆర్థిక స్తోమత లేదు. 2019లో సీఎం జగన్ అధికారంలోకి వచ్చాక ఇంజనీరింగ్‌లో చేరిన నా కొడుకుకు పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన పథకాలతో ఆదుకున్నారు. నా కుమారుడు బాగా చదువుకున్నాడు. రెండో కొడుకు కూడా ఫీజు రియింబర్స్‌మెంట్ డబ్బుతో డిగ్రీ చదువుతున్నాడు. మూడో కొడుకుకి అమ్మఒడి అందుతోంది. నా సంపాదన అరకొరే అయినా, నా పిల్లల చదువు ఏ ఆటంకం లేకుండా సాగుతోంది. పెద్ద కొడుకు ఇంజనీరింగ్ పూర్తి చేసి ఉద్యోగం సాధించాడు. సీఎం జగన్ ఇచ్చిన ఒక్క పథకం కింద చదువుకున్న నా కొడుకు నా కుటుంబానికి ఆర్థిక భరోసా ఇచ్చాడు. మేము సమాజంలో ఒక అడుగు ముందుకు వేసినట్టైంది. ఇలాంటి వేలాది పేదింటి పిల్లలకు సీఎం జగన్ చదువులు చెప్పిస్తున్నారు.

– కటారి జగదీష్, మల్లవీధి, అనకాపల్లి

ఐరాస సదస్సుకు ఏపీ సర్పంచ్

- మే 3న అమెరికాలో జరిగే స్థానిక పాలనలో మహిళా సాధికారతపై ప్రసంగించాలని పిలుపు
- భారత్ నుంచి ముగ్గురు ప్రజాప్రతినిధులకే అవకాశం



సాక్షి, అమరావతి: అమెరికాలోని ఐక్యరాజ్యసమితి (ఐరాస) ప్రధాన కార్యాలయంలో మే 3వ తేదీన నిర్వహించే 57వ కమిషన్ ఆన్ పాపులేషన్ అండ్ డెవలప్‌మెంట్ (సీపీడీ) సదస్సులో పాల్గొనే అవకాశం పశ్చిమ గోదావరి జిల్లా ఇరగవరం మండలం పేకేరు సర్పంచ్ కునుకు హేమకుమారికి దక్కింది. 'భారత్‌లో స్థానిక సంస్థల ప్రభుత్వాల్లో మహిళల పాత్ర, మహిళా సాధికారతకు మార్గాలు' అనే అంశంపై ప్రసంగించాలంటూ ఐరాస నుంచి ఆహ్వానం అందింది. మే 1వ తేదీన ఆమె న్యూయార్క్‌కు బయలుదేరతారు. హేమకుమారి 2021 ఏప్రిల్‌లో పేకేరు గ్రామ సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. 2022లో కాకినాడ జేఎన్‌టీయూ నుంచి ఎంటెక్ పట్టా పొందారు. తణుకులోని ముళ్లపూడి వెంకటరాయ మెమోరియల్ పాలిటెక్నికల్ కాలేజీలో 2014–19 మధ్య ఐదేళ్లపాటు ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో అసోసియేట్ లెక్చరర్‌గా పనిచేశారు. ఈ అంతర్జాతీయ సదస్సులో పాల్గొనేందుకు కేంద్ర పంచాయతీరాజ్ శాఖ కేవలం మూడు రాష్ట్రాల స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులను మాత్రమే ఐక్యరాజ్యసమితికి సిఫార్సు చేసింది. మన రాష్ట్రం నుంచి ఎంపికైన సర్పంచ్ హేమకుమారితో పాటు త్రిపుర రాష్ట్రానికి చెందిన సెపాహిజాల జెడ్పీ చైర్‌పర్సన్ సుప్రియ దాస్‌దత్తా, రాజస్థాన్‌లోని ఝుంఝున్ జిల్లా లంబిఅహీర్ సర్పంచ్ నీరూ యాదవ్‌కు ఆహ్వానాలు అందాయి. వీరంతా కేంద్ర పంచాయతీరాజ్ కార్యదర్శి వివేక్ భరద్వాజ్, సహాయ కార్యదర్శి అలోక్ ప్రేమ్‌కుమార్‌తో కలిసి భారత్ ప్యానల్ తరఫున మన రాష్ట్రంలోనూ, దేశమంతటా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో గ్రామీణ స్థానిక సంస్థల ప్రభుత్వాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రపంచం దృష్టికి తీసుకెళతారు.

జగన్ పాలనలో అంతర్జాతీయ వేదికలపై అరుదైన గౌరవాలు

ఐదేళ్లుగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ఐక్యరాజ్య సమితి వంటి అత్యున్నతస్థాయి అంతర్జాతీయ వేదికలపై మన రాష్ట్రానికి అనేక అరుదైన గౌరవాలు దక్కాయి. 6 నెలల క్రితం న్యూయార్క్ నగరంలోని యూఎన్‌ఓ ప్రధాన కార్యాలయంలో జరిగిన హైలెవల్ పొలిటికల్ ఫోరం (సదస్సు)లో పాల్గొనేందుకు ప్రభుత్వ పాఠశాలలో చదివే లారీ డ్రైవర్ కూతురు, సెక్యూరిటీ గార్డు కూతురు, కౌలు రైతు కొడుకు తదితర 10 మంది పేద విద్యార్థులకు అవకాశం దక్కింది. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అనేక విద్యా సంస్కరణలు చేపట్టి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసింది. మనబడి నాడు–నేడు కింద పాఠశాలల రూపురేఖలు సమూలంగా మారిపోయాయి. బడిలో స్మార్ట్ టీవీలు, ఐఎఫ్‌పీ స్క్రీన్ల ద్వారా బోధన, టోఫెల్ శిక్షణ వంటివి ప్రవేశపెట్టి సర్కారు బడి స్థాయిని కూడా ప్రైవేట్ అంతర్జాతీయ స్కూళ్ల స్థాయిలో ప్రభుత్వం తీర్చిదిద్దింది. దీంతో రాష్ట్రంలో విద్యా ప్రమాణాలు మెరుగుపడి ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులు సైతం ఐక్యరాజ్య సమితి సదస్సులో పాల్గొనే స్థాయికి ఎదిగారు.

విశ్వసనీయతే విజయానికి మెట్టు

▶ మొదటి పేజీ తరువాయి

అదే కూటమి కట్టిన చంద్రబాబు.. కర్ణాటక, తెలంగాణలలో నీరుగారిపోయిన హామీలకే 'సూపర్ సిక్స్' అని ముసుగేసి.. తల్లికి వందనం పథకం కింద ఒకరు.. ఇద్దరు.. ముగ్గురు.. నలుగురు.. ఐదుగురు.. ఇలా ఎంతమంది పిల్లలున్నా అంతమందికి ఆ తల్లి ఖాతాలో డబ్బులు వేస్తామంటూ రోజా హామీల పాట పాడుతున్నారు. చంద్రబాబు మోసం చేస్తాడనే భావన ప్రజల్లో బలంగా నాటుకుపోవడంతో పది నెలలుగా ఆయన ఊదరగొడుతున్న ఈ హామీలను ఎవరూ పట్టించుకోవడంలేదు. అదే సమయంలో.. సీఎం జగన్ చెప్పాడంటే చేస్తాడంతే అనే నమ్మకం ప్రజల్లో బలంగా నాటుకుపోయింది. దీంతో 2024 ఎన్నికల్లో ఈ నమ్మకమే వైఎస్సార్‌సీపీ ఘనవిజయానికి బాటలు వేస్తుందని రాజకీయ విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు. ఇందుకు 2009 ఎన్నికల ఫలితాలే నిదర్శనమని గుర్తుచేస్తున్నారు.

చరిత్ర పునరావృతం ఖాయం..

విభజన తర్వాత 2014 ఎన్నికల్లో బీజేపీ, జనసేనతో కూటమి కట్టిన చంద్రబాబు.. రైతుల రుణమాఫీపై తొలి సంతకం చేస్తానని, డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తానని, ఇంటికో ఉద్యోగం లేదా నెలకు నిరుద్యోగ భృతిగా రూ.2 వేలు ఇస్తానంటూ 650కి పైగా హామీలను ఎడాపెడా గుప్పించారు. ప్రజలు ఎక్కడ నిలదీస్తారోననే భయంతో అధికారంలోకి వచ్చిన వెంటనే టీడీపీ వెబ్‌సైట్ నుంచి మేనిఫెస్టోను మాయంచేశారు. అందులోని ఒక్కదాన్నీ అమలుచేయకుండా వంచించిన చంద్రబాబుకు 2019 ఎన్నికల్లో ప్రజలు చావుదెబ్బ కొట్టారు. ఆ ఎన్నికల్లో రెండే రెండు పేజీలతో మేనిఫెస్టోను విడుదల చేసిన జగన్.. అధికారంలోకి వచ్చాక 99 శాతం హామీలను అమలుచేశారు. నవరత్నాలు పథకాలు కింద డీబీటీ రూపంలో 58 నెలల్లో రూ.2.70 లక్షల కోట్లను పేదల ఖాతాల్లో జమచేశారు. ఫలితంగా రాష్ట్రంలో పేదరికం 2015–16లో 11.77 శాతం ఉంటే.. 2022–23 నాటికి 4.19 శాతానికి తగ్గింది. ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలైన విద్యాకానుక, గోరుముద్ద, వసతిదీవెన వంటి హామీలను అమలుచేసిన సీఎం జగన్ ప్రజల్లో విశ్వసనీయతను చాటుకున్నారు. ఈ నేపథ్యంలో.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, అగ్రవర్ణ పేదలు మరింతగా ఆర్థిక సాధికారత సాధించేందుకు వచ్చే ఐదేళ్లు నవరత్నాల పథకాలను విస్తరించి, కొనసాగిస్తామని 2024 ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చారు. అమ్మఒడిని రూ.15 వేలను రూ.17 వేలకు.. రైతుభరోసాను రూ.13,500లను రూ.16 వేలకు.. పెన్షన్‌ను రూ.3 వేల నుంచి రూ.3,500లకు పెంచుతామని హామీనిస్తూ మళ్లీ రెండే పేజీలతో 2024 ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేశారు. ప్రజాక్షేత్రంలో సీఎం జగన్‌ను ఒంటరిగా ఎదుర్కొనేందుకు భయపడిన చంద్రబాబు.. బీజేపీ, జనసేనలతో మళ్లీ జట్టుకట్టి సూపర్ సిక్స్ అంటూ మేనిఫెస్టో పాట పాడుతున్నారు. కానీ, ఇందులో చంద్రబాబు హామీలన్నీ కర్ణాటక, తెలంగాణలలో నీరుగారిపోవడాన్ని ప్రజలు తెలుసుకున్నారు. దీంతో అడ్డగోలు హామీలిచ్చేస్తున్నారు. అయినా.. వివేకవంతులైన రాష్ట్ర ప్రజలు ఇచ్చిన మాటపై నిలబడే సీఎం జగన్‌కే మరోసారి పట్టం కట్టడం ఖాయమని రాజకీయ విశ్లేషకులు తేల్చిచెబుతున్నారు.

వైఎస్ విశ్వసనీయతకే పెద్దపీట..

2004 ఎన్నికల్లో ఘనవిజయం సాధించి ఉమ్మడి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి ఇచ్చిన మాట మేరకు వ్యవసాయానికి ఉచిత విద్యుత్‌ను అందించడం, వ్యవసాయ విద్యుత్ బకాయిలను మాఫీచేస్తూ సీఎంగా తొలి సంతకం చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, అర్హులందరికీ ఇళ్లు వంటి ఇచ్చిన హామీలన్నీ అమలుచేయడంతోపాటు.. ఆరోగ్యశ్రీ వంటి ఇవ్వని హామీలను కూడా అమలుచేసి ప్రజల్లో విశ్వసనీయతను చాటుకున్నారు. 2009 ఎన్నికల్లో.. 2004 నాటి హామీల అమలును కొనసాగిస్తూ వ్యవసాయానికి ఉచిత విద్యుత్‌ను 7 నుంచి 9 గంటలకు పెంచుతామని.. ప్రతినెలా ఒకరికి నాలుగు కేజీల చొప్పున ఇస్తున్న రేషన్ బియ్యాన్ని ఆరు కేజీలకు పెంచి ఇస్తామంటూ కొత్తగా రెండే హామీలిచ్చారు. ఎన్నికల్లో పార్టీ ఓడినా గెలిచినా తనదే బాధ్యత అంటూ ప్రజాక్షేత్రంలోకి ఒంటరిగా దిగారు. వైఎస్‌కు ఉన్న ప్రజాబలం చూసి 2009 ఎన్నికల్లో చంద్రబాబు.. టీఆర్‌ఎస్, సీపీఐ, సీపీఎంలతో మహాకూటమిగా ఏర్పడి పోటీకి దిగారు. అన్నీ ఉచితంగా ఇచ్చేస్తామంటూ అడ్డగోలుగా హామీలిచ్చి పారేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఒక్కో కుటుంబం ఖాతాలో ప్రతినెలా రూ.2 వేల చొప్పున నగదు బదిలీ (డీబీటీ) కింద జమచేస్తామన్నారు. కానీ, 1995–2004 వరకూ బాబు మోసాలు, అరాచకాలను గుర్తుంచుకున్న ప్రజలు వైఎస్ రాజశేఖరరెడ్డికే పట్టంకట్టారు.

'తిరుగు'పోట్లు!

▶ మొదటి పేజీ తరువాయి

మాజీ మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి ఓటమే ధ్యేయంగా దామోదర్‌నాయుడు పోటీలో ఉన్నారు.

రఘురామ గుండెల్లో రైళ్లు

అనేక మలుపులు తిరిగిన పశ్చిమ గోదావరి జిల్లా ఉండి స్థానంలోనూ టీడీపీకి రెబల్ బెడద తప్పలేదు. ఇక్కడ రఘురామకృష్ణంరాజుకు పోటీగా టీడీపీ మాజీ ఎమ్మెల్యే శివరామరాజు పోటీలో ఉన్నారు. ఆయన్ను బరిలో నుంచి తప్పించేందుకు ఎంత ప్రయత్నించినా సాధ్యం కాలేదు. టీడీపీ ఓటమే లక్ష్యంగా శివరామరాజు మొదటి నుంచి ప్రచారం చేస్తూ ఆ పార్టీ గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్నారు. ఏలూరు జిల్లా పోలవరం సీటును జనసేనకు ఇవ్వడంతో మొడియం శ్రీనివాస్ రెబల్‌గా బరిలోకి దిగారు. అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో సీటు దక్కలేదనే అసంతృప్తితో పరమట శ్యామ్‌కుమార్ పోటీలో నిలిచారు.

టీడీపీ రెబల్ మీసాల గీతకు గాజు గ్లాస్ గుర్తు

విజయనగరం మాజీ ఎమ్మెల్యే మీసాల గీత టీడీపీ రెబల్ అభ్యర్థిగా రేసులో నిలవడంతోపాటు ఆమెకు గాజు గ్లాసు గుర్తు కేటాయించడంతో కూటమి నేతలు కంగు తిన్నారు. తనకు సీటు ఇవ్వకుండా చంద్రబాబు మోసం చేశారంటూ మీసాల గీత రెబల్‌గా నామినేషన్ వేశారు. అశోక్‌గజపతిరాజు కుమార్తె అతిథికి సీటు ఇచ్చి తనను అవమానించారని, ఆమెను ఎలాగైనా ఓడిస్తానని మీసాల గీత శపథం చేశారు. గాజు గ్లాసు గుర్తు కేటాయించడంపై ఆమె సంతోషం వ్యక్తం చేస్తూ సోమవారం సాయంత్రం నుంచే గుర్తుతో కూడిన కరపత్రాలతో ఇంటింటి ప్రచారం చేయడం టీడీపీకి ఇబ్బందికరంగా మారింది. అరకులో టీడీపీ రెబల్‌గా సివేరి అబ్రహం పోటీలో ఉండడంతో కూటమి నేతలు ఆందోళన చెందుతున్నారు.

బాలయ్యకు పరిపూర్ణానంద ఝలక్

కూటమి సీటు దక్కకపోవడంతో హిందూపురం నుంచి స్వామి పరిపూర్ణానంద బీజేపీ రెబల్‌గా బరిలో నిలిచారు. చంద్రబాబు పిలిచి మాట్లాడినా ఆయన వెనక్కి తగ్గకుండా కూటమికి చెమటలు పట్టిస్తున్నారు. ఇక్కడ నుంచి బాలకృష్ణ పోటీ చేస్తున్న నేపథ్యంలో పరిపూర్ణానంద దెబ్బ ఏ స్థాయిలో ఉంటుందోనని టీడీపీ నేతలు ఆందోళన చెందుతున్నారు. ఎచ్చెర్ల, టెక్కలి, గన్నవరం, మాచర్ల, పోలవరంలోనూ బీజేపీ రెబల్స్ పోటీలో ఉన్నారు. పెడన, జగ్గంపేటలో జనసేన సీటు దక్కని నేతలు తిరుగుబాటు అభ్యర్థులుగా రంగంలో ఉన్నారు.

ఫలించని సీఎం రమేష్ పైరవీలు

అనకాపల్లి బీజేపీ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సీఎం రమేష్, పాయకరావుపేట అసెంబ్లీ టీడీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వంగలపూడి అనిత తమ స్థానాల్లో ఇండిపెండెంట్లకు గాజు గ్లాసు గుర్తు కేటాయించకుండా చేసిన పైరవీలు ఫలించలేదు. సీఎం రమేష్ తన పలుకుబడి ఉపయోగించి కేంద్ర పెద్దల ద్వారా చేసిన ప్రయత్నాలు బెడిసి కొట్టాయి. ఎన్నికల అధికారులు గాజు గ్లాసు గుర్తును ఇండిపెండెంట్లు కోరిన చోట వారికి కేటాయించారు. జనసేన పోటీ చేసిన చోట్ల గాజు గ్లాస్ గుర్తును ఆ పార్టీకి కేటాయించాలని, పోటీ చేయని చోట ఫ్రీ సింబల్‌గా ప్రకటించి ఇండిపెండెంట్లకు కేటాయించవచ్చని ఎన్నికల సంఘం సూచించింది. పాయకరావుపేట అసెంబ్లీ, అనకాపల్లి ఎంపీ స్థానానికి వడ్లమాని కృష్ణ స్వరూప్ దళిత బహుజన పార్టీ తరఫున నామినేషన్ వేశారు. తనకు గాజు గ్లాస్ గుర్తు కేటాయించాలని కోరారు. దీనిపై టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అనిత ఆర్‌వో కార్యాలయానికి చేరుకుని అభ్యంతరం తెలిపినా ఫలితం దక్కలేదు. తాను కోర్టును ఆశ్రయిస్తానని కృష్ణ స్వరూప్ స్పష్టం చేయడంతో అధికారులు నిబంధనల ప్రకారం ఆయనకు గాజు గ్లాస్ గుర్తు కేటాయించారు.

మాజీ సీఎం చంద్రబాబు విచక్షణతో మాట్లాడాలి

సీఎం జగన్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదు

- సంక్షేమ పథకాలు అందుతున్నాయని ప్రజలు సంతోషంగా ఉన్నారు
- పులివెందులలో అభివృద్ధి కళ్లకు కడుతోంది
- ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సతీమణి వైఎస్ భారతమ్మ



వైఎస్సార్ జిల్లా వేంపల్లె ఎన్నికల ప్రచారంలో సీఎం వైఎస్ జగన్ సతీమణి వైఎస్ భారతమ్మ (ఇన్‌సెట్‌లో) అనారోగ్యంతో ఉన్న ఓ మహిళతో ఆప్యాయంగా వైఎస్ భారతమ్మ

వేంపల్లె : మాజీ సీఎం చంద్రబాబునాయుడు విచక్షణతో మాట్లాడాలని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సతీమణి వైఎస్ భారతమ్మ అన్నారు. వైఎస్ జగన్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని చెప్పారు. ఆమె సోమవారం వైఎస్సార్ జిల్లా వేంపల్లెలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ.. సీఎం జగన్‌ను చంపితే ఏం చేస్తారని చంద్రబాబు చేసిన వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించారు. చంద్రబాబు వయసులో పెద్దవారని, ప్రజా జీవితంలో ఇలాంటి మాటలు మాట్లాడటం తగదని అన్నారు. ఇలాంటి ఆలోచనలు మంచివి కావన్నారు. విశాఖ, విజయవాడల్లో జరిగిన హత్యాయత్నాల లాంటి ఘటనలను ప్రేరేపించడం దారుణమన్నారు. పులివెందుల నియోజకవర్గంలో అభివృద్ధి లేదని మాట్లాడే వాళ్లకు కళ్లు లేవని అనుకుంటున్నానని అన్నారు. కోట్లాది రూపాయలతో చేసిన అభివృద్ధి కళ్లకు కట్టినట్టు కనిపిస్తోందని చెప్పారు. అవ్వాతాతలు, దివ్యాంగులు, మహిళలు అందరూ జగన్‌ను వారి పెద్ద కొడుకని, నెలనెలా ఇంటికి డబ్బు ఇస్తున్నాడని తన ఎన్నికల ప్రచారం సందర్భంగా సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఐదేళ్లకు ముందు ఎన్నికల ప్రచారంలో ప్రతి ఇంటి ముంగిట సమస్యలు ఉన్నాయని, మాకు అవి రాలేదు ఇవి రాలేదని చెప్పేవారని, ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదని తెలిపారు. ఇప్పుడు చాలా సంతోషంగా ఉన్నామని, సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి అండగా ఉంటామని ప్రజలంతా చెప్పారన్నారు. సంక్షేమ పథకాలు చాలా బాగా అందుతున్నాయని ప్రజలు చెబుతుండటంతో ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ సతీష్‌కుమార్ రెడ్డి, జెడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి, మండల కన్వీనర్ చంద్ర ఓబుల్‌రెడ్డి, ఎంపీపీ లక్ష్మిగాయత్రి, సర్పంచ్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

జూనియర్ ఎన్టీఆర్ అభిమానులపై టీడీపీ తిట్ల దండకం

బాలయ్య సభలో నోరుపారేసుకున్న టీడీపీ నేతలు



బాలయ్య సభలో జూనియర్ ఎన్టీఆర్ ఫ్లెక్సీలు

చిత్తూరు అర్బన్: జూనియర్ ఎన్టీఆర్ అభిమానులపై టీడీపీ నేతలు మరోసారు నోరు పారేసుకున్నారు. జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్‌ను నోటికొచ్చినట్లు తిట్టి పోశారు. చిత్తూరు నగరంలో సోమవారం రాత్రి బాలకృష్ణ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బహిరంగ సభను ఉద్దేశించి బాలయ్య ప్రసంగించాల్సి ఉండగా.. జూనియర్ ఎన్టీఆర్ బొమ్మతో ఉన్న జెండాలను ఊపుతూ.. ఆయన చిత్రపటానికి అభిమానులు పాలాభిషేకం చేశారు. 'జై జూనియర్ ఎన్టీఆర్' అంటూ నినాదాలు చేశారు. దీంతో ఆగ్రహించిన టీడీపీ నేతలు 'నా కొడకల్లారా ఇక్కడి నుంచి బయటికి పోండ్రా. మేం వచ్చాం అంటే ఒక్కొక్కడికీ కాళ్లు విరగ్గొడతాం కొడకల్లారా' అంటూ ఆగ్రహంతో ఊగిపోయారు. 'ఇది బాలయ్య సభ. జూనియర్ ఎన్టీఆర్ సభ కాదు. బయటకు పోండి' అంటూ రెచ్చిపోయారు. అభిమానుల వద్ద ఉన్న జూనియర్ ఎన్టీఆర్ చిత్రపటాన్ని ముద్రించిన జెండాలను సైతం లాక్కున్నారు. ఓ దశలో జూనియర్ ఎన్టీఆర్ అభిమానులను కొట్టడానికి టీడీపీ నాయకులు పరిగెత్తుకుంటూ వచ్చారు. తమకు జరిగిన అవమానంతో జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు తీవ్ర మనోవేదనకు గురై సభ నుంచి బయటకు వెళ్లిపోయారు. మరోవైపు ఎన్నికల నియమావళికి విరుద్ధంగా బాలయ్య సభలో పెద్దఎత్తున బాణసంచా కాల్చడం వివాదంగా మారింది.

కాపులతోనే కాపుల కళ్లు పొడిపిస్తున్న చంద్రబాబు

కాపు ఐక్యవేదిక బహిరంగ లేఖ

సాక్షి, అమరావతి: టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు ఒక పథకం ప్రకారం కాపులతోనే కాపుల కళ్లలో పొడిపిస్తున్నారని కాపు ఐక్య వేదిక పేర్కొంది. చంద్రబాబు ధృతరాష్ట్ర కౌగిలిలో చిక్కుకున్న పవన్‌కు ఎన్నికల తర్వాత కానీ వాస్తవాలు అర్థం కావని తెలిపింది. ఈ మేరకు చంద్రబాబు, పవన్‌తోపాటు రాష్ట్ర ప్రజలకు కాపు ఐక్యవేదిక సోమవారం బహిరంగ లేఖ రాసింది. 8 పేజీల సుదీర్ఘ లేఖను కాపు ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కోటిపల్లి అయ్యప్ప, రాష్ట్ర కన్వీనర్ పెద్దిరెడ్డి మహేష్, కో–కన్వీనర్ పంచాది రంగారావు, కో–చైర్మన్ వంగా ఆంజనేయులు మీడియాకు విడుదల చేశారు. కాపు రిజర్వేషన్లపై చంద్రబాబు ద్వంద్వ నీతి చూపుతున్నారని ఆ లేఖలో పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన 6 నెలల్లో కాపు రిజర్వేషన్లు ఇస్తామని 2014 ఎన్నికల్లో హామీ ఇచ్చి మోసం చేసిన చంద్రబాబు ఈ ఎన్నికల్లోనూ వాటిపై స్పష్టత ఇవ్వడం లేదన్నారు. పవన్‌ను చూపించి కాపు ఓట్లతో లబ్ధి పొందేందుకు బాబు ప్రయత్నిస్తున్నారన్నారు. పవన్‌ను, ముద్రగడను కలవనీయకుండా చేసిన చంద్రబాబు అన్నివిధాలుగా పథకం ప్రకారం కాపుల ఐక్యతకు గండి కొడుతున్నారని తెలిపారు.

ముస్లింలు, దళితులకు చంద్రబాబు శత్రువు

రాజకీయ అవకాశవాది చంద్రబాబుకు ముస్లింలపై ప్రేమ లేదు

- టీడీపీ, బీజేపీ, జనసేన మతతత్వ ఫాసిస్టు పార్టీలు
- ఈ పార్టీలు ముస్లింలు, క్రిస్టియన్ మైనార్టీలకు శత్రువులు
- వారు అధికారంలోకి వస్తే ముస్లిం, దళిత రిజర్వేషన్లు తీసేస్తారు
- ముస్లిం, దళితులకు అండగా నిలిచే సెక్యులర్ నాయకుడు జగన్
- ముస్లింలకు రిజర్వేషన్లు ఇచ్చింది మహానేత వైఎస్సార్
- రిజర్వేషన్లతో ముస్లింలు ఇప్పుడిప్పుడే బాగుపడుతున్నారు
- ఏపీలో బీజేపీ ఎజెండాను చంద్రబాబు, పవన్ అమలు చేస్తున్నారు
- ఏపీ ప్రజలు సీఎం వైఎస్ జగన్‌కు మద్దతుగా నిలవాలి
- సాక్షి 'ఫేస్ టు ఫేస్' కార్యక్రమంలో ఎంఐఎం అధినేత, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ



సాక్షి, హైదరాబాద్: ముస్లింలు, దళితులకు చంద్రబాబు ప్రధాన శత్రువు అని ఎంఐఎం అధినేత, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ చెప్పారు. రాజకీయ అవకాశవాది అయిన చంద్రబాబుకు ముస్లింలపై ఎటువంటి ప్రేమ ఉండదని, టీడీపీ, బీజేపీ, జనసేన మతతత్వ ఫాసిస్టు పార్టీలని ఘాటుగా వ్యాఖ్యానించారు. ఈ పార్టీలు ముస్లింలు, క్రిస్టియన్ మైనార్టీలకు శత్రువులని అన్నారు. ఏపీలో టీడీపీ, బీజేపీ, జనసేన అధికారంలోకి వస్తే ముందుగా ముస్లిం రిజర్వేషన్లు, ఆ తర్వాత దళితుల రిజర్వేషన్లు తొలగిస్తారని తెలిపారు. ఇందుకోసం బీజేపీ చేస్తున్న కుట్రను చంద్రబాబు, పవన్ ఏపీలో అమలు చేస్తున్నారని మండిపడ్డారు. చంద్రబాబు ముస్లింలు, దళితుల ప్రయోజనాలను తాకట్టుపెట్టి స్వలాభం కోసమే ఆలోచిస్తారన్నారు. 2002లో గుజరాత్ అల్లర్ల కారణంగా దేశం మొత్తం కాలిపోతుంటే, ముస్లింలపై దౌర్జన్యాలు జరుగుతుంటే చంద్రబాబు మాత్రం బీజేపీకి మద్దతిచ్చారని తెలిపారు. చంద్రబాబును ముస్లింలు ఎన్నటికీ నమ్మరని స్పష్టంగా చెప్పారు. ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సెక్యులర్ వాది అని తెలిపారు.

సోమవారం సాక్షి ఫేస్ టు ఫేస్ కార్యక్రమంలో పాల్గొన్న అసదుద్దీన్ ఒవైసీ తన అభిప్రాయాలను సూటిగా, స్పష్టంగా చెప్పారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ నిన్నటి వరకు విశ్వగురు, జీ–20, చంద్రయాన్, 5 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ అంటూ ఊదరగొట్టారని, ఇప్పుడు అవన్నీ వదిలేసి హిందూ–ముస్లిం వివాదాన్ని తెర మీదకు తెచ్చారని అన్నారు. ముస్లింలను ద్వేషించడం ఒక్కటే ప్రధాని మోదీ గ్యారంటీ అని, తద్వారా ఎన్నికల్లో లబ్ధి పొందే ప్రయత్నం చేస్తున్నారన్నారు. మోదీ ఆయనలోని లోపాలను కప్పిపుచ్చుకొనేందుకు ఇలాంటి వాతావరణం సృష్టించారన్నారు.

ఇప్పుడిప్పుడే ముస్లింలు బాగుపడుతున్నారు

వైఎస్ఆర్ ఇచ్చిన ముస్లిం రిజర్వేషన్ల వల్ల ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో చాలా మంది ముస్లిం యువకులు, విద్యార్థులు లబ్ధి పొందుతున్నారని ఒవైసీ చెప్పారు. ఇప్పుడిప్పుడే ముస్లింలు బాగుపడుతున్నారని తెలిపారు. డాక్టర్లు, ఇంజనీర్లు, డీఎస్పీలు, ఆర్డీవోలు, టీచర్లుగా ఉద్యోగులు పొందుతున్నారన్నారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్‌కు ముస్లింలు అంటే తీవ్రమైన ద్వేషమని, 4 శాతం రిజర్వేషన్ల ద్వారా ముస్లింలు లబ్ధిపొందడం బీజేపీకి మింగుడుపడటంలేదని తెలిపారు. విద్య, ఉద్యోగ పరంగా ముస్లింలు లబ్ధి పొందడం, స్వావలంబన సాధించడం బీజేపీకి నచ్చడంలేదని, దీంతో రిజర్వేషన్లు తొలగించేందుకు కుట్రలు చేస్తున్నారని అన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ముస్లింలకు ఇస్తున్న రిజర్వేషన్లు మతం ప్రాతిపదికన కాదని, ముస్లింలలోని నిమ్న కులాల వారికి ఇస్తున్నారని చెప్పారు. సామాజిక, విద్యాపరమైన వెనుకబాటు కారణంగా వారికి రిజర్వేషన్‌లు అందుతున్నాయని తెలిపారు.

హామీ ఇచ్చి అమలు చేసిన వైఎస్సార్

ముస్లిం రిజర్వేషన్లను మహానేత వైఎస్సార్ హామీ ఇచ్చి, అధికారంలోకి రాగానే అమలు చేశారని అసదుద్దీన్ ఒవైసీ చెప్పారు. కాంగ్రెస్ పరిశీలకుడిగా గులాం నబీ ఆజాద్ 2004లో హైదరాబాద్ వచ్చినప్పుడు అప్పటి కాంగ్రెస్ నేత యూనుస్ సుల్తాన్ ఇంట్లో జరిగిన సమావేశంలో ముస్లిం రిజర్వేషన్లు ఇస్తామని వైఎస్ రాజశేఖరరెడ్డి హామీ ఇచ్చారన్నారు. హామీ ఇచ్చినట్లుగానే అధికారంలోకి వచ్చిన వెంటనే వైఎస్ రాజశేఖర రెడ్డి ప్రభుత్వం ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించిందని తెలిపారు. కోర్టు దీనిపై అభ్యంతరం చెప్పడంతో ప్రముఖ ఆంత్రోపాలజిస్టు కృష్ణన్ ఆధ్వర్యంలో కమిటీ వేశారని, ముస్లింలలో కుల ప్రాతిపదికన 4 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం సహేతుకమే అని ఆ కమిటీ తేల్చిందని చెప్పారు. ఆ తరువాత వేసిన ఎస్ఎల్‌పీలో ముస్లిం రిజర్వేషన్లను అనుమతిస్తూ సుప్రీం కోర్టు స్టే ఇచ్చిందన్నారు.

సెక్యులర్ లీడర్ జగన్‌కు అండగా నిలవండి

సెక్యులర్ లీడర్ అయిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అందరూ మద్దతివ్వాలని ఒవైసీ కోరారు. విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చాలా సమస్యలున్నాయని, రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని జగన్ రాజకీయ నిర్ణయాలు తీసుకున్నారని తెలిపారు. జగన్ ఎప్పుడూ దళితులు, ముస్లింల ప్రయోజనాల విషయంలో రాజీపడలేదన్నారు. ముస్లింలు, దళితులకు అండగా నిలిచే సెక్యులర్ లీడర్ జగన్ ఏపీకి అవసరమని, ఆయనకు మద్దతుగా నిలిచి ఓటెయ్యాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు ఒవైసీ విజ్ఞప్తి చేశారు.

బీజేపీతో కలిసి టీడీపీ, జనసేన కుట్రలు

ముస్లింల అభివృద్ధిని అడ్డుకునేందుకు బీజేపీ, ఆర్ఎస్ఎస్‌తో కలిసి ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ, జనసేన పార్టీలు పనిచేస్తున్నాయన్నారు. చంద్రబాబు, పవన్ బీజేపీ ఎజెండా ఆధారంగా ముస్లిం, క్రిస్టియన్ మైనారిటీలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నారని చెప్పారు. ఏపీలో వీరు అధికారంలోకి వస్తే బీజేపీ కుట్రలు అమలు చేస్తారని, చంద్రబాబు ముస్లిం రిజర్వేషన్లు లేకుండా చేస్తారని తెలిపారు. ముస్లిం రిజర్వేషన్ల తరువాత దళితులకు కూడా రిజర్వేషన్లు లేకుండా చేస్తారన్నారు. ఏపీ ప్రజలంతా ఆలోచించి టీడీపీ, బీజేపీ, జనసేనలాంటి మతతత్వ, ఫాసిస్టు పార్టీలను ఓడిస్తారని ఆశిస్తున్నానని అన్నారు.

ముస్లిం రిజర్వేషన్ల ఎత్తివేతకు బీజేపీ, టీడీపీ కుట్ర


- అందుకే బీజేపీ నేతలు రిజర్వేషన్లు ఎత్తివేస్తామంటున్నా బాబు నోరు మెదపట్లేదు
- టీడీపీ, బీజేపీకి ముస్లింలు తమ ఓట్లతో బుద్ధి చెబుతారు
- వైఎస్సార్‌సీపీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఖాదర్ బాషా ఆగ్రహం



సాక్షి, అమరావతి: ముస్లిం రిజర్వేషన్ల ఎత్తివేతకు బీజేపీతో కలిసి బాబు కుట్ర పన్నారని వైఎస్సార్‌సీపీ మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఖాదర్ బాషా మండిపడ్డారు. ముస్లింల జీవితాలతో ఆడుకోవద్దని హెచ్చరించారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. 'దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి ముస్లింలకు కల్పించిన 4 శాతం రిజర్వేషన్లను ఎత్తివేసేందుకు బీజేపీతో కలిసి చంద్రబాబు కుట్ర చేస్తున్నాడు. కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ సహా బీజేపీ నాయకులంతా తాము అధికారంలోకి వస్తే ముస్లిం రిజర్వేషన్లు ఎత్తివేస్తామంటున్నారు. అయినా కూడా చంద్రబాబు నోరు మెదపట్లేదు. బీజేపీతో పొత్తు పెట్టుకున్న చంద్రబాబును ముస్లింలు ఎప్పటికీ క్షమించరు. గతంలో కూడా అధికారంలో ఉన్నప్పుడు ముస్లింలకు ఇచ్చిన హామీల అమలు గురించి ప్రశ్నిస్తే నంద్యాలకు చెందిన పేద ముస్లిం యువకులపై చంద్రబాబు దేశద్రోహం కేసులు పెట్టించాడు. వారందరినీ జైలులో పెట్టించాడు. తన మంత్రివర్గంలో సైతం నాలుగున్నరేళ్లపాటు ముస్లింలకు స్థానం కల్పించలేదు. బీజేపీతో కలిసి తమకు ద్రోహం చేస్తున్న చంద్రబాబుకు ఓటుతో తగిన బుద్ధి చెప్పేందుకు ముస్లింలంతా సిద్ధంగా ఉన్నారు. మరోవైపు సీఎం జగన్ ముస్లింల సంక్షేమం కోసం రూ.21 వేల కోట్లకు పైగా ఖర్చు చేశారు. రాష్ట్రస్థాయిలో ముస్లింలకు అనేక పదవులిచ్చారు. మంత్రివర్గంలోనూ, ఎమ్మెల్సీలుగానూ, ఎమ్మెల్యే సీట్ల కేటాయింపులో కూడా సముచిత స్థానం కల్పించారు. కరోనా వంటి కష్టకాలంలో కూడా తమకు అండగా నిలిచిన సీఎం జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రి చేసుకోవడానికి ప్రజలు ఎదురుచూస్తున్నారు' అని ఖాదర్ బాషా అన్నారు.

సీఎం జగన్‌ను ఇంటికి పంపాలి: చంద్రబాబు

- ఉద్యోగుల పట్ల ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తోంది
- సైకో ప్రభుత్వంతోపాటు అప్పుల మంత్రి బుగ్గనను ఇంటికి సాగనంపుతాం



డోన్/నందికొట్కూరు: బటన్ నొక్కుడు పేరుతో మాయచేసి మభ్యపెడుతున్న సీఎం జగన్‌ను ఈ ఎన్నికల్లో ఇంటికి పంపాలని టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు కోరారు. నంద్యాల జిల్లా డోన్, నందికొట్కూరుల్లో సోమవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారసభల్లో ఆయన మాట్లాడారు. గతంలో కోడికత్తి డ్రామా, ఇప్పుడు గులకరాయి డ్రామా అని ఎద్దేవా చేశారు. కరెంటు చార్జీలు పెంచారని, నాసిరకం మద్యం ఇచ్చి ఆడపడుచుల తాళిబొట్లు తెంచారని విమర్శించారు. సైకో ప్రభుత్వం చెత్త, కరెంట్, ఇంటిపన్నులు, ఆర్టీసీ చార్జీలు పెంచిందన్నారు. మద్యం ధరలు పెంచడంతో యువత గంజాయికి బానిసైందని చెప్పారు. జగన్ ప్రభుత్వం పేదలకు సెంటు స్థలం ఇచ్చి ఇళ్ల పేరుతో పిచ్చుకగూళ్లు నిర్మించిందని విమర్శించారు. తాను హైదరాబాద్‌ను అభివృద్ధి చేసి ప్రపంచపటంలో నిలబెట్టానని, జగన్ పాలనలో రాష్ట్రానికి ఏమైనా చేశాడా అని అడుగుతున్నానని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగుల పట్ల వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తోందన్నారు. ఉద్యోగులకు పీఆర్సీ ఎగ్గొట్టిన ఘనత సైకో ప్రభుత్వానికి దక్కిందన్నారు. ఉపాధ్యాయులను ప్రభుత్వ వైన్‌షాపుల వద్ద కాపలాదారులుగా నియమించిందన్నారు. బీసీలకు తమ ప్రభుత్వం సామాజిక న్యాయం చేస్తే, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ద్రోహం చేసిందన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయారన్నారు. ఆర్థికమంత్రి బుగ్గన అప్పుల మంత్రిగా పేరు పొందాడు తప్ప ప్రజలకు చేసింది ఏమీలేదన్నారు. అక్రమ మైనింగ్ వ్యాపారం చేసి కోట్లు సంపాదించారని, రాయల్టీ పెంచి మైనింగ్ వ్యాపారులను జరిమానాలతో వేధించారని చెప్పారు. ఉద్యోగులంతా సమైక్యంగా ఉండి సైకో ప్రభుత్వాన్ని సాగనంపేందుకు తనతో చేతులు కలపాలని కోరారు. తాము అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీపై తొలి సంతకం చేస్తానని చెప్పారు.

'డీప్ ఫేక్' తప్పుడు ప్రచారంపై చర్యలు తీసుకోండి

- కేంద్ర ఎన్నికల సంఘానికి బీజేపీ ఫిర్యాదు

సాక్షి, న్యూఢిల్లీ: ఎన్నికల సమయంలో 'డీప్ ఫేక్' వీడియోలతో జరుగుతున్న తప్పుడు ప్రచారంపై చర్యలు తీసుకోవాలని కేంద్ర ఎన్నికల సంఘానికి బీజేపీ ఫిర్యాదు చేసింది. కేంద్ర హోం మంత్రి అమిత్ షా, సినీ నటులు రణ్‌వీర్ సింగ్, అమీర్‌ఖాన్, సమాజ్‌వాదీ పార్టీ జనరల్ సెక్రటరీ లాల్‌జీ వర్మ తదితరుల వీడియోలను 'డీప్‌ఫేక్' చేసి, వివాదాస్పద అంశాలను జోడించి సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేశారని పేర్కొంది. సమాజంలోని కీలక వ్యక్తుల మాటలను వక్రీకరించి, ప్రచారం చేయడం ఎన్నికలపై తీవ్ర ప్రభావం చూపుతోందని స్పష్టం చేసింది. ఈ మేరకు సోమవారం కేంద్ర మంత్రి అశ్వనీ వైష్ణవ్, ఎంపీ అనిల్ బలూని, క్రమశిక్షణ కమిటీ సభ్యుడు ఓం పాఠక్ తదితరులు ఈసీకి ఫిర్యాదు చేశారు. 'బీజేపీ ప్రభుత్వం ఏర్పడితే ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ తదితరులకు ఇస్తున్న చట్టవిరుద్ధమైన రిజర్వేషన్లను రద్దు చేస్తాం' అంటూ అమిత్ షా మాట్లాడినట్టుగా తప్పుడు వీడియోను వైరల్ చేశారని వివరించారు.

నేటినుంచి బ్యాలెట్ పేపర్ల ముద్రణ

- సోమవారంతో ముగిసిన నామినేషన్ల ఉపసంహరణ
- చివరిరోజు భారీగా ఉపసంహరించుకున్న అభ్యర్థులు
- అభ్యర్థులకు గుర్తులు కేటాయించిన రిటర్నింగ్ అధికారులు
- జనసేన పోటీచేయని స్థానాల్లో స్వతంత్ర అభ్యర్థులకు గాజుగ్లాసు గుర్తు

సాక్షి, అమరావతి: నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ సోమవారం ముగియడంతో ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థుల సంఖ్యపై స్పష్టత వచ్చింది. దీంతో ఈవీఎం మిషన్లలో బ్యాలెట్ పేపర్లను పెట్టడం కోసం మంగళవారం నుంచి ముద్రణ కార్యక్రమం చేపట్టనున్నట్లు ఎన్నికల సంఘం అధికారులు తెలిపారు. రెండురోజుల్లో బ్యాలెట్ పేపర్ల ముద్రణ పూర్తిచేసి మే 2వ తేదీ నుంచి పోస్టల్ బ్యాలెట్ల పంపిణీ ప్రక్రియను మొదలు పెట్టనున్నారు. నామినేషన్ల పరిశీలన అనంతరం 175 అసెంబ్లీ స్థానాలకు 2,705 మంది, 25 లోక్‌సభ స్థానాలకు 503 మంది అభ్యర్థులు బరిలో ఉండగా.. సోమవారం పెద్ద ఎత్తున అభ్యర్థులు నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. మధ్యాహ్నం మూడుగంటలతో ఉపసంహరణ ప్రక్రియ పూర్తికావడంతో పోటీలో ఉన్న అభ్యర్థులకు ఎన్నికల సింబల్స్ (రిజర్వేషన్ అండ్ అలాట్‌మెంట్) ఆర్డర్‌కు అనుగుణంగా రిజర్వ్‌డ్ సింబల్స్, ఫ్రీ సింబల్స్‌ను పరిగణనలోకి తీసుకుని గుర్తులు కేటాయించారు. అభ్యర్థుల సమక్షంలో వారు ఇచ్చిన ప్రాధాన్యక్రమం, లాటరీ ద్వారా ఫ్రీ సింబల్స్ కేటాయించారు. జనసేన పార్టీకి చెందిన గ్లాసు గుర్తు ఆ పార్టీ పోటీచేయని స్థానాల్లో ఫ్రీ సింబల్‌గా ఉండటంతో పలుచోట్ల స్వతంత్ర అభ్యర్థులు గ్లాసు గుర్తుకు ఒకరికంటే ఎక్కువమంది అభ్యర్థులు పోటీపడ్డారు. ఇలాంటిచోట అభ్యర్థులందరి సమక్షంలో లాటరీ విధానంలో గుర్తులు కేటాయించారు. అసెంబ్లీ, పార్లమెంటు స్థానాలకు ఎంతమంది పోటీలో ఉన్నారన్నది ఎన్నికల సంఘం అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. అభ్యర్థులకు ఎన్నికల ప్రవర్తన నియామవళి, ఎన్నికల ప్రక్రియపై అవగాహన కల్పించే విధంగా ఈవీఎం ర్యాండమైజేషన్, ఈవీఎం కమిషనింగ్, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో మూడు సందర్భాల్లో క్రిమినల్ యాంటిసిడెంట్స్ పబ్లికేషన్ వంటి అంశాలను అధికారులు వివరించారు. మే 5 నుంచి మే 10లోగా పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను పూర్తిచేయనున్నారు. రాష్ట్రంలో మే 13న ఎన్నికలు జరగనున్నాయి. జూన్ 4న ఓట్లు లెక్కిస్తారు.

తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికి నోటీసులు

- రేపు ఢిల్లీలోని స్పెషల్ సెల్ కార్యాలయానికి రావాలని ఆదేశాలు
- అమిత్ షా ఫేక్ వీడియో వ్యవహారంలో కేంద్ర హోంశాఖ సీరియస్

సాక్షి, హైదరాబాద్/సాక్షి, న్యూఢిల్లీ: కేంద్రంలో బీజేపీ మళ్లీ గెలిస్తే ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు రిజర్వేషన్లను రద్దు చేస్తామని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా చెప్పినట్టుగా వైరల్ అయిన డీప్ ఫేక్ వీడియో వ్యవహారంలో తెలంగాణ ముఖ్యమంత్రి, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి ఢిల్లీ పోలీసులు నోటీసులు జారీ చేశారు. మే 1న ఆయనను ఢిల్లీలోని స్పెషల్ సెల్‌లో విచారణకు రావాలని ఆదేశించారు. ఈ మేరకు అమిత్ షా డీప్ ఫేక్ వీడియో దేశవ్యాప్తంగా వైరల్ కావడంతో కేంద్ర హోం శాఖ సీరియస్ అయ్యింది. ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ (ఐ4సీ) ద్వారా ఢిల్లీ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీనిపై ఐటీ చట్టం సెక్షన్ 66సీ, ఐపీసీలోని 153/153ఏ/465/469/171జీ సెక్షన్ల కింద కేసు (ఎఫ్ఐఆర్ నంబర్ 177/24) నమోదు చేశారు. డీప్ ఫేక్ వీడియోను సోషల్ మీడియాలో పెట్టిన, షేర్ చేసిన వారిపై చర్యలు చేపట్టారు. ఈ మేరకు టీపీసీసీ చీఫ్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, పలువురు కాంగ్రెస్ నేతలకు ఢిల్లీ స్పెషల్ సెల్ పోలీసులు నోటీసులు జారీ చేశారు. వీడియోను ఎలక్ట్రానిక్ పరికరాల్లో షేర్ చేసినవారితో సహా మే 1న ఢిల్లీలోని స్పెషల్ సెల్ కార్యాలయానికి రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. నోటీసులు అందుకున్న వారిలో టీపీసీసీ సోషల్ మీడియా కన్వీనర్ మన్నె సతీష్, శివకుమార్ అంబాలా, నవీన్, ఆస్మా తస్లీం ఉన్నారు. వీరికి సంబంధించిన నోటీసులను గాంధీభవన్‌లో కాంగ్రెస్ లీగల్ సెల్ ఇన్‌చార్జి రామచంద్రారెడ్డికి ఢిల్లీ పోలీసులు సోమవారం స్వయంగా అందజేశారు. రేవంత్‌కు సంబంధించి టీపీసీసీ అధ్యక్షుడి పేరిట 91/160 సీఆర్‌పీసీ కింద నోటీసులను ఆయన నివాసంలో ఇచ్చినట్టు తెలిసింది. కర్ణాటకలో ఎన్నికల ప్రచారంలో ఉన్న రేవంత్.. తనకు నోటీసులు వచ్చిన విషయాన్ని ధ్రువీకరించారు. మరోవైపు ఫేస్‌బుక్, ఎక్స్ సంస్థలకు కూడా స్పెషల్ సెల్ పోలీసులు నోటీసులు ఇచ్చారు. ఎవరు ఆ వీడియోను మొదట పోస్ట్ చేశారు? ఇప్పటివరకు ఎందరు ఆ వీడియోను సర్క్యులేట్ చేశారనే వివరాలను వెబ్ లింకులతో సహా ఇవ్వాలని ఆదేశించారు.

మళ్లీ సీఎం కావడానికి దొంగ వస్తున్నాడమ్మా

- తండ్రి లేని బిడ్డనమ్మా.. నాకు ఓటేయమని వస్తున్నాడు
- ఆ దొంగ మాటలు నమ్మకండి
- పిఠాపురం, గణపవరం, తాడేపల్లి గూడెం సభల్లో పవన్‌కళ్యాణ్

సాక్షి, భీమవరం/తాడేపల్లిగూడెం/గణపవరం/పిఠాపురం: 'ఒక దొంగ వస్తున్నాడమ్మా. వైఎస్సార్‌సీపీ ముఖ్యమంత్రిగా ఇంకోసారి రావడానికి. తండ్రిలేని బిడ్డనమ్మా.. ఓటేయమని వస్తున్నాడు. ఆ దొంగ మాటలు నమ్మకండి. ఆయన అధికారంలోకి రావడానికి ప్రతిసారీ ఎవరో ఒకరు చచ్చిపోవాలి. ఎంత సేపు ఏదైనా చెడగొట్టడం, కూలగొట్టడం, చచ్చిపోవడాలు తప్ప.. బతికించే గుణం లేదు. నాకు కూడా తండ్రి లేడమ్మా, నేను ఏంచేయాలమ్మా..' అంటూ సీఎం జగన్‌పై జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ అనుచిత వ్యాఖ్యలు చేశారు. సోమవారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా గణపవరం, తాడేపల్లిగూడెం సభల్లోను, కాకినాడ జిల్లా పిఠాపురం మండలంలో నిర్వహించిన రోడ్డు షోలోను ఆయన మాట్లాడారు. ప్రతి ఎన్నికలకు కోడి కత్తంటారు.. ఇంట్లో మర్డర్ అయ్యిపోద్ది.. చంపేసి ఎదుటోళ్లపై తోస్తారు.. ఈ రోజు ఎవరో రాయి పెట్టి కొట్టారంటారు.. ముఖ్యమంత్రికి తగిలితేనే దెబ్బ.. అని ఎద్దేవా చేశారు. ఇసుక, మద్యంలో రూ.40 వేల కోట్లు దోచేశారన్నారు. ఇకనుంచి మన ఆస్తుల దస్తావేజులన్నీ ప్రభుత్వం తీసేసుకుని, మనకు జిరాక్స్ కాపీలు ఇస్తుందని, జగన్ ఆ పత్రాలను తాకట్టు పెట్టి, అమ్మకం చేసి మన ఆస్తులు కాజేసే పన్నాగంలో ఉన్నారని ఆరోపించారు. జగన్ తాత బలిజ కులానికి చెందిన ఒక ఆసామి వద్ద వాచ్‌మేన్‌గా చేరి ఆయన గనులన్నీ కాజేశారని, జగన్ కూడా అదే కోవకు చెందుతారని చెప్పారు. శ్రీశైలం మల్లికార్జునుడికి దక్షిణాయనంలో కుంభాభిషేకం చేస్తే జగన్‌కు పదవీ గండం ఉందని కుంభాషేకం చేయలేదన్నారు. ఈ ఎన్నికల్లో మంత్రి సత్యనారాయణ కొట్టు, జగన్ అవినీతి కోట రెండూ పోతాయన్నారు.

జనసేన, టీడీపీ విభేదాలు

పిఠాపురం మండలం విరవ గ్రామంలో జనసేన, టీడీపీ నాయకుల మధ్య వాగ్వాదం జరిగింది. విరవలో రోడ్డుషో నిర్వహించాలని జనసేన నేతలు పట్టుబట్టారు. టీడీపీ నేతలు మాత్రం అవసరం లేదంటూ పవన్ వెళ్లిపోవాలని చెప్పారు. దీంతో ఇరువర్గాల మధ్య వివాదం నెలకొంది. చివరకు టీడీపీ నేతల మాటకే విలువ ఇచ్చిన పవన్ ప్రచార రథం నుంచి దిగి మల్లాం గ్రామం వెళ్లిపోయారు.



గణపవరంలో ప్రసంగిస్తున్న పవన్

సాక్షి
మంగళవారం, 30 ఏప్రిల్ 2024

ఎండుతున్న జలకళ

అనుకున్నంతా అయింది. విశ్లేషకులు భయపడుతున్నట్టే జరిగింది. మొన్న మార్చిలోనే దేశంలోని ప్రధాన జలాశయాలన్నీ అయిదేళ్ళలో ఎన్నడూ లేనంత కనిష్ఠ స్థాయికి అడుగంటినట్టు వార్తలు వచ్చినప్పుడు వేసవిలో ఇంకెంత గడ్డుగా ఉంటుందో అని భయపడ్డారు. సరిగ్గా అప్పుడనుకున్నట్టే ఇప్పుడు దేశం నీటికొరత సంక్షోభంలోకి జారిపోతోంది. ఏప్రిల్ 25 నాటికి దేశవ్యాప్తంగా రిజర్వాయర్లలో నీటిమట్టం ఆందోళనకర స్థాయికి పడిపోయినట్టు కేంద్ర జలసంఘం (సీడబ్ల్యూసీ) తాజా లెక్కలు వెల్లడించాయి. ముఖ్యంగా, దక్షిణాదిలో పదేళ్ళలో ఎప్పుడూ లేనంత కనిష్ఠస్థాయికి జలాశయాల్లో నీటి నిల్వలు పడిపోయాయి. సాగునీటికీ, తాగునీటికీ, జలవిద్యుత్ ఉత్పత్తికీ తిప్పలు తప్పేలా లేవు. ఆ సవాళ్ళకు సంసిద్ధం కావాల్సిన అవసరాన్ని గణాంకాలు గుర్తు చేస్తున్నాయి.

దేశం మొత్తం మీద రిజర్వాయర్ల నిల్వ సామర్థ్యంలో కేవలం 30 శాతం వరకే ప్రస్తుతం నీళ్ళున్నాయని లెక్కలు చెబుతున్నాయి. ఇది గత ఏడాది కన్నా తక్కువ. అందుకే ఇప్పుడింతగా ఆందోళన. వర్షాకాలంలో 2018 తర్వాత అతి తక్కువ వర్షాలు పడింది గత ఏడాదే. దానికి తోడు ఎల్‌నినో వాతావరణ పరిస్థితి వల్ల గత వందేళ్ళ పైచిలుకులో ఎన్నడూ లేనంతగా నిరుడు ఆగస్టు గడిచిపోయింది. వర్షాలు కురిసినా, కొన్నిచోట్ల అతివృష్టి, మరికొన్నిచోట్ల అనావృష్టి. ఇవన్నీ కలిసి దుర్భిక్ష పరిస్థితులు ఏర్పడ్డాయి. దీర్ఘకాలంగా వర్షాలు కొరవడడంతో నీటి నిల్వలు తగ్గి, అనేక ప్రాంతాలు గొంతు తడుపుకొనేందుకు నోళ్ళు తెరుస్తున్నాయి. హెచ్చిన ఉష్ణోగ్రతలు, తీవ్రమైన వడగాడ్పులు సైతం నీటిమట్టాలు వేగంగా పడిపోవడానికి కారణమయ్యాయి.

దేశంలో తూర్పు ప్రాంతంలోని అస్సామ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్ లాంటి రాష్ట్రాల్లో నీటి నిల్వలు కొంత మెరుగ్గా ఉన్నాయి కానీ, మిగతా ప్రాంతాల్లో పరిస్థితి అంత ఆశాజనకంగా లేదు. ప్రధానంగా తూర్పు, దక్షిణ భారత ప్రాంతాల్లో ఈ ప్రభావం అమితంగా కనిపిస్తోంది. కర్ణాటక, తమిళనాడు, కేరళతో పాటు తెలుగు రాష్ట్రాలకూ తిప్పలు తప్పడం లేదు. దక్షిణాదిలో దాదాపు 42 జలాశయాలను సీడబ్ల్యూసీ పర్యవేక్షిస్తుంటుంది. గత ఏడాది ఇదే సమయానికి వాటిలో 29 శాతం దాకా నీళ్ళున్నాయి. దశాబ్ద కాలపు సగటు గమనిస్తే, ఈ సమయానికి కనీసం 23 శాతమన్నా నీళ్ళుండేవి. కానీ, ఈ ఏడాది కేవలం 17 శాతానికి తగ్గిపోయాయి. దాన్నిబట్టి ప్రస్తుత గడ్డు పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. గుజరాత్, మహారాష్ట్రలున్న పశ్చిమ భారతావనిలోనూ అదే పరిస్థితి. అక్కడ సీడబ్ల్యూసీ పర్యవేక్షించే 49 రిజర్వాయర్లలో పదేళ్ళ సగటు 32.1 శాతం కాగా, నిరుడు నీటినిల్వలు 38 శాతం ఉండేవి. కానీ, ఈసారి అది 31.7 శాతానికి పడిపోవడం ఆందోళన కలిగిస్తోంది.

ఈ ఏడాది మధ్య, ఉత్తర భారతావనుల్లోనూ జలాశయాల్లో నీళ్ళు అంతంత మాత్రమే. అక్కడ చారిత్రక సగటు నిల్వలతో పోలిస్తే, ఈసారి బాగా తక్కువగా ఉన్నాయట. మొత్తం మీద దేశంలోని ప్రధాన నదీపరివాహక ప్రాంతాల రీత్యా చూస్తే... నర్మద, బ్రహ్మపుత్ర, తాపీ నదీపరివాహక ప్రాంతాల్లో పరిస్థితి మాత్రం సాధారణ నిల్వస్థాయుల కన్నా మెరుగ్గా ఉంది. అయితే, కావేరీ నదీ పరివాహక ప్రాంతం, అలాగే మహానది, పెన్నా నదులకు మధ్యన తూర్పు దిశగా ప్రవహించే పలు నదీ క్షేత్రాలు తీవ్రమైన లోటును ఎదుర్కొంటున్నాయి. ఎండలు ముదిరి, వేసవి తీవ్రత హెచ్చనున్న నేపథ్యంలో రానున్న రోజుల్లో పరిస్థితులు మరింత గడ్డుగా మారే ప్రమాదం లేకపోలేదు.

ఇప్పటికే ఇవన్నీ రోజువారీ జీవితాన్ని ప్రభావితం చేస్తున్నాయి. బెంగళూరు కొద్ది వారాలుగా తీవ్ర నీటి ఎద్దడి సమస్యలో కూరుకుపోయింది. విషయం జాతీయ వార్తగా పరిణమించింది. ఇక, తమిళనాట పలు ప్రాంతాల్లో నెర్రెలు విచ్చిన భూములు, ఎండిన జలాశయాలు, తాగునీటి కొరతతో బిందెడు నీళ్ళ కోసం ప్రజలు నిత్యం ఇబ్బంది పడుతున్న దృశ్యాలు ప్రత్యక్షమవుతున్నాయి. సహజంగానే నిత్యజీవితంతో పాటు వ్యవసాయ కార్యకలాపాలనూ ఈ నీటి నిల్వల కొరత బాధిస్తోంది. తగిన నీటి వసతి లేక వివిధ రకాల పంటలు, తోటలు దెబ్బతింటున్నాయి. ఇవాళ్టికీ భారత ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయ రంగం కీలకం. జలాశయాల్లో తగ్గిన నీటితో అది పెను సవాళ్ళను ఎదుర్కొంటోంది. ఇప్పటికీ మన దేశంలోని సేద్యపు భూముల్లో దాదాపు సగం వర్షపు నీటిపైనే ఆధారపడ్డాయి. రానున్న వర్షాకాలంలో సాధారణ స్థాయికి మించి వర్షపాతం నమోదవుతుందని అంచనా వెలువడింది. ఫలితంగా, ఋతుపవనాలు ఇప్పుడున్న చిక్కులను తొలగిస్తాయన్నది ఆశ.

నిజానికి, దేశంలో జలవిద్యుదుత్పత్తి సైతం తగ్గుతూ వస్తోంది. విద్యుచ్ఛక్తి గిరాకీ విపరీతంగా ఉన్నప్పటికీ, గత ఆర్థిక సంవత్సరం తొలి పది నెలల్లో హైడ్రోపవర్ జనరేషన్ 17 శాతం పడిపోయింది. ఆ మాటకొస్తే, తగ్గుతున్న జలాశయాల నిల్వలు, పెరుగుతున్న ప్రజల నీటి అవసరాల రీత్యా గత కొన్ని దశాబ్దాలుగా ఆసియాలో, ప్రధానంగా చైనా, భారత్‌లలో జలవిద్యుదుత్పత్తి తగ్గుతోంది. ఈ పరిస్థితుల్లో జలసంరక్షణ కీలకం. ప్రభుత్వాలు, పాలకులు తక్షణం స్పందించి, దిద్దుబాటు చర్యలు చేపట్టకపోతే కష్టం. గృహవినియోగం మొదలు వ్యవసాయ పద్ధతులు, పారిశ్రామిక కార్యకలాపాల దాకా అన్ని స్థాయుల్లోనూ నీటి వృథాను తగ్గించి, ప్రతి నీటిబొట్టునూ ఒడిసిపట్టుకోవడం ముఖ్యం. నీటి నిల్వ, పంపిణీలు సమర్థంగా సాగేలా చూడాలి. సుస్థిర వ్యవసాయ విధానాలు, పంటల వైవిధ్యంతో నీటి వినియోగాన్ని తగ్గించాలి. ఎప్పుడైనా వర్షాలు లేక, దుర్భిక్షం నెలకొన్నా తట్టుకొనే సామర్థ్యం పెంపొందించుకోవాలి. నీటి పొదుపు, ఇంకుడు గుంతల ఆవశ్యకత నుంచి వర్షపునీటి నిల్వల దాకా అన్నిటిపై ప్రజా చైతన్యం కలిగించాలి. గడ్డుకాలం కొనసాగితే, భవిష్యత్తులో నీటి కోసం యుద్ధాలు జరుగుతాయని నిపుణులు హెచ్చరిస్తున్న నేపథ్యంలో సత్వరమే మేలుకోవాలి.

పశ్చిమాసియా ఘర్షణ ఆర్థికానికి చేటే!

విశ్లేషణ



సుష్మా రామచంద్రన్

భారీ ఆర్థిక వ్యవస్థల కంటే భారత్ మెరుగైన వృద్ధి రేటు నమోదు చేయగల సమయంలో ఇరాన్, ఇజ్రాయెల్‌ల మధ్య ఘర్షణ మొదలైంది. గల్ఫ్ ముడిచమురుపై భారత్ ఎక్కువగా ఆధారపడుతున్న నేపథ్యంలో రవాణాలో వచ్చే ఇబ్బంది ఏదైనా మన ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపడం ఖాయం. పైగా యుద్ధం ముదిరితే ప్రపంచవ్యాప్తంగా ముడిచమురు ధరలు కొండెక్కుతాయి. అత్యధిక లాభాలనిచ్చే యూరోపియన్ మార్కెట్లకు భారత్ తన సరుకులు రవాణా చేయడం కూడా కష్టమవుతుంది. ఇప్పుడు అసలు ప్రశ్న ఏమిటి అంటే... పశ్చిమాసియా ఘర్షణల ప్రభావం నుంచి మన ఆర్థిక వ్యవస్థను రక్షించుకునేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోగలదా అన్నది!

పశ్చిమాసియాలో ఇటీవలి పరిణామాలు భారత్ లాంటి వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలకు ప్రమాదకరంగా పరిణమిస్తున్నాయి. తీవ్రత, నష్టం ఏమిటన్నవి ఇంకా అంచనా వేయాల్సే ఉన్నా ఈ ఆర్థిక సంవత్సరంలో బాహ్య పరిణామాలు మన ఆర్థిక వ్యవస్థకు అతిపెద్ద ముప్పు కాగలవని మాత్రం కచ్చితంగా చెప్పవచ్చు. ఉక్రెయిన్, రష్యా మధ్య 2022లో యుద్ధం మొదలైన తరువాత పలు దేశాల్లో పరిస్థితులు మారినట్లే పశ్చిమాసియా పరిణామాలు కూడా అంతర్జాతీయంగానే కాకుండా, స్థానికంగానూ కలకలం సృష్టించనున్నాయి. పరిస్థితి సద్దుమణగకుంటే... లేదా మరింత దిగజారితే ఇప్పటికే ఎదురవుతున్న పలు సవాళ్లను తట్టుకోవడం కష్టమని స్వయంగా కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఇటీవల ఒక ఇంటర్వ్యూలో పేర్కొనడం ఇక్కడ ప్రస్తావనార్హం. అంతేకాదు... కొన్ని అసందిగ్ధ పరిస్థితులు ఎదుర్కోవాల్సి రావచ్చు అని కూడా ఆమె సూచనప్రాయంగా తెలిపారు. సప్లై చెయిన్‌లో వచ్చే ఇబ్బందుల వల్ల నిత్యావసరాల ధరలు పెరిగే అవకాశముందని అంటున్నారు కేంద్ర మంత్రి.

ఆర్థిక పరిపుష్టి మార్గంలో కూడా కొన్ని అడ్డంకులు ఉన్నాయన్న కేంద్ర ఆర్థికశాఖ మంత్రి వ్యాఖ్యలు అర్థం చేసుకోదగ్గవే. ప్రపంచంలోని భారీ ఆర్థిక వ్యవస్థల కంటే భారత్ మెరుగైన వృద్ధి రేటు నమోదు చేయగల సమయంలో ఇరాన్, ఇజ్రాయెల్‌ల మధ్య ఘర్షణ మొదలైంది. ఈ ఆర్థిక సంవత్సరంలో జీడీపీ(స్థూల జాతీయోత్పత్తి) 7 శాతం కంటే ఎక్కువ ఉండవచ్చునని ప్రభుత్వం ఉత్సాహంగా ఉన్న వేళ అంతర్జాతీయ సంస్థలు కూడా తమ అంచనాలను సవరించుకుంటున్న విషయం తెలిసిందే. ఇంటర్నేషనల్ మానెటరీ ఫండ్ (అంతర్జాతీయ ద్రవ్యనిధి – ఐఎంఎఫ్) ఇటీవలే భారత్ జీడీపీ వృద్ధిరేటును 6.5 నుంచి 6.8 శాతానికి సవరించింది. ప్రపంచ బ్యాంకు కూడా 6.4 నుంచి 6.6 శాతానికీ, 'స్టాండర్డ్ అండ్ పూర్ గ్లోబల్' 6.4 నుంచి 6.8 శాతానికీ ఈ ఆర్థిక సంవత్సరపు భారత జీడీపీ రేటును సవరించాయి. అయితే ఈ అద్భుతమైన పురోగతిని అంతర్జాతీయ అంశాలు నిరాశాపూరితం చేసే అవకాశం ఉంది. రానున్న వారాల్లో పశ్చిమాసియా ప్రాంతంలో పరిస్థితులు ఒక దశ దాటాయంటే మాత్రం ఇప్పటివరకూ హెచ్చరికలు అనుకుంటున్న పలు ఘటనలు వాస్తవం కావచ్చు.

ఒకవేళ ఇరాన్ తన హోర్ముజ్ జలసంధి ద్వారా ముడిచమురు, సహజవాయువు రవాణాలను నిలిపివేసిందని అనుకుందాం. పెర్షియన్, ఒమాన్ గల్ఫ్‌లను కలిపే ఈ సన్నటి రవాణా మార్గాన్ని అత్యంత కీలకమైన చమురు రవాణా మార్గంగా యూఎస్ ఎనర్జీ ఇన్ఫర్మేషన్ ఏజెన్సీ గుర్తించింది. పర్షియన్ గల్ఫ్ నుంచి రవాణా అయ్యే ముడిచమురులో 80 శాతం ఈ జలసంధి ద్వారానే ఖండాలు మారుతుంది. భారత దేశం కూడా ఈ ప్రాంతపు ముడిచమురుపై ఎక్కువగా ఆధారపడుతున్న నేపథ్యంలో రవాణాలో వచ్చే ఇబ్బంది ఏదైనా మనపై తీవ్ర ప్రభావం చూపడం ఖాయం. భారత్ ఉపయోగించే ముడిచమురులో 30 శాతం వరకూ రష్యా నుంచే వస్తున్నా మిగిలిన మొత్తం సౌదీ అరేబియా, పశ్చిమాసియా, యూఏఈ వంటి దేశాల నుంచే వస్తూండటం గమనార్హం. హోర్ముజ్ జలసంధి ఎంత కీలకమో దీనిద్వారా అర్థం చేసుకోవచ్చు.



రెండో అంశం... పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పెరిగితే సూయిజ్ కాలువను కూడా మూసివేసే అవకాశం ఉంది. ఆసియా నుంచి ఎర్ర సముద్రం మీదుగా ఈ కాలువకు వెళ్లే మార్గం బాబ్ ఎల్-మందేబ్ అనే చిన్న కాలువ దగ్గరి నుంచి మొదలవుతుంది. యెమెన్ కేంద్రంగా పనిచేసే హౌతీ తిరుగుబాటుదారులు దాడులకు పాల్పడుతున్న ప్రాంతమిదే. వీరంతా హమాస్‌కు మద్దతుగా ఉన్నవారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే రవాణా కొంత 'కేప్ ఆఫ్ గుడ్‌హోప్' (దక్షిణాఫ్రికా) మీదుగా మళ్లింది. ఫలితంగా రవాణ ఖర్చులు పెరిగిపోవడమే కాదు... సమయం కూడా ఎక్కువవుతోంది. పరిస్థితి ముదిరితే అత్యధిక లాభాలనిచ్చే యూరోపియన్ మార్కెట్లకు భారత్ తన సరుకులు రవాణా చేయడం కష్టమవుతుంది. భౌగోళిక రాజకీయ ఒత్తిళ్ల వల్ల ఎగుమతులు స్తంభించిపోతే వాణిజ్య ప్రవాహాలు తీవ్రస్థాయిలో ప్రభావితమవుతాయి.

మూడో ప్రమాదం ఇంకోటి ఉంది. యుద్ధం ముదిరితే ప్రపంచ వ్యాప్తంగా ముడిచమురు ధరలు కొండెక్కుతాయి. బారెల్‌కు 75-80 డాలర్ల అత్యంత తక్కువ శ్రేణి ధరలు ఇప్పటికే లేకుండాపోయాయి. ప్రస్తుతం బ్రెంట్ ముడిచమురు ధరలు 87 నుంచి 89 డాలర్ల మధ్య ఉన్నాయి. ఇప్పటికైతే ఇజ్రాయెల్, ఇరాన్‌ల మధ్య ఘర్షణ ఈ ధరల మీద పెద్దగా ప్రభావం చూపలేదు. కానీ ఇంకొంచెం తీవ్రమైతే అవి పెరగడం ఖాయం.

ముడిచమురు ధరలు పెరిగితే ఏమవుతుందో మనందరికీ తెలుసు. కేంద్ర ప్రభుత్వ ఖర్చులు పెరిగిపోతాయి. కరెంట్ అకౌంట్‌పై ఒత్తిడి పెరుగుతుంది. ద్రవ్యోల్బణాన్ని ఎదుర్కొనేందుకు పెట్రోలు, డీజిల్ ధరలు పెంచాలని చమురు కంపెనీలు ఇప్పటికే కోరుతూండటం గమనార్హం. ఇది బహుశా ఎన్నికల తరువాతే జరగవచ్చు. అయినా, ఆర్థిక వ్యవస్థపై దుష్ప్రభావం పడటం ఖాయం. ముడిచమురుకు మనం పెట్టే ఖర్చు మాటలా ఉన్నా... పశ్చిమాసియా మీద అలుముకున్న యుద్ధమేఘాలు తొలగకపోతే మన వ్యూహాత్మక అవసరాల కోసం స్థిరంగా చమురు అందుబాటులో ఉండటమూ అత్యంత కీలకమే. మన దేశ చమురు అవసరాల్లో 80 శాతం దిగుమతులతోనే తీరుతున్నాయన్న వాస్తవాన్ని గుర్తుంచుకోవాలి.

ఇప్పుడు అసలు ప్రశ్న ఏమిటి అంటే?... పశ్చిమాసియా ఘర్షణల ప్రభావం నుంచి మన ఆర్థిక వ్యవస్థను రక్షించుకునేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోగలదా? అన్నది. ప్రస్తుతం మన చేతుల్లో ఏమీ లేదు కానీ... మనకు మిత్రదేశాలే అయిన ఇజ్రాయెల్, ఇరాన్‌లకు నిగ్రహం పాటించమని కోరడం మాత్రం చేయదగ్గ పనే. ముడిచమురు విషయానికి వస్తే ఇటీవలి కాలంలో వేర్వేరు మార్గాల ద్వారా కొనుగోలు చేయడం కొంచెం ఎక్కువైంది. అలాగని గల్ఫ్ నుంచి వచ్చే లోటు మొత్తం భర్తీ అవుతుందని కాదు. కానీ ఈ మార్గాల గుండా వచ్చే ఇతర సరుకుల విషయంలో మాత్రం ప్రత్యామ్నాయాలు వెతకడం అసాధ్యం. కానీ ఈ ప్రవాహానికి ఆటంకాలు ఎదురుకావొచ్చు. ఇలాంటి పరిణామాలే ఎదురైతే రానూ పోనూ సరుకుల ఖర్చులు తడిసి మోపెడవుతాయి.

ఘర్షణ తాలూకు ఇతర ప్రభావాలను ఇప్పుడే అంచనా వేయలేము. కానీ ఉదాహరణకు రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మొదలైనప్పుడు వేర్వేరు లోహాల ధరలు అమాంతం పెరిగాయి. సన్‌ఫ్లవర్ నూనెలు దొరక్కుండా పోయాయి. ఇలాగే పశ్చిమాసియాలో యుద్ధం లాంటి వాతావరణం ఏదైనా ఏర్పడితే భారత ఆర్థిక వ్యవస్థపై అనూహ్య పరిణామాలు తప్పకుండా ఉంటాయి. నిజానికి ప్రపంచీకరణ నేపథ్యంలో ఇలాంటి ఇబ్బందుల నుంచి తప్పించుకోవడం ఏ దేశానికీ సాధ్యం కాదు. అందుకే... పశ్చిమాసియా ప్రాంతంలో అత్యంత త్వరగా శాంతి, సాధారణ పరిస్థితులు నెలకొనాలని మాత్రమే ఎవరైనా కోరుకోగలిగేది!

వ్యాసకర్త సీనియర్ ఫైనాన్షియల్ జర్నలిస్ట్
('ద ట్రిబ్యూన్' సౌజన్యంతో)

సోషల్ మీడియా

సోషల్ నెట్ వర్కింగ్ వెబ్‌సైట్లు ఫేస్‌బుక్, ట్విట్టర్‌లలో సెలబ్రిటీల 'మనసులోని మాట'లు తాజాగా ఇలా...!

తెలిసీ అనుమతిస్తారా?



జేడీఎస్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ చాలా మంది మహిళలను లైంగికంగా బాధించిన వేలాది (2,976) వీడియోలు పెన్‌డ్రైవ్ నుంచి బయటి కొచ్చాయి. ఇవన్నీ ఆయన ఫోన్లో రికార్డు అయినవి. దిగ్భ్రాంతికరం ఏమిటంటే, పెన్‌డ్రైవ్ లీక్ అయినప్పటి నుంచీ బీజేపీ (జేడీఎస్ మిత్రపక్షం) అగ్ర నాయకులకు విషయం తెలును. అయినా లోక్‌సభ ఎన్నికల పోటీలో ఉండనిచ్చారు.

– మహమ్మద్ జుబేర్, ఫ్యాక్ట్ చెకర్

సైన్యమే పంపింది!



నాకు ఆశ్చర్యం కలిగించేది ఏమంటే, 25 ఏళ్ల తర్వాత కూడా చాలామంది పాత్రికేయులు, కార్గిల్ యుద్ధ కాలంలో చొరబాట్లకు కారణం పాకిస్తానీ ముజాహిదీన్ అని రాయడం! అది తప్పు. అది భారత మిలిటరీ యుద్ధ చరిత్రనే వక్రీకరిస్తుంది. చొరబాట్లకు కారణం పాకిస్తాన్ నిజ సైనిక యూనిట్లు!

– వేద్ మాలిక్, మాజీ ఆర్మీ చీఫ్

అతివాదపు అడ్డా యూరప్



"నిర్ణయ లేమి వల్ల, 'పొలిటికల్లీ కరెక్ట్'గా ఉండటం వల్ల ర్యాడికల్ అతివాదులు, తీవ్ర వాదులు అత్యంత ఎక్కువగా యూరప్ నుంచి వచ్చే రోజొకటి వస్తుంది" అన్నారు 2017లో యూఏఈ విదేశాంగ మంత్రి షేక్ అబ్దుల్లా బిన్ జాయేద్. ఎంత గట్టి సందేశం! (జర్మనీలోని హ్యామ్‌బర్గ్‌లో ఇస్లామిక్ స్టేట్ కావాలంటూ నిరసన జరిగిన నేపథ్యంలో.)

– హసన్ సజ్వానీ, యూఏఈ వ్యాఖ్యాత

ఒకే ఒక్క నటుడు



సినిమాకు ఇచ్చిన గొప్ప తోడ్పాటుకు గానూ బోల్డంత ప్రేమ, ఆరాధనలతో ప్రియాతిప్రియమైన ఇర్ఫాన్ ఖాన్‌ను గుర్తుచేసుకుంటున్నా(ఏప్రిల్ 29న వర్ధంతి). తన అభినయ వైవిధ్యంతో నన్ను ఆందోళనకు గురి చేసేంత దగ్గరగా వచ్చిన నటుడు బహుశా ఆయనొక్కరే. ఆయన ఆత్మను దేవుడు దీవించుగాక.

– అదిల్ హుస్సేన్, నటుడు

ఆ సూత్రమే మంత్రం



ఇండియాలో అమ్ముతున్న చాలా 'ఓఆర్ఎస్' ద్రావణాలు ఫేక్. ఈ కంపెనీలు ఓఆర్ఎస్ ట్రేడ్‌మార్క్‌ను వాడుకుంటున్నాయి. చక్కెర ఎక్కువగా, ప్రమాదకరమైన స్థాయిలో తక్కువగా సోడియం ఉంటాయి. వీటివల్ల చాలామంది పిల్లలు మెదడువాపుతో ఐసీయూల్లో చేరాల్సి వచ్చింది. 'డబ్ల్యూహెచ్ఓ' సూత్రం ఆధారంగా తయారయ్యేదే నిజమైన ఓఆర్ఎస్ అని గుర్తించాలి.

– రేవంత్ హిమత్‌సింగ్‌కా, ఫుడ్ యాక్టివిస్ట్

ఇన్ బాక్స్

సంతోషంగా లేని శ్రామికుడు

దేశంలో కార్మికులు అసంతృప్తితో, అర్ధాకలితో ఉన్న వేళ 'మే డే'ని జరుపుకోబోతున్నాం. ఎన్నో ఉద్యమాలూ, త్యాగాల ఫలితంగా వచ్చిన కార్మికుల హక్కులు మళ్లీ హరించే పరిస్థితులు దేశంలో కనిపిస్తున్నాయి. పరిశ్రమలు మూసివేతకు గురవుతున్నాయి. 19వ శతాబ్దంలో పారిశ్రామిక విప్లవం ఫలితంగా అమెరికా, యూరప్‌లలో పరిశ్రమలు ఇబ్బడిముబ్బడిగా పెరిగాయి. అత్యధిక లాభాల కోసం పెట్టుబడిదారులు కార్మికుల శ్రమను విచక్షణా రహితంగా దోచుకునే వారు. రోజుకు 16 గంటల నుండి 20 గంటలు పని చేయించే వారు. ప్రశ్నించిన కార్మికులను ఇబ్బందులకు గురిచేసేవారు. దీంతో కార్మిక సంఘాల నిర్మాణం జరిగింది.

అమెరికాలోని ఫిలడెల్ఫియా నగరంలో కార్మికులు 1806లో 'మెకానిక్ యూనియన్' పేరిట సంఘాన్ని ఏర్పాటు చేసుకొని పని గంటలను తగ్గించాలనీ, యూనియన్‌లను గుర్తించాలనీ, పనికి తగ్గ వేతనాలు ఇవ్వాలనీ, పరిశ్రమల్లో కనీస వసతులు కల్పించాలనీ, కార్మికులకు తగిన విశ్రాంతి ఇవ్వాలనీ పోరాటం మొదలు పెట్టారు. పోరాటం బ్రిటన్, జర్మనీ, ఫ్రాన్స్, అమెరికాలోని ఇతర ప్రాంతాలకూ విస్తరించింది. 1818లో ఇంగ్లాండ్‌లోని స్టాల్ పోర్ట్ పట్టణం బట్టల ఫ్యాకరీలో కార్మికులు సమ్మెకు దిగారు. లయన్స్ పట్టణంలో 1831-1834లో కార్మికులు తిరగబడ్డారు. 1848లో ప్యారిస్ పోరాటాలు జరిగాయి.

జర్మనీ, ఆస్ట్రేలియా కార్మికులు తిరగ బడ్డారు. పారిస్‌లో సమ్మెలు జరిగాయి. 1886 మే ఒకటిన అమెరికాలోని చికాగోలో 18 గంటల పని విధానాన్ని వ్యతిరేకిస్తూ 8 గంటల పని విధానాన్ని ప్రవేశ పెట్టాలని కార్మికులు సమ్మెకు దిగారు. ఈ సందర్భంగా జరిగిన కాల్పుల్లో అనేకమంది కార్మికులు మరణించారు. ఈ ఉద్యమం ఫలితంగా 8 గంటల పని విధానాన్ని సాధించు కోవడం జరిగింది. భారత్‌లో 1923 మే 21న 'లేబర్ కిసాన్ పార్టీ ఆఫ్ హిందూస్థాన్' ఆధ్వర్యంలో మొదటిసారి మద్రాస్‌లో 'మే డే' ఉత్సవాలు జరుపుకోవడం ప్రారంభం అయింది.

స్వాతంత్ర్యానంతరం దేశంలో ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో పరిశ్రమల స్థాపన పెరగడంతో కార్మికులు – ఉద్యోగుల సంఖ్య గణనీయంగా పెరిగింది. కానీ స్వాతంత్ర్య అమృతోత్సవాల నాటికి అనేక పరిశ్రమలు మూసివేతకు గురికావడం శోచనీయం. భారత్‌లో కోల్ ఇండియా లాంటి ప్రభుత్వ రంగ సంస్థలతో పాటు దేశంలో 20 లక్షల రిజిస్టర్డ్ కంపెనీలు ఉండగా 2014 నుండి 2023 వరకు 7.5 లక్షల కంపెనీలు మూసివేతకు గురయ్యాయి. రెండున్నర కోట్ల మంది కార్మికులు ఉపాధి కోల్పోయారు. 277 ప్రభుత్వ రంగ సంస్థలలో 36 వరకు మూసి వేశారు. పాతిక సంస్థలను అమ్మి వేశారు. నష్టాల పేరిట సంస్థల్లోని ప్రభుత్వ వాటాలను కూడా అమ్మి వేశారు. లాభాలతో ఉన్న కోల్ ఇండియా నుండి 33 శాతం పెట్టుబడులను ఉపసంహరించుకొంది ప్రభుత్వం. 45 కోట్ల మంది అసంఘటిత, వలస కార్మి కుల పరిస్థితీ; 23.5 కోట్ల చదువుకున్న నిరుద్యోగుల పరిస్థితీ దీనంగా తయారయింది.

కార్మిక చట్టాలను సైతం కేంద్ర ప్రభుత్వం కోడ్‌లుగా మార్చేసి హక్కులను హరిస్తున్న కాలమిది. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవమైన 'మే డే'ను జరుపుకొంటున్నాం. కార్మికుల హక్కుల పరిరక్షణ పోరుకు మళ్ళీ చెయ్యెత్తి పిడికిలి బిగించి ముందుకు సాగాల్సిన అవసరాన్ని ఇది గుర్తు చేస్తోంది.

– ఎమ్‌డీ మునీర్, సీనియర్ జర్నలిస్ట్ ‌| 99518 65223
(రేపు అంతర్జాతీయ కార్మిక దినోత్సవం)

రెండు యుద్ధాలు – ఒక నాయకుడు

అభిప్రాయం



జాన్సన్ చోరగుడి

మేమంతా 'సిద్ధం' బస్సు యాత్ర ముగింపు సభలో జగన్ మోహన్ రెడ్డి చెప్పిన ఒకమాట ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా మధ్య తరగతిని ఆలోచనలో పడేసింది. 'ఈ సభ నుంచి మీరు మీ ఇళ్ళకు వెళ్ళాక, మీ కుటుంబ సభ్యులు అందరూ: పిల్లలూ, అవ్వాతాతలతో సహా కలిసి కూర్చుని ఎవరికి ఓటు వేయాలో చర్చించుకోండి...' అన్నారు. ఈ మాట విన్నాక, ప్రతి ఒక్కరూ ఆలోచనలో పడ్డారు. ఇన్నాళ్ళూ 'నా వల్ల మేలు జరిగితే నాకు ఓటు వేయండి' అని చెప్పిన సీఎం, ఇప్పుడు అదే మాటను మీ కుటుంబంలో అందరూ ఒక మాట అనుకొని ఒక నిర్ణయానికి రండి, అని దీన్ని ఒక 'హోమ్లీ ఎఫైర్'గా మార్చారు. ఓటర్లు పోలింగ్ బూత్ లోకి వెళ్ళడానికి ఇంకా మూడు వారాలు సమయం ఉండగా ఆయన ఇటువంటి కొత్త పనిని వాళ్లకు అప్పగించారు.

వినడానికి ఇది సాదాసీదాగా ఉన్నప్పటికీ, 'పిల్లలూ, అవ్వాతాతలతో సహా కలిసి కూర్చుని...' అని అనడం ద్వారా జగన్ దీన్ని ఒక ఇంట్లో మూడు తరాలు కలిసి కూర్చుని చేసే నిర్ణయంగా మార్చారు. జగన్ చెప్పాడు– 'కొన్ని కొంచెం మాత్రం పెంచి ఇంతకు ముందు ఇచ్చినవన్నీ మళ్ళీ ఇస్తాడంట...' అనేది వారి చర్చలో కీలకం అవుతుంది. అయితే వారి 'నిర్ణయం' ఏమిటి? అనే విషయం వద్దకు వచ్చేసరికి మూడు తరాల్లో కూడా యువతరం (ఎమర్జింగ్ జెనరేషన్) ఏమనుకుంటున్నది అనేది ప్రధానం అవుతున్నది.

ఏప్రిల్ చివరి వారంలో వైఎస్సార్‌సీపీకి ఉన్న అదృశ్యశక్తి ఏమిటో విశాఖ జిల్లా భీమిలి 'సోషల్ మీడియా వారియర్స్' సదస్సులో దృశ్యమానం అయింది. ఇన్నాళ్ళూ జగన్ కోసం స్వచ్ఛందంగా పనిచేసిన అదృశ్య 'కేడర్' ఇది. స్వచ్ఛందంగా 'సోషల్ మీడియా వారియర్స్' ఈ పార్టీని ఇలా 'ఓన్' చేసుకోవడానికి మూడు కారణాలు కనిపిస్తున్నాయి. ఒకటి– తమ సామాజిక వర్గాల వారు చిన్నదో పెద్దదో ఏదో ఒక రాజకీయ పదవితో ఈ ప్రభుత్వంలో గుర్తింపును పొందడం. రెండు – సంస్కరణల వల్ల పరిపాలన వ్యవస్థ వారి సమీపానికి రావడం. మూడు – మొదటి ఐదేళ్లలోనే 'రియాల్టీ'గా కనిపిస్తున్న 2019 ఎన్నికల వాగ్దానాలు. వీటిని మించి విభజిత ఆంధ్రప్రదేశ్ కొత్త రాష్ట్రంగా రూపాంతర (ట్రాన్స్‌ఫార్మింగ్) దశలో ఉన్నప్పుడు, తమ కొత్త రాష్ట్రం ఎలా ఉండాలి? అనే భావన, దాన్ని వాస్తవం చేసే నాయకుడు ఎవరు? ప్రభుత్వం ఏది? అనే విషయంలో యువత ఇప్పుడు పూర్తి స్పష్టతతో ఉంది.



ఎన్నికలు అనేసరికి తమ పార్టీల ప్రాధాన్యతల ఎంపికలో 'కన్ఫ్యూజన్'కు గురి అవుతున్నది ఎవరు? వాటిని నిజాయతీగా అర్థం చేసుకుంటున్నది ఎవరు? అనేది వాళ్లకు ఇప్పుడు పూర్తిగా అర్థమైంది. ఎన్నికల ముందు 'సీట్ల' కోసం జరిగిన కొందరి పార్టీల మార్పు, నిరుపేదలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం ఇచ్చే ప్రయత్నాలను పబ్లిగ్గా అవహేళన చేస్తున్న తీరు, వారి దృష్టిని దాటిపోయేవి కాదు. అందుకే, కేవలం పార్టీ పట్ల రాజకీయ అభిమానం ఉంచుకోవడమే కాకుండా, నాయకుడి పట్ల యువత దాన్ని బహిరంగంగా వ్యక్తం చేసే తీరులో మునుపు ఎన్నడూ మనం చూడని వ్యక్తీకరణ ఒక 'హై వోల్టేజ్' దేహభాషగా స్పష్టంగా కనిపిస్తున్నది.

ఈ కసి వెనుక ఉన్న కారణాల కోసం చూసినప్పుడు రెండు ప్రధాన అంశాలు కనిపిస్తాయి. మొదటిది – ప్రభుత్వం నుంచి అందే మేలు ఏదైనా నిర్ణయాధికారం స్థానిక ఆధిపత్య వర్గాల చేతిలో నుంచి ఇప్పుడు అది సాంకేతికం అయింది. ఊళ్ళోని గ్రామ సచివాలయాల సిబ్బంది, 'వలంటీర్ల' వద్దకు 'ఆన్‌లైన్'లో అది చేరువయింది. దాన్ని ఆక్షేపిస్తూ ఏదో వంకతో ఆ సేవలను ఆపాలనే వర్గాల నైజం కూడా అర్థమైంది. జరుగుతున్న 'యుద్ధం'లో నిర్లక్ష్యిత, లేదా వర్ధమాన సమాజాల్లోని యువత ఇది తమ నిశ్శబ్ద విజయం అనుకొంటున్నారు.

రెండవది – 'గడచిన ఇరవై ఏళ్లుగా చిన్న'బ్యాగ్' భుజాన వేసుకుని కాళ్ళకు చక్రాలు కట్టుకుని, దేశంలో ఎక్కడ పని దొరికితే అక్కడికి జీవిక వెతుక్కుంటూ వెళ్ళాము. ఇక ముందు మాకు ఈ తిరుగుడు తగ్గాలి. దిగువ మధ్య తరగతి, మధ్యతరగతి వర్గాల్లో కుటుంబం అంతా కనీసం సమీపంగా కలిసి జీవించే పరిస్థితి రావాలి' అనేది వారి ఆకాంక్ష. ఇప్పుడు ఉన్న ఈ– 'ఫీల్ గుడ్' వాతావరణంతో పాటుగా, వేగవంతమైన అభివృద్ధి కోసం ఇప్పటికే సిద్ధమైన 'లాజిస్టిక్స్', వాటికి తోడుగా విస్తరిస్తున్న మౌలిక వసతుల వల్ల ఇక ముందు ఉపాధి అవకాశాలు ఇక్కడే మెరుగవుతాయని కొత్త పార్టీ ప్రణాళిక చూశాక వాళ్ళు బలంగా నమ్ముతున్నారు.

వ్యాసకర్త అభివృద్ధి–సామాజిక అంశాల వ్యాఖ్యాత

యమ నియమాలు

మన భారతీయ సంస్కృతిలో సమాజ శ్రేయస్సుకూ, వ్యక్తి శ్రేయస్సుకూ అనుసరించవలసిన నియమాలు నిర్దేశితమై ఉన్నాయి. ముఖ్యంగా పతంజలి అష్టాదశ యోగసూత్రాల్లోని 'యమ', 'నియమ' సూత్రాలు ఇటువంటివే. యమ అంటే అహింస, సత్యం, అస్తేయం, బ్రహ్మచర్యం, అపరిగ్రహం అనే నియమాలు. ఈ ఐదింటిని పాటించటం వల్ల సమాజ శాంతి, సంక్షేమం సాధ్యమవుతుంది.

అహింసను జీవన సూత్రంగా అలవర్చుకుంటే నేటి హత్యలు, దాడులు, కొట్లాటలు, గొడవలు ఏవీ ఉండవు.



సత్యం పాటించటం వల్ల సమాజంలో అవినీతి, అన్యాయం ఉండవు కదా! అస్తేయం అంటే దొంగతనం చేయకుండుట. ప్రశాంత సమాజం ఉండాలంటే అస్తేయాన్ని పాటించాలి. బ్రహ్మచర్యం అంటే వివాహం చేసుకోకుండా ఉండటం అని కాదు అర్థం. వివాహం అయినప్పటికీ తన భార్యతో సహా స్త్రీలందరినీ మాతృస్వరూపులుగా భావించమని అర్థం. అపరిగ్రహం అంటే ఇతరుల వస్తువు కావాలని మనసులో కూడా కోరుకోకపోవటం.

నియమ అనగా – శౌచం, సంతోషం, తపస్సు, స్వాధ్యాయం, ఈశ్వర ప్రణిదానం అనే ఐదు నియమాల తోరణం. ఈ ఐదింటినీ పాటించడం వల్ల వైయక్తిక శాంతి, సుఖం సాధ్యమవుతాయి. శౌచం అనగా శుచి. కేవలం శారీరకంగానే కాదు, మానసిక శుభ్రత కూడా పాటించాలి. సంతోషం అంటే ఆనందంగా ఉండాలి అని అర్థం. ఉన్న దానితో సంతృప్తి చెందితే జీవితం ఆనందమయం అవుతుంది. తపస్సు అంటే ముక్కుమూసుకొని ధ్యానం చెయ్యమని కాదు అర్థం. ప్రతి పనినీ ఏకాగ్రతతో చేయటమే తపస్సు. అంతేకాదు శారీరక, మానసిక, వాచిక తపస్సుల గూర్చి కూడా భగవద్గీతలో చెప్పబడింది. స్వాధ్యాయం అంటే సద్గ్రంథ పఠనం. మంచి సాహిత్యం చదవటం వల్ల వ్యక్తిత్వ వికాసం అలవడుతుంది.

ఈశ్వర ప్రణిదానం అంటే నీ ప్రతి ఆలోచననూ, ప్రతి కర్మనీ భగవంతుని అర్పణగా భావిస్తూ చెయ్యటం. సర్వస్వం భగవంతునిదే అనే భావన వల్ల అహంకారం తొలగి మనిషి త్యాగ భావనతో జీవిస్తాడు. తద్వారా మానవుడు మోక్షాన్ని పొందవచ్చు.

– సాక్షి

గ్రహం అనుగ్రహం
శ్రీ క్రోధి నామ సంవత్సరం, ఉత్తరాయణం, వసంత ఋతువు, చైత్ర మాసం, **తిథి:** బ.సప్తమి రా.2.52 వరకు, తదుపరి అష్టమి, **నక్షత్రం:** ఉత్తరాషాఢ రా.1.39 వరకు, తదుపరి శ్రవణం, **వర్జ్యం:** ఉ.10.13 నుండి 11.45 వరకు, తదుపరి తె.5.28 నుండి 6.56 వరకు (తెల్లవారితే బుధవారం). **దుర్ముహూర్తం:** ఉ.8.08 నుండి 8.56 వరకు, తదుపరి రా.10.50 నుండి 11.38 వరకు, **అమృతఘడియలు:** రా.7.25 నుండి 8.46 వరకు; **రాహుకాలం:** ప.3.00 నుండి 4.30 వరకు, **యమగండం:** ఉ.9.00 నుండి 10.30 వరకు, **సూర్యోదయం:** 5.39, **సూర్యాస్తమయం:** 6.14.

సీఎం వైఎస్ జగన్ చేయూత.. పారిశ్రామికవేత్తలుగా మహిళలు

రాష్ట్రంలో నాలుగేళ్లలో మహిళలు సొంతంగా 2.17 లక్షల ఎంఎస్ఎంఈలు ఏర్పాటు

రూ.7,229.41 కోట్లు పెట్టుబడి.. టర్నోవర్ రూ.73,435.96 కోట్లు	కేంద్రం వద్ద నమోదు కాని మహిళా ఎంఎస్ఎంఈలు మరో 4.73 లక్షలు
	వీటి ద్వారా 6.22 లక్షల మందికి ఉద్యోగాలు
18.03 లక్షల మందికి ఉద్యోగాలు	కేంద్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ వెల్లడి

సాక్షి, అమరావతి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించిన చేయూతతో రాష్ట్రంలో మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదుగుతున్నారు. రాష్ట్రంలోని యువతకు ఉపాధి కల్పించేందుకు జగన్ ప్రభుత్వం ఎంఎస్ఎంఈలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోంది. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా (ఎంఎస్ఎంఈ) పరిశ్రమలు ఏర్పాటు చేసే వారికి పలు ప్రోత్సాహకాలు అందిస్తోంది. వీటిని సద్వినియోగం చేసుకుంటూ మహిళలు సొంతంగా ఎంఎస్ఎంఈలను ఏర్పాటు చేసి, మరికొందరికి ఉపాధి చూపుతూ ఆదర్శంగా నిలుస్తున్నారు. రాష్ట్రంలో గత నాలుగేళ్లలో అంటే.. 2022 జూలై నుంచి 2024 జనవరి వరకు రాష్ట్రంలో మహిళలు సొంతంగా 2,17,359 ఎంఎస్ఎంఈలను ఏర్పాటు చేసి నిర్వహిస్తున్నట్లు కేంద్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖే వెల్లడించింది. ఈ మహిళా ఎంఎస్ఎంఈల ద్వారా 1,8,03,672 మంది యువతకు ఉద్యోగాలు లభించాయని తెలిపింది. ఈ మహిళా ఎంఎస్ఎంఈల ఏర్పాటుకు రూ.7,229.41 కోట్లు పెట్టుబడిగా పెట్టారని, వీటి టర్నోవర్ రూ.73,435.96 కోట్లుగా ఉందని వెల్లడించింది. ఇవన్నీ అధికారికంగా ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖ వద్ద నమోదైన ఎంఎస్ఎంఈలు కాగా, ఇప్పటికీ నమోదు కాని ఎం



ఎస్ఎంఈలు రాష్ట్రంలో 2023 జనవరి 11 నుంచి 2024 జనవరి 31 వరకు ఒక్క ఏడాదిలోనే మరో 4,73,932 మహిళా ఎంఎస్ఎంఈలు ఏర్పాటు చేశారని, వీటి ద్వారా 6,,22,389 మందికి ఉద్యోగావకాశాలు లభించాయని పేర్కొంది. మహిళా యాజమాన్యంలోని ఎంఎస్ఎంఈలను ప్రోత్సహించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్ర మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ ఎంఎస్ఎంఈలకు ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రామ్ (పీఎంఈజీపీ) కింద క్రెడిట్ గ్యారెంటీ నిధి నుంచి ఆర్థిక సాయం అందిస్తున్నట్లు తెలిపింది. మహిళల్లో వ్యవస్థాపకతను ప్రోత్సహించడానికి నైపుణ్యాలను అమలు చేస్తోందని పేర్కొంది. ప్రత్యేకంగా మహిళల ఎంఎస్ఎంఈలను ఉద్యమం పోర్టల్లో రిజిస్ట్రేషన్‌కు ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తున్నట్లు పేర్కొంది.

పారిశ్రామికవేత్తలకు సీఎం జగన్ చేయూత

రాష్ట్రంలో వైఎస్ జగన్ ప్రభుత్వం కూడా సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలను పలు విధాలుగా ప్రోత్సహిస్తోంది. ముఖ్యంగా మహిళలు స్థాపించే ఎంఎస్ఎంఈలకు మరిన్ని ప్రోత్సాహకాలు అందిస్తోంది. దీంతో రాష్ట్రంలో మహిళలు పెద్ద ఎత్తున సూక్ష్మ, చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నారు. గత చంద్రబాబు ప్రభుత్వం ఎంఎస్ఎంఈలతో పాటు పరిశ్రమలకు రాయితీలు ఇవ్వకుండా పెద్ద ఎత్తున బకాయిలు పెట్టింది. దీంతో ఎంఎస్ఎంఈలు కోలుకోలేని దెబ్బతిన్నాయి. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి గత ప్రభుత్వ బకాయిలను కూడా చెల్లించడంతో పాటు ఎంఎస్ఎంఈలకు రూ.2,087 కోట్లు రాయితీలుగా చెల్లించారు. ముఖ్యంగా కోవిడ్ సమయంలో ఎంఎస్ఎంఈలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంది. దీంతో ఆ పరిశ్రమలన్నీ కోవిడ్ సంక్షోభం నుంచి కోలుకొని, నిలదొక్కుకోవడమే కాకుండా, రాష్ట్రంలో మరిన్ని పరిశ్రమల ఏర్పాటుకు మార్గం సుగమమైంది.

• శేషాచలం అడవుల్లో ఎర్ర చందనం దుంగలను అక్రమంగా తరలిస్తున్న స్మగ్లర్ల ముఠాపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేశారు. 101 ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకుని ఒకరిని అరెస్టు చేశారు. టాస్క్‌ఫోర్స్ ఎస్పీ పి.శ్రీనివాస్ వెల్లడించిన వివరాల ప్రకారం... కడప ఫారెస్ట్ డివిజన్‌లో ఎర్రచందనాన్ని అక్రమంగా తరలిస్తున్నారన్న సమాచారం వైఎస్సార్ జిల్లా అటవీ ప్రాంతం పోరుమామిళ్ల రేంజ్ పరిధిలో ఆదివారం విస్తృతంగా కూంబింగ్ చేపట్టారు. ఎర్రబావి చెరువు వద్ద ఎర్ర చందనం దుంగలను రవాణా చేయడానికి సిద్ధంగా ఉంచిన మినీ లారీని గుర్తించి ఆ ప్రాంతాన్ని టాస్క్‌ఫోర్స్ సిబ్బంది చుట్టుముట్టారు.

హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు

నాలుగు నెలల వ్యవధిలో శిక్ష ఖరారు

నరసరావుపేట టౌన్: హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు, రూ.1000 జరిమానా విధిస్తూ 13వ అదనపు జిల్లా జడ్జి ఎస్.సత్యశ్రీ సోమవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. క్రిస్టియన్ పాలేనికి చెందిన రేపూడి కల్యాణ్‌బాబు చెడు వ్యసనాలకు బానిస అవ్వడంతో తన బాబాయి రేపూడి రాజు మందలించాడు. దీంతో కక్ష పెంచుకున్న కల్యాణ్‌బాబు ఈ ఏడాది జనవరి 6వ తేదీన ఇంట్లో నిద్రిస్తున్న రాజుపై కర్రతో దాడికి పాల్పడ్డాడు. తీవ్రంగా గాయపడ్డ రాజు మృతి చెందాడు. భార్య కోటేశ్వరమ్మ ఫిర్యాదు మేరకు టూటౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రాథమిక దర్యాప్తు అనంతరం నిందితుడిని సీఐ భాస్కర్ అరెస్ట్ చేసి కోర్టులో అభియోగ పత్రం దాఖలు చేశారు. నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి పై విధంగా తీర్పు చెప్పారు. కాగా బాధితులకు సత్వర న్యాయం చేయడంతో పాటు సమగ్రంగా దర్యాప్తు జరిపి తగిన సాక్ష్యాధారాలను సేకరించి ముద్దాయికి శిక్ష పడేలా కృషి చేసిన సీఐ భాస్కర్‌ను పల్నాడు జిల్లా ఎస్పీ బిందుమాధవ్ అభినందించారు.

వెంకటరెడ్డి కుటుంబానికి పరామర్శ

ఆదుకుంటామని సజ్జల, ఎంపీ అయోధ్య హామీ

మంగళగిరి: తాడేపల్లిలో టీడీపీ గూండాల చేతిలో ఇటీవల హత్యకు గురైన జేసీఎస్ కన్వీనర్ ఎం. వెంకటరెడ్డి కుటుంబాన్ని సోమవారం రాత్రి ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, ఎంపీ ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఆప్కో మాజీ చైర్మన్ గంజి చిరంజీవి పరామర్శించారు. వెంకటరెడ్డి మృతి పార్టీకి తీరని లోటని, ఆయన మృతికి కారకులైన టీడీపీ గూండాలకు శిక్ష పడేవరకు పార్టీ ద్వారా పోరాటం చేస్తామన్నారు. వెంకటరెడ్డి కుటుంబాన్ని అన్నివిధాలా ఆదుకుంటామని వెంకటరెడ్డి భార్య సుజాతకు సజ్జల రామకృష్ణారెడ్డి హామీ ఇచ్చారు. తప్పు చేసినవారు ఎంతటివారైనా చట్టప్రకారం శిక్షించాల్సిందేనన్నారు. వారివెంట వైఎస్సార్‌సీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షుడు గుర్రమ్ముక్కల వేణుగోపాలస్వామి, జేసీఎస్ జిల్లా కో–ఆర్డినేటర్ డేవిడ్‌రాజు, జేసీఎస్ నియోజకవర్గ కన్వీనర్ వివేకానందరెడ్డి ఉన్నారు.



వెంకటరెడ్డి భార్యను పరామర్శిస్తున్న సజ్జల, అయోధ్యరామిరెడ్డి

దూసుకొచ్చిన మృత్యువు

లారీ ఢీకొని నలుగురి దుర్మరణం.. మరో నలుగురికి గాయాలు

అమలాపురం టౌన్: స్నేహితుడి పుట్టినరోజు వేడుకలు ఉత్సాహంగా జరుపుకుని తిరిగి వస్తున్న యువకులను లారీ బలంగా ఢీకొట్టడంతో నలుగురు మృత్యువాత పడ్డారు. మరో నలుగురు తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం రూరల్ మండలం, భట్నవిల్లి గ్రామం వద్ద జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే... అంబేడ్కర్ కోనసీమ జిల్లా, మామిడికుదురు మండలం, నగరం శివారు కోటమెరక గ్రామానికి చెందిన కొల్లాబత్తుల జతిన్ (26) పుట్టినరోజు సోమవారం కావడంతో ముందస్తు వేడుకల నిమిత్తం మరో ఏడుగురు స్నేహితులతో కలిసి ఆదివారం ఆటోలో యానాం వెళ్లారు. అక్కడి నుంచి అర్ధరాత్రి తిరుగు ప్రయాణమయ్యారు. భట్నవిల్లి వద్దకు చేరుకునేసరికి వీరి ఆటోను కాకినాడ వైపు వెళుతున్న లారీ బలంగా ఢీకొంది. దీంతో జతిన్ (26), సాపే నవీన్ (22), నెల్లి నవీన్‌కుమార్ (27), వల్లూరి అజయ్ (18) అక్కడికక్కడే దుర్మరణం చెందారు. మల్లవరపు వినయ్‌బాబు, మార్లపూడి లోకేష్, జాలెం శ్రీనివాసరెడ్డి, మాదాసి ప్రశాంత్‌కుమార్ తీవ్రంగా గాయపడ్డారు. వీరందరి వయసూ 17 సంవత్సరాలే. వారిని అమలాపురం కిమ్స్ ఆస్పత్రికి తరలించారు. వీరిలో జాలెం శ్రీనివాసరెడ్డి, మాదాసి ప్రశాంత్‌కుమార్ పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. మృతుల్లో కొల్లాబత్తుల జతిన్‌కు భార్య, ఐదేళ్ల కుమార్తె, ఆరు నెలల కుమారుడు ఉన్నారు. మిగిలిన వారిలో కొందరు వివిధ వృత్తులు చేసుకుంటుండగా.. మరికొందరు విద్యార్థులు. ప్రమాదం జరిగిన కొద్ది నిమిషాలకు తుని నుంచి కారులో వస్తున్న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ పరిస్థితి గమనించి, అక్కడ ఆగి, గాయపడ్డ వారిని ఆస్పత్రికి తరలించే ఏర్పాట్లు చేశారు. వారితో ఆస్పత్రికి వెళ్లి వైద్యం అందేలా చర్యలు తీసుకున్నారు. కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



జతిన్ (ఫైల్)



సాపే నవీన్ (ఫైల్)



నవీన్‌కుమార్ (ఫైల్)



అజయ్ (ఫైల్)

సామూహిక లైంగిక దాడి కేసులో ఇద్దరికి పదేళ్ల జైలు

పెనమలూరు: రాష్ట్రంలో సంచలనం సృష్టించిన వివాహిత సామూహిక అత్యాచారం, చిత్రహింసల కేసులో ఇద్దరు నిందితులకు విజయవాడ మహిళా సెషన్స్‌కోర్టు, 5వ అదనపు జిల్లాకోర్టు జడ్జి ఐ.శైలజాదేవి 10 సంవత్సరాల జైలుశిక్ష విధిస్తూ తీర్పు నిచ్చారు. కేసు వివరాల్లోకి వెళితే.. భర్తతో విభేదాల కారణంగా తన ఇద్దరు కుమారులతో కలసి ఓ మహిళ (37) విజయవాడలో కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తుంది. 2022 సంవత్సరం డిసెంబర్ 16వ తేదీన బెంజిసర్కిల్ వద్ద సులభ్ కాంప్లెక్స్‌లో పని చేసే అర్లకళ్ల శ్రీనివాస్ అతని స్నేహితుడు నాగబాబు కలిసి ఇల్లు శుభ్రం చేయాలని బాధితురాలిని ఆటోలో ఎక్కించుకున్నారు. మార్గమధ్యంలో నాగబాబు ఆటో దిగిపోగా మరో స్నేహితుడు రవి ఆటో ఎక్కాడు. శ్రీను, రవి మహిళను కానూరు సనత్‌నగర్ రేకుల మసీదు వద్ద వారు ఉంటున్న గదికి తీసుకెళ్లారు. అక్కడ శ్రీను, రవి, వారి స్నేహితుడు కందుకూరు నాగరాజు ఆమెపై సామూహిక అత్యాచారం చేశారు. అంతటితో ఆగకుండా ఆమె చేతులు కట్టేసి సిగరెట్‌తో కాల్చి దాడి చేశారు. మూడురోజుల పాటు సామూహిక అత్యాచారం చేయగా 18వ తేదీన ఆమె బిగ్గరగా కేకలు వేయగా స్థానికులు ఆమెను రక్షించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు బాధితురాలిని విజయవాడ ప్రభుత్వాస్పత్రిలో చేర్చారు. పెనమలూరు సీఐ ఆర్.గోవిందరాజులు కేసు దర్యాప్తు చేశారు. కేసులో శ్రీను (ఏ1), నాగరాజును (ఏ3) పోలీసులు అరెస్టు చేయగా, ఏ2 ముద్దాయి రవి పరారీలో ఉన్నాడు. నేరం రుజువు కావడంతో శ్రీను, నాగరాజుకు పదేళ్ల కఠిన కారాగార జైలు శిక్షతోపాటు ఒకొక్కరికీ రూ.3 వేల జరిమానా విధిస్తూ విజయవాడ మహిళా సెషన్స్‌కోర్టు జడ్జి ఐ.శైలజాదేవి తీర్పు ఇచ్చారు.

సాక్షి ఉద్యోగ అవకాశాలు

ఫేక్ రాజకీయం!

పెనుముప్పుగా మారుతున్న కృత్రిమమేధ • తప్పుడు ఆడియో, వీడియోలతో గందరగోళం

- కలకలం రేపుతున్న అమిత్ షా డీప్ ఫేక్ వీడియో
- రిజర్వేషన్లనే రద్దు చేస్తామన్నట్టుగా ఎడిట్ చేసిన వైనం
- దాన్ని షేర్ చేశారంటూ తెలంగాణ సీఎం రేవంత్‌కు సమన్లు
- లోక్‌సభ ఎన్నికల వేళ డీప్ ఫేక్ బెడదపై సర్వత్రా చర్చ

కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఏప్రిల్ 23న తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల ప్రచార సభలో ప్రసంగించారు. కేంద్రంలో బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే మతపరమైన ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేస్తామని, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల హక్కులను వారికి తిరిగిస్తామని ప్రకటించారు. అయితే మొత్తంగా రిజర్వేషన్లనే రద్దు చేస్తామని అమిత్ షా చెప్పినట్టుగా మార్ఫింగ్ చేసిన వీడియో తాజాగా దేశవ్యాప్తంగా వైరలవుతోంది. లోక్‌సభ ఎన్నికల్లో తీవ్ర నష్టం చేయగల ఈ పరిణామాన్ని బీజేపీ సీరియస్‌గా తీసుకుంది. కేంద్ర హోం శాఖ ఫిర్యాదుతో ఢిల్లీ పోలీసులు హుటాహుటిన రంగంలోకి దిగారు. దీంతో సంబంధముందంటూ అసోంలో ఒకరిని అదుపులోకి తీసుకున్నారు. అంతేగాక ఈ నకిలీ వీడియోను తెలంగాణ కాంగ్రెస్ విస్తృతంగా షేర్ చేసిందంటూ పీసీసీ చీఫ్ అయిన సీఎం రేవంత్‌రెడ్డికి ఏకంగా సమన్లు జారీ చేశారు! సోమవారం హైదరాబాద్ వచ్చి మరీ రేవంత్, పీసీసీ సోషల్ మీడియా ఇన్‌చార్జి, మరికొందరు కాంగ్రెస్ నేతలకు నోటీసులిచ్చారు! అమిత్ షా మార్ఫింగ్ వీడియోను ఎక్స్‌లో పోస్టు చేశారన్నది రేవంత్‌పై ఆరోపణ. రాజకీయంగా తీవ్ర కలకలం రేపుతున్న ఈ పరిణామంతో డీప్ ఫేక్ ముప్పు మరోసారి తీవ్ర చర్చనీయాంశంగా మారింది...



గతేడాది తెలంగాణలోనూ అసెంబ్లీ ఎన్నికల ముందు ఇలాంటిదే జరిగింది. కాంగ్రెస్‌కు ఓటేయాలంటూ బీఆర్ఎస్ ముఖ్య నేత కేటీఆర్ ప్రజలకు పిలుపునిస్తున్న వీడియో క్లిప్ పోలింగ్‌కు ముందు రోజు తెగ వైరలైంది. దాన్ని లక్షలాది మంది చూశారు. ఇదీ కృత్రిమ మేధ సాయంతో రూపొందిన డీప్ ఫేక్ వీడియోనే.

నోట్ దీజ్ పాయింట్స్

- భారత్‌లో జనాభాలో సగానికి పైగా, అంటే ఏకంగా 76 కోట్ల పై చిలుకు ఇంటర్నెట్ వినియోగదారులున్నారు.
- కనుక ఆన్‌లైన్ ప్రచారం శరవేగంగా ప్రజలను చేరుతోంది.
- రీల్స్, షార్ట్స్ ప్రపంచాన్ని ఏలుతున్న ఈ రోజుల్లో ఒక్క క్లిక్, ఒక్క స్వైప్‌తో ఓటరు అభిప్రాయాన్ని మార్చొచ్చు. కనీసం ప్రభావితం చేయొచ్చు.
- పార్టీ అభిమానులు పెద్దగా పట్టించుకోకున్నా తటస్థ ఓటర్లను ఇలాంటి ప్రచారం ప్రభావితం చేయగలదు.
- ఈ అంశాన్ని తమ అభిమాన పార్టీలకు సానుకూలంగా మలిచే ప్రయత్నాలు జరుగుతున్నాయి.
- అందుకే కృత్రిమ మేధతో పుట్టుకొచ్చే 'మానిప్యులేటెడ్ కంటెంట్' ఈ లోక్‌సభ ఎన్నికల్లో అనేక రెట్లు పెరగనుందని అంచనా.

కశ్మీర్‌లో భద్రతా బలగాలపై ఆత్మాహుతి బాంబు దాడి తర్వాత దేశవ్యాప్తంగా వాట్సాప్ గ్రూపుల్లో ఓ మెసేజ్ వైరలైంది. ఈ లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటేస్తే దాడికి పాల్పడ్డ వ్యక్తి కుటుంబాన్ని, ఇతర ఉగ్రవాదులను, రాళ్లు రువ్వినవారిని జైళ్ల నుంచి విడిపిస్తానంటూ ఆ పార్టీ ముఖ్యుడు హామీ ఇచ్చారన్నది దాని సారాంశం. కానీ అది నకిలీ మెసేజ్.

> తప్పుడు ప్రచారంతో ఒక్క ఓటర్ మనసు మార్చినా అది స్వేచ్ఛాయుత ఎన్నికల ప్రక్రియకు గొడ్డలిపెట్టే. ఈ తప్పుడు ప్రచార సరళి మీద ఈసీ దృష్టి పెట్టి ప్రజాస్వామ్యానికి చేటుగా మారుతున్న డీప్‌ఫేక్‌లను నియంత్రించాల్సిన అవసరముంది. నష్టం జరగకముందే చర్యలు తీసుకోవాలి
>
> **- కేంద్ర ఎన్నికల మాజీ ప్రధాన కమిషనర్ ఎస్వై ఖురేషీ**

దేశం ఇప్పుడు సమాచార యుద్ధాన్ని ఎదుర్కొంటోంది. సాంకేతికత సమాచారాన్ని ఎంత వేగంగా ప్రచారం చేస్తోందో అంతే వేగంగా దేశాన్ని ప్రమాదంలోనూ పడేస్తోంది. ముఖ్యంగా కృత్రిమ మేధతో పుట్టుకొచ్చిన వికృత శిశువు 'డీప్ ఫేక్' ఎన్నికల్లో పెద్ద అస్త్రంగా మారిపోయింది. పార్టీలు ఫేక్ వీడియోలతో తమ ప్రత్యర్థులపై దుష్ప్రచారం చేస్తున్నాయి. పలు రాష్ట్రాల్లో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఫేక్ వీడియోలు విపరీతంగా కలకలం రేపడమే గాక ఓటర్లపైనా బాగా ప్రభావం చూపాయి. ఈ లోక్‌సభ ఎన్నికల్లో కూడా ఫేక్ వీడియోల జోరు మామూలుగా లేదు! పలు పార్టీలు తమ చేతికి మట్టి అంటకుండా డీప్ ఫేక్‌లను వీలైనంతగా వాడుకుంటున్నాయి.

చౌక బేరం

డీప్ ఫేక్‌లను రూపొందించడానికి అవసరమైన కృత్రిమ మేధ సాధనాలు కారుచౌకగా అందుబాటులో ఉన్నాయి. కొన్నయితే ఉచితం కూడా! దాంతో పార్టీలన్నీ ఓటర్లను ప్రభావితం చేయడానికి ఎడాపెడా డీప్ ఫేక్‌లను తయారు చేసి వదులుతున్నట్టు వాటి నిర్వాహకులే చెబుతున్నారు. టీవీ వార్తలు మొదలుకుని ఫేస్‌బుక్, వాట్సాప్ వంటి గ్లోబల్ ప్లాట్‌ఫాంల దాకా నకిలీ వార్తల రూపకల్పన, ప్రచారాల్లో దూసుకుపోతున్నారు. ఇవి ఒకసారి జనంలోకి వెళ్లాక ఏం చేసినా నష్ట నివారణ కష్టమే.

ఏఐ వాడకం.. బీజేపీతోనే మొదలు...

- ప్రచారంలో సాంకేతికతను వాడకంలో అధికార బీజేపీ ఎంతో ముందంజలో ఉంది.
- ఆ పార్టీ 2012లోనే మోదీ త్రీడీ హాలోగ్రామ్‌ను వాడింది! దీని ద్వారా ఒకేసారి అనేక ప్రదేశాల్లో ప్రచారంలో పాల్గొన వచ్చు.
- ఈ వ్యూహాన్ని 2014 లోక్‌సభ ఎన్నికల్లో విస్తృతంగా అమలు చేశారు.
- ప్రచారం కోసం డీప్‌ఫేక్‌లను వాడిన తొలి నేతగా ఢిల్లీ బీజేపీ ఎంపీ, సినీ నటుడు మనోజ్ తివారీ నిలిచారు. 2020లో ఫిబ్రవరిలో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల వేళ హిందీ, హర్యాణ్వీ, ఇంగ్లిష్ భాషల్లో ఓటర్లనుద్దేశించి మూడు వీడియోల్లో ప్రసంగించారు. వీటిలో హిందీ వీడియో మాత్రమే అసలుది. మిగతా రెండూ డీప్ ఫేక్‌లు. కానీ ఏ మాత్రమూ గుర్తించలేనంత పకడ్బందీగా తివారీ గొంతు, పెదవుల కదలిక తదితరాలను మార్చారు!

గతి తప్పుతున్న వ్యూహం

అధికారికంగా, బహిరంగంగా జరిగే డీప్ ఫేక్ వ్యవహారాన్ని మించి ప్రత్యర్థులపై బురదజల్లేలా 'అనైతిక ప్రచారం' జోరుగా సాగుతోంది. వాట్సాప్‌లో అంతర్జాతీయ నంబర్లు, ఇన్‌స్టాగ్రాంలో బర్నర్ హ్యాండిల్స్ తదితరాల ద్వారా ఇలాంటి కంటెంట్ ప్రజలను చేరుతోంది. రాజకీయ ప్రత్యర్థుల వీడియోలు, ఆడియోలకు అభ్యంతరకర, అశ్లీల కంటెంట్‌ను జోడిస్తూ డీప్ ఫేక్‌లు హోరెత్తిస్తున్నాయి. పలు సంస్థలు ఇలాంటి కంటెంట్ తయారీతో పాటు దాన్ని వైరల్ చేసే బాధ్యతనూ తీసుకుంటున్నాయి. రాజస్తాన్ అసెంబ్లీ ఎన్నికల్లో ఇలా నిర్మాణ కార్మికుల ఫోన్ నంబర్ల సాయంతో డీప్ ఫేక్‌లను విచ్చలవిడిగా వైరల్ చేశారు. అభ్యర్థులు అవినీతిపరులని చూపేందుకు డబ్బులు తీసుకుని ఓటేయాలని ఓటర్లను బెదిరిస్తున్నట్టు, డబ్బు పంచుతున్నట్టు వీడియోలు, ఆడియోలు రూపొందించి ప్రచారం చేశారు. ప్రత్యర్థులపైనే గాక సొంత పార్టీలోనూ శత్రువులపైనా కొందరు ఇలాంటి ప్రచారాలకు దిగుతున్నారు!

చట్టాలకావల

మన దేశంలో డీప్ ఫేక్ ఎన్నికల సమగ్రతకే ముప్పుగా మారుతోంది. ప్రస్తుత చట్టాలేవీ డీప్ ఫేక్‌ను స్పష్టంగా నిర్వచించడం లేదు. వ్యక్తిగత కేసుల్లో ఐటీ చట్టంతో కలిపి, పరువు నష్టం, నకిలీ వార్తలు, వ్యక్తి ప్రతిష్ఠకు భంగం, ప్రైవసీ ఉల్లంఘన వంటి చట్టాలను వాడుతూ పోలీసులు నెట్టుకొస్తున్నారు.

నిరాశపరిచిన మ్యూనిచ్ ఒప్పందం

డీప్ ఫేక్‌లను నియంత్రించాలంటూ గూగుల్, మెటా వంటి టెక్ దిగ్గజాలపై కేంద్రం ఒత్తిడి తెస్తోంది. ఎన్నికల ప్రక్రియను ప్రభావితం చేసేందుకు కృత్రిమ మేధ సాధనాలను వాడకుండా జాగ్రత్తలు తీసుకుంటామంటూ ప్రముఖ టెక్ కంపెనీలు మ్యూనిచ్ సదస్సులో ఒప్పందానికి వచ్చినా ఆచరణలో పెద్దగా జరిగిందేమీ లేదు.

-సాక్షి, నేషనల్ డెస్క్

కోటాలో నీట్ అభ్యర్థి బలవన్మరణం

కోటా: పోటీ పరీక్షల శిక్షణకు పేరున్న రాజస్తాన్‌లోని కోటాలో మరో విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. నగరంలోని కున్హారి ప్రాంతంలోని ఓ హాస్టల్‌లో ఉంటూ నీట్‌కు ప్రిపేరవుతున్న సుమిత్ పంచాల్(20) అనే విద్యార్థి ఉరేసుకున్నాడు. తన గదిలో సీలింగ్ ఫ్యాన్‌కు విగతజీవిగా వేలాడుతుండగా ఆదివారం రాత్రి గుర్తించారు. మధ్యాహ్నమే అతడు ఉరి వేసుకుని ఉంటాడని భావిస్తున్నారు. అయితే, సుమిత్ మెడపై లోతైన గాయం ఉందని, ఎవరో చంపారంటూ హరియాణాలోని రొహతక్‌కు చెందిన అతడి తల్లిదండ్రులు ఆరోపించడంతో అసహజ మృతిగా కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు. నిపుణుల ఆధ్వర్యంలో శవ పరీక్ష జరిపించినట్లు వారు చెప్పారు. మృతికి కారణాలు తెలియరాలేదని, సూసైడ్ నోట్ కూడా లభ్యం కాలేదన్నారు. భద్రతా ప్రమాణాల ప్రకారం హాస్టల్ నిర్వాహకులు గదుల్లోని సీలింగ్ ఫ్యాన్లకు యాంటీ సూసైడ్ డివైజ్ ఏర్పాటు చేసి ఉంటే ఘటనను నివారించగలిగి ఉండేవారమని పోలీసులు తెలిపారు. సుమిత్ వచ్చే నెలలో జరిగే నీట్–యూజీ పరీక్ష రాయాల్సి ఉంది. కాగా, కోటాలో గత ఏడాది మొత్తం 23 మంది విద్యార్థులు బలవన్మరణం చెందారు. తాజా ఘటనతో కలిపి ఈ ఏడాదిలో ఇప్పటి వరకు 8 మంది ఆత్మహత్య చేసుకున్నారు.

కెన్యాలో కూలిన డ్యామ్ 45 మంది మృతి

మరో 49 మంది గల్లంతు.. 109 మందికి గాయాలు

నైరోబీ(కెన్యా): ఆఫ్రికా దేశం కెన్యాలో జలాశయం ధ్వంసమై నివాసప్రాంతాలను ముంచెత్తడంతో 45 మంది ప్రాణాలు కోల్పోయారు. 49 మంది గల్లంతయ్యారు. సుమారు 109 మంది గాయపడి ఆస్పత్రిపాలయ్యారు. తరచూ ఆకస్మిక వరదలు సంభవించే గ్రేట్ రిఫ్ట్ వ్యాలీ ప్రాంతంలో సోమవారం వేకువజామున ఈ ఘటన చోటుచేసుకుంది. మయి మహియులో ఇటీవలి వర్షాలకు పొంగి పొర్లుతున్న పాత కిజాబె డ్యాం ఆనకట్ట కొట్టుకుపోయింది. దీంతో వరద ఒక్కసారిగా నివాస ప్రాంతాలను ముంచెత్తిందని, ప్రధాన రహదారి కొట్టుకుపోయిందని అధికారులు తెలిపారు. విమానాశ్రయంలో వరద పోటెత్తడంతో కొన్ని విమానాలను దారి మళ్లించారు.

రఫాపై ఇజ్రాయెల్ దాడులు 22 మంది మృతి

రఫా: గాజా ప్రాంతంలోని హమాస్ మిలిటెంట్లకు పట్టున్న రఫాలోకి తమ సైన్యం త్వరలో ప్రవేశించనుందంటూ హెచ్చరికలు చేస్తున్న ఇజ్రాయెల్ ఆ నగరంపై వైమానిక దాడులకు దిగింది. ఆదివారం అర్ధరాత్రి నుంచి జరిపిన దాడుల్లో మూడు కుటుంబాల్లోని ఆరుగురు మహిళలు, ఐదుగురు చిన్నారులు సహా మొత్తం 22 మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో ఐదు రోజుల వయసున్న పసికందు ఉందని పాలస్తీనా అధికారులు తెలిపారు. హమాస్ మిలిటెంట్లను ఏరివేయడమే లక్ష్యంగా ఇజ్రాయెల్ ఆరు నెలలకు పైగా భీకర దాడులను కొనసాగిస్తోంది. ఈ దాడుల్లో ఇప్పటి వరకు 34 వేల మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. ఇలా ఉండగా, కాల్పుల విరమణకు ఒప్పించేందుకు అమెరికా అధ్యక్షుడు బైడెన్ ఆదివారం ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుతో ఫోన్‌లో సంభాషించినట్లు వైట్ హౌస్ వెల్లడించింది.

అమెరికా వర్సిటీల్లో నిరసనల హోరు

900 మందికిపైగా విద్యార్థుల అరెస్టు

వాషింగ్టన్: గాజాపై ఇజ్రాయెల్ సైన్యం దాడులను వ్యతిరేకిస్తూ అమెరికా విశ్వవిద్యాలయాల్లో విద్యార్థుల నిరసనలు నానాటికీ ఉధృతరూపం దాలుస్తున్నాయి. పాలస్తీనియన్లకు సంఘీభావంగా ర్యాలీలు కొనసాగుతున్నాయి. పోలీసులు అరెస్టులు చేస్తున్నా నిరసనకారులు వెనక్కి తగ్గడం లేదు. న్యూయార్క్, కాలిఫోర్నియా, మిస్సోరీ, ఇండియానా, మసాచుసెట్స్, వెర్మాంట్, వర్జీనియా తదితర ప్రాంతాల్లో ఆంక్షలను సైతం లెక్కచేయకుండా విద్యార్థులు నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు. వర్సిటీ క్యాంపస్‌ల్లో శిబిరాలు వెలుస్తున్నాయి. గాజాపై దాడులు వెంటనే నిలిపివేయాలని, కాల్పుల విరమణ పాటించాలని, పాలస్తీనియన్లకు మానవతా సాయం అందించాలని నినదిస్తున్నారు. విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో కొన్ని యూనివర్సిటీల్లో పరీక్షలను వాయిదా వేస్తున్నట్లు సమాచారం. దేశవ్యాప్తంగా ఇప్పటిదాకా 900 మందికిపైగా విద్యార్థులను పోలీసులు అరెస్టు చేశారు. ఇదిలా ఉండగా, యూనివర్సిటీ ఆఫ్ లాస్ ఏంజెలెస్–కాలిఫోర్నియా(యూసీఎల్ఏ)లో ఇజ్రాయెల్ వ్యతిరేక, అనుకూల వర్గాల మధ్య తాజాగా ఘర్షణ చోటుచేసుకుంది. రెండు వర్గాల విద్యార్థులు పరస్పరం వ్యతిరేకంగా నినాదాలు చేసుకున్నారు. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఇరు వర్గాల మధ్య తోపులాట జరిగింది. ఒకరినొకరు నెట్టేసుకున్నారు. అధికారులు రంగంలోకి దిగి వారికి నచ్చజెప్పారు.

ఫేక్ వీడియోలపై ఉక్కుపాదమే

ప్రధాని మోదీ హెచ్చరిక

- కృత్రిమ మేధ సాయంతో ఫేక్ వీడియోలు సృష్టిస్తున్నారు
- రాబోయే నెల రోజుల్లో పెద్ద సంఘటన సృష్టించడానికి కుట్ర
- కర్ణాటక, మహారాష్ట్రలో మోదీ ఎన్నికల ప్రచారం

బాగల్‌కోట్/షోలాపూర్/సతారా: ఎన్నికల సమరంలో బీజేపీని ఎదుర్కొనే సత్తా లేక రాజకీయ ప్రత్యర్థులు అడ్డదారులను నమ్ముకున్నారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఎన్నికల్లో గెలుస్తామన్న నమ్మకం లేనివారు కృత్రిమ మేధ సాయంతో ఫేక్ వీడియోలు సృష్టించి, తనపై, బీజేపీ నాయకులపై బురదజల్లుతున్నారని, తద్వారా సమాజంలో అశాంతిని సృష్టించాలన్నదే వారి లక్ష్యమని ఆరోపించారు. కృత్రిక మేధను దుర్వినియోగం చేస్తున్నారని, టెక్నాలజీని, సోషల్ మీడియాను స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారని ఆరోపించారు. అచ్చంగా తన గొంతును పోలిన గొంతుతో ఫేక్ వీడియోలు సృష్టిస్తున్నారని, తాను అనని మాటలు అన్నట్లుగా ప్రజల్లోకి తీసుకెళ్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నిర్ధారణ కాని, తప్పుడు సమాచారాన్ని సోషల్ మీడియాలో పోస్టు చేస్తున్నారని, ఇది నిజంగా ప్రమాదకరమైన ధోరణి అన్నారు. ఇలాంటి ఫేక్ వీడియోలపై పోలీసులకు గానీ, బీజేపీకి గానీ ఫిర్యాదు చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తప్పుడు పనులు చేసినవారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఫేక్ వీడియోలపై ఉక్కు పాదం మోపుతామని స్పష్టంచేశారు. తప్పుడు సమాచారంతో ఇతరులను అప్రతిష్టపాలు చేయడం మన చట్టం అనుమతించదని తేల్చి చెప్పారు. సోమవారం కర్ణాటకలోని బాగల్‌కోట్, మహారాష్ట్రలోని షోలార్‌పూర్, సతారాలో ఎన్నికల ప్రచార సభల్లో ప్రధాని మోదీ ప్రసంగించారు. రాబోయే నెల రోజుల్లో దేశంలో ఒక పెద్ద సంఘటన సృష్టించడానికి శత్రువులు ప్రణాళిక సిద్ధం చేసినట్లు ఆరోపించారు. సామాజిక అశాంతి, అల్లకల్లోలం రేపడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని, అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకొనే అవకాశం ఉందని అన్నారు. తాను చాలా సీరియస్‌గా ఈ ఆరోపణలు చేస్తున్నానని చెప్పారు. ఫేక్ వీడియోల నుంచి మన సమాజాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఇలాంటి వీడియోలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎన్నికల సంఘానికి విజ్ఞప్తి చేశారు. ఫేక్ వీడియోలను తెలిసీ తెలియక సోషల్ మీడియాలో షేర్ చేస్తే కేసుల్లో ఇరుక్కుంటారని, అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు.



రిజర్వేషన్ల రక్షణకు ఎంత దూరమైనా వెళ్తా..

దేశంలో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలు బీజేపీ వెంట నడుస్తుండడంతో మైనార్టీలను మచ్చిక చేసుకోవడానికి కాంగ్రెస్ కొత్త కుట్రలకు తెరలేపిందని ప్రధాని మోదీ ఆరోపించారు. ఆ పార్టీ ఓటు బ్యాంకు రాజకీయాలను నమ్ముకుందని, అధికారంలోకి వస్తే మతం ఆధారంగా రిజర్వేషన్లు ఇవ్వడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తోందని చెప్పారు. కాంగ్రెస్ ఆటలు సాగనివ్వబోనని స్పష్టం చేశారు. దళితులు, ఆదివాసీ, ఓబీసీల రిజర్వేషన్లను కాపాడడానికి ఎంత దూరమైనా వెళ్తానని, ఈ మేరకు వారికి గ్యారంటీ ఇస్తున్నానని మోదీ వివరించారు. టెక్నాలజీ హబ్‌గా పేరుగాంచిన బెంగళూరు కాంగ్రెస్ పాలనలో ట్యాంకర్ హబ్‌గా మారిందని ఎద్దేవా చేశారు. ట్యాంకర్ మాఫియా ప్రజలను దోచుకుంటోందని, ఇందులో కమీషన్లు కాంగ్రెస్ నేతలకు చేరుతున్నాయని దుయ్యబట్టారు.

అంతా రాజకీయ కుట్ర

లైంగిక వేధింపుల ఆరోపణలు, కేసులపై రేవణ్ణ వ్యాఖ్య

బెంగళూరు/శివమొగ్గ: తనపై, తన కుమారుడు ప్రజ్వల్‌పై లైంగిక వేధింపులు, కేసులు అంతా రాజకీయ కుట్రలో భాగమని కర్ణాటక జేడీఎస్ ఎమ్మెల్యే హెచ్‌డీ రేవణ్ణ వ్యాఖ్యానించారు. సోమవారం బెంగళూరులో మీడియాతో మాట్లాడారు. 'ఈ ఆరోపణల వెనుక రాజకీయ కుట్ర కోణం ఉంది. ఆరోపణలపై దర్యాప్తును ఎదుర్కొంటా. ఆరోపణల్లో నిజం ఉందని దర్యాప్తులో తేలితే ఎలాంటి శిక్ష అనుభవించడానికైనా సిద్ధం. నాలుగైదేళ్లనాటి పాత అంశాలను పట్టుకుని ఇప్పుడు కేసులు నమోదు చేస్తున్నారు. సిట్ దర్యాప్తు చేశాక నిజాలు బయటికొస్తాయిగా. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉంది. వాళ్లనుకున్నదే చేస్తారు. ఇవన్నీ ఈనాటివి కాదు. కాంగ్రెస్ నేతలు ఆరోపించినట్లుగా ఇది పెద్ద సెక్స్ కుంభకోణమే అయితే సిట్ ఏర్పాటుచేశారుగా. సమగ్ర దర్యాప్తు చేయనివ్వండి. సాధారణంగానే ప్రజ్వల్ విదేశాలకు వెళ్తాడు. ఇప్పుడూ అలాగే వెళ్లాడు. ఎఫ్ఐఆర్ వేస్తారనిగానీ, సిట్‌తో దర్యాప్తు చేయిస్తారనిగానీ ప్రజ్వల్‌కు తెలీదు. దర్యాప్తు అధికారులు ఆదేశించినప్పుడు ప్రజ్వల్ వచ్చి వారికి సహకరిస్తాడు'' అని రేవణ్ణ చెప్పారు.

పార్టీ నుంచి ప్రజ్వల్ సస్పెండ్!

లైంగిక ఆరోపణల నేపథ్యంలో ప్రజ్వల్‌ను సస్పెండ్ చేయాలనే నిర్ణయానికొచ్చినట్లు జేడీఎస్ నేత హెచ్‌డీ కుమారస్వామి సోమవారం చెప్పారు. '' ప్రజ్వల్‌పై ఆరోపణలు నిజమైతే ఆయనకు శిక్ష పడాల్సిందే. వివాదంలో ప్రజ్వల్‌ను వెనకేసుకొచ్చే ప్రసక్తే లేదు. తప్పు అని తేలితే కఠినచర్యలు తీసుకోవాల్సిందేనని మా కుటుంబం మొత్తం కోరుకుంటోంది. ప్రజ్వల్ సస్పెన్షన్ నిర్ణయాన్ని మంగళవారం హుబ్బళిలో పార్టీ కోర్ కమిటీ సమావేశంలో ప్రతిపాదిస్తాం. పార్లమెంట్‌సభ్యుడు కాబట్టి నిర్ణయం ఢిల్లీ స్థాయిలో జరగాలి. ఈ విషయాన్ని జేడీఎస్ జాతీయ అధ్యక్షుడు హెచ్‌డీ దేవెగౌడకు వివరించా'' అని కుమారస్వామి అన్నారు.

రేప్ బాధితురాలి 30 వారాల గర్భవిచ్ఛిత్తి ఉత్తర్వులు వెనక్కి

ఆమె తల్లిదండ్రుల వేడుకోలుతో సుప్రీంకోర్టు నిర్ణయం

న్యూఢిల్లీ: రేప్ కారణంగా గర్భందాల్చిన 14 ఏళ్ల టీనేజర్ పెట్టుకున్న గర్భవిచ్ఛిత్తి పిటిషన్‌కు ఓకే చెప్పిన సర్వోన్నత న్యాయస్థానం ఆ అమ్మాయి తల్లిదండ్రుల అభ్యర్థనతో ఆ ఉత్తర్వులను వెనక్కి తీసుకుంది. 30 వారాల ప్రెగ్నెన్సీ వేళ అబార్షన్ కారణంగా తలెత్తే సంక్లిష్ట ఆరోగ్య సమస్యల కన్నా ఆ పిండాన్ని పెరగనివ్వడమే మేలు అని టీనేజర్ తల్లిదండ్రులు పెట్టుకున్న అర్జీతో సుప్రీంకోర్టు ఏకీభవించింది. 'బిడ్డ ప్రయోజనాలే పరమావధి' అంటూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ముగ్గురు న్యాయమూర్తుల ధర్మాసనం గత ఉత్తర్వులను ఉపసంహరించుకుంది. అబార్షన్‌కు నిరాకరిస్తూ బాంబే హైకోర్టు ఇచ్చిన తీర్పును కొట్టేస్తూ సుప్రీంకోర్టు ఏప్రిల్ 22న ఈ ఉత్తర్వులు ఇచ్చింది. 142వ అధికరణం ప్రకారం తమకు సంక్రమించిన అసాధారణ అధికారాలను వినియోగిస్తూ సుప్రీంకోర్టు ఆనాడు ఆ ఉత్తర్వులిచ్చింది.



ఎన్నికల వి-చిత్రం

ఓటు హక్కుపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఎన్నికల యంత్రాంగం పలు కార్యక్రమాలు చేపడుతోంది. అందులో భాగంగా సోమవారం అధికారులు కోల్‌కతాలో ఓ ట్రామ్‌ను ఇలా ముస్తాబు చేశారు

ఎలక్షన్ బీట్

రంగంలోకి బీజేపీ మహిళా విస్తారక్‌లు

తెలంగాణ, కర్ణాటకల్లో ప్రచారానికి 500 మంది సుశిక్షిత కార్యకర్తలు

సాక్షి, న్యూఢిల్లీ: దక్షిణ భారతంలో గరిష్ట స్థానాలు దక్కించుకునేందుకు అవకాశాలున్న తెలంగాణ, కర్ణాటకలలో మహిళా ఓటర్లను ఆకర్షించేందుకు బీజేపీ మహిళా విస్తారక్‌లను రంగంలోకి దించనుంది. మహిళా ఓటర్లతో మమేకమవ్వడం, కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించడం, స్వయం సహాయక సంఘాలతో సమావేశాలు నిర్వహించడం వంటి కార్యక్రమాలతో ఓటర్లను పార్టీ వైపు మొగ్గేలా చేయనుంది. గుజరాత్, రాజస్తాన్ తదితర రాష్ట్రాల్లో పార్టీకి పూర్తి కాలం విస్తారక్‌లుగా పనిచేస్తున్న 500 మంది సుశిక్షిత మహిళా కార్యకర్తలను ఈ రెండు రాష్ట్రాలకు పంపనుంది. మే ఒకటో తేదీ నుంచి 13న పోలింగ్ రోజు వరకు వీరంతా కేటాయించిన నియోజకవర్గాల్లోనే ఉండి ప్రచారం చేయనున్నారు.

అధికారంలోకి వస్తే ఆర్థిక సర్వే: రాహుల్

పఠాన్: కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే దేశవ్యాప్తంగా కుల, ఆర్థిక సర్వే నిర్వహిస్తామని ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ మరోసారి హామీ ఇచ్చారు. దళితులు, గిరిజనులు, ఓబీసీలతోపాటు జనరల్ కేటగిరీలోని పేదల స్థితిగతులు తెలుసుకొని వారి అభివృద్ధికి బాటలు వేయడానికి ఈ సర్వే తోడ్పడుతుందని వివరించారు. సోమవారం గుజరాత్‌లోని పఠాన్‌లో, ఛత్తీస్‌గఢ్‌లోని సక్రీ గ్రామంలో సార్వత్రిక ఎన్నికల ప్రచార సభలో రాహుల్ గాంధీ మాట్లాడారు. కేంద్రంలో మరోసారి అధికారం దక్కితే రాజ్యాంగాన్ని మార్చేయడానికి బీజేపీ, ఆర్ఎస్ఎస్ కుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు. రిజర్వేషన్లను బీజేపీ, ఆర్ఎస్ఎస్ వ్యతిరేకిస్తున్నాయని ధ్వజమెత్తారు. ''మేము అధికారంలోకి వచ్చాక తొలుత కుల, ఆర్థిక సర్వే నిర్వహిస్తాం. దేశ జనాభాలో దళితులు, గిరిజనులు, ఓబీసీలు, జనరల్ కేటగిరీలోని పేదలు ఎంతమంది ఉన్నారో కచ్చితమైన గణాంకాలు సేకరిస్తాం. ఆ తర్వాత ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో, ప్రైవేట్ కాలేజీలు, యూనివర్సిటీల్లో దళితులు, గిరిజనులు, ఓబీసీలు, జనరల్ కేటగిరీ పేదల భాగస్వామ్యాన్ని గుర్తిస్తాం. సర్వే ద్వారా వారి ఆర్థిక స్థితిగతులను తెలుసుకుంటాం. జనాభాలో ఎవరెంత మంది ఉన్నారు? ఏయే రంగాల్లో ఎవరు పని చేస్తున్నారు? వారి ఆర్థిక పరిస్థితి ఏమిటన్నది స్పష్టంగా తెలిసిపోతుంది. కుల, ఆర్థిక సర్వేలో తేలిన ఫలితాలను బట్టి సంక్షేమ, అభివృద్ధి పథకాలకు రూపకల్పన చేస్తాం. ఎలాంటి వివక్ష, అన్యాయానికి తావు లేకుండా సంపద, అధికారాన్ని ప్రజలకు పంపిణీ చేయాలన్నదే మా లక్ష్యం'' అని రాహుల్ గాంధీ వివరించారు.

అమేథీలో స్మృతి ఇరానీ నామినేషన్

అమేథీ(యూపీ): బీజేపీ నేత, కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ సోమవారం అమేథీ లోక్‌సభ స్థానానికి నామినేషన్ వేశారు. జిల్లా ఎన్నికల అధికారి నిషా అనంత్‌కు రెండు సెట్ల నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఆమె వెంట మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్, భర్త జుబిన్ ఇరానీ ఇతర బీజేపీ నేతలు ఉన్నారు. అంతకు ముందు నగరంలోని బీజేపీ కార్యాలయం నుంచి కలెక్టరేట్ వరకు మూడు కిలోమీటర్ల మేర రోడ్ షో నిర్వహించారు. కాంగ్రెస్‌కు కంచుకోటగా ఉన్న అమేథీని 2019 ఎన్నికల్లో రాహుల్ గాంధీని ఓడించి స్మృతీ ఇరానీ కైవసం చేసుకున్న విషయం తెలిసిందే. మే 20వ తేదీ ఐదో విడతలో పోలింగ్ జరగనున్న అమేథీ స్థానానికి కాంగ్రెస్ పార్టీ ఇంకా అభ్యర్థిని ప్రకటించలేదు.

లక్నో సీటుకు రాజ్‌నాథ్ నామినేషన్

లక్నో: బీజేపీ సీనియర్ నేత, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సోమవారం యూపీలోని లక్నో లోక్‌సభ సీటుకు నామినేషన్ సమర్పించారు. జిల్లా ఎన్నికల అధికారి సూర్యపాల్‌కు నామినేషన్ పత్రాలను అందజేశారు. ఆయన వెంట యూపీ, ఉత్తరాఖండ్ సీఎంలు యోగి, పుష్కర్ సింగ్ ధామి ఉన్నారు. కలెక్టరేట్ వరకు సాగిన ఊరేగింపులో రోడ్డుకు ఇరువైపులా నిలబడిన కార్యకర్తలు నేతలపై పూలజల్లు కురిపించారు.

మోదీని ఎన్నుకోవడమే మీరిచ్చే బహుమతి

ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన పెళ్లి కుమారుడిపై కేసు నమోదు

మంగళూరు: ''నరేంద్ర మోదీని మరోసారి ప్రధానిగా ఎన్నుకోవడమే నాకు మీరిచ్చే గొప్ప బహుమతి'' అంటూ తన వివాహ శుభలేఖపై అచ్చేసుకున్న ఓ పెళ్లి కొడుకు ఇబ్బందుల్లో ఇరుక్కున్నాడు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించాడంటూ పోలీసులు అతడిపై కేసు నమోదు చేశారు. కర్ణాటక రాష్ట్రంలోని ఉప్పినంగాడీలో ఈ నెల 26న ఈ సంఘటన జరిగింది. ఆ పెళ్లి కొడుకు ప్రధాని మోదీకి అభిమాని. ఎన్నికల ప్రకటన కంటే ముందే మార్చి 1న శుభలేఖలు ప్రింట్ చేయించానని, ఈ నెల 18న పెళ్లి జరిగిందని చెప్పాడు. షెడ్యూల్ రాకముందే శుభలేఖలు ప్రింట్ అయ్యాయి కాబట్టి ఇది ఎన్నికల కోడ్ ఉల్లంఘన కాదని వాదించాడు. అయినప్పటికీ ఎన్నికల సంఘం అధికారులు పట్టించుకోలేదు. అతడిపై కేసు పెట్టాలంటూ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ నెల 26న ఎఫ్ఐఆర్ నమోదైంది.

ఇండోర్‌లో హస్తానికి మరో షాక్

ఇండోర్: ఎన్నికల ప్రచారపర్వందాకా వెళ్లకముందే నామినేషన్ల తంతు వద్దే కాంగ్రెస్ పార్టీకి సొంత పార్టీ అభ్యర్థులే షాక్ మీద షాక్ ఇస్తున్నారు. ఇటీవల సూరత్‌లో నామినేషన్ పత్రాలు తిరస్కరణకు గురైన వెంటనే పార్టీ అభ్యర్థి నీలేశ్ కుంభనీ అదృశ్యమైన ఘటనను మరువకముందే ఇండోర్‌లో పార్టీ అభ్యర్థి నామినేషన్ల ఉపసంహరణకు చివరిరోజైన సోమవారం చివరిక్షణంలో తన నామినేషన్‌ను ఉపసంహరించుకున్నారు. ఇండోర్‌లో బరిలో దిగిన కాంగ్రెస్ అభ్యర్థి అక్షయ్ కాంతి బామ్ స్థానిక బీజేపీ ఎమ్మెల్యే రమేశ్‌తో కలిసి కలెక్టర్ ఆఫీస్‌కు వచ్చి తన నామినేషన్‌ను విత్‌డ్రా చేసుకుని ఆ తర్వాత నేరుగా బీజేపీ ఆఫీస్‌కు వెళ్లారు. బీజేపీ ఆఫీస్‌కు మధ్యప్రదేశ్ ఉపముఖ్యమంత్రి జగదీశ్ దేవ్డా, మంత్రి విజయ్‌వర్గీయలతో కలిసి కారులో వెళ్తున్న ఫొటోను విజయ్‌వర్గీయ 'ఎక్స్'లో పోస్ట్‌చేశారు. బీజేపీలోకి స్వాగతం అని ట్వీట్‌చేశారు. అక్షయ్ బీజేపీలో చేరనున్నట్లు తెలుస్తోంది.

పురుషుల కోసం... పురుషుల చేత...

లక్నో: పురుషులకోసం.. పురుషుల చేత ఓ పార్టీ ఏర్పాటైంది. పురుషుల హక్కులకోసం గొంతెత్తుతూ లోక్‌సభ ఎన్నికల్లో పోటీ పడుతోంది. రాంచీ, లక్నో, గోరఖ్‌పూర్ నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించింది. ఆ పార్టీ పేరు మేరా అధికార్ రాష్ట్రీయ దళ్ (ఎమ్ఏఆర్డీ). 'కొడుకుల గౌరవం కోసం కదనరంగంలోకి పురుషులు' పేరుతో ఇటీవల ఎన్నికల 'మేని'ఫెస్టోను విడుదల చేసింది. పురుషుల కోసం ప్రత్యేక సంక్షేమ మంత్రిత్వ శాఖ, జాతీయ పురుషుల కమిషన్ ఏర్పాటు చేస్తామని 'మేని'ఫెస్టోలో పేర్కొంది. మహిళలకోసం రూపొందించిన చట్టాల వల్ల ఇబ్బందులు పడుతున్న పురుషులను కాపాడటం కోసం 'మెన్ సెక్యూరిటీ బిల్' తెస్తామని ప్రకటించింది. మహిళలకోసం ఏర్పాటు చేసిన హెల్ప్‌లైన్ 'ఉమెన్ పవర్‌లైన్' మాదిరిగానే 'మెన్ పవర్‌లైన్' ఏర్పాటు చేస్తామని, భరణం పేరుతో వేధింపులకు గురయ్యే పురుషులు ఆ నెంబర్‌కు కాల్ చేస్తే వెంటనే సహాయం అందిస్తామని నేతలు ప్రచారంలో హోరెత్తిస్తున్నారు. 2018లో ఏర్పాటైన పార్టీ ఇప్పటివరకూ ఏడు ఎన్నికల్లో పోటీ చేసింది. అన్ని ఎన్నికల్లో డిపాజిట్లు కోల్పోయింది.

సాక్షి విజయవాడ సిటీ


ఎన్టీఆర్ జిల్లా

మంగళవారం, 30, ఏప్రిల్, 2024



ఇంద్రకీలాద్రిపై చలువ పందిళ్లు

దుర్గమ్మ భక్తులు ఎండ తీవ్రతకు ఇబ్బంది పడకుండా ఆలయ అధికారులు ఇంద్రకీలాద్రిపై చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు. మంచినీటి నదుపాయం కల్పించారు.



సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జున సాగర్ జలాశయ నీటిమట్టం సోమవారం 505.20 అడుగుల వద్ద ఉంది. సాగర్ నుంచి ఎస్ఎల్బీసీకి 800 క్యూసెక్కులు విడుదలవుతోంది.



	కనిష్ఠం	గరిష్ఠం
నందిగామ	28.3	42
జగ్గయ్యపేట	27	43
మచిలీపట్నం	28	37
గుడివాడ	28	40

న్యూస్‌రీల్

కూచిపూడి కళాపీఠంలో అంతర్జాతీయ నృత్య దినోత్సవం



కూచిపూడి(మొవ్వ): అంతర్జాతీయ నృత్య దినోత్సవాన్ని సోమవారం మొవ్వ మండలం కూచిపూడిలోని శ్రీ సిద్ధేంద్రయోగి కూచిపూడి నాట్య కళాపీఠంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వేదాంతం రామలింగశాస్త్రి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మభూషణ్ డాక్టర్ వెంపటి చినసత్యం చిత్రపటానికి, సిద్ధేంద్రునికి, నటరాజ స్వామికి పూలమాలలేసి నివాళులర్పించారు. కూచిపూడి నాట్య విద్యార్థులు, అధ్యాపకులు నృత్య నీరాజనాలందించి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ ఏలేశ్వరపు శ్రీనివాసులు, డాక్టర్ చింతా రవి బాలకృష్ణ, వేదాంతం వెంకట దుర్గా భవాని, పసుమర్తి హరినాథశాస్త్రి, లైబ్రేరియన్ వైవీ ఫణికుమార్ పాల్గొన్నారు.

10న దుర్గమ్మ సన్నిధిలో మహాలక్ష్మీయాగం

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): అక్షయ తృతీయను పురస్కరించుకుని ఇంద్రకీలాద్రిపై శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో 10వ తేదీ శుక్రవారం మహాలక్ష్మీ యాగాన్ని నిర్వహించనున్నారు. 10వ తేదీ ఉదయం ఆలయ ప్రాంగణంలోని యాగశాలలో యాగాన్ని ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు.

12న శంకర జయంతి..

వైశాఖ శుద్ధ పంచమియైన ఆదివారం అమ్మవారి ఆలయంలో శంకర జయంతిని నిర్వహించనున్నారు. ఆదివారం ఉదయం 8.30 గంటలకు అమ్మవారి ప్రధాన ఆలయం ఎదురుగా రావిచెట్టు వద్ద జగద్గురు ఆది శంకరాచార్యుల ప్రతిమకు పంచామృత అభిషేకాలు నిర్వహిస్తారు. సాయంత్రం 5 గంటలకు శంకరాచార్యుల విగ్రహంతో నగరోత్సవ సేవ నిర్వహిస్తారు. మల్లికార్జున మహా మండపం నుంచి ప్రారంభమయ్యే నగరోత్సవం కనకదుర్గనగర్, రథం సెంటర్, కెనాల్‌రోడ్డు, వినాయకుడి గుడి, దుర్గాఘాట్, ఘాట్ రోడ్డు మీదుగా ఆలయానికి చేరుకుంటుంది.

రామలింగేశ్వరుడి సేవలో కరికాలవలవన్



పెనమలూరు: యనమలకుదురు శ్రీ పార్వతీ సమేత శ్రీ రామలింగేశ్వరస్వామి దేవస్థానంలో దేవదాయ ధర్మదాయ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కరికాలవలవన్ ప్రత్యేక పూజలు చేశారు. ఏపీ ధార్మిక పరిషత్ సభ్యుడు సంగా నరసింహారావు స్పెషల్ చీఫ్ సెక్రటరీని ఘనంగా సత్కరించారు. ఆలయంలో ఉదయం స్వామివారికి ఏకాదశ రుద్రాభిషేకం చేశారు. అనంతరం స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు.

స్వతంత్ర అభ్యర్థులకు గాజుగ్లాసు గుర్తు

గన్నవరం/ఇబ్రహీంపట్నం: వైఎస్సార్ సీపీ ఓట్లను చీల్చేందుకు ఆ పార్టీ గన్నవరం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ వల్లభనేని వంశీమోహన్ పేరుతో సరిపోలిన వల్లభనేని మోహన్ వంశీకృష్ణ అనే వ్యక్తితో స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేయించిన టీడీపీ నేతలు సంబరపడ్డారు. తీరా నామినేషన్ ఉపసంహరణ గడువు అనంతరం సదరు అభ్యర్థికి ఎన్నికల అధికారులు కేటాయించిన గుర్తు చూసి ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. స్వతంత్ర అభ్యర్థికి జనసేన పార్టీ సింబల్ అయిన గ్లాస్ టంబ్లర్ (గాజు గ్లాస్)ను కేటాయించడంతో అవాక్కయ్యారు. దీంతో హడావుడిగా స్వతంత్ర అభ్యర్థి స్థానిక తహసీల్దారు కార్యాలయానికి చేరుకుని వేరే గుర్తు కేటాయించాలని వేడుకున్నారు. అయితే లాటరీ పద్ధతిలో గుర్తులు కేటాయింపు జరగడంతో మార్పు కుదరదని ఎన్నికల అధికారులు తేల్చిచెప్పారు. ప్రస్తుతం ఇదే సింబల్‌పై మచిలీపట్నం జనసేన ఎంపీ అభ్యర్థి వల్లభనేని బాలశౌరి బరిలో ఉండడంతో టీడీపీ నేతలకు గుబులు మొదలైంది.

ఎన్టీఆర్ జిల్లాలో..

ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థి బేరోతుల ప్రకాశరావు, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో ఆంధ్రరాష్ట్ర ప్రజా సమితి గొల్లపల్లి ఫణిరాజుకు సైతం గాజు గ్లాసునే గుర్తుగా కేటాయించారు. అదే విధంగా మైలవరం నియోజకవర్గం ఇబ్రహీంపట్నంకు చెందిన స్వతంత్ర అభ్యర్థి వల్లభనేని నాగ పవన్‌కుమార్ గాజుగ్లాసునే గుర్తు కేటాయించారు.

ప్రచార పర్వం



విజయ ఢంకా మోగిద్దాం.. విజయవాడ పశ్చిమ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ ఆసిఫ్ ఉత్సాహంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సోమవారం 39వ డివిజన్‌లో కార్యకర్తలతో కలిసి డ్రమ్స్ మోగించి ఉత్సాహం నింపారు. - గాంధీనగర్



ఆత్మీయ పరామర్శ.. వైఎస్సార్ సీపీ పెనమలూరు అసెంబ్లీ అభ్యర్థి జోగి రమేష్ విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. సోమవారం గొల్లగూడెంలో ఇంటింటికీ తిరిగి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఓ క్షతగాత్రుడిని పరామర్శించి, భరోసా కల్పించారు. - కంకిపాడు



సంక్షేమాన్ని గెలిపించండి.. విజయవాడ పార్లమెంటు వైఎస్సార్ సీపీ అభ్యర్థి కేశినేని నాని, మైలవరం అభ్యర్థి సర్నాల తిరుపతిరావుతో కలిసి సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సీఎం వైఎస్ జగన్‌తోనే సంక్షేమం కొనసాగుతుందని ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేయాలని విన్నవించారు. - ఇబ్రహీంపట్నం(మైలవరం)

బరి షురూ

- ముగిసిన నామినేషన్ల ఉప సంహరణ ప్రక్రియ
- పార్లమెంట్‌కు 17 మంది అభ్యర్థులు
- ఏడు అసెంబ్లీ స్థానాల్లో 96 మంది పోటీ

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): సార్వత్రిక ఎన్నికల్లో అత్యంత కీలకమైన ఘట్టం నామినేషన్ల ఉప సంహరణ సోమవారంతో పూర్తయింది. జిల్లాలో పార్లమెంట్ స్థానానికి మొత్తం 17 మంది అభ్యర్థులు ఎన్నికల్లో తలపడుతున్నారు. జిల్లాలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి మొత్తం 96 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు. వచ్చే నెల 13న జరగనున్న ఎన్నికల్లో అభ్యర్థులు వారి భవితవ్యం తేల్చుకోనున్నారు. నియోజకవర్గాల వారీ పోటీ పడుతున్న అభ్యర్థుల లెక్క ఇది..

- విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల్లో మొత్తం 17 మంది అభ్యర్థులు ఎన్నికల్లో తలపడనున్నారు. వీరిలో గుర్తింపు పొందిన పార్టీల అభ్యర్థులు నలుగురు, ఇతర పార్టీలకు చెందిన 10 మంది, స్వతంత్రులు ముగ్గురు పోటీలో ఉన్నారు. వీరిలో కేశినేని శ్రీనివాస్(నాని) (వైఎస్సార్‌సీపీ), వల్లూరు భార్గవ్ (కాంగ్రెస్), కేశినేని శివనాథ్(చిన్ని)(టీడీపీ) ఎన్నికల్లో తలపడుతున్నారు.
- తిరువూరు నియోజకవర్గంలో మొత్తం 12 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. గుర్తింపు పార్టీలకు చెందిన నలుగురు, ఇతర పార్టీల అభ్యర్థులు నలుగురు, స్వతంత్రులు నలుగురు పోటీ పడుతున్నారు. నల్లగట్ల స్వామిదాసు(వైఎస్సార్ సీపీ), లాం తాంతియ కుమారి(కాంగ్రెస్), కొలికలపూడి శ్రీనివాసరావు(టీడీపీ) బరిలో ఉన్నారు.
- మైలవరం నియోజకవర్గంలో మొత్తం 12 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు. వీరిలో గుర్తింపు పొందిన పార్టీల అభ్యర్థులు నలుగురు, రిజిస్టర్డ్ పార్టీల అభ్యర్థులు నలుగురు, స్వతంత్రులు నలుగురు బరిలో నిలిచారు. ప్రధాన పార్టీలకు చెందిన సర్నాల తిరుపతిరావు (వైఎస్సార్ సీపీ), బొర్రా కిరణ్ (కాంగ్రెస్), వసంత కృష్ణ ప్రసాద్(టీడీపీ) బరిలో ఉన్నారు.
- నందిగామ నియోజకవర్గంలో మొత్తం 9 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. వీరిలో గుర్తింపు పొందిన అభ్యర్థులు నలుగురు, రిజిస్టర్డ్ పార్టీలకు చెందిన వారు ముగ్గురు, స్వతంత్ర అభ్యర్థులు ఇద్దరు ఎన్నికల బరిలో నిలిచారు. తెలుగు రాజ్యాధికార పార్టీ అభ్యర్థి బి. శ్రీనివాసరావు నామినేషన్ విత్‌డ్రా చేసుకుని వైఎస్సార్ సీపీకి మద్దతు ప్రకటించారు. ప్రధాన పార్టీల అభ్యర్థులు మొండితోక జగన్‌మోహన్‌రావు(వైఎస్సార్ సీపీ), మందా వజ్రయ్య(కాంగ్రెస్), తంగిరాల సౌమ్య (టీడీపీ) ఎన్నికల్లో తలపడనున్నారు.
- జగ్గయ్యపేట నియోజకవర్గంలో మొత్తం 13 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. వీరిలో గుర్తింపు పార్టీల అభ్యర్థులు నలుగురు, ఇతర పార్టీలకు చెందిన వారు ఒకరు, స్వతంత్రులు ఎనిమిది మంది బరిలో నిలిచారు. సామినేని ఉదయభాను(వైఎస్సార్ సీపీ), కర్నాటి అప్పారావు(కాంగ్రెస్), శ్రీరాం రాజగోపాల్(టీడీపీ) బరిలో ఉన్నారు.
- విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో మొత్తం 15 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. వీరిలో గుర్తింపు పొందిన పార్టీల అభ్యర్థులు ముగ్గురు, ఇతర పార్టీలకు చెందిన వారు 10 మంది, స్వతంత్రులు ఇద్దరు బరిలో నిలిచారు. షేక్ ఆసిఫ్ (వైఎస్సార్ సీపీ), యలమంచిలి సత్యనారాయణ చౌదరి(బీజేపీ), జి. కోటేశ్వరరావు(సీపీఐ) ప్రధాన పార్టీల నుంచి బరిలో నిలిచారు.
- విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో మొత్తం 20 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారు. వీరిలో గుర్తింపు పొందిన పార్టీల అభ్యర్థులు నలుగురు, ఇతర పార్టీలకు చెందిన ఏడుగురు, స్వతంత్రులు తొమ్మిది మంది పోటీలో ఉన్నారు. వెలంపల్లి శ్రీనివాసరావు(వైఎస్సార్ సీపీ), చిగురుపాటి బాబురావు(సీపీఎం), బొండా ఉమామహేశ్వరరావు(టీడీపీ) ప్రధాన పార్టీల నుంచి పోటీ పడుతున్నారు.
- విజయవాడ తూర్పు నియోజకవర్గంలో మొత్తం అభ్యర్థులు 15 మంది పోటీలో నిలిచారు. వీరిలో గుర్తింపు పొందిన పార్టీలకు చెందిన నలుగురు, ఇతర పార్టీలకు చెందిన 8 మంది, స్వతంత్ర అభ్యర్థులు ముగ్గురు ఉన్నారు. దేవినేని అవినాష్ (వైఎస్సార్ సీపీ), గద్దె రామ్మోహనరావు(టీడీపీ) ఎన్నికల్లో తలపడనున్నారు.

వైఎస్సార్ సీపీ అభ్యర్థులు వీరే..



కేశినేని శ్రీనివాస్(నాని), విజయవాడ పార్లమెంట్



సామినేని ఉదయభాను, జగ్గయ్యపేట



మొండితోక జగన్‌మోహనరావు, నందిగామ



సర్నాల తిరుపతిరావు, మైలవరం



నల్లగట్ల స్వామిదాసు, తిరువూరు



షేక్ ఆసిఫ్, విజయవాడ పశ్చిమ



వెలంపల్లి శ్రీనివాసరావు, విజయవాడ సెంట్రల్



దేవినేని అవినాష్, విజయవాడ తూర్పు

కృష్ణాజిల్లా పరిధిలో..



జోగి రమేష్, పెనమలూరు



వల్లభనేని వంశీమోహన్, గన్నవరం

- పెనమలూరు నియోజకవర్గానికి 11 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. జోగి రమేష్ (వైఎస్సార్ సీపీ), బోడె ప్రసాద్ (టీడీపీ), ఎలిసెల సుబ్రహ్మణ్యం (కాంగ్రెస్)తో పాటు సోము మహేశ్వరరావు (బీఎస్పీ), గుర్రాల హర్షిత (భారత చైతన్య యువజన పార్టీ), చక్కా ఏడుకొండలు (పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా), మరీదు శౌరిధర్ (తెలుగు రాజ్యాధికార సమితి పార్టీ), సదర్ల ప్రసాదరావు (జై భీమ్‌రావ్ భారత్ పార్టీ), స్వతంత్ర అభ్యర్థులుగా పచ్చిపాల కనకదుర్గారావు, గోగం రాము, మారదాని విజయ ఉన్నారు.
- గన్నవరానికి సంబంధించి 12 మంది బరిలో ఉన్నారు. వల్లభనేని వంశీమోహన్ (వైఎస్సార్ సీపీ), యార్లగడ్డ వెంకట్రావు (టీడీపీ), కళ్లం వెంకటేశ్వరరావు (సీపీఐ(ఎం)), స్వతంత్ర అభ్యర్థులుగా తాడంకి రామచంద్రరావు, దొండపాటి ఆనందప్రసాద్, పొట్లూరి రవీంద్రకుమార్, ప్రత్తిపాటి అరుణకుమారి, కొర్రపోలు శ్రీనివాసరావు, గుంటుపల్లి ఉమామహేశ్వరరావు, పొట్లూరి శ్రీదేవి, వల్లభనేని మోహన వంశీకృష్ణ, సర్నాల విజయదుర్గ ఉన్నారు.

యార్లగడ్డకు ఎదురుగాలి!

- గన్నవరంలో టీడీపీ, జనసేన, బీజేపీ మధ్య కొరవడిన సఖ్యత
- ఎస్సీ, బీసీ వర్గాలపై చిన్నచూపు
- ప్రచారంలో కానరాని స్పందన
- ఓటర్లను ప్రలోభ పెట్టడంపైనే గురి
- ప్రచారంలో దూసుకుపోతున్న వైఎస్సార్ సీపీ అభ్యర్థి వంశీ



యార్లగడ్డ వెంకట్రావు



వల్లభనేని వంశీ

సాక్షి ప్రతినిధి, విజయవాడ: గన్నవరంలో టీడీపీ అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావుకు ఎదురుగాలి వీస్తోంది. ఆయన నోటి దురుసుతనం, అహంకారం కొంపముంచుతోంది. నియోజకవర్గంలో ఓటర్లను దూరం చేస్తోంది. ఆయన ఒంటెత్తు పోకడలతో టీడీపీ, జనసేన, బీజేపీల మధ్య సఖ్యత పూర్తిగా కొరవడింది. ఆయన టీడీపీ సామాజిక వర్గానికే ప్రాధాన్యమిస్తున్నారనే విమర్శ ఉంది. మిగిలిన సామాజిక వర్గాల వారిని కనీసం దరికూడ చేరనీయడం లేదని ఆ పార్టీ వారే వ్యాఖ్యానిస్తున్నారు. జనసేన వర్గాలు కనీస గౌరవంకూడా దక్కటం లేదని ఆగ్రహంతో ఉన్నారు.

పెరిగిన అంతరం..

ఇటీవల హనుమాన్‌జంక్షన్‌లో జరిగిన నారా భువనేశ్వరి పర్యటనలో జనసేన అధినేత పవన్ కల్యాణ్ పేరును ప్రస్తావించ లేదు. దీంతో కాపులు రగిలిపోతున్నారని తెలుస్తోంది. మొత్తం మీద జనసేన, కాపు సామాజిక వర్గాలు యార్లగడ్డకు మధ్య అంతరం మరింత పెరిగింది. బీసీ, ఎస్సీ వర్గాలను పట్టించుకోకపోవడంతో వారూ అంటీముట్టనట్లు వ్యవహరిస్తున్నారు. టీడీపీ సామాజిక వర్గం అధికంగా ఉన్న గ్రామాల్లో ఆయన ప్రచారానికి ప్రాధాన్యమిస్తున్నారు. మిగిలిన గ్రామాలకు తమ కుటుంబ సభ్యులను పంపి మమ అనిపిస్తున్నారు. ఎస్సీ సామాజిక వర్గాలను చిన్న చూపుచూస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఆ వర్గాల వారు షేక్ హ్యాండ్ ఇచ్చినా వెంటనే చేతిని సబ్బుతో కడిగి, శానిటైజర్‌తో శుభ్రం చేసుకుంటున్నారని ఆపార్టీ వర్గాల్లోనే చర్చసాగుతోంది. దీంతో ఆయన ఎస్సీలపై ఎంత సామాజిక వివక్ష చూపుతున్నారో అర్థమవుతోందని తెలుస్తోంది. టీడీపీ సామాజిక వర్గానికి చెందిన గ్రూపు కాకుండా ఇతరులు ఆయన తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని తెలుస్తోంది.

బీజేపీ సహకారం అంతంతమాత్రం..

నియోజకవర్గంలో బీజేపీ మాత్రం ఆయన అభ్యర్థిత్వాన్ని బలపరచటం లేదు. నియోజక వర్గంలో బీజేపీలో కీలకంగా ఉండే కొర్రపోలు శ్రీనివాస్, సర్నాల విజయదుర్గ, రెబెల్ అభ్యర్థులుగా నామినేషన్ వేసి బరిలో ఉన్నారు.

పార్టీలో చేరికలంటూ కలరింగ్..

టీడీపీలోని వారికే తాయిలాలు ఇచ్చి, ప్రలోభపెట్టి వారికే కండువాలు కప్పి, పెద్ద ఎత్తున టీడీపీలోకి చేరికలు అంటూ, పచ్చ మీడియాలో ఉదరగొడుతున్నారు. యార్లగడ్డ సమక్షంలో డబ్బుకోసం ఆయన పక్షాన చేరినవారంతా, ఇటీవల సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేపట్టిన మేమంతా బస్సుయాత్రలో స్వచ్ఛందంగా పాల్గొనడం నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారింది. యార్లగడ్డ ప్రచారం, హడావుడి అంతా పాలపొంగు లాంటిదేననే భావన నియోజకవర్గ ప్రజలతో పాటు విశ్లేషకుల్లో సైతం వ్యక్తం అవుతోంది.

వంశీ ప్రచార జోష్

ఇప్పటికే గన్నవరం నియోజక వర్గం నుంచి రెండు సార్లు వరుసగా ఎమ్మెల్యేగా గెలుపొందిన ఆయన హాట్రిక్ సాధించేందుకు తన దైన శైలిలో దూసుకుపోతున్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 58 నెలల్లో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ ఫలాలు, వైఎస్సార్ సీపీకి దన్నుగా నిలుస్తున్నాయి. ఇటీవల నియోజక వర్గంలో జరిగిన మేమంతా సిద్ధం బస్సుయాత్రకు జనాలు బ్రహ్మరథం పట్టారు. ముఖ్యంగా మహిళలనుంచి అనూహ్య స్పందన లభించింది. నామినేషన్ కార్యక్రమానికి సైతం జనాలు పోటెత్తారు. ఈ పరిణామాలన్నీ నియోజక వర్గంలోని వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తల్లో మరింత జోష్ నింపాయి. అసెంబ్లీ అభ్యర్థి వల్లభనేని వంశీ సైతం ఆప్యాయంగా పలుకరిస్తూ, వారి కష్టాల్లో పలు పంచుకుంటున్న వైనం నియోజక వర్గ ప్రజలను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఆయన ప్రచారానికి జనాలు అడుగడునా నీరాజనాలు పలుకుతున్నారు. నియోజక వర్గంలో వ్యక్తిగతంగా వంశీని అభిమానించే వారే పెద్ద సంఖ్యలో ఉన్నారు.

నేత్ర పర్వంగా సంప్రదాయ నృత్యాలు



నాట్యాచారిణి అలివేలు మంగను సత్కరిస్తున్న సంగీత కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణవేణి తదితరులు

విజయవాడ కల్చరల్: అంతర్జాతీయ నృత్య దినోత్సవం సందర్భంగా నగరంలో ప్రత్యేక కార్యక్రమాలు జరిగాయి. స్థానిక సంగీత కళాశాల, హనుమంతరాయ గ్రంథాలయంలో భారతీయ నృత్యరీతులైన కూచిపూడి, భరతనాట్యం, కథాకళి, మోహినీ అట్టం, జానపద నృత్యాలను నాట్యగురువుల ఆధ్వర్యంలో కళాకారులతోపాటు, చిన్నారులు నేత్ర పర్వంగా ప్రదర్శించారు.

- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, భాషా సాంస్కృతిక శాఖ, ఘంటసాల వెంకటేశ్వరరావు ప్రభుత్వ నృత్య కళాశాలలో సోమవారం సంగీత కళాశాల అధ్యాపకులు భాగవతుల సౌమ్య, సీహెచ్ అజయ్‌కుమార్ బృందం భరతనాట్యం, కూచిపూడి సంప్రదాయంలో పలు అంశాలను ప్రదర్శించారు. ప్రముఖ నాట్యాచారిణి అలివేలు మంగను అంతర్జాతీయ నృత్యదినోత్సవం సందర్భంగా ఘనంగా సత్కరించారు. కళాశాల ప్రిన్సిపాల్ విష్ణుభొట్ల కృష్ణవేణి, నాట్యాచార్య పిళ్లా ఉమామహేశ్వర పాత్రుడు పాల్గొన్నారు.



నృత్య ప్రదర్శన చేస్తున్న కళాకారులు

- దృశ్యవేదిక ఆధ్వర్యంలో గాంధీనగర్‌లోని హనుమంతరాయ గ్రంథాలయంలో భారతీయ నృత్యరీతులను కళాకారులు అద్భుతంగా ప్రదర్శించారు. నాట్యాచారిణి గోనుగుంట్ల శైలజ, పద్మశ్రీ హేమంత్, డాక్టర్ ఉషామాధవి, అజయ్‌కుమార్, సంతోష్, యల్లా జోస్యుల అనూరాధ, లేఖ్యా హేమంత్ తమ బృందాలతో నృత్యాలను ప్రదర్శించారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ కామినేని పట్టాభిరామయ్య కళాకారులకు జ్ఞాపికలను అందజేశారు.

నలుగురు రైల్వే ఉద్యోగులకు అవార్డులు



జీఎం అరుణ్‌కుమార్ జైన్ చేతుల మీదుగా అవార్డులు అందుకుంటున్న ఉద్యోగులు

రైల్వేస్టేషన్(విజయవాడపశ్చిమ): విధుల్లో అప్రమత్తంగా వ్యవహరిస్తూ.. రైళ్ల నిర్వహణలో లోపాలను గుర్తించి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నివారించిన విజయవాడ డివిజన్‌కు చెందిన నలుగురు ఉద్యోగులు జీఎం అరుణ్‌కుమార్ జైన్ చేతుల మీదుగా మ్యాన్ ఆఫ్ ద మంత్ సేఫ్టీ అవార్డులు అందుకున్నారు. సోమవారం జోన్ హెడ్‌క్వార్టర్స్ సికింద్రాబాద్‌లో భద్రతా ప్రమాణాలపై జీఎం అరుణ్‌కుమార్ జైన్ విజయవాడ, సికింద్రాబాద్, హైదరాబాద్, గుంటూరు, గుంతకల్లు, నాందేడ్ డివిజన్ల డీఆర్ఎంలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రయాణికుల భద్రత, రైళ్ల నిర్వహణకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చి నిరంతరం భద్రత తనిఖీలు చేపట్టాల్సిందిగా జీఎం అరుణ్‌కుమార్ జైన్ డీఆర్ఎంలకు సూచించారు. ముఖ్యంగా రాత్రి సమయంలో తనిఖీలు ముమ్మరంగా చేపట్టాలని, ఏవైనా లోపాలను గుర్తిస్తే వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రమాదాల నివారణకు కృషి చేయాల్సిందిగా సూచించారు. అనంతరం విజయవాడ డివిజన్‌లో విధుల్లో అప్రమత్తంగా వ్యవహరిస్తూ సకాలంలో లోపాలను గుర్తించి అవాంఛనీయ సంఘటనలను నివారించడంలో కృషి చేసిన రాజమండ్రి సీనియర్ టెక్నీషియన్ ఎస్.శ్రీనివాసరావు, టెక్నీషియన్ ఎస్.సతీష్, ఆరావల్లి స్టేషన్ మేనేజర్ ఎం.సురేష్, కాకినాడలోని పాయింట్ మెన్ సీహెచ్ సత్యనారాయణలను జీఎం ప్రత్యేకంగా అభినందించి వారికి అవార్డులను ప్రదానం చేశారు.

కేయూలో ఎన్నికల పరిశీలకులు

కోనేరుసెంటర్: కృష్ణా జిల్లాలో ఎన్నికల నిర్వహణ తీరు పరిశీలించడానికి కేంద్ర ఎన్నికల సంఘం నియమించిన పరిశీలకులు సోమవారం కృష్ణా విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎన్నికల పరిశీలకుల బృందం నియోజకవర్గాలవారీగా ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్స్, కౌంటింగ్ హాళ్ల పరిశీలించారు. మచిలీపట్నం పార్లమెంట్ నియోజకవర్గంతో పాటు మచిలీపట్నం అసెంబ్లీ, పెడన, అవనిగడ్డ అసెంబ్లీ నియోజకవర్గాలకు ఎన్నికల సాధారణ పరిశీలకులు జాన్ కింగ్స్ లే, గన్నవరం, గుడివాడ, పామర్రు, పెనమలూరు అసెంబ్లీ నియోజకవర్గాలకు సాధారణ పరిశీలకులు నరహరి సింగ్ బంగర్ తదితరులు స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ హాళ్ల ఏర్పాట్లను పరిశీలించారు.

రూ.75 లక్షల విలువైన గోవా మద్యం స్వాధీనం

మద్యం పట్టివేత కేసులో ఇద్దరికి రిమాండ్


మెట్లపల్లి శివారులో పట్టుబడిన మద్యం కేసులు

గన్నవరం: ఎన్నికల్లో ఓటర్లకు పంపిణీ చేసేందుకు సిద్ధం చేసిన మద్యం నిల్వలు పట్టుబడ్డ కేసులో ఇద్దరు నిందితులను పోలీసులు సోమవారం కోర్టులో హాజరుపరిచారు. మండలంలోని మెట్లపల్లి శివారులోని గార్డెన్‌లో టీడీపీ నేతలు అక్రమంగా నిల్వ చేసిన రూ.75 లక్షలు విలువైన గోవాకు చెందిన 58,032 మద్యం బాటిల్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. ఈ కేసులో నిందితులైన గార్డెన్ యాజమాని, టీడీపీ నాయకుడు గూడపాటి దుర్గాప్రసాద్‌ను, వాచ్‌మేన్ చుండూరి వామనచారిని ఆత్కూరు పోలీసులు అరెస్ట్ చేసి గన్నవరంలోని 11వ ఏఎంఎం కోర్టులో హాజరుపరిచారు. న్యాయమూర్తి వీరికి 14 రోజుల పాటు రిమాండ్ విధించడంతో గన్నవరం సబ్‌జైలుకు తరలించారు.

ప్రధాన సూత్రధారిని పక్కనపెట్టి..

గోవాకు చెందిన మద్యం బాటిల్స్‌ను అక్రమంగా ఇక్కడికి తరలించి నిల్వ చేయడంలో దుర్గాప్రసాద్ సోదరుడైన గన్నవరం మాజీ సర్పంచ్ గూడపాటి తులసీమోహన్ కీలక సూత్రధారిగా తెలుస్తోంది. టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావుకు సంబంధించి డబ్బు, మద్యం పంపిణీ వ్యవహారాలను తులసీమోహన్ చూస్తున్నారు. ఆయన కనుసన్నల్లోనే దొడ్డిదారిన భారీ ఎత్తున్న మద్యం నిల్వలు చేసినట్లుగా సమాచారం. యార్లగడ్డ నామినేషన్ వేసిన రోజు నుంచి గ్రామాలకు ఇక్కడి నుంచి మద్యం సరఫరా చేస్తున్నట్లుగా తెలుస్తోంది. అయితే పోలీసులు మాత్రం దుర్గాప్రసాద్ సదరు భూ యాజమానిగా పేర్కొంటూ కేసు నమోదు చేయడం పలు అనుమానాలకు తావిస్తోంది. భూ రికార్డులు పరిశీలిస్తే సదరు శ్రీనివాస గార్డెన్ గూడపాటి రంగారావుతో పాటు ఆయన ఇద్దరు కుమారులైన దుర్గాప్రసాద్, తులసీ మోహన్ పేరుపై ఉంది. మద్యం నిల్వలు చేయడంలో కీలక సూత్రధారిని వదిలివేయడంపై పలువురు ఎన్నికల కమిషన్‌తో పాటు రాష్ట్ర, జిల్లా ఎన్నికల అధికారులకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదులు చేశారు.

బీజేపీతో దేశానికి ప్రమాదం

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): భారతీయ జనతా పార్టీతో దేశానికి పెను ప్రమాదం పొంచి ఉందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ అన్నారు. పశ్చిమ అసెంబ్లీ నియోజకవర్గ సీపీఐ అభ్యర్థి జి.కోటేశ్వరరావుకు మద్దతుగా వన్‌టౌన్‌లో సోమవారం రామకృష్ణ ప్రచారాన్ని నిర్వహించారు. పంజా సెంటర్‌లో ఆయన మాట్లాడుతూ.. బీజేపీ దేశంలో మత విద్వేషాలను సృష్టించి, తద్వారా ఎన్నికల్లో గెలవాలని కుట్రలు చేస్తోందన్నారు. ప్రధానంగా బీజేపీ గెలవటం ద్వారా ప్రజాస్వామ్యానికి, లౌకిక వాదానికి రాజ్యాంగానికి ముప్పు ఉందని చెప్పారు. బ్యాంకులను దోపిడీ చేసిన నాయకులు పోటీ పడుతున్నారని, వారిని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ బీజేపీతో పొత్తు పెట్టుకొని రాష్ట్రాన్ని తాకట్టు పెట్టే ప్రయత్నం చేస్తోందన్నారు. దీనిని ప్రజలు గమనించాలని సూచించారు. ప్రచార కార్యక్రమంలో నేతలు జి.కోటేశ్వరరావు, దోనేపూడి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

సప్త సంద్రాల ఆవల అపూర్వ కలయిక

- సుదీర్ఘ కాలం తర్వాత యూఎస్‌ఏలో కలుసుకున్న పూర్వ విద్యార్థులు
- 'మీది బందరా..?' పేరుతో డల్లాస్‌లో సమావేశం
- బందరు నిరుద్యోగులకు శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు చూపుతామని ఎన్‌ఆర్‌ఐల వెల్లడి



డల్లాస్‌లో జరిగిన పూర్వ విద్యార్థుల సమావేశంలో బందరుకు చెందిన ఎన్‌ఆర్‌ఐలు

మచిలీపట్నంటౌన్: కృష్ణాజిల్లా బందరు పూర్వ విద్యార్థుల అపూర్వ కలయికకు ఎల్లలు అడ్డులేవని నిరూపించారు. సప్త సముద్రాల ఆవల యూఎస్‌ఏలో స్థిరపడిన దాదాపు 300 మందికి పైగా పూర్వ విద్యార్థులు ఆదివారం ఒకే వేదికపై చేరి చిన్ననాటి స్మృతులను నెమరవేసుకుని, ఆనందోత్సాహాలతో గడిపారు. మీది బందరా... అనే పేరుతో డల్లాస్‌లోని మినర్వా బ్యాంకిట్ హాల్‌లో ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం జరిగింది. ఆలీవ్ మిఠాయి షాపు అధినేత దొరరాజు, కృష్ణాజిల్లా చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు మద్దుల గిరీష్ కుమార్‌ల నేతత్వంలో నిర్వహించిన ఈ పూర్వ విద్యార్థుల కలయికకు మంచి స్పందన వచ్చింది. వీరిచ్చిన పిలుపునకు స్పందించిన ఎన్‌ఆర్‌ఐలు ఈ వేదికపైకి చేరి బందరులో విద్యార్థి దశలో గడపిన క్షణాలను తోటి విద్యార్థులైన స్నేహితులతో కలిసి నెమరువేసుకున్నారు. విధి నిర్వహణలో ఉరుకులు పరుగులతో జీవిస్తున్న వీరంతా స్కూల్, కళాశాలల స్థాయిలో చదివిన స్నేహితులను కలుసుకుని ఉద్వేగానికి గురయ్యారు. జన్మించిన బందరుకు తమ వంతుగా ఏమైనా సాయమందించాలనే తలంపునకు వచ్చారు. ఇలాంటి మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన మీకు తమ వంతుగా సాయమందిస్తామని నిర్వాహకులు దొరరాజు, గిరీష్ కుమార్‌లను కోరగా తమకు సాయం వద్దని బందరులో ఉన్న ఎంతో మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు చూపి ఆదుకోవాలని కోరాడు. దీనికి స్పందించిన ఎన్‌ఆర్‌ఐలు రానున్న కొద్ది రోజుల్లోనే బందరులో కేవలం ఇంజినీరింగ్ పూర్తి చేసిన వారే కాకుండా ఏదైనా డిగ్రీ పూర్తి చేసిన నిరుద్యోగులకు పలు అంశాల్లో శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఈ శిబిరాల్లో శిక్షణ పొంది నైపుణ్యం సాధించిన వారికి తమ కంపెనీల్లో ఉద్యోగాలు ఇచ్చి ఉపాధి భరోసా కల్పించి బందరు రుణం తీర్చుకుంటామని వారు హామీ ఇచ్చారు. ఎన్‌ఆర్‌ఐల ప్రకటనకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపి ఇది త్వరలోనే కార్యరూపం దాల్చేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

మే 3న మీది బందరా..!

మే 3వ తేదీ కాలిఫోర్నియాలోని మిల్పిటాస్ సిటీలో మీది బందరా... పూర్వ విద్యార్థుల కలయిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకుడు మద్దుల గిరీష్ కుమార్ సోమవారం 'సాక్షి'కి తెలిపారు.

వాహన తనిఖీల్లో రూ.5,25,461 స్వాధీనం


స్వాధీనం చేసుకున్న సొత్తుతో కంకిపాడు సీఐ శ్రీనివాసరావు, ఎస్‌ఐ సందీప్

కంకిపాడు: సరైన ధ్రువీకరణ పత్రాలు లేకుండా తరలిస్తున్న నగదును కంకిపాడు పోలీసులు సోమవారం స్వాధీనం చేసుకున్నారు. స్థానిక పోలీసుస్టేషన్‌లో సీఐ వి.శ్రీనివాసరావు, ఎస్‌ఐ డి.సందీప్ విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి ఆదేశాల మేరకు గన్నవరం డీఎస్పీ ఆర్.జి.జయసూర్య పర్యవేక్షణలో కంకిపాడు పోలీసులు, ఎన్నికల ప్రత్యేక తనిఖీ బృందాలు కంకిపాడు లాకురోడ్డులో ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహించాయి. విజయవాడకు చెందిన వీరంకి గోపికృష్ణ వద్ద మినీ వ్యాన్‌లో రూ.5,25,461 నగదు ఉండటాన్ని గుర్తించారు. నగదుకు సంబంధించి ఎలాంటి ధ్రువీకరణ పత్రాలు లేకపోవటంతో ఆ మొత్తాన్ని సీజ్ చేశారు. సీజ్ చేసిన నగదును పెనమలూరు రిటర్నింగ్ అధికారికి అప్పగించారు. సాధారణ ఎన్నికల దృష్ట్యా నిరంతరం తనిఖీలు కొనసాగుతాయన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తూ నగదు, వస్తు సామగ్రికి రవాణా చేస్తే కఠిన చర్యలు ఉంటాయని సీఐ శ్రీనివాసరావు స్పష్టంచేశారు. నగదు, వస్తు సామగ్రికి చెందిన బిల్లులు తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలన్నారు. సమావేశంలో స్థానిక పోలీసు సిబ్బంది, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం ఇన్‌చార్జి జి.విజయలక్ష్మి పాల్గొన్నారు.

బైక్ అదుపు తప్పి ఇద్దరు యువకుల దుర్మరణం

కృష్ణలంక(విజయవాడతూర్పు): ద్విచక్రవాహనం అదుపు తప్పి ఇద్దరు యువకులు దుర్మరణం చెందిన ఘటన కృష్ణలంక పోలీస స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం మహానాడు 17వ రోడ్డులో బేగ్ రఫీ(21) భార్య సూఫియాతో కలిసి నివాసం ఉంటున్నాడు. వీరికి ఏడాదిన్నర క్రితం వివాహమైంది. రఫీ ఫంక్షన్లకు పూల డెకరేషన్ పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. కొన్ని రోజుల క్రితం అతని భార్య సూఫియా అశోక్‌నగర్‌లోని పుట్టింటికి వెళ్లింది. ఈ నేపథ్యంలో రఫీ తన భార్యను చూడడానికి బావమరిది షేక్ ఇర్ఫాన్(17)తో కలిసి ద్విచక్ర వాహనంపై ఆదివారం రాత్రి 11.30 గంటలకు ఇంటి నుంచి వారధి మీదుగా బయలుదేరాడు. నేతాజీ వంతెన దాటి స్క్యూ బ్రిడ్జి సమీపానికి వెళ్లగానే రాత్రి 12 గంటల సమయంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. దీంతో ఇద్దరు కింద పడిపోవడంతో డివైడర్‌ను గుద్దుకుని తీవ్ర రక్తస్రావమై రఫీ అక్కడికక్కడే మృతిచెందగా ఇర్ఫాన్ గాయాలపాలయ్యాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని రఫీ మృతదేహాన్ని, గాయాలపాలైన ఇర్ఫాన్‌ను ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఇర్ఫాన్ సోమవారం ఉదయం మృతి చెందాడు. మృతుల కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రైలు నుంచి జారి పడి గుర్తు తెలియని యువకుడి మృతి


కోనేరుసెంటర్: రైలు నుంచి జారి పడి గుర్తు తెలియని యువకుడు మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మచిలీపట్నం సర్వజన ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై రైల్వే పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సోమవారం తెల్లవారుజామున గుర్తు తెలియని ఓ యువకుని మృతదేహం భాస్కరపురంలోని రైల్వే ట్రాక్‌పై గుర్తుపట్టలేని విధంగా పడి ఉంది. విషయం తెలుసుకున్న లైన్‌మెన్ ఇచ్చిన సమాచారం మేరకు రైల్వే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. మృతదేహం గుర్తుపట్టలేని విధంగా మొహం తెగిపోవటంతో పాటు కుడి కాలు తెగిపోయి ఉంది. దీంతో పోలీసులు గుర్తు తెలియని శవంగా కేసు నమోదు చేశారు. కాగా మృతుడి వయస్సు 25 ఏళ్లు ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. చనిపోయిన వ్యక్తి చామనఛాయ రంగులో ఉండగా ఒంటిపై బూడిదరంగు ఫ్యాంటుతో పాటు ముదురు బ్లూ నలుపు రంగు గళ్ల చొక్కా ధరించి ఉన్నాడు. కాళ్లకు నల్లరంగు చెప్పులు వేసుకుని ఉన్నాడు. చనిపోయిన వ్యక్తి వివరాలు తెలిసిన వారు రైల్వే పోలీసులకు సమాచారం అందజేయాలని కోరారు.

మనస్తాపంతో ఆత్మహత్య


భానుప్రకాష్ మృతదేహం

పెనమలూరు: యనమలకుదురులో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటనపై పోలీసులు సోమవారం కేసు నమోదు చేశారు. పెనమలూరు సీఐ టీవీవీ రామారావు తెలిపిన వివరాల ప్రకారం యనమలకుదురు అంబేడ్కర్‌నగర్‌లో బడుగు జ్యోతి కుటుంబ సభ్యులతో నివాసం ఉంటోంది. ఆమె భర్త గతంలో చనిపోయాడు. ఆమె పెద్ద కుమారుడు భానుప్రకాష్(25) సెల్‌ఫోన్ రిపేర్ పనులు చేస్తాడు. భార్య లక్ష్మిప్రసన్నతో కలిసి తల్లి వద్దే ఉంటున్నాడు. వీరికి పిల్లలు లేరు. భార్యభర్తల మధ్య విభేదాల కారణంగా లక్ష్మిప్రసన్న ఇంటి నుంచి వెళ్లి వేరుగా ఉంటుంది. దీంతో భానుప్రకాష్ తీవ్ర మనస్తాపానికి గురై మద్యం సేవించి మానసికంగా ఇబ్బంది పడుతున్నాడు. ఈ నేపథ్యంలో ఆదివారం అర్ధరాత్రి ఇంటికి వచ్చి టీవీ చూసిన తరువాత తన గదిలో నిద్రపోయాడు. అయితే వేకువజామున భానుప్రకాష్ ఎలా ఉన్నాడని అనుమానంతో జ్యోతి తన చిన్న కుమారుడు చైతన్యతేజను గదిలోకి వెళ్లి చూడమన్నారు. అతను చూడగా భార్య పెళ్లి చీరతో భానుప్రకాష్ ఉరేసుకోని మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఏఎన్‌యూలో డ్యాన్స్ పుస్తకావిష్కరణ


పుస్తకావిష్కరణ చేస్తున్న వీసీ రాజశేఖర్, రెక్టార్ వరప్రసాదమూర్తి, శృతకీర్తి

ఏఎన్‌యూ: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం స్కూల్ ఆఫ్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్‌లో భాగమైన నృత్య విభాగ అధ్యాపకురాలు డాక్టర్ శృతకీర్తి రచించిన 'కరణాలు – ది యూనిట్స్ ఆఫ్ డ్యాన్స్' అనే పుస్తకాన్ని సోమవారం వీసీ ఆచార్య పి.రాజశేఖర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీసీ రాజశేఖర్ మాట్లాడుతూ.. అంతర్జాతీయ నృత్య దినోత్సవం సందర్భంగా ఈ పుస్తకాన్ని ఆవిష్కరించడం ఎంతో మంచి పరిణామమన్నారు. డ్యాన్స్‌కు సంబంధించిన మరిన్ని పుస్తకాలు అందుబాటులోకి తేవాలని సూచించారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య పి.వరప్రసాదమూర్తి, డాక్టర్ వైఎస్సార్ ఏఎన్‌యూ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.సిద్ధయ్య, పీజీ పరీక్షల కో ఆర్డినేటర్ ఆచార్య ఎల్.ఉదయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

తూర్పు బరిలో 15 మంది


దేవినేని అవినాష్


గద్దె రామ్మోహన్

లబ్బీపేట(విజయవాడ తూర్పు): మే 13న జరగనున్న ఎన్నికలకు సంబంధించి విజయవాడ తూర్పు నియోజకవర్గం బరిలో 15 మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు. సుమ సుదర్శన, యలమంచిలి రామమోహనరావులు తమ నామినేషన్‌లను ఉపసంహరించుకోగా, తుది జాబితాలో 15 మంది పోటీలో ఉన్నారు. వారిలో వైఎస్సార్ సీపీ తరఫున దేవినేని అవినాష్, టీడీపీ తరఫున గద్దె రామ్మోహన్ పోటీలో నిలిచారు. వారితో పాటు పలు పార్టీలు, ఇండిపెండెంట్ అభ్యర్థులు 13 మంది పోటీలో ఉన్నారు.

అభివృద్ధి చేసిన వారిని ఆదరించండి



లబ్బీపేట(విజయవాడతూర్పు): మీ ప్రాంతంలో అభివృద్ధి పనులు చేసిన వారిని రానున్న ఎన్నికల్లో ఆశీర్వదించాలని వైఎస్సార్ సీపీ తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్ సతీమణి దేవినేని సుధీర కోరారు. ఆమె సోమవారం 9వ డివిజన్‌లోని పటమటలంక, మసీదు వీధి ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించడంతో పాటు, ఆ ప్రాంతంలో చేసిన అభివృద్ధిని తెలియచేస్తూ, రానున్న ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాను గుర్తుపై వేయాలని కోరారు. నాలుగున్నరేళ్లగా నియోజకవర్గంలోని ప్రజలతో మమేకమవుతూ, అనేక సమస్యలు పరిష్కరించిన అవినాష్‌ను ఆశీర్వదించాలన్నారు. ఆమె వెంట 9వ డివిజన్ ఇన్‌చార్జి వల్లూరు ఈశ్వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రానున్న రోజుల్లో మరింత సంక్షేమం

ఆటోనగర్(విజయవాడతూర్పు): రానున్న కాలంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు మరింత సంక్షేమం అందిస్తారని వైఎస్సార్ సీపీ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్ అన్నారు. 16వ డివిజన్ బాలాజీనగర్‌లో సోమవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అవినాష్ మాట్లాడుతూ జగనన్న విజయవాడ నగరాన్ని అనేక విధాలుగా అభివృద్ధి చేశారన్నారు. కొండ ప్రాంతం, రిటైనింగ్‌వాల్ నిర్మాణం, పేదలకు స్థలాల ఇవ్వడమే కాకుండా ఇంకా అనేక ప్రాంతాల అభివృద్ధికి కోట్లాది రూపాయల నిధులు కేటాయించారని చెప్పారు. 16వ డివిజన్‌లో రూ. 10 కోట్లు ఖర్చు చేసి అభివృద్ధి చేశామని పేర్కొన్నారు. 16వ డివిజన్ కార్పొరేటర్ ఉమ్మడిశెట్టి రాధిక, బహదూర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

త్రిశక్తి పీఠం హుండీ ఆదాయం రూ.9.31లక్షలు

కృష్ణలంక(విజయవాడతూర్పు): నగరంలోని బస్టాండ్ సమీపంలోని శ్రీ కాళీమాత అమ్మవారి దేవస్థానం(త్రిశక్తి పీఠం)లో హుండీల ద్వారా అమ్మవార్లకు భక్తులు సమర్పించిన కానుకలను సోమవారం లెక్కించారు. గత 150 రోజుల్లో భక్తులు సమర్పించిన కానుకలు లెక్కించగా రూ.9,31,565 ఆదాయం లభించింది. దేవదాయ శాఖ తరఫున ఈవో ఎం.సత్యప్రసాద్ పర్యవేక్షణలో ఆలయ సూపరింటెండెంట్ ఎ.మధుసూదనరావు ఆధ్వర్యంలో భక్తుల సమక్షంలో కమిటీ సభ్యులు కానుకలు లెక్కించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్ష , కార్యదర్శులు జి.పుల్లయ్య, కె.జగదీష్‌కుమార్, ఆధ్యాత్మిక సలహాదారు బీహెచ్ విజయకిరణ్, సభ్యులు జి.సత్యనారాయణ, పి.విజయ్, విశ్వేశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు వజ్రాయుధం



మొగల్రాజపురం(విజయవాడ తూర్పు):ఓటు హక్కు వజ్రాయుధం వంటిదని జనశిక్షణ సంస్థాన్ చైర్‌పర్సన్ నాగళ్ళ విద్యాకన్నా చెప్పారు. స్థానిక రావిచెట్టు సెంటర్ సమీపంలో ఉన్న జనశిక్షణ సంస్థాన్ కార్యాలయం ఆవరణలో ఓటు హక్కు వినియోగంపై సోమవారం సదస్సు నిర్వహించారు. విద్యాకన్నా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తప్పుకుండా పోలింగ్ రోజున ఓటు వేయాలని కోరారు. ప్రస్తుత ఎన్నికల సమయంలో ప్రతి పౌరుడి ఓటు ఎంతో కీలకమని పేర్కొన్నారు. మనం నివాసం ఉంటున్న ప్రాంతం బాగుండాలంటే మంచి వ్యక్తికి ఓటు వేసి గెలిపించుకోవాలని తెలిపారు. సంస్థ డైరెక్టర్ పూర్ణిమ మాట్లాడుతూ ఓటు రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అన్నారు. ఏవిధమైన ప్రలోభాలకు గురికాకుండా నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని చెప్పారు. జనశిక్షణ సంస్థాన్ సిబ్బంది, రిసోర్స్ పర్సన్స్ తదితరులు పాల్గొన్నారు.

ఎటు చూసినా అభివృద్ధే..

- గద్దే.. తూర్పులో అభివృద్ధి కళ్లకు కనిపించడం లేదా?
- రూ.673 కోట్లతో అభివృద్ధి పనులు
- మరో రూ.924 కోట్లతో సంక్షేమ పథకాలు
- రూ.200 కోట్లతో ప్రభుత్వాస్పత్రి అభివృద్ధి
- 32211 మందికి ఇళ్ల స్థలాలు పంపిణీ


కృష్ణలంక బ్రమరాంబపురంలో నిర్మించిన అధునాతన యూపీహెచ్‌సీ భవనం

లబ్బీపేట(విజయవాడతూర్పు):పదేళ్లు ఎమ్మెల్యేగా ఉన్న గద్దే రామ్మోహన్ నియోజకవర్గంలో చేసింది ఏమీ లేదు. అన్ని వర్గాలకు అది చేస్తాం..ఇది చేస్తామంటూ అబద్దాలు చెప్పి మోసం చేశాడు. ఇప్పుడు మళ్లీ ఎన్నికలు రావడంతో మరోసారి అబద్దాలు ప్రచారం చేస్తున్నారు. నియోజకవర్గంలో రూ.673 కోట్లు అభివృద్ధి పనులు జరగ్గా, రూ.924 కోట్లు సంక్షేమ పథకాలు రూపంలో అందాయి. కానీ గద్దే రామ్మోహన్, ఆయన భార్య అనురాధా, ప్రతి ప్రాంతానికి వెళ్లి అభివృద్ధి జరగలేదంటూ సిగ్గు లేకుండా కళ్లుండీ అభివృద్ధిని చూడలేని కబోధుల్లా మాట్లాడుతున్నారు. వారితోటు తానా అంటే తందానా అనే పచ్చ పత్రికలు, సోషల్ మీడియాలో విష ప్రచారం చేస్తున్నారు. వారి ప్రచారాన్ని వైఎస్సార్ సీపీ శ్రేణులు తిప్పికొడుతున్నారు. దమ్మున్న నాయకుడిగా దేవినేని అవినాష్ చేసిన అభివృద్ధిని ప్రజల్లోనే తేల్చుకుందామంటున్నారు.

పరుగులు పెట్టిన అభివృద్ధి..

నాలుగున్నరేళ్లలో తూర్పు నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు పెట్టింది. కాలనీల రూపురేఖలు మారిపోయాయి. దుమ్మురేగే రోడ్లు, బీటీ, సీసీ రోడ్లుగా మారిపోయాయి. పార్కులు ఆహ్లాదకరంగా రూపుదిద్దుకున్నాయి. కృష్ణానది ముంపు ప్రాంతానికి రక్షణ కవచం ఏర్పాటైంది. విద్యుత్ సమస్యల పరిష్కారానికి అత్యాధునిక సబ్‌స్టేషన్‌లు అందుబాటులోకి వచ్చాయి. ఇలా నియోజకవర్గంలో ఎక్కడ చూసినా అభివృద్ధే కనిపిస్తుంది. ఎన్నడూ లేని విధంగా ఏకంగా రూ.673 కోట్లుతో అభివృద్ధి పనులు చేపట్టగా, మరో రూ.200 కోట్లుతో జీజీహెచ్‌ని అభివృద్ధి చేశారు. అభివృద్ధికి దీటుగా సంక్షేమ పథకాలు అందించారు. మహిళల ఆర్థిక స్థితిగతులను మార్చేలా నాలుగున్నరేళ్లలో ఏకంగా రూ. 924.76 కోట్లు సంక్షేమ పథకాలు అందించారు. మరో రూ.300 కోట్లు ఇళ్ల స్థలాల కోసం కేటాయించారు. ఇలా అక్షరాల రూ.2 వేల కోట్లు పైగా నియోజకవర్గంలో సంక్షేమం, అభివృద్ధి జరిగింది.

అభివృద్ధి ఇలా...

- రిటైనింగ్‌వాల్ ఫేస్2, ఫేస్ 3 కి వెచ్చించిన మొత్తం: రూ. 370 కోట్లు
- కృష్ణమ్మ జల విహారం పార్కు కోసం రూ. 12.50 కోట్లు
- బెంజిసర్కిల్ రెండో ఫ్లై ఓవర్ : రూ.110 కోట్లు
- మూడు సబ్‌స్టేషన్లు : రూ. 21 కోట్లు
- మన బడి నాడు-నేడు: రూ.20 కోట్లు
- మౌలిక సదుపాయాల కోసం కాలనీలో : రూ. 140 కోట్లు
- ఇలా మొత్తం: రూ. 673.50 కోట్లు
- ఇంకా ప్రభుత్వాస్పత్రిలో నాడు-నేడు: రూ. 170 కోట్లు
- సూపర్ స్పెషాలిటీ బ్లాక్‌కు ఇచ్చినవీ : రూ.30 కోట్లు
- సంక్షేమ పథకాల రూపంలో రూ.924 కోట్లు

రక్షణ కవచంలా రిటైనింగ్ వాల్...


కృష్ణమ్మ చెంతనే ఉండే వారికి రక్షణ కవచంలా రూ.370 కోట్లుతో రిటైనింగ్ వాల్ నిర్మాణం చేశారు. ఆ రిటైనింగ్‌వాల్ వెంబడే రూ.12.50 కోట్లుతో ఆహ్లాదకరమైన వాతావరణం ఇచ్చేలా పార్కు రూపుదిద్దుకుంది. దుమ్మురోడ్లుగా ఉన్న కనకదుర్గ నగర్, కామినేనినగర్ రోడ్లు అత్యాధునికంగా రూపుదిద్దుకున్నాయి. ఎన్టీఆర్ కాలనీలో రూ. 4.50 కోట్లుతో రోడ్లు వేశారు. కొండ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కోసం సుమారు రూ. 50 కోట్లుపైగా వెచ్చించారు. ఇలా ఏ ప్రాంతంలో చూసిన అభివృద్ధి కళ్లకు కనిపిస్తుంది. అత్యాధునిక అర్బన్ హెల్త్ సెంటర్స్, రూ. 20 కోట్లుతో మూడు సబ్‌స్టేషన్‌లు ఏర్పాటు చేశారు. ఇలా అభివృద్ధి పరుగులు పెట్టింది.


పటమటలంకలోని బాలికల హైస్కూల్‌లో అధునాతన క్లాస్‌రూమ్


కనకదుర్గ కాలనీలో వేసిన బీటీ రోడ్డు


అధునాతనంగా రూపుదిద్దుకున్న పార్కు

వాళ్లు అభివృద్ధి చూడలేని కబోధులు



తూర్పులో రూ.673 కోట్లుతో అభివృద్ధి పనులు చేస్తే, కళ్లుండి చూడలేని గుడ్డివాడిలా గద్దె రామ్మోహన్ మాట్లాడటం సిగ్గుచేటు. ఆయన 30 ఏళ్లుగా రాజకీయాల్లో ఉంటూ హుందాగా వ్యవహరించాల్సింది పోయి నోరు తెరిస్తే అబద్దాలే మాట్లాడుతున్నాడు. పదేళ్లు ఎమ్మెల్యేగా ప్రజలకు చేసిందేమీ లేక, ఎదుటి వారిపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారు. కానీ దేవినేని అవినాష్ చేసిన అభివృద్ధి ప్రజల కళ్లకు కనిపిస్తుంది.

–కసగోని దుర్గారావుగౌడ్, బీసీ నేత

కాలనీల్లో అభివృద్ధి కనబడుతుంది



అభివృద్ధి లేదంటూ గుడ్డివాడిలా ప్రచారం చేయడం కాదు. ఒక్కసారి మా కాలనీలకు రా.. మేము చేసిన అభివృద్ధి ఏమిటో చూపిస్తాం. నీ చుట్టూ కాళ్లరిగేలా తిరిగినా పట్టించుకోని సమస్యలను యువ నాయకుడు దేవినేని అవినాష్ పరిష్కరించాడని కాలనీ వాసులే చెబుతున్నారు. మెయిన్ రోడ్డు నుంచి నీ ఇంటికి వెళ్లే రోడ్డు కూడా మేమే వేశాం. నీ షో రాజకీయాలు మాని వాస్తవాలు మాట్లాడు. ఎన్టీఆర్ కాలనీ, కనకదుర్గ నగర్, కరెన్సీనగర్, వెటర్నరీకాలనీ, కొండ ప్రాంతాలు, కృష్ణలంక రిటైనింగ్‌వాల్ వంటివి ఎవరు చేసారో వెళ్లి ప్రజలను అడుగు చెబుతారు.

–గల్లా రవి, భారతీనగర్

అభివృద్ధిపై దమ్ముంటే చర్చకు రండి

వీఎంసీ ఫ్లోర్ లీడర్ వెంకట సత్యనారాయణ, డెప్యూటీ మేయర్ బెల్లం దుర్గ సవాల్


మీడియాతో మాట్లాడుతున్న వెంకట సత్యనారాయణ, బెల్లం దుర్గ తదితరులు

లబ్బీపేట(విజయవాడతూర్పు): విజయవాడతూర్పు నియోజకవర్గంలో మేము రూ.650 కోట్లుతో అభివృద్ధి పనులు చేశాం, దమ్ముంటే చర్చకు రండీ మీ కళ్లకే చూపిస్తామని నగర పాలక సంస్థ ఫ్లోర్ లీడర్ వెంకట సత్యనారాయణ, డెప్యూటీ మేయర్ బెల్లం దుర్గలు టీడీపీ అభ్యర్థి గద్దె రామ్మోహన్‌కు సవాల్ విసిరారు. గుణదల వైఎస్సార్ సీపీ కార్యాలయంలో సోమవారం వెంకట సత్యనారాయణ మీడియాతో మాట్లాడుతూ టీడీపీ హయాంలో రూ.2350 కోట్లు అభివృద్ధి పనులు చేశామని ప్రచారం చేస్తున్నారని, దమ్ముంటే ఎక్కడ చేశారో చర్చకు రావాలన్నారు. మేము చేసింది చూపిస్తాం, మీరు చేసింది చూపించాలని తెలిపారు. గద్దె రామ్మోహన్ ఓటమి ఖాయం కావడంతో పిల్ల నేతలతో విమర్శలు చేయిస్తున్నారని పేర్కొన్నారు. పాకలు తగలబెట్టాలన్నా, కొంపలు కూల్చాలన్నా గద్దెకి మాత్రమే సాధ్యమన్నారు. అభివృద్ధిపై మార్ఫింగ్ వీడియోలు చేశామన్న టీడీపీ నేతలకు సిగ్గూశరం ఉండాలన్నారు. మతి భ్రమించి పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. నరం లేని నాలుకతో పట్టాభి మాట్లాడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధి, సంక్షేమంపై చర్చకు రావాలని డిమాండ్ చేశారు. కరోనాలో ప్రాణాలకు తెగించి అవినాష్ సేవ చేశారన్నారు. డెప్యూటీ మేయర్ దుర్గ మాట్లాడుతూ గద్దె ఇచ్చిన స్క్రిప్టులు చదివితే పట్టాభిని రాళ్లు, చెప్పులతో ప్రజలు కొడతారన్నారు. కొండ ప్రాంతాల్లో చేసిన అభివృద్ధి అనురాధకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. వైఎస్సార్ సీపీ నగర మహిళా అధ్యక్షురాలు సుభాషిణి, కార్పొరేటర్లు కొండారెడ్డి, రామిరెడ్డి పాల్గొన్నారు.

టీడీపీ నేతలకు ఓట్లు అడిగే హక్కు లేదు

వైఎస్సార్ సీపీ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్


ఓటు వేయాలని కోరుతున్న అవినాష్

గుణదల(విజయవాడ తూర్పు):ప్రజా సమస్యలు గాలికొదిలేసి, జనజీవనాన్ని అస్తవ్యస్తంగా మార్చిన టీడీపీ నాయకులకు ఈ ఎన్నికల్లో ఓట్లు అడిగే హక్కు లేదని వైఎస్సార్ సీపీ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్ తెలిపారు. 4వ డివిజన్ పరిధి గుణదల వెటర్నరీకాలనీ, ఎస్సీ కాలనీ, వరలక్ష్మీనగర్‌లో సోమవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అవినాష్ మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో సంక్షేమ పాలన మొదలైందని చెప్పారు. ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించడంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేసిందని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలకు ఆమోదయోగ్యంగా ఉండేలా సీఎం జగన్ పని చేశారని తెలిపారు. సంక్షేమ పథకాలతో పాటు మౌలిక అభివృద్ధిలో సైతం రాష్ట్రం అభివృద్ధి సాధించిందని వివరించారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజా సంక్షేమాన్ని విస్మరించి ప్రజా ధనాన్ని దోచుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగాన్ని అపహాస్యం చేసిన టీడీపీ నాయకులు వైఎస్సార్ సీపీ చేసిన అభివృద్ధిని విమర్శించడం సరికాదన్నారు. గత ఎన్నికల మాదిరిగానే ఈ ఎన్నికల్లో టీడీపీ భూస్థాపితం కాక తప్పదన్నారు. 4వ డివిజన్‌లో రూ.14 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేశామన్నారు. తాగునీరు, విద్యుత్, భూగర్భ డ్రైనేజీ వ్యవస్థలను అభివృద్ధి చేశామని చెప్పారు. తూర్పు ఎమ్మెల్యేగా ఉన్న గద్దే రామ్మోహన్, టీడీపీ కార్పొరేటర్లు కలసి డివిజన్‌ను గానీ, నియోజకవర్గ అభివృద్ధిని గానీ పట్టించుకోలేదని విమర్శించారు. ఇప్పుడు ఎన్నికలకు మాత్రం ఓట్లు అడిగేందుకు నీతిమంతుల్లా వస్తున్నారని ఎద్దేవా చేశారు. ఎవరెన్ని కపట నాటకాలు వేసినా ప్రజలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు గల్లా రవికుమార్, ముసునూరి సుబ్బారావు, టి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. తూర్పు నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేసేందుకు తాము సహకరిస్తామని ఆంధ్రప్రదేశ్ యానాదుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కడమల రామచంద్రయ్య అన్నారు. 4వ డివిజన్‌లో జరిగిన ప్రచారంలో భాగంగా నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మానుమాటి నవీన్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. వైఎస్సార్ సీపీ గెలుపు కోసం తమ వంతు పాటు పడతామని తెలిపారు.

డ్రైవర్ల సంక్షేమానికి వైఎస్ జగన్ కృషి


లారీ యజమానుల సమావేశంలో మాట్లాడుతున్న దేవినేని అవినాష్

లబ్బీపేట(విజయవాడతూర్పు):లారీ డ్రైవర్ల సంక్షేమం కోసం వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిందని, రానున్న ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలవాలని వైఎస్సార్ సీపీ తూర్పు అభ్యర్థి దేవినేని అవినాష్ లారీ యజమానులను కోరారు. బెంజిసర్కిల్ సమీపంలోని లారీ ఓనర్స్ అసోసియేషన్ హాలులో సోమవారం లారీ యజమానులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అవినాష్ మాట్లాడుతూ నవరత్నాల పథకాల ద్వారా లారీ డ్రైవర్లకు అనేక సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అమలు చేశారని తెలిపారు. రానున్న రోజుల్లో లారీ డ్రైవర్లకు వాహన మిత్ర పథకంతో పాటు, రూ.10 లక్షల ప్రమాద బీమా వర్తింప చేస్తామని మ్యానిఫెస్టోలో పేర్కొన్న విషయాన్ని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ వైఎస్ జగన్‌కు మద్దతుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు లక్ష్మీస్వామి, అల్లాడ సత్యనారాయణ, చెన్నుపాటి వాజీద్, ఈశ్వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అవినాష్ విజయం సాధించాలని.. మోకాళ్లపై మెట్ల మార్గంలో..



ఆటోనగర్(విజయవాడతూర్పు): రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్ భారీ మెజారిటీతో విజయం సాధించాలని కోరుతూ ఆయన అభిమానులు పలువురు యనమలకుదురులోని శ్రీరామలింగేశ్వరస్వామిని మొక్కుకున్నారు. సోమవారం స్వామి వారి గుడి మెట్లపై మోకాలిపైన వెళ్లి అర్చన చేయించారు. దేవినేని అవినాష్ భారీ మెజార్టీతో ఎన్నికల్లో విజయం సాధించాలని కోరారు. చిత్రపు భరత్, సంతోష్, కామేశ్వరరావు, ధనుష్, కిరణ్, ఉమానాగేష్, శ్రీకాంత్ మెట్ల మార్గంలో మోకాళ్లపై వెళ్లి స్వామిని దర్శించుకున్నారు. అవినాష్ ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత మళ్లీ మొక్కుబడులు చెల్లించుకుంటామని తెలిపారు.

సంతాన సాఫల్య చికిత్సలపై ఫెర్టిజ్ఞాన్ 2024 సదస్సు


జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సు ప్రారంభిస్తున్న డాక్టర్ సుమ వర్ష, ఇతర నిపుణులు

లబ్బీపేట(విజయవాడతూర్పు): సంతానలేమి సమస్యలు రోజు రోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ఆధునిక చికిత్సలపై అవగాహన పెంచుకునేందుకు ఫెర్టిజ్ఞాన్ 2024 పేరుతో సోమవారం సదస్సు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ సహకారంతో విజయవాడ ప్రసూతి, గైనకాలజికల్ సొసైటీ, ఫెర్టీ9 సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సులో వివిధ ప్రాంతాలకు చెందిన 182 మందికిపైగా వైద్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంతానోత్పత్తి సంరక్షణ, వివిధ అంశాలపై సమగ్ర చర్చలు జరిగాయి. విశిష్ట వక్తలు ప్రీ కాన్సెప్షన్ కౌన్సెలింగ్, సంరక్షణ, వంధత్వంలో జీవక్రియ ఆరోగ్యం పాత్ర, సంతానోత్పత్తిలో కీ హోల్ సర్జరీ, ఏఆర్‌టీ చట్టం, గైనకాలజిస్టుల దృక్పథం వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చలు జరిపారు. ఇటీవల పురోగతి, పురుష భాగస్వామి మూల్యాంకనం, మెరుగైన ఫలితాలు కోసం కచ్చితత్వం, వంధత్వంలో అల్ట్రాసోనోగ్రఫీ వినియోగంపై చర్చలు జరిగాయి. ఈ కార్యక్రమంలో సదస్సు ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ సుమ వర్ష సంతానోత్పత్తిలో పురోగతిని వివరించారు. ఆర్గనైజింగ్ చైర్‌పర్సన్ డాక్టర్ జ్యోతి సి బుడితో పాటు పలువురు నిపుణులు విశ్లేషణాత్మక సందేశాలు ఇచ్చారు.

నేడు నీటి సరఫరా నిలిపివేత

పటమట(విజయవాడతూర్పు): విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలోని సర్కిల్-3 5వ డివిజన్‌లోని (ఎల్‌ఐసీ కాలనీ) నెల్సన్‌మండేలా పార్కులో ఉన్న రిజర్వాయర్ వద్ద మరమ్మతుల నేపథ్యంలో మంగళవారం, మే 1వ తేదీన పలు ప్రాంతాల్లో నీటి సరఫరా నిలిపేస్తున్నట్లు వీఎంసీ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఓ ప్రకటనలో తెలిపారు. రిజర్వాయర్ పరిధిలోని ఎల్‌ఐసీ కాలనీ, పీఅండ్‌టీ కాలనీ, సాయిబాబా గుడిరోడ్డు, కేపీ నగర్, గురునానక్‌కాలనీ, ఎల్‌సీ కాలనీ, సీటీవో కాలనీ, ఫిలిం కాలనీ, ఐటీఐ రోడ్డు, మిథిలానగర్ కాలనీ, అశోక్‌నగర్, ప్రకాష్ నగర్, ఆర్టీసీ కాలనీ, పోస్టల్ కాలనీ, ఏపీఐఐసీ కాలనీ, కేడీజీవో కాలనీ, మారుతీ కో-ఆపరేటివ్ కాలనీ, ఫన్‌టైం రోడ్డు, వాసవీ నగర్, వరలక్ష్మీ నగర్, కంచుకోట బజారు, 5వ నంబరు బస్‌రూటు, బ్యాంక్‌కాలనీ-1, ఆచార్య ఎన్జీ రంగా నగర్, విజయ్‌నగర్ కాలనీ, సొసైటీ క్వారీ, గుంటూరు బాపనయ్య నగర్, క్రీస్తురాజపురం కొండప్రాంతం, అరుణ్‌నగర్ కొండప్రాంతం, తదితర ప్రాంతాల్లో నీటి సరఫరా నిలిపేస్తున్నట్లు తెలిపారు. ఆయా ప్రాంత వాసులు నీటిని నిల్వ చేసుకుని వీఎంసీ సిబ్బందికి సహకరించాలని కోరారు.

చీకటి కూటమిని పాతాళానికి తొక్కండి

ఎంపీ కేశినేని శ్రీనివాస్ (నాని)



మాట్లాడుతున్న ఎంపీ కేశినేని నాని

ఆటోనగర్(విజయవాడతూర్పు): చీకటి కూటమిని ఓటుతో పాతాళానికి తొక్కాలని ఎంపీ కేశినేని శ్రీనివాస్ (నాని) పిలుపునిచ్చారు. ఆటోనగర్ డిస్పోజల్ సెంటరులో ముస్లిం మైనార్టీలు సోమవారం రాత్రి ఈద్ మిలాప్ నిర్వహించారు. మొహియిద్దీన్ అధ్యక్షతన సభ నిర్వహించారు. అంతకు ముందు సాయిహోటల్ సెంటరు నుంచి నాల్గవ రోడ్డు మీదగా సభ వద్దకు భారీ ర్యాలీ జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ కేశినేని శ్రీనివాస్(నాని) మాట్లాడుతూ మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ముస్లిం మైనార్టీలకు 4 శాతం రిజర్వేషన్ కల్పించడం వల్ల నేడు ముస్లింల పిల్లలు డాక్టర్లు, ఇంజినీర్లు అయ్యారని గుర్తు చేశారు. నిస్వార్థంగా పనిచేయడానికి మరలా మూడవసారి ఎంపీగా నిలబడ్డానన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి గౌరవంగా ఎంపీ సీటు ఇచ్చారన్నారు. ఆటోనగర్‌తో తమ కుంటుంబానికి చాలా ఏళ్లనాటి సంబంధాలు ఉన్నాయని తెలిపారు. ఇక్కడ కొన్ని లక్షల మంది ఉపాధి పొందుతున్నారని పేర్కొన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సుజనా చౌదరి బ్యాంకులకు రూ.10 వేల కోట్లు ఎగకొట్టారని తెలిపారు. కాంగ్రెస్ కూడా కూటమిలో భాగంగా కుట్రపన్నుతుందని ధ్వజమెత్తారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని కోరారు. తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్ మాట్లాడుతూ తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. రానున్న ఐదేళ్లలో ఆటోనగర్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. పశ్చిమ నియోజవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆసీఫ్ మాట్లాడుతూ బీజేపీ అరాచకాలు సృష్టించేందుకు కుట్రలు చేస్తుందన్నారు. సుజనా చౌదరిని ఓడించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. విజయవాడలో మూడు ఎమ్మెల్యే సీట్లతో పాటు ఎంపీ సీటును కూడా గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎల్.వెంగళరావు, వక్ఫ్ బోర్డు చైర్మన్ మొహియిద్దీన్, ఏటీఏ అధ్యక్షులు వెంకటరమణరావు, రహీం, గౌస్‌ఖాన్, రిజ్వాన్, హబీబ్, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

అప్పారావు మృతి తీరనిలోటు


అప్పారావు మృతదేహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్

మొగల్రాజపురం(విజయవాడ తూర్పు):నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, విజయవాడ వెలమ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మూకల అప్పారావు (62) మృతి ఉపాధ్యాయ సంఘాలకు, వెలమ సంక్షేమ సంఘానికి తీరని లోటు అని పలువురు నాయకులు అన్నారు. ఈ నెల 22వ తేదీన విజయవాడలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తలకు తీవ్రమైన గాయం కావడంతో నగరంలోని ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ అప్పారావు ఆదివారం రాత్రి మృతి చెందారు. ఆయన విద్యార్థి దశలో వామపక్ష భావాలకు ఆకర్షితులై ఏఐఎస్ఎఫ్ చేరారు. 1993లో నగర పాలక సంస్థ ఉన్నత పాఠశాలలో సైన్స్ అధ్యాపకుడిగా చేరారు. ఎస్టీయులో సాధారణ సభ్యుడిగా చేరి జిల్లా, మండల, రాష్ట్ర స్థాయిలో అనేక బాధ్యతలను నిర్వర్తించారు. ఉపాధ్యాయవాణి పత్రిక ప్రధాన సంపాదకుడిగా కూడా ఆయన వ్యవహరించారు. నోబుల్ టీచర్స్ అసోసియేషన్‌ను ఏర్పాటు చేసి ఉపాధ్యాయుల సమస్యలపై పోరాడుతున్నారు. సున్నపుబట్టీల సెంటర్‌లోని ఇంటి దగ్గర ఉంచిన అప్పారావు మృతదేహానికి సోమవారం సాయంత్రం మాజీ ఎమ్మెల్సీలు జల్లి విల్సన్, ఏఎస్. రామకృష్ణ, పి.అశోక్ బాబు, సీపీఎం నాయకులు సీహెచ్ బాబురావు, వైఎస్సార్ సీపీ నాయకులు దేవినేని అవినాష్, వెలంపల్లి శ్రీనివాస్, టీడీపీ నాయకులు బొండా ఉమా, మాజీ మేయర్ తాడి శకుంతల, ఎస్టీయు, యూటీఎఫ్, ఏపీటీఎఫ్, పీఆర్‌టీయు, నోబుల్ టీచర్స్ యూనియన్ సంఘాల నాయకులు నివాళులర్పించారు. అనంతరం గాంధీ నగర్‌లోని విజయవాడ వెలమ సంక్షేమ సంఘం కార్యాలయం దగ్గర అప్పారావు మృతదేహాన్ని కొద్ది సేపు ఉంచి పటమటలంక శ్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించారు.

వైఎస్సార్ సీపీకే ప్రజల మద్దతు



ఆటోనగర్(విజయవాడతూర్పు): తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్ సోదరి క్రాంతి, ఎంపీ అభ్యర్థి కేశినేని శ్రీనివాస్ (నాని) కుమార్తె హైమా సోమవారం గమేశారోడ్డు, రామలింగేశ్వరనగర్ రఘురోడ్డులో విస్తృతంగా పర్యటించారు. సుమారు 400 ఇళ్లకు పైగా తిరిగి ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా క్రాంతి, హైమా మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ గాలి బలంగా వీస్తుందన్నారు. ఎక్కడ చూసినా వైఎస్సార్ సీపీకి ప్రజల మద్దతు తెలుపుతున్నారని చెప్పారు. మరి ముఖ్యంగా ఈ సారి తూర్పులో గద్దెను ఓడించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఏ గడపకు వెళ్లినా ప్రజలు చిరునవ్వుతో సంతోషంగా పలకరించి తమను ఆశీర్వదిస్తున్నారని తెలిపారు. 15వ డివిజన్ లో రూ.33 కోట్లతో అభివృద్ధి జరిగిందన్నారు. రఘురోడ్డులో అడుగడుగునా మహిళలు హారతిపట్టారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు డెప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, ఆళ్ల చెల్లారావు, జమ్ముల ప్రసాద్, 15వ డివిజన్ ఇన్‌చార్జి వెంకటరెడ్డి, శ్రీనివాసరెడ్డి, బాలాజీ, వెంకయ్యానాయుడు, రవి, పండు, చంటి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



చోడవరం నియోజకవర్గం కొత్తూరు జంక్షన్‌లో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బహిరంగ సభకు హాజరైన అశేష జనవాహినిలో ఓ భాగం



అంబాజీపేటలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బహిరంగ సభకు హాజరైన జనసందోహంలో ఓ భాగం

బాబు చరిత్రే మోసం

చోడవరం, అంబాజీపేట, పొన్నూరు ఎన్నికల ప్రచార సభల్లో సీఎం జగన్ ధ్వజం




ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి అనకాపల్లి ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడు, చోడవరం ఎమ్మెల్యే అభ్యర్థి కరణం ధర్మశ్రీ, అమలాపురం ఎంపీ అభ్యర్థి రాపాక వరప్రసాద్, ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వరూప్, పి.గన్నవరం ఎమ్మెల్యే అభ్యర్థి విప్పర్తి వేణుగోపాలరావు, గుంటూరు ఎంపీ అభ్యర్థి కిలారు రోశయ్య, పొన్నూరు ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి మురళీకృష్ణలను గెలిపించాలని కోరుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

> బిందెడు పన్నీరు తీసుకెళ్లి బూడిదలో పోస్తే ఏమవుతుందో చంద్రబాబును నమ్మితే కూడా అదే అవుతుంది. అక్కడ బిందెడు పన్నీరు గోవిందా.. ఇక్కడ పథకాలూ గోవిందా! గతంలో బాబును నమ్మి ఓటు వేసినందుకు బంగారు రుణాలు గోవిందా...! డ్వాక్రా అక్కాచెల్లెమ్మల రుణాల మాఫీ గోవిందా...! ప్రత్యేక హోదా, ఉమ్మడి రాజధాని, ప్రత్యేక ప్యాకేజీ గోవిందా.. గోవిందా! తిరుమల వెంకన్న స్వామిని తలచుకుని చెప్పే గోవిందా గోవిందాలు కావు ఇవి. బాబును నమ్మితే అన్నీ గోవిందా..!
>
> - చోడవరం సభలో సీఎం జగన్

> జగన్‌ను ఎందుకు ఓడించాలని అడగండి. పేదలకు ఇచ్చిన మాట తప్పనందుకా? ఇంటింటికీ సంక్షేమాన్ని అందిస్తూ మంచి చేస్తున్నందుకా? చంద్రబాబు, రామోజీ, ఆంధ్రజ్యోతి రాధాకృష్ణ, దత్తపుత్రుడు, జన్మభూమి కమిటీల దోపిడీ ముఠాకు అధికారం కోసం జగన్‌ను ఓడించాలా? వీరంతా కలిసి రాష్ట్రాన్ని, ప్రజలను దోచుకోవడం కోసమా..? దోచుకున్నది పంచుకోవడం కోసమా? మరి జగన్‌ను ఎందుకు ఓడించాలయ్యా చంద్రబాబూ?
>
> - అంబాజీపేట సభలో సీఎం జగన్

> మూడుసార్లు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబు కేవలం 58 నెలల పాలన చేసిన నన్ను "బచ్చా.." అని అంటూనే భయపడుతున్నారు. చంద్రబాబూ నువ్వు నిజంగా అంత పుడింగే అయితే నన్ను ఎదుర్కొనేందుకు ఇన్ని పార్టీలతో పొత్తులెందుకయ్యా? 14 ఏళ్లలో ఏ ఒక్క మంచీ చేయకపోగా ఇప్పుడు ఎన్నికల వేళ ప్రజలను మళ్లీ మోసం చేసేందుకు జగన్ ఐదేళ్లలో చేసిన పథకాలనే అమలు చేస్తానని చెబుతున్నావంటే దాని అర్థం ఏమిటి? మరి ఇప్పుడు ఎవరు బచ్చా? ఎవరు లీడర్? చెప్పు చంద్రబాబూ..!
>
> - పొన్నూరు సభలో సీఎం జగన్

సాక్షి ప్రతినిధి, విశాఖపట్నం, సాక్షి ప్రతినిధి, కాకినాడ, సాక్షి ప్రతినిధి, గుంటూరు: చంద్రబాబును నమ్మటం అంటే కొండచిలువ నోట్లో తలకాయ పెట్టినట్లేనని ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హెచ్చరించారు. 2014 ఎన్నికల హామీల్లో ఒక్కటంటే ఒక్కటి కూడా నెరవేర్చని చంద్రబాబుకు అసలు ఓటు ఎందుకు వేయాలని ప్రజలంతా గట్టిగా నిలదీయాలని పిలుపునిచ్చారు. చంద్రబాబుకు ఓటు వేస్తే జరిగే నష్టాన్ని తెలుసుకోవాలన్నారు. సోమవారం అనకాపల్లి జిల్లా చోడవరం నియోజకవర్గం కొత్తూరు జంక్షన్, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట జంక్షన్, గుంటూరు జిల్లా పొన్నూరులో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభల్లో సీఎం జగన్ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన ఏమన్నారంటే..

చరిత్ర చెబుతున్న సత్యం..

మరో రెండు వారాల్లో కురుక్షేత్ర మహా సంగ్రామం జరగనుంది. ఇవి కేవలం ఎమ్మెల్యేలు, ఎంపీలను ఎన్నుకునే ఎన్నికలు కావు. మనం వేసే ఓటుతో రాబోయే ఐదేళ్లలో మీ ఇంటింటి అభివృద్ధి, పేదల తలరాతలను నిర్ణయించబోయే ఎన్నికలని ప్రతి ఒక్కరూ గుర్తుపెట్టుకోవాలి. జగన్‌కు ఓటు వేస్తే పథకాలన్నీ సజావుగా కొనసాగుతాయి. పొరపాటున చంద్రబాబుకు ఓటు వేస్తే పథకాలన్నీ ఆగిపోతాయి. మళ్లీ చంద్రముఖి నిద్ర లేస్తుంది. లకలకా అంటూ మీ రక్తం తాగేందుకు మరో ఐదేళ్లు మీ ఇంటి తలుపులు కొడుతుంది. ఇది చంద్రబాబు గురించి చరిత్ర చెబుతున్న సత్యం. బాబును నమ్మడం అంటే విషసర్పాన్ని నమ్మడమేనని గుర్తుంచుకోండి. 14ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న ఆయన చేసిందేమిటంటే.. జన్మభూమి కమిటీలతో మొదలు పెడితే చంద్రబాబుకు ఇంత, దత్తపుత్రుడికి ఇంత, ఓ రామోజీ ఈనాడుకు ఇంత, ఆంధ్రజ్యోతికి, టీవీ 5కి ఇంత.. అంటూ అంతా కలసి రాష్ట్రాన్ని దోచుకోవడం, దోచుకున్నది పంచుకోవడమే!

బాబు డబ్బులిస్తే తీసుకోండి..

మీ బిడ్డ ఈరోజు బటన్ నొక్కితే రూ.2.70 లక్షల కోట్లు నా అక్కచెల్లెమ్మల కుటుంబాల ఖాతాల్లోకి ఎలాంటి లంచాలు, వివక్ష లేకుండా నేరుగా వెళ్లాయి. చంద్రబాబు హయాంలో అక్కచెల్లెమ్మల కుటుంబాలకు డబ్బులు ఇవ్వకుండా దోచుకుని పంచుకున్నారు. చంద్రబాబు దగ్గర దోచుకున్న సొమ్ము చాలా ఉంది. ఈసారి ఎన్నికల్లో ఓటుకు రూ.2 వేలు.. రూ.3 వేలు.. రూ.4 వేలు.. రూ.5 వేలు కూడా ఇస్తానంటాడు. చంద్రబాబు డబ్బులిస్తే వద్దు అనొద్దండీ...! తీసుకోండి. ఎందుకంటే ఆ డబ్బు మనదే. మనల్ని దోచేసిన డబ్బే అదంతా. కాబట్టి వద్దు అనకుండా తీసుకోండి. కానీ ఓటు వేసే ముందు మాత్రం ప్రతి ఒక్కరూ ఆలోచన చేయండి. ఎవరి వల్ల మనకు మంచి జరిగింది? ఎవరు అధికారంలో ఉంటే ఆ మంచి కొనసాగుతుంది? అనేది మీ కుటుంబ సభ్యులతో చర్చించి నిర్ణయం తీసుకోండి.

మనం ఉంటేనే....

మీ జగన్ అధికారంలో ఉంటేనే పెంచిన అమ్మ ఒడి, చేయూత, సున్నా వడ్డీ, ఇళ్ల స్థలాలు, గృహ నిర్మాణాలు, కాపు నేస్తం, ఈబీసీ నేస్తం, వాహనమిత్ర, నేతన్న నేస్తం, మత్స్యకార భరోసా, జగనన్నతోడు, జగనన్న చేదోడు, లా నేస్తం లాంటివి సజావుగా కొనసాగుతాయి. పూర్తిగా ఫీజురీయింబర్స్‌మెంట్, విద్యాదీవెన, వసతి దీవెన, కల్యాణమస్తు, షాదీ తోఫా, సున్నా వడ్డీకే పంట రుణాలు, ఉచిత పంటల బీమా, ఇన్‌పుట్ సబ్సిడీ, రైతు భరోసా, ఆర్బీకే వ్యవస్థలు, విస్తరించిన ఆరోగ్యశ్రీ, ఆరోగ్య ఆసరా, గ్రామంలోనే విలేజ్ క్లినిక్, ఫ్యామిలీ డాక్టర్, ఆరోగ్య సురక్ష... ఇవన్నీ మీ జగన్ అధికారంలో ఉంటేనే జరుగుతాయన్నది గుర్తుంచుకోండి. ఇంటికే రూ.3 వేల పెన్షన్, మళ్లీ పెంచనున్న పెన్షన్, ఇంటి ముంగిటికే రేషన్, పౌర సేవలు, పథకాలన్నీ అందుతాయని గమనించాలని కోరుతున్నా. ఏ నెలలో ఏ పథకం అనేది ముందే క్యాలెండర్ ప్రకటించి మరీ మీ బిడ్డ లబ్ధి చేకూరుస్తున్నాడు.

రెండు బటన్లూ ఫ్యాన్‌కే...

వలంటీర్లు మళ్లీ మీ ఇంటికే రావాలన్నా, పేదవాడి భవిష్యత్తు మారాలన్నా, పథకాలన్నీ కొనసాగాలన్నా... అవి ఇంటికే రావాలన్నా... లంచాలు, వివక్ష లేని పాలన జరగాలన్నా, మన పిల్లలు, మన బడులు బాగుండాలన్నా, మన వ్యవసాయం, ఆస్పత్రులు మెరుగ్గా ఉండాలన్నా రెండు బటన్లు ఫ్యాను మీద నొక్కాలి. 175 అసెంబ్లీ స్థానాలు, 25 ఎంపీ స్థానాల్లో మన అభ్యర్థులను గెలిపించాలి.

సామాజిక న్యాయంలో నువ్వెక్కడ?

ఈరోజు కేబినెట్‌లో 68 శాతం నా ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు, మైనార్టీలే కనిపిస్తున్నారు. 130 సార్లు బటన్లు నొక్కి ఏకంగా రూ.2.70 లక్షల కోట్లు డీబీటీతో అందిస్తే ఏకంగా 75 శాతం నేను ''నా'' అని పిలుచుకునే పేద వర్గాలకే దక్కింది. 2.31 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తే ఏకంగా 80 శాతం పైచిలుకు ఆ సామాజిక వర్గాల పిల్లలకే దక్కాయి. నామినేటెడ్ పదవులు, కాంట్రాక్టుల్లో ఆ వర్గాలకు ఏకంగా 50శాతం రిజర్వేషన్లతో చట్టం చేసి మరీ ఆత్మగౌరవం నిలబెట్టింది మీ జగన్ పాలనలోనే. 175 అసెంబ్లీ, 25 ఎంపీ కలిపి మొత్తం 200 స్థానాలకు గానూ ఏకంగా 50 శాతం అంటే వంద సీట్లు నా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకే ఇచ్చి సామాజిక న్యాయం, రాజకీయ సాధికారతకు అర్థం చెప్పింది నువ్వు బచ్చా అంటున్న ఈ జగన్ కాదా? సామాజిక న్యాయంలో నువ్వు చేసింది ఏందయ్యా చంద్రబాబూ? ఓ మోసాల బాబూ.. ఓ మోసాలయ్యా..! నువ్వు ఎలాంటి వాడివో, నీ కూటమి ఎలాంటిదో చెప్పటానికి 2014లో మీరిచ్చిన పాంప్లెట్ సరిపోదా?

కోనసీమను కోరుతున్నా..

కోనసీమలో మీ అందరికీ ఒక్కటే విజ్ఞప్తి చేస్తున్నా. గత ఎన్నికల్లో కులపరంగా లేదా పార్టీలతో ఉన్న సంబంధాల వల్ల నాకు ఓటు వేయని వారికి కూడా విజ్ఞప్తి చేస్తున్నా. రాబోయే తరాల భవిష్యత్తు మీరు వేసే ఓటుపై ఆధారపడి ఉంది. రాబోయే ఐదేళ్లలో మీ ఇంటికి పథకాలు, అభివృద్ధి అనేది నిర్ణయించేది మీ ఓటే. ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులతో చర్చించండి. పిల్లలకు ఓటు హక్కు లేదని వారిని పక్కన పెట్టొద్దు. వాళ్ల అభిప్రాయం కూడా తెలుసుకోండి. ఎవరి వల్ల ఈ మంచి కొనసాగుతుందో ఆలోచించి నిర్ణయం తీసుకోండి.

చోడవరం షుగర్ ఫ్యాక్టరీ ఎలా ఉండేది?

చోడవరం షుగర్ ఫ్యాక్టరీ చంద్రబాబు హయాంలో ఎలా ఉండేది? మీ బిడ్డ వచ్చిన తర్వాత చోటు చేసుకున్న మార్పులేమిటో మీరంతా చూస్తున్నారు కదా.

ఎవరు హీరో? ఎవరు విలన్?

ఈ యుద్ధంలో అటువైపు ఉన్నది కౌరవ సైన్యం, దుష్ట చతుష్టయం. చంద్రబాబుకు మద్దతుగా రెండు జాతీయ పార్టీలు, ఒక వదినమ్మ, ఒక దత్తపుత్రుడు, ఒక ఈనాడు, ఒక ఆంధ్రజ్యోతి, ఒక టీవీ 5.. వీరందరూ సరిపోరు అన్నట్టుగా కుట్రలు, కుతంత్రాలు, మోసాలు, అబద్ధాలు! పేదవాడికి ఎప్పుడూ ఎలాంటి మంచి చేసిన చరిత్ర లేని వీళ్లంతా కూటమిగా మీ బిడ్డపై యుద్ధం చేస్తున్నారు. ప్రజలను మోసం చేసేందుకు సూపర్ సిక్స్, సూపర్ సెవెన్, ఇంటింటికీ కేజీ బంగారం, బెంజ్ కారు అంటున్నారు. మీ బిడ్డ నమ్ముకున్నది మిమ్మల్ని, పైనున్న ఆ దేవుడిని. మేనిఫెస్టోను బైబిల్, ఖురాన్, భగవద్గీత మాదిరిగా భావిస్తూ 99 శాతం హామీలను అమలు చేసి మళ్లీ మీ ఆశీర్వాదం కోసం మీ బిడ్డ వచ్చాడు. పేదలకు మరింత మంచి చేస్తూ ఇంటింటి అభివృద్ధి, పౌరసేవలు, ఇంటికే పథకాలు కొనసాగింపుగా వైఎస్సార్ సీపీ 2024 మేనిఫెస్టోను రూపొందించాం. సినిమాకు వెళ్లినప్పుడు హీరో మంచి చేస్తాడు కాబట్టి అందరికీ నచ్చుతాడు. హీరోలో మానవత్వం ఉంది కాబట్టి నచ్చుతాడు. విలన్ ఎందుకు నచ్చడు? విలన్ మోసాలు, అబద్ధాలు, కుట్రలు చేస్తాడు కాబట్టి నచ్చడు. నిజ జీవితంలో కూడా ఆలోచన చేయండి ఎవరు హీరో? ఎవరు విలన్?

దీవించండి...

అనకాపల్లి ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడు, చోడవరం ఎమ్మెల్యే అభ్యర్థి కరణం ధర్మశ్రీ, పి.గన్నవరం ఎమ్మెల్యే అభ్యర్థి విప్పర్తి వేణుగోపాలరావు, అమలాపురం ఎంపీ అభ్యర్థి రాపాక వరప్రసాద్, గుంటూరు ఎంపీ అభ్యర్థి కిలారు రోశయ్య, పొన్నూరు ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి మురళీకృష్ణలను మీరంతా ఆశీర్వదించి గొప్ప మెజార్టీతో గెలిపించాలని ప్రార్థన.

ఇవన్నీ నువ్వెందుకు చేయలేకపోయావ్?

- నువ్వు అంటున్నట్లుగా నేను బచ్చానే అయితే ఇంటింటికీ సేవలందిస్తూ నేను తెచ్చిన గ్రామ, వార్డు సచివాలయాలు, 60–70 ఇళ్లకు వలంటీర్ వ్యవస్థ, రైతు భరోసా కేంద్రాలు, గ్రామంలో విలేజ్ క్లినిక్స్, నాడు – నేడుతో బాగుపడిన ఇంగ్లిష్ మీడియం బడులు, డిజిటల్ బోధన, ట్యాబ్‌లు, గ్రామంలోనే మహిళా పోలీసు, గ్రామానికే ఫైబర్ గ్రిడ్, గ్రామంలో నిర్మాణంలో ఉన్న డిజిటల్ లైబ్రరీలు.. ఇవన్నీ 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పని చేసిన నువ్వు ఎందుకయ్యా తేలేకపోయావు చంద్రబాబూ?
- చంద్రబాబూ.. నువ్వు బచ్చా అంటున్న ఈ జగన్ 58 నెలల పాలనలో ఎక్కడా అవినీతి, వివక్ష లేకుండా ఏకంగా 130 సార్లు బటన్లు నొక్కి అక్కచెల్లెమ్మల కుటుంబాలకు డీబీటీతో ఏకంగా రూ.2.70 లక్షల కోట్లు నేరుగా అందించాడు. నేను బచ్చా అయితే.. మరి ఇవన్నీ నువ్వెందుకు చేయలేకపోయావయ్యా చంద్రబాబూ? నువ్వెందుకు ఇన్ని బటన్లు నొక్కలేకపోయావు?
- నేను బచ్చాను అయితే ఒక అమ్మ ఒడి, చేయూత, ఆసరా, సున్నావడ్డీ, రైతు భరోసా, ఈబీసీ నేస్తం, కాపు నేస్తం, వాహనమిత్ర, ఇంటికే రూ.3 వేల పెన్షన్, నేతన్న నేస్తం, విద్యాదీవెన, వసతి దీవెన, జగనన్న తోడు, జగనన్న చేదోడు, మత్స్యకార భరోసా... ఇలాంటి పథకాలన్నీ 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉండీ ఒక్కటంటే ఒక్కటీ ఎందుకు చేయలేకపోయావు చంద్రబాబూ?

2014లో గోవిందా గోవిందా..!

- 2014లో చంద్రబాబును నమ్మి ఓటేసినందుకు నెలకు రూ.2 వేలు చొప్పున ఐదేళ్లలో ఒక్కో నిరుద్యోగికి ఇవ్వాల్సిన రూ.1.20 లక్షల నిరుద్యోగ భృతి గోవిందా!
- రూ.87,612 కోట్ల రైతు రుణాల మాఫీ గోవిందా!
- రూ.14,205 కోట్ల డ్వాక్రా రుణాల మాఫీ గోవిందా!
- అప్పటి దాకా ఇస్తున్న సున్నా వడ్డీ కూడా గోవిందా గోవింద.
- ఆడబిడ్డ పుడితే మహాలక్ష్మి పథకం కింద మీ బ్యాంకు అకౌంట్లలో డిపాజిట్ చేస్తామన్న రూ.25 వేలు గోవిందా!
- ప్రతి పేదవాడికీ 3 సెంట్ల స్థలం, కట్టుకునేందుకు పక్కా ఇళ్లు గోవిందా!
- ఓటుకు కోట్లు కేసులో చిక్కడంతో మన ఉమ్మడి రాజధాని గోవిందా.. గోవింద!
- బాబును నమ్మి ఓటు వేసినందుకు ప్రత్యేక హోదా గోవిందా!
- ప్రత్యేక ప్యాకేజీ కూడా గోవిందా...గోవిందా!
- విభజన హామీలూ గోవిందా.
- సింగపూర్‌కు మించిన రాజధాని గోవిందా!
- గ్రాఫిక్స్ రాజధాని గోవిందా.. గోవిందా!
- ప్రతి నగరంలోనూ హైటెక్ సిటీ హామీ గోవిందా.. గోవిందా!



- బాబు అధికారంలోకి వస్తే వర్షాలు గోవిందా!
- బాబు కుర్చీ ఎక్కితే రిజర్వాయర్లలో నీళ్లు గోవిందా!
- సింగపూర్‌కు మించిన రాజధాని కడతానంటూ పక్కనే అన్ని హంగులతో కనిపిస్తున్న మన విశాఖను విస్మరించారు.
- బాబు మాటలు నమ్మితే అంతా గోవిందా.. గోవింద!

జగన్‌ను ఓడించాలట.. ఇందుకా!

- 77 ఏళ్ల స్వతంత్ర దేశ చరిత్రలో ఏప్రభుత్వాలూ చేయనంత మంచిని మీ బిడ్డ ఐదేళ్లలో చేసినందుకు ఓడించాలా?
- 130 సార్లు బటన్లు నొక్కి లంచాలు లేకుండా ఏకంగా రూ.2.70 లక్షల కోట్లు నేరుగా డీబీటీతో అందించినందుకా?
- ఈ పథకాలేవీ చంద్రబాబు అమలు చేయలేదు కాబట్టి జగన్‌ను ఓడించాలా?
- ఐదేళ్లలో చంద్రబాబు కేవలం 32 వేల గవర్నమెంట్ ఉద్యోగాలిస్తే మీ బిడ్డ ఈ 58 నెలల కాలంలో ఏకంగా 2.31 లక్షల ఉద్యోగాలు ఇచ్చినందుకా?
- గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ఏకంగా 53 లక్షల మంది తల్లులకు బిడ్డలను బడులకు పంపిస్తే చాలంటూ అమ్మ ఒడి ఇచ్చినందుకా?
- ఏ ప్రభుత్వం చేయని విధంగా 66 లక్షల మందికి ఇంటివద్దే పెన్షన్లు ఇచ్చినందుకా?
- అవ్వాతాతలకు రూ.3 వేల పెన్షన్ చిరునవ్వుతో ఇస్తున్నందుకా?
- మానవత్వం లేకుండా ఇంటివద్దే పెన్షన్లను అడ్డుకున్న చంద్రబాబుకు సంతోషం కలిగించేందుకా?
- ఏకంగా 55 లక్షల మంది రైతన్నలకు పెట్టుబడి సాయంగా రైతు భరోసా అందిస్తున్నందుకా?
- చరిత్ర ఎరుగని విధంగా ఏకంగా 31 లక్షల ఇళ్ల పట్టాలను నా అక్కచెల్లెమ్మలకు వారి పేరిట రిజిస్ట్రేషన్ చేసి మరీ ఇచ్చినందుకా?
- 22 లక్షల ఇళ్ల నిర్మాణాలను చేపట్టినందుకా?
- మరి జగన్‌ను ఎందుకు ఓడించాలి? బాబుకు ఎందుకు ఓటు వేయాలనేది మీరే చెప్పాలని అందరినీ అడుగుతున్నా.



పొన్నూరు సభలో పేదల కోసం పెత్తందారులపై యుద్ధానికి సిద్ధమంటూ చేతులెత్తి సీఎం జగన్‌కు మద్దతు తెలియజేస్తున్న అశేష జనసందోహం

పోయేకాలం వచ్చినప్పుడు..

విలువలు, విశ్వసనీయత లేని చంద్రబాబు ఎలా నోరు పారేసుకుంటున్నారో అంతా చూస్తున్నారు. తన హయాంలో ఏం చేశాడో చెప్పుకుని ఓట్లు అడగాల్సింది పోయి మీటింగుల్లో జగన్‌ను తిడుతున్నాడు. ఈ మధ్య చంద్రబాబు నన్ను ఒక బచ్చా అంటున్నాడు. ఓడిపోయే కాలం వచ్చినప్పుడు, హైదరాబాద్‌కు వెనక్కు పోయే కాలం వచ్చినప్పుడు, పోయేకాలం వచ్చినప్పుడు విలన్లందరికీ హీరో బచ్చాగానే కనిపిస్తాడు. అయ్యా చంద్రబాబూ..! నువ్వు బచ్చా అంటున్న నేను ప్రతి ఇంటికీ మంచి చేసి ఎన్నికల్లో ఒంటరిగా, ధైర్యంగా నిలబడి ప్రజల్ని ఓటు అడుగుతున్నా. మరి నువ్వు 14 ఏళ్లు సీఎంగా ఉన్నానంటావ్. మరి నీ పేరు చెబితే ఏ పేదవాడికైనా ఒక్కటంటే ఒక మంచైనా గుర్తుకొస్తుందా?



అంబాజీపేటలో సీఎం జగన్‌ను చూసి కేరింతలు



గుంటూరు జిల్లా పొన్నూరులో జరిగిన సభలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను చూసిన ఆనందంలో అక్కచెల్లెమ్మలు, వృద్ధులు

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట సభలో మూడు రాజధానులు ముద్దు.. అంటూ ప్లకార్డు ప్రదర్శిస్తూ సీఎం జగన్‌కు మద్దతు తెలుపుతున్న ప్రజలు





చోడవరంలో చిన్నారితో ఆప్యాయంగా సీఎం జగన్



పొన్నూరు సభలో మహిళ ఉత్సాహం...

జగన్‌ను చూసి ఉప్పొంగిన వృద్ధురాలు

మళ్లీ నీవే సీఎం అవుతావని దీవెనలు



చోడవరం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని పలకరించాలన్న ఆ వృద్ధురాలి ఆశ నెరవేరడంతో ఆమె ఆనందం అవధులు దాటింది. తాను చూసేందుకు వచ్చిన ముఖ్యమంత్రే తనను దగ్గరకు పిలిపించుకుని ఆప్యాయంగా పలకరించడంతో ఆ వృద్ధురాలు ఉప్పొంగిపోయింది. సోమవారం అనకాపల్లి జిల్లా చోడవరంలో నిర్వహించిన వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచారం సభకు వేలాదిగా మహిళలు తరలివచ్చారు. వీరిలో ఓ వృద్ధురాలు వేదిక ముందు భాగం జనంతో కిక్కిరిసిపోవడంతో ఆ జనంలోకి వెళ్లలేక వేదిక వెనుక సీఎం వచ్చే దారిలో మండుటెండలో నిలబడింది. ఇంతలోనే సీఎం రానే వచ్చారు. బందోబస్తులో భాగంగా జనాన్ని ఎవర్నీ సీఎం బస్సు ఎక్కే ప్రదేశంలోకి రానివ్వకపోవడంతో దూరంగా నిలబడి ఉన్న ఆ వృద్ధురాలు 'జగన్ బాబూ నీతో మాట్లాడాలి' అని బిగ్గరగా పిలిచింది. ఆ మాట విన్న సీఎం కారులోంచి బయటకు వచ్చి ఆ వృద్ధురాల్ని రమ్మని పిలిచారు. ఉప్పొంగిన ఆనందంతో ఆ వృద్ధురాలు సీఎం దగ్గరకు వచ్చింది. 'మా లాంటి పేదలకు అండగా ఉన్నావు బాబూ. మేమంతా నీ వెంటే ఉన్నాం. మళ్లీ నీవే సీఎం అవుతావు నాయనా' అని దీవించింది. సీఎం జగన్ ఆ వృద్ధురాల్ని అక్కున చేర్చుకుని ఆప్యాయంగా మాట్లాడారు.

అవ్వాతాతలకు పెన్షన్ రాకుండా చేసింది బాబే..

- వైఎస్సార్‌సీపీ నేత వాసిరెడ్డి పద్మ



సాక్షి, అమరావతి: అవ్వాతాతలకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు, దివ్యాంగులకు పింఛన్ రాకుండా అడ్డుకుంది చంద్రబాబేనని మహిళా కమిషన్ మాజీ చైర్‌పర్సన్, వైఎస్సార్‌సీపీ నేత వాసిరెడ్డి పద్మ మండిపడ్డారు. వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం ఆమె మీడియాతో మాట్లాడారు. 46 మంది వృద్ధులు చనిపోవడానికి కారణం చంద్రబాబేనన్నారు. పింఛన్లు బ్యాంకు అకౌంట్లలో వేయడానికి అధికార యంత్రాంగం ఈసీ సూచనల మేరకు ప్రయత్నిస్తుంటే.. మళ్లీ చంద్రబాబు రాజకీయాలు ప్రారంభించారని విమర్శించారు. మేనిఫెస్టోకు సంబంధించి.. సీఎం జగన్ తన వద్ద సలహాదారుగా ఉన్న ఆర్.ధనుంజయ్‌రెడ్డిని స్టాటిస్టికల్ ఇన్‌ఫర్మేషన్ అడిగారన్నది వాస్తవమన్నారు. అప్పుడు అక్కడ మీడియా మిత్రులందరూ ఉన్నారని చెప్పారు. అయితే ఎల్లో మీడియా మాత్రం సెక్రటరీ టూ సీఎంగా ఉన్న కె.ధనుంజయ్‌రెడ్డి అంటూ ఆయనపై దుష్ప్రచారం చేస్తుంటే..బాబు, ఆయన భజంత్రీలు నిలువెల్లా విషం గక్కుతున్నారన్నారు. పింఛన్ల విషయంలో చంద్రబాబు డ్రామాలు కట్టిపెట్టాలని వైఎస్సార్‌సీపీ గ్రీవెన్స్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు నారాయణమూర్తి హెచ్చరించారు.

సీఎం రమేష్ పై ఎన్నికల అధికారులకు ఫిర్యాదు

అనకాపల్లి: ఎన్నికల్లో అనకాపల్లి బీజేపీ ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ పార్లమెంట్ పరిధిలో ఓటర్లను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు గంటా శ్రీరామ్, వీవీ శ్రీనివాసరావు, అల్లు రాజు సోమవారం కలెక్టర్ రవి పట్టన్‌శెట్టికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. వారు మాట్లాడుతూ సీఎం రమేష్ ఎన్నికల నిబంధనలను పూర్తిగా విస్మరిస్తున్నారని తెలిపారు. అభ్యర్థికి సంబంధించి 'కరపత్రాల'లో ప్రచురణకర్త, ప్రింటింగ్ ప్రెస్ పేరు, ఎన్ని కాపీలు అనే వివరాలను ప్రచురించకుండా లక్షలాది కరపత్రాలు పంచుతూ ఓటర్లను ప్రలోభ పెడుతున్నారన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి కాంగ్రెస్, జనసేన నేతలు

చోడవరం ఎన్నికల ప్రచార బహిరంగ సభలో విశాఖ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొంప గోవింద్, డీసీసీ అధికార ప్రతినిధి కమలాకర్‌రావు, పెందుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నేత జేసీబీ ప్రసాద్‌లు సీఎం జగన్ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. అలాగే, గుంటూరు జనసేన ప్రధాన కార్యదర్శి యడ్ల నాగమల్లేశ్వరరావు పొన్నూరులో సీఎం జగన్ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు.

- సాక్షి, అనకాపల్లి/పొన్నూరు






ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన కమలాకర్‌రావు, జేసీబీ ప్రసాద్, గోవింద్, నాగమల్లేశ్వరరావు

ఏబీవీ.. ఎనీటైం బాబు వెంటే

టీడీపీ పొలిటికల్ సర్వీసులో ఐపీఎస్ అధికారి

- సదా చంద్రబాబు, ఆ పార్టీ సేవలోనే
- గతంలో డేటాచోరీ స్కెచ్‌కు సూత్రధారి
- సస్పెన్షన్‌లో ఉన్నా పచ్చపార్టీ సేవలో తరిస్తున్న అధికారి
- టీడీపీ రెబల్స్‌కు బెదిరింపులు
- బీజేపీ, జనసేన అసంతృప్త నేతలకు వార్నింగులు
- రాష్ట్రంలో ఓ వివాదాస్పద ఐపీఎస్ అధికారి తీరు ఇదీ



సాక్షి, అమరావతి: ఆయనో సీనియర్ ఐపీఎస్ అధికారి. 'ఎనీటైమ్ బాబు వెంటే' (ఏబీవీ)గా పేరు తెచ్చుకున్న ఆయన ఐపీఎస్ అధికారిగా కంటే.. టీపీఎస్ (టీడీపీ పొలిటికల్ సర్వీస్) అధికారిగా పనిచేయడానికే ఎక్కడలేని ఆసక్తి చూపుతారు. చంద్రబాబు సీఎంగా ఉండగా 2014–19 వరకు అయన అడ్డగోలుగా చెలరేగిపోయారు. ఇష్టారాజ్యంగా అక్రమాలు, అవినీతికి పాల్పడ్డారు. బంధువులు, బినామీల పేరిట అమరావతిలో భూదోపిడీకి తెగబడ్డారు. ప్రభుత్వ అధికారిక విధుల కంటే టీడీపీ రాజకీయ ప్రయోజనాల కోసమే పనిచేశారు. ముఖ్యంగా.. 2014లో వైఎస్సార్‌సీపీ తరఫున గెలిచిన ఎమ్మెల్యేల్లో 23 మందిని ప్రలోభాలకు గురిచేసి టీడీపీలో చేర్పించడంలో ఆయనదే కీలకపాత్ర. కేంద్ర భద్రతా చట్టాలను ఉల్లంఘించి మరీ డేటాచోరీకి పాల్పడటం జాతీయ స్థాయిలో సంచలనంగా మారింది. కొన్నేళ్లుగా సస్పెన్షన్‌లో ఉన్న ఆ అధికారి ప్రస్తుతం ఎన్నికల్లో మరోసారి టీడీపీ రాజకీయ లబ్ధికోసం సివిల్ సర్వీస్ నిబంధనలకు విరుద్ధంగా బరితెగిస్తున్నారు. తెలుగుదేశం తరఫున రెబల్స్‌గా బరిలో ఉన్న వారిని బెదిరిస్తూ.. టీడీపీ ఏకపక్ష వైఖరితో విసిగిపోయి కినుక వహించిన జనసేన, బీజేపీ నేతల భరతంపడుతున్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళికి విరుద్ధంగా టీడీపీ ప్రతినిధిగా వ్యవహరిస్తున్న ఆ అధికారి బరితెగింపు ఎలాగుందంటే..

టీడీపీ రెబల్స్‌కు బెదిరింపులు..

పార్టీ కోసం పనిచేసిన నేతలకు కాకుండా లోకేశ్‌కు ముడుపులు చెల్లించుకున్న బడా బాబులకే ఈ ఎన్నికల్లో చంద్రబాబు టికెట్లు కేటాయించడంతో ఆ పార్టీలో అసమ్మతి భగ్గుమంది. దాంతో పలువురు టీడీపీ రెబల్ అభ్యర్థులు నామినేషన్లు వేశారు. మరోవైపు.. బీజేపీ, జనసేన పార్టీలకు టీడీపీ అరకొరగా సీట్లు కేటాయించడంపట్ల ఆ రెండు పార్టీల్లో తీవ్రస్థాయిలో అసంతృప్తి వ్యక్తమవుతోంది. కొన్ని నియోజకవర్గాల్లో ఆ రెండు పార్టీల అభ్యర్థులు ఇండిపెండెంట్లుగా పోటీచేస్తున్నారు. చాలా నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రక్రియకు దూరంగా ఉండిపోయారు. ఈ పరిణామాలు టీడీపీ విజయావకాశాలు దెబ్బతీయడం ఖాయమని స్పష్టమైంది. దీంతో బెంబేలెత్తిన చంద్రబాబు తన నమ్మినబంటు అయిన ఆ వివాదాస్పద ఐపీఎస్ అధికారిని రంగంలోకి దింపారు. ఇంకేముంది.. ఆ అధికారి టీడీపీ రెబల్స్‌గా బరిలో ఉన్న నేతలే లక్ష్యంగా బెదిరింపుల పర్వానికి దిగారు. ఉదా..

- నూజివీడులో టీడీపీ రెబల్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన ముద్దరబోయిన వెంకటేశ్వరరావు తాజాగా వెనక్కి తగ్గడం వెనుక ఆ అధికారి బెదిరింపులే కారణం. సదరు అధికారి కూడా నూజివీడు నియోజకవర్గానికే చెందిన వ్యక్తే. ఈయన ముద్దరబోయిన వెంకటేశ్వరరావుతో ఇటీవల రెండు మూడుసార్లు భేటీ అయ్యారు. నామినేషన్ ఉపసంహరించుకోకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ నేపథ్యంలోనే ముద్దరబోయిన తన నామినేషన్‌ను వెనక్కి తీసుకోవడం గమనార్హం.
- అలాగే, శ్రీకాకుళం జిల్లా పాతపట్నం నుంచి టీడీపీ రెబల్ అభ్యర్థిగా పోటీచేసి తీరుతానని మాజీ ఎమ్మెల్యే కలమట వెంకట రమణ ప్రకటించారు. ఆ మేరకు ఆ నియోజకవర్గంలో నాలుగు మండలాల్లో ర్యాలీలు కూడా నిర్వహించి చంద్రబాబు, అచ్చెన్నాయుడుపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. దీంతో ఆయనకు టీడీపీ అధిష్టానం నుంచి పిలుపు వచ్చింది. చంద్రబాబు పిలిపించారని భావించిన రమణకు విజయవాడ వచ్చాక ఝలక్ తగిలింది. టీడీపీ తరఫున ఆ ఐపీఎస్ అధికారే రమణతో మాట్లాడినట్లు సమాచారం. నిజానికి.. 2014లో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేగా గెలిచిన కలమట వెంకట రమణను అప్పట్లో ప్రలోభాలకు గురిచేసి టీడీపీలో చేరేలా వ్యవహారం నడిపింది ఈ అధికారే. అందుకే ఇప్పుడు కూడా ఆయనకే చంద్రబాబు బాధ్యత అప్పగించారు. రెబల్‌గా పోటీ చేయకూడదని, పోటీచేస్తే ఆయన ఆర్థిక మూలాలు దెబ్బతీస్తామని.. గతంలో ఎక్కడెక్కడ నల్లధనాన్ని పెట్టుబడిగా పెట్టిందీ ఆధారాలతో బయటకుతీస్తానని స్పష్టంచేశారు. ఈ పరిణామాల నేపథ్యంలోనే కలమట వెంకటరమణ పోటీచేయాలన్న ఆలోచనను విరమించుకున్నట్లు తెలుస్తోంది.
- జగ్గయ్యపేట, గన్నవరం, జగ్గంపేట, ఎస్.కోట, విజయనగరం తదితర నియోజకవర్గాల్లో బరిలో ఉన్న టీడీపీ, బీజేపీ, జనసేన రెబల్ అభ్యర్థుల వద్దకూ తన అనుచరులను పంపించి బెదిరిస్తున్నట్లుగా తెలుస్తోంది. తన మనుషులను వారి వద్దకు పంపించి మరీ వార్నింగులు ఇప్పిస్తున్నారని సమాచారం. ఆ అధికారి తీరుపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయాలని వారు భావిస్తున్నట్లు తెలుస్తోంది.

- ఇక విజయవాడ పశ్చిమ నియోజకవర్గం నుంచి పోటీచేస్తున్న బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరికి అనుకూలంగా ఆ అధికారి రంగంలోకి దిగారు. టీడీపీ అసంతృప్త నేత, మాజీ ఎమ్మెల్యే జలీల్‌ఖాన్‌ను తనదైన శైలిలో బెదిరించినట్లు సమాచారం. 2014లో వైఎస్సార్‌సీపీ తరఫున ఎమ్మెల్యేగా గెలిచిన ఆయన టీడీపీలో చేరడం వెనుక ఈ వివాదాస్పద అధికారే క్రియాశీలక పాత్ర పోషించారు. సుజనా చౌదరికి అనుకూలంగా ముస్లింలతో సమావేశం నిర్వహించకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో కొందరు ముస్లింలతో ఓ సమావేశం నిర్వహించి సుజనాకు ఓటు వేయాలని చెప్పాల్సి వచ్చిందని జలీల్‌ఖాన్ సన్నిహితులే చెబుతున్నారు. కానీ, సుజనాచౌదరికి ముస్లింలు ఓటు వేసేదేలేదని కూడా వారు స్పష్టంచేస్తున్నారు. ఇదిలా ఉంటే.. టీడీపీ నుంచి వచ్చిన సుజనాకు టికెట్ కేటాయించడం సంప్రదాయ బీజేపీవాదులకు తీవ్ర అసంతృప్తికి గురిచేసింది. దీంతో ఆ నేతలు ప్రచారానికి దూరంగా ఉండిపోయారు. దీన్ని గుర్తించిన ఆ అధికారి అసంతృప్త బీజేపీ నేతలతో తన స్టైల్లో మాట్లాడారు. వన్‌టౌన్‌లో దశాబ్దాలుగా వారు నిర్వహిస్తున్న వ్యాపార సంస్థలను దెబ్బతీస్తామని హెచ్చరించారు.

పింఛన్లపై బాబు కొత్త డ్రామా

- ఇంటింటికీ పింఛన్‌ను అడ్డుకుని.. ఇప్పుడు మొసలి కన్నీరా బాబూ?
- ఎల్లో మీడియాను అడ్డుపెట్టుకుని ఈసీని, ప్రభుత్వాన్ని బ్లాక్ మెయిల్ చేస్తావా?
- వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల

సాక్షి, అమరావతి: వృద్ధులకు పింఛన్ల పంపిణీపై టీడీపీ అధినేత చంద్రబాబు కొత్త డ్రామా ఆడుతున్నారని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి మండిపడ్డారు. ప్రతి నెలా 1వ తేదీనే సూర్యోదయానికి ముందే ఇంటింటికీ పింఛన్ తీసుకెళ్లే వలంటీర్ వ్యవస్థను అడ్డుకుని వృద్ధులను మండుటెండలో నిలబెట్టారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆయనపై వ్యతిరేకత వస్తుందన్న భయంతోనే ఇంటి వద్దే ఇవ్వాలంటూ మొసలి కన్నీరు కారుస్తున్నారని అన్నారు. సీఎం జగన్ తీసుకొచ్చిన సచివాలయ వ్యవస్థలోని 1.30 లక్షల మంది ఉద్యోగులతోనే పింఛన్లను ఇంటింటికీ పంపాలని అంటున్నారని ఎద్దేవా చేశారు. పింఛన్లు పేదల ఇంటికి వెళ్లకుండా ఆపించిన చంద్రబాబే.. ప్రభుత్వం ఏం చేయాలో ఎలా చెబుతారని నిలదీశారు. ఈసీ ఆదేశాలతో వీలైనంత త్వరగా పింఛన్ పంపిణీ చేసేలా ప్రభుత్వ యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోందని తెలిపారు. సజ్జల సోమవారం తాడేపల్లిలోకి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. 'అహంకారంతో, ఎల్లో మీడియా అండతో చంద్రబాబు ఎన్నికల కమిషన్‌ను సైతం బ్లాక్‌మెయిల్ చేస్తున్నారు. 2019 ఎన్నికలకు ముందు కూడా అప్పటి ఏపీ ఎన్నికల ప్రధాన అధికారిని నేరుగానే బాబు బెదిరించారు. వృద్ధుల కష్టాలను దగ్గరుండి చూసిన సీఎం జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇంటింటికీ పింఛన్ పంపిణీని సమర్థవంతంగా నడిపిస్తున్నారు. దీనిని చంద్రబాబు అడ్డుకొన్నారు. దీంతో డీబీటీ ద్వారా పంపిణీ చేయాలని



ఈసీ మార్చి 30న రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాసింది. దానికి కూడా బాబు ఒప్పుకోలేదు. చంద్రబాబు గ్యాంగ్, ఢిల్లీలో ఏజెంట్లతో ఈసీపై ఒత్తిడి తెచ్చారు. దీంతో ఏప్రిల్ 26న ఈసీ మరో లేఖ రాసింది. ఇందులో కూడా డీబీటీ ద్వారా ఇవ్వాలని చెప్పింది. ప్రభుత్వ యంత్రాంగం డీబీటీ ద్వారా, ఇళ్ల వద్ద పింఛన్ ఇచ్చేలా ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పుడు మళ్లీ బ్యాంకుల ద్వారా కాదు, ఇంటికే వెళ్లి ఇవ్వాలంటూ ఈసీకి బాబు హుకుం జారీ చేయడం సిగ్గుచేటు. పింఛన్ కోసం ప్రజలు మళ్లీ రోడ్డెక్కాల్సి రావడానికి బాబే కారణం. ఈ పాపానికి బాబు, ఆయన దత్తపుత్రుడు పవన్ కళ్యాణ్, వదినమ్మ పురందేశ్వరి బాధ్యులు. 32 మంది వృద్ధులను పొట్టన పెట్టుకుని శవ రాజకీయాలు చేస్తున్నదీ చంద్రబాబే' అని మండిపడ్డారు. సజ్జల రామకృష్ణారెడ్డి ఇంకా ఏమన్నారంటే..

ఒకట్రెండు నెలలు అడ్డుకుంటే అభిమానం తగ్గిపోతుందా?

బాబు పాలనలో పింఛన్ కోసం వృద్ధులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరగాల్సి వచ్చేది. వచ్చే కొద్దిపాటి పింఛన్ ఎప్పుడు, ఎంత మందికి వస్తుందో తెలీదు. అలాంటి చంద్రబాబు.. పింఛన్లను ఇంటి వద్దే అందిస్తున్న సీఎం జగన్‌ను ప్రశ్నిస్తున్నాడు. ఆయనే పంపిణీ చేస్తానంటూ ప్రగల్భాలు పలుకుతున్నాడు. ప్రభుత్వ పథకాలను ఇంటింటికీ చేరవేస్తున్న వలంటీర్లకు సమాజంలో దక్కిన గౌరవాన్ని చూసి బాబులో వణుకు పుట్టింది. స్వయంగా పింఛన్ పంపిణీని అడ్డుకుంటే ప్రజలు తిరగబడతారనే భయంతో దొంగ ఎత్తులు వేశారు. బినామీలతో సుప్రీం కోర్టులో కేసులు, ఫిర్యాదులతో అడ్డుకున్నారు. సీఎం జగన్ ప్రజలకు భరోసా ఇచ్చే పథకాలు తెచ్చారు కాబట్టే వలంటీర్లకు ఆదరణ పెరిగింది.

చంద్రబాబు మనిషి జన్మ ఎలా ఎత్తాడు?

చంద్రబాబు నిస్పృహలో తప్పులు చేసి,సీఎం జగన్‌ను తిట్టడాన్ని చూస్తే బాబు అసలు మనిషి జన్మ ఎలా ఎత్తాడా అనిపిస్తోంది. బాబులో ఆయన తల్లిదండ్రులే సిగ్గుపడే అవలక్షణాలున్నాయి. వాటిని సీఎం జగన్‌కు ఆపాదించడం దుర్మార్గం. ప్రజలకు మంచి చేసే దమ్ములేక సంధి ప్రేలాపనలు చేస్తున్నాడు. ముఖ్యమంత్రిని చంపితే ఏమవుతుందని అనడమే ఇందుకు నిదర్శనం. తుని ఘటనలో కాపులపై కేసులు పెట్టింది చంద్రబాబే. రైలు ఎవరు తగలబెట్టారో పవన్ కళ్యాణ్ ఆయన అన్న చిరంజీవిని అడిగితే బాగుంటుంది. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌తో భూములు దోచేస్తారంటే ఎవరైనా నమ్ముతారా? గతంలో చంద్రబాబు ఐఎంజీ భారత్‌కు 800 ఎకరాలు దోచిపెట్టే ప్రయత్నం చేసినట్టు అందరూ చేస్తారనుకోవడం అవివేకం. చంద్రబాబు వల్లే చుక్కల భూముల గందరగోళం వచ్చింది. చాలా మంది రైతుల భూములు పోయాయి. సీఎం జగన్ వచ్చిన తర్వాత 3 లక్షల చుక్కల భూములకు నిషేధిత జాబితా నుంచి విముక్తి కల్పించి, యాజమాన్య హక్కులు ఇచ్చారు. చంద్రబాబుది దోపిడీ చేసే చెయ్యి. సీఎం జగన్‌ది ఇచ్చే చెయ్యి. షర్మిలమ్మ తెలంగాణలో మాయమై ఇక్కడ ప్రత్యక్షమయ్యారు. 13వ తేదీ తర్వాత మళ్లీ కనబడరు.

- బాబు సీఎంగా ఉండగా 2017 జూలై 1న చీరాల సమీపంలోని ఈపురుపాలెంలో పింఛన్ కోసం వృద్ధులు క్యూలైన్లలో అవస్థలు పడుతున్న వీడియోను సజ్జల ప్రదర్శించారు. ఉదయం 6.30 గంటలకే పింఛన్ కోసం మహిళలు, వృద్ధులు క్యూలో బారులు తీరడం ఇందులో కనిపించింది. 'సక్రమంగా ఉంటే చూస్తా.. లేకపోతే చూడను' అంటూ లైన్లో ఉన్న వృద్ధులపై జన్మభూమి కమిటీ సభ్యులు దురుసుగా ప్రవర్తిస్తున్నారు. 11 దాటినా పది మందికి కూడా పింఛన్ ఇవ్వలేదని వృద్ధులు వాపోతున్నారు. నిలువ నీడలేక, గుక్కెడు మంచి నీళ్లు లేక, సొమ్మసిల్లి పడిపోయిన ఎన్నో హృదయ విదారక ఘటనలకు వీడియో సాక్షిగా నిలిచింది.

ఎవరినీ వదిలిపెట్టను..

- సోషల్ మీడియాలో ఏబీ వెంకటేశ్వరరావు సందేశాలు పెట్టారు
- ఆయన అలాంటి పోస్టు చేపడితే విచారణ సజావుగా సాగదు
- ఆలిండియా సర్వీసెస్ నిబంధనల మేరకే ఆయనపై ప్రభుత్వ చర్యలు
- క్రిమినల్ కేసులు తేలేవరకు సస్పెన్షన్ విధించే అధికారం సర్కారుకు ఉంది
- క్యాట్‌లో ఏపీ ప్రభుత్వ ఏజీ శ్రీరాం వాదనలు
- తీర్పును వాయిదా వేసిన ధర్మాసనం

సాక్షి, హైదరాబాద్: సోషల్ మీడియాలో తన కేసుపై వచ్చిన ఓ పోస్టుకు.. 'ఎవరినీ వదిలిపెట్టను'.. అంటూ సస్పెన్షన్‌లో ఉన్న ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు పోస్టు పెట్టారని.. ఓ ఉన్నతస్థాయి అధికారి ఇలా మెసేజ్ పెడితే ఆయనపై కేసుల్లో దర్యాప్తు అధికారులు పారదర్శక విచారణ ఎలా చేయగలరని క్యాట్ (సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్)లో ఏపీ ప్రభుత్వ అడ్వొకేట్ జనరల్ శ్రీరాం వాదనలు వినిపించారు. ఆలిండియా సర్వీసెస్‌లోని నిబంధనల మేరకే ప్రభుత్వం ఆయనపై సస్పెన్షన్ విధించిందన్నారు. కేంద్రం అనుమతి లేకుండా ఇజ్రాయిల్ నుంచి ఫోన్ ట్యాపింగ్ పరికరాలు తెచ్చినట్లు, అందులోనూ అవినీతి ఆరోపణలు రావడంతో ఏపీ ప్రభుత్వం ఏబీవీను సస్పెండ్ చేసి ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఆ తర్వాత 'సుప్రీం' సూచనలతో రాష్ట్ర ప్రభుత్వం ఆయన్ను విధుల్లోకి తీసుకుంది. విధుల్లో చేరిన తర్వాత తన అధికారాన్ని అడ్డుపెట్టుకుని ప్రెస్‌మీట్ల ద్వారా ట్యాపింగ్ కేసులో సాక్షులను బెదిరించే ప్రయత్నం చేశారు. దీంతో ప్రభుత్వం మరోసారి సస్పెండ్ చేసింది. దీన్ని సవాల్ చేస్తూ వెంకటేశ్వరరావు ఏప్రిల్, 2023లో క్యాట్‌ను ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై జ్యుడీషియల్ సభ్యురాలు లతా బస్వరాజ్ పట్నే, నాన్–జ్యుడీషియల్ సభ్యురాలు శాలినీ మిస్రా ధర్మాసనం సోమవారం విచారణ చేపట్టింది. ఏపీ ప్రభుత్వం తరఫున ఏజీ శ్రీరాం వాదనలు వినిపించారు.

సాక్షులను బెదిరించే ప్రయత్నం..

'రెండుసార్లు విలేకరుల సమావేశంలో వెంకటేశ్వరరావు వాడిన భాష సమర్థనీయం కాదు.. ఫోన్ ట్యాపింగ్, అవినీతి కేసుపై 'ఆవుకథ, నాలుగు కాళ్ల జంతువు' లాంటి వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వంలోని పెద్దలపై, కొందరు అధికారులపై అభ్యంతరకరంగా మాట్లాడారు. ఇదంతా అన్ని పత్రికలు, చానల్‌లో ప్రసారమైంది. కేసుకు ఎప్పుడు ఎలా ముగింపు పలకాలో తనకు తెలుసునని, సరైన సమయంలో సరైన సమాధానం ఇస్తానన్నారు. అంశాలను కొందరు సోషల్ మీడియాలో పెట్టగా.. ఎవరినీ వదిలిపెట్టను అని వెంకటేశ్వరరావు థంబ్‌నెయిల్ పెట్టారు. ఓ సీనియర్ ఐపీఎస్ ఇలా పెడితే సాక్షులు, విచారణాధికారులు ప్రభావితమవుతారు. ఆయనను విధుల్లో కొనసాగిస్తే విచారణ పారదర్శకంగా సాగే అవకాశంలేదు. అలాంటప్పుడు వారిపై చర్యలు తీసుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉంది. ఫోన్ ట్యాపింగ్‌ను కేంద్ర ప్రభుత్వం కూడా ధృవీకరించింది'.. అని ఏజీ వాదించారు.

రాష్ట్ర ప్రభుత్వాల నిర్ణయాన్ని సమర్థించిన హైకోర్టులు..

'నిజానికి.. ఆలిండియా సర్వీస్ రూల్స్ ప్రకారం.. క్రిమినల్ అభియోగాలన్నీ తొలగిపోయే వరకు లేదా కొట్టేసేవరకు వారిపై సస్పెన్షన్ విధించే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉంది. గతంలో సుప్రీంకోర్టు, ఏపీ, బాంబే, హరియాణా, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ హైకోర్టులు తీర్పులిచ్చాయి (వాటిని చదివి వినిపించారు). క్రమశిక్షణా చర్యల మేరకే ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందుకు కేంద్రం పూర్తి స్వేచ్ఛ ఇచ్చింది'.. ఏజీ వాదనలు వినిపించారు. అనంతరం వెంకటేశ్వరరావు తరఫు న్యాయవాది వాదనలు విన్న బెంచ్.. వెంకటేశ్వరరావు ప్రెస్‌మీట్ ఆడియో కాపీని అందజేయాలని ఏపీ ప్రభుత్వ న్యాయవాదిని ఆదేశిస్తూ, తీర్పు రిజర్వు చేసింది.

క్లుప్తంగా...

కుప్పం, పిఠాపురం గెలుస్తాం

మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



పుంగనూరులో మంత్రి పెద్దిరెడ్డి ప్రచారం

పుంగనూరు (చిత్తూరు జిల్లా): రానున్న ఎన్నికల్లో కుప్పం, పిఠాపురంలో చంద్రబాబు , పవన్‌కళ్యాణ్‌ను ఓడిస్తామని పుంగనూరు ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సోమవారం పుంగనూరు మున్సిపాలిటీలో శ్రీనాథరెడ్డి, అనీషారెడ్డితో కలసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. కట్టకిందపాళెంలో పెద్దిరెడ్డి మాట్లాడుతూ.. వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టో ప్రజలందరి ఆమోదం పొందుతున్నదని, సీఎం వైఎస్ జగన్ అమలు చేయగలిగిన హామీలు మాత్రమే ఇచ్చారని తెలిపారు. 2019 ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 99% అమలు చేశామని వివరించారు. ప్రస్తుత ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిచి జూన్ 4 తర్వాత రెండోసారి జగన్ సీఎంగా బాధ్యతలు స్వీకరించడం ఖాయమన్నారు. రాయలసీమలో 90 శాతం పైగా స్థానాలు గెలుస్తామన్నారు. రాజంపేట ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కిరణ్‌కుమార్‌రెడ్డికి నైతికత లేదని ధ్వజమెత్తారు. గతంలో అసెంబ్లీలో కిరణ్ మాట్లాడుతూ తాను తెలంగాణ బిడ్డనని, ఇక్కడే జన్మించానని చెప్పిన వ్యక్తి అని, అలాంటి వ్యక్తి ఏపీలో పోటీ చేయడం హాస్యాస్పదమన్నారు. రాజంపేట ఎన్నికల్లో మిధున్‌రెడ్డి అత్యధిక మెజార్టీతో విజయం సాధిస్తారని స్పష్టం చేశారు. రాష్ట్ర జానపద కళల సంస్థ చైర్మన్ కొండవీటి నాగభూషణం, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ అమ్ము పాల్గొన్నారు.

చంద్రబాబూ ఖబడ్దార్


ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు



సాక్షి, అమరావతి: చంద్రబాబు ఒళ్లు కొవ్వెక్కి సీఎం వైఎస్ జగన్‌ను చంపుతానంటున్నారని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు మండిపడ్డారు. బాబూ ఖబడ్దార్.. మీరు చంపాలనుకుంటున్నది ఒక ప్రజా నాయకుడిని, ప్రజల గుండెచప్పుడనే విషయాన్ని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. 2019లో బాబుకు ప్రజలు చెంప పగిలే తీర్పు ఇచ్చినా బుద్ధి మారలేదన్నారు. గుంటూరు జిల్లా తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం టీజేఆర్ సుధాకర్ బాబు మీడియాతో మాట్లాడారు. బాబు తన స్వార్థ రాజకీయాల కోసం పుష్కరాల్లో ప్రజల్ని ఎలా చంపారో.. వలంటీర్లతో పింఛన్లను అడ్డుకుని 33 మంది వృద్ధుల ప్రాణాలను అలాగే తీశారని ధ్వజమెత్తారు. బాబు తిట్టిన తిట్లు ఇప్పటికీ వలంటీర్ల మనసుల్లో ఉండిపోయాయన్నారు. కేవలం రెండు పేజీల మేనిఫెస్టో ఇచ్చి.. దానిలో 99 శాతం అమలు చేసిన మొనగాడు వైఎస్ జగన్ అని తెలిపారు. బాబు ఎంతమందిని తెచ్చుకున్నా సీఎం జగన్ గెలుపును ఆపలేరని తేల్చిచెప్పారు. రాష్ట్ర విభజనకు కారకుడు కూడా బాబేనన్నారు. స్కిల్, ఫైబర్ నెట్ లాంటి అనేక కుంభకోణాలు చేసి బాబులకే బాబుగా నిలిచారని నిప్పులు చెరిగారు. దేశంలో చంద్రబాబుకు ఉన్నంత నీచ చరిత్ర ఎవరికీ లేదన్నారు. టీడీపీని లాక్కొని ఆ పార్టీలో నందమూరి వంశానికి స్థానమే లేకుండా చేశారని విమర్శించారు.

ఆటోడ్రైవర్ల ఆదాయం స్వల్పం

వైఎస్సార్‌టీయూసీ అధ్యక్షుడు గౌతమ్‌రెడ్డి



సాక్షి, అమరావతి: ఆటో డ్రైవర్ల ఆదాయం స్వల్పంగా, అరకొరగా ఉందని.. కానీ 'ఈనాడు' ఏడాదికి రూ.లక్షలు ఉన్నట్లు లెక్కలు చెబుతోందని వైఎస్సార్‌టీయూసీ అధ్యక్షుడు పూనూరు గౌతమ్‌రెడ్డి మండిపడ్డారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆటోడ్రైవర్లకు, టిప్పర్ ఇతర డ్రైవర్లకు ప్రయోజనాలు కలిగించేలా పథకం ప్రకటించిన ఘనత సీఎం జగన్‌దేనని చెప్పారు. సీఎం జగన్‌పై పచ్చమీడియా దుష్ప్రచారం మితిమీరుతోంది. డ్రైవర్ల వాహనాల కొనుగోలుకు తక్కువ వడ్డీకి రుణం ఇప్పిస్తానని సీఎం జగన్ హామీ ఇచ్చారు. డీజిల్‌పై సెస్‌ని తొలగిస్తానని బాబు తన మేనిఫెస్టోలో పెట్టగలడా? కేంద్రం తీసుకునే సెస్‌ను మినహాయించగలిగే దమ్ముందా? అని ప్రశ్నించారు. సీఎం జగన్ ఇచ్చిన హామీలు, చెప్పిన మాట నిలబెట్టుకున్నారు. బాబుకు దమ్ముంటే ఆయన వాగ్దానాలు ఎలా నెరవేరుస్తావో బహిరంగంగా ప్రకటించాలి.

ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌పై దుష్ప్రచారం

ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌పై చంద్రబాబు దుష్ప్రచారం చేస్తున్నారు. ఇక అధికారంలోకి రాలేమనే భయంతో వ్యవస్థపై దాడిచేస్తున్నారు. ప్రభుత్వం ఒక వ్యవస్థ. దానికి ఒక రూల్ ఆఫ్ లా ఉంటుంది. అలాంటిది ఆస్తులను అమ్మేసుకోవడం ఈ వ్యవస్థలో సాధ్యమా? ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ వల్ల మీ భూములన్నీ పోతాయన్నట్లు చెబుతున్నారు. టెక్నాలజీ పెరిగి పేపర్‌లెస్‌కు వెళ్లే ప్రయత్నాలు జరుగుతుంటే.. ఈ ఆరోపణలు సాధ్యమా? ప్రజలు, చదువుకున్నవారు, మేధావులు ఆలోచించాలి అని గౌతమ్ రెడ్డి సూచించారు. విషప్రచారం చేస్తున్న బాబు అండ్ కో అసలు ఈ ప్రజాస్వామ్యంలో ఉండటానికి అర్హులేనా? ఐఎంజీ స్కాం చేసి భూములను అడ్డగోలుగా లాక్కునే ప్రయత్నం చేసిన బాబే ఇప్పుడు ఈ ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.

ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ కేంద్ర నిర్ణయం

- ఆ చట్టం రాష్ట్రంలో అమలు చేయబోమని ఎప్పుడో చెప్పాం
- టీడీపీవి అబద్ధపు ప్రచారాలు
- రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు ఆగ్రహం



శ్రీకాకుళం క్రైమ్: నూతన ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ అనేది రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం కాదని రెవెన్యూశాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు చెప్పారు. కొత్త ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ తీసుకురావాలన్నది కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ నిర్ణయమని తెలిపారు. ఈ చట్టాన్ని తీసుకురావాలని రాష్ట్రాలపై కేంద్రం ఒత్తిడి తీసుకువస్తూనే ఉందని చెప్పారు. అయినా మన రాష్ట్రంలో ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ అమలు చేయబోమని ఎప్పుడో చెప్పామని ధర్మాన స్పష్టంచేశారు. కానీ, కొత్త ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ అమలుచేయాలని రాష్ట్రాలపై ఒత్తిడి చేస్తున్న బీజేపీతో జట్టు కట్టిన టీడీపీ నేతలు ఈ చట్టంపై వక్రభాష్యాలు చెబుతున్నారని మండిపడ్డారు. ఆయన సోమవారం శ్రీకాకుళంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. '1989 నుంచి కేంద్రంలో ఉన్న ప్రభుత్వాలు ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను దేశంలో అమలుచేయాలని ప్రయత్నాలు ప్రారంభించాయి. రకరకాల అధ్యయనాల ద్వారా ఫైనల్‌గా బీజేపీ సర్కారు ఓ నిర్ణయం తీసుకుంది. నీతి ఆయోగ్ వంటి ఉన్నతమైన సంస్థతో ఓ మోడల్ యాక్ట్ తయారు చేయించింది. అదే కొత్త ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్. దీనిపై ఏకాభిప్రాయం వచ్చిన తర్వాత మాత్రమే మన రాష్ట్రంలో అమలుచేస్తామని గతంలోనే స్పష్టంగా చెప్పాం. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ అనేది రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం కాదని, ఇక్కడ అమలు చేయబోమని మరోసారి చెబుతున్నాను. వైఎస్ జగన్ ముఖ్యమంత్రి అయ్యాక ఈ ఐదేళ్లలో రైతులకు మేలు చేసేలా అనేక సంస్కరణలు అమలుచేశారు. వందేళ్ల తర్వాత చేపట్టిన భూ సమగ్ర సర్వే ద్వారా రైతులకు ఎంతో మేలు చేకూరుతోంది. దీనివల్ల భూ రికార్డులు అప్‌డేట్‌గా ఉంటాయి. కానీ టీడీపీ వాళ్లకు చెప్పుకోవడానికి ఏమీ లేక సర్వే రాళ్లపై వైఎస్సార్ బొమ్మ ఉందని విమర్శలు చేస్తున్నారు. వైఎస్సార్ బొమ్మ ఉంటే తప్పేంటని నేను ప్రశ్నిస్తున్నాను. పరిపాలన వికేంద్రీకరణ వల్ల ఎన్నో ప్రయోజనాలున్నాయి. రిజిస్ట్రేషన్ శాఖలో తీసుకువచ్చిన కార్డ్–2.0 అనే ప్రాజెక్టుపై విపక్షాలకు వత్తాసు పలికే మీడియా ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతోంది. వాస్తవానికి దీనివల్ల ఆన్‌లైన్ స్లాట్ బుకింగ్, ఎక్కడి నుంచి ఎక్కడైనా రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం కలుగుతుంది. గ్రామ సచివాలయాల్లోనే రిజిస్ట్రేషన్ కార్యాలయాలు వచ్చి మొత్తం కంప్యూటరీకరణ జరుగుతోంది. ఆటోమేటిక్‌గా మ్యుటేషన్ జరిగి ఈసీ జారీ చేయడం, స్టాక్ హోల్డింగ్ ఇంటిగ్రేషన్ వంటివి అందుబాటులోకి వస్తాయి. ఇంతకుముందు ఐదేళ్లు పరిపాలించిన టీడీపీ ప్రభుత్వం రాజధాని వెనకపడి రైతుల భూములతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకోవడానికే ప్రాధాన్యత ఇచ్చింది.' అని ధర్మాన తెలిపారు.

జగన్ ఎలాంటివారు అనేది ఐదేళ్ల పాలనే చెబుతుంది

'సీఎం వైఎస్ జగన్ భూములు తీసుకునేవారా.. భూములు పంచేవారా.. అన్నది ఈ ఐదేళ్ల పాలనే చెబుతుంది. 26 లక్షల ఎకరాలపై నిరుపేదలకు సర్వహక్కులు కల్పించింది వైఎస్ జగన్ కాదా.. అలాంటి జగన్ మీకు భూములు తీసుకునే వారిలా కనిపిస్తున్నారా..? రూ.12,800 కోట్లు ఖర్చు పెట్టి భూములు కొని 31లక్షల మందికి ఇళ్లపట్టాలు ఇచ్చిన జగన్ మీకు భూమిని లాక్కునేవారిలా కనిపిస్తున్నారా..? రెండు లక్షల ఎకరాల శివాయ్ జమాదార్ (పేదల సాగులో ఉండి హక్కులు లేని) భూములకు పట్టాలిచ్చింది సీఎం జగన్ అని గుర్తుంచుకోండి. ప్రజల భూములు తీసుకుని వ్యాపారాలు చేసుకునే భావజాలం టీడీపీది. రైతులకు వ్యతిరేకంగా మేం ఒక్క నిర్ణయం కూడా తీసుకోలేదు. దీనిపై ఎక్కడైనా తాను చర్చకు సిద్ధంగా ఉన్నాను.' అని ధర్మాన ప్రసాదరావు స్పష్టంచేశారు.

అమల్లోలేని ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌పై టీడీపీ దుష్ప్రచారం

ఐవీఆర్ఎస్ కాల్స్‌తో ఓటర్లను తప్పుదారి పట్టిస్తోంది

- చంద్రబాబు, పవన్ కోడ్‌కు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు
- ఏపీ ఎన్నికల ప్రధాన అధికారికి వైఎస్సార్‌సీపీ ఫిర్యాదు



ఎన్నికల ప్రధాన అధికారి మీనాకు ఫిర్యాదు చేస్తున్న విష్ణు, నారాయణమూర్తి, శ్రీనివాసరెడ్డి

సాక్షి, అమరావతి: 'అమల్లో లేని ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ గురించి తెలుగుదేశం పార్టీ ఐవీఆర్ఎస్ కాల్స్ ద్వారా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై దుష్ప్రచారం చేస్తోంది. ఓటర్లను తప్పుదారి పట్టిస్తోంది. ఇది ఎన్నికల మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్‌కు విరుద్ధం. టీడీపీపై తగిన చర్యలు తీసుకోండి' అని ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్‌కుమార్ మీనాకు వైఎస్సార్‌సీపీ సోమవారం ఫిర్యాదు చేసింది. ఈ మేరకు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, పార్టీ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడు ఎ.నారాయణమూర్తి, న్యాయవాది కె.శ్రీనివాసరెడ్డిలు ఎన్నికల ప్రధాన అధికారిని కలిసి ఫిర్యాదుతోపాటు తగిన ఆధారాలను అందజేశారు. అదేవిధంగా టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు ఈ నెల 28వ తేదీన కోడుమూరు, మంత్రాలయంలలో జరిగిన ప్రచార సభల్లో ప్రసంగిస్తూ సీఎం వైఎస్ జగన్‌పై వ్యక్తిగతంగా అనుచిత వ్యాఖ్యలు చేశారని, ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించిన ఆయనపై తగిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ ఈ నెల 28న ప్రత్తిపాడు నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై ఎన్నికల నియమావళికి విరుద్ధంగా అనుచిత వ్యాఖ్యలు చేశారని, ఆయనపై కూడా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఫిర్యాదు చేశారు. కర్నూలు టీడీపీ ఎంపీ అభ్యర్థి నాగరాజు ఎన్నికల కోడ్‌కు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని, తగిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు.

ల్యాండ్ టైట్లింగ్ చట్టంపై అన్నీ అపోహలే

▶ మొదటి పేజీ తరువాయి

మార్పులు చేర్పుల గురించి కోర్టుకు తెలిపాక, అందరితో సంప్రదించాక ఈ చట్టాన్ని అమలు చేస్తామని స్పష్టం చేశారు. టైట్లింగ్ యాక్ట్, రీ సర్వే, ఈ–స్టాంపింగ్ విధానాలు అద్భుతమైన సంస్కరణలని కొనియాడారు. ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందనే వాటిని ఎలాగైనా అడ్డుకోవాలని దుష్ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. ల్యాండ్ టైటిల్స్ కోర్టులు ఇవ్వాలి తప్ప రెవెన్యూ శాఖకు ఏం పని అంటున్నారని, దీనిపై నవ్వాలో, ఏడవాలో తెలియడం లేదన్నారు. ఆర్ఓఆర్ లేక ల్యాండ్ టైట్లింగ్ చట్టం చేసే అధికారం కేవలం కార్యనిర్వాహక వ్యవస్థకే ఉంటుందన్నారు. కోర్టుల్లో కేవలం వివాదాల పరిష్కారానికి, వాటిపై అభిప్రాయాలు చెప్పడానికి మాత్రమే అవకాశం ఉంటుందని తెలిపారు. భూ రికార్డుల వ్యవస్థను భ్రష్టు పట్టించినవారే ఇప్పుడు వాటిని పరిష్కరించేందుకు తీసుకువస్తున్న ల్యాండ్ టైట్లింగ్ చట్టంపై దుష్ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. 1983 నుంచే భూ రికార్డుల వ్యవస్థ భ్రష్టు పట్టడం మొదలైందన్నారు. ప్రతి సంవత్సరం జమాబందీ, అజమాయిషీ సర్వేలు చేస్తూ కచ్చితమైన రికార్డుల వ్యవస్థగా ఉన్న కరణం వ్యవస్థను ప్రత్యామ్నాయం లేకుండా ఒక్కసారిగా రద్దు చేశారని విమర్శించారు. దీంతో పదేళ్ల పాటు క్షేత్రస్థాయిలో రెవెన్యూ రికార్డులు తయారు చేసేవారు లేకుండాపోయారన్నారు. దీనివల్లే వివాదాలు పెరిగాయని, నకిలీలు, రాజకీయ జోక్యం పెరిగిపోయిందన్నారు. ఆ వ్యవస్థను ప్రక్షాళన చేసి మంచి వ్యవస్థను తీసుకువస్తుంటే దానిపై వ్యతిరేక ప్రచారం చేస్తున్నారని విమర్శించారు.

12కి పైగా రాష్ట్రాల్లో ఈ–స్టాంపింగ్ వ్యవస్థ

తెల్గీ స్టాంపుల కుంభకోణం తర్వాత కేంద్ర ప్రభుత్వం స్టాక్ హోల్డింగ్ కార్పొరేషన్ ఏర్పాటు చేసిందని అజేయ కల్లం గుర్తు చేశారు. ఇప్పుడున్న స్టాంప్ పేపర్ల కంటే ఎక్కువ భద్రతా ఫీచర్లతో ఆ సంస్థ ఈ–స్టాంపింగ్ వ్యవస్థను తెచ్చిందన్నారు. మహారాష్ట్రలో 2015లో ఈ విధానాన్ని తొలిసారి అమలు చేశారని, అది విజయవంతమయ్యాక ఇప్పుడు 12కిపైగా రాష్ట్రాలు అమలు చేస్తున్నాయని తెలిపారు. 2016లో మన రాష్ట్రంలోనూ తాను రెవెన్యూ కార్యదర్శిగా ఉన్నప్పుడు ఆ కార్పొరేషన్‌ను ఆహ్వానించి పైలెట్ ప్రాజెక్టు చేయమన్నానని గుర్తు చేశారు. ఆ తర్వాత ఇప్పుడు ప్రభుత్వం మళ్లీ సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేసి ఈ–స్టాంపింగ్ వ్యవస్థను తీసుకువచ్చిందన్నారు. దాని ట్రయల్స్ కోసం 16 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో 135 డాక్యుమెంట్లు చేయాలని రిజిస్ట్రేషన్ల శాఖ మెమో ఇస్తే.. దానికి, ల్యాండ్ టైట్లింగ్ చట్టానికి లింకు పెట్టి తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ–స్టాంపులు జిరాక్స్ పేపర్లు కావన్నారు. అందులో నాన్–జ్యుడీషియల్ స్టాంపు పేపర్ల కంటే ఎక్కువ భద్రతా ఫీచర్లు ఉంటాయని తెలిపారు.

నల్లచట్టంగా ప్రచారం చేయడం దురదృష్టకరం

భూచట్టాల నిపుణుడు సునీల్‌కుమార్

భూ చట్టాల నిపుణులు, నల్సార్ యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ సునీల్‌కుమార్ మాట్లాడుతూ ల్యాండ్ టైట్లింగ్ చట్టాన్ని నల్ల చట్టంగా ప్రచారం చేయడం దురదృష్టకరమన్నారు. ఈ చట్టం ద్వారా భూములు లాగేసుకుంటారని, కోర్టులకు అధికారాలు ఉండవని, అన్ని అధికారాలు తీసుకెళ్లి టైటిల్ రిజిస్టర్ అధికారికి ఇస్తున్నారని, ఆయన ఎవరికి కావాలంటే వారికి భూములు రాసేస్తారనే ప్రచారాలు పూర్తిగా తప్పని స్పష్టం చేశారు. ఈ చట్టం అమలు జరగకపోతే రాష్ట్రం మళ్లీ 50 ఏళ్లు వెనక్కిపోతుందన్నారు. ఉన్న భూములకు ప్రభుత్వమే గ్యారంటీ ఇచ్చి వారి హక్కులను కాపాడుతుందే తప్ప భూములను లాక్కునే ప్రశ్నే ఉత్పన్నం కాదన్నారు. ఉన్న రికార్డుల ఆధారంగా ప్రభుత్వం ఒక రిజిస్టర్ తయారు చేస్తుందని, దాన్ని ప్రజలందరికీ అందుబాటులో పెడతారన్నారు. దానిపై అభ్యంతరాలు వ్యక్తం చేసే అవకాశం ఉంటుందని చెప్పారు. రీ సర్వే ద్వారా తయారయ్యే రికార్డును టైటిల్ రిజిస్టరింగ్ చట్టం కింద ప్రకటిస్తారని, అది ఆన్‌లైన్‌లో అందరికీ అందుబాటులో ఉంటుందని వివరించారు. కోర్టుకు వెళ్లే అవకాశం ఉండదనేది తప్పని, ప్రస్తుతం కోర్టుల్లో నడుస్తున్న కేసులు అలాగే నడుస్తాయన్నారు. అలాగే భూములు అమ్మాలన్నా, దానం చేయాలన్నా టైటిల్ రిజిస్ట్రార్ అనుమతి కావాలనేది అపోహేనని తేల్చిచెప్పారు. కొత్త చట్టం తహశీల్దార్‌కి, సబ్ రిజిస్ట్రార్‌కి ఉన్న అధికారాలను ఒక చోటకు చేరుస్తుందన్నారు. ఒకసారి రిజిస్ట్రేషన్ చేసుకుంటే ఆటోమేటిక్‌గా రిజిస్ట్రేషన్ జరిగి రికార్డులోనూ మార్పు కూడా జరిగిపోతోందన్నారు. భూముల రీ సర్వే పూర్తయితే భూములకు సంబంధించి 80 రకాల సమస్యల్లో చాలావరకు తగ్గుతాయన్నారు. వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ కన్వీనర్ మనోహర్‌రెడ్డి, నవరత్నాల సలహాదారు శామ్యూల్ పాల్గొన్నారు.

సీఎం జగన్‌కు ఎలాంటి హాని జరిగినా బాబును ప్రజలు ఉరితీస్తారు

- నేరప్రవృత్తి చంద్రబాబుకు ఆది నుంచీ అలవాటే
- బాబుకు ప్రజలు బుద్ధి చెప్పాలి
- వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, నెల్లూరు లోక్‌సభ అభ్యర్థి విజయసాయిరెడ్డి



ప్రజలకు అభివాదం చేస్తున్న విజయసాయిరెడ్డి. పక్కన రాజగోపాల్‌రెడ్డి, బీద మస్తాన్‌రావు

దుత్తలూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఎలాంటి హాని జరిగినా టీడీపీ అధినేత చంద్రబాబును ప్రజలు ఉరితీస్తారని వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, నెల్లూరు లోక్‌సభ అభ్యర్థి విజయసాయిరెడ్డి హెచ్చరించారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని అంతమొందించాలంటూ ప్రకటన చేయడం చంద్రబాబులోని నేర ప్రవృత్తికి నిదర్శనమని చెప్పారు. వైఎస్సార్‌సీపీ ఉదయగిరి అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డితో కలిసి ఆయన సోమవారం దుత్తలూరులో భారీ రోడ్‌షో నిర్వహించారు. ఈ రోడ్ షోకు అడుగడుగునా అపూర్వ స్వాగతం లభించింది. ఈ సందర్భంగా విజయసాయిరెడ్డి మాట్లాడుతూ.. చంద్రబాబు ఆది నుంచీ నేరప్రవృత్తినే అలవాటుగా మార్చుకున్నారని చెప్పారు. వంగవీటి మోహనరంగాను హతమార్చిన చరిత్ర ఎవరిదో ప్రతి ఒక్కరికీ తెలుసునన్నారు. ఐఏఎస్ రాఘవేంద్రరావు, చెరుకూరు నారాయణరెడ్డి..., కారంచేడు ఇలా ప్రతి ఘటనలో చంద్రబాబు హస్తముందని చెప్పారు. ఇప్పుడు అదే చంద్రబాబు.. సీఎం జగన్‌పై దుర్మార్గపు కుట్రలకు పాల్పడుతున్నారని అన్నారు. సీఎం జగన్ ప్రజాసంక్షేమ పాలన అందిస్తున్నారని, ప్రజలు సీఎం జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేయడం తథ్యమని చెప్పారు. ఓటమి భయంతోనే చంద్రబాబు దురాగతాలకు శ్రీకారం చుడుతున్నారని మండిపడ్డారు. చంద్రబాబు పెత్తందారుల పక్షాన నిలిచి మానవత్వం లేకుండా ప్రవర్తిస్తున్నారని అన్నారు. ఇలాంటి చంద్రబాబుకు బుద్ధి చెప్పి, ఆయన అధికారంలోకి రాకుండా చూడాలని ప్రజలను కోరారు. దుత్తలూరు చెరువు సుందరీకరణతో పాటు వెలుగొండ, సోమశిల జలాలను తీసుకొచ్చి తాగు, సాగునీటి సమస్యను పరిష్కరిస్తామని విజయసాయిరెడ్డి ప్రకటించారు. పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు చేసి ఉద్యోగావకాశాలను కల్పిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్‌రావు, జెడ్పీటీసీ లెక్కల లక్ష్మీకాంతమ్మ, పార్టీ మండలాధ్యక్షుడు దొంతిరెడ్డి వాసుదేవరెడ్డి, నియోజకవర్గ పరిశీలకుడు బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మంత్రి స్వగ్రామంలో 'బీసీవై' అరాచకం

- మారణాయుధాలతో స్వైరవిహారం
- అనుమతి లేకపోయినా ప్రచారానికి వెళ్లి జనంపై దాడులు
- పది మందికి పైగా గ్రామస్తులకు గాయాలు
- చివరకు మోటార్ సైకిళ్లకు నిప్పు పెట్టి గ్రామస్తులపై ఫిర్యాదు

సదుం: భారత చైతన్య యువజన (బీసీవై) పార్టీ అధ్యక్షుడు రామచంద్ర యాదవ్ తన అనుచరులతో కలిసి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి స్వగ్రామం ఎర్రాతి వారిపల్లెలో సోమవారం అరాచకం సృష్టించారు. ఎన్నికల అధికారి అనుమతి లేకపోయినా పదుల సంఖ్యలో వాహనాలతో ప్రచారానికి వెళ్లి అలజడి సృష్టించారు. ఈలలు వేస్తూ.. పత్రికల్లో రాయలేని భాషలో దూషిస్తూ.. తొడలు కొడుతూ రామచంద్ర యాదవ్ రెచ్చగొట్టడంతో గ్రామస్తులు అడ్డుచెప్పారు. దీంతో రెచ్చిపోయిన అనుచరులు రామచంద్ర యాదవ్ ఆదేశాలతో మారణాయుధాలు, రాళ్లతో విచక్షణారహితంగా గ్రామస్తులపై దాడికి తెగబడ్డారు. పదిమందికి పైగా గ్రామస్తులు గాయపడ్డారు. గ్రామస్తులు పెద్దసంఖ్యలో చేరుకుంటుండంతో అక్కడి నుంచి వాహనాలపై ఉడాయించి.. అదే పంచాయతీ పరిధిలోని గొడ్లవారిపల్లెకు వెళ్లారు. అక్కడా అదేవిధంగా ప్రవర్తించడంతో అక్కడి ప్రజలు కూడా వారిని అడ్డుకున్నారు. దీంతో తమ వాహనాలను నిర్మానుష్య ప్రదేశానికి తీసుకువెళ్లి వాళ్లే ధ్వంసం చేసుకోవడంతో పాటు నిప్పు పెట్టుకున్నారు. అనంతరం తప్పుడు కేసు పెట్టేందుకు స్థానిక పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నారు. మంత్రి స్వగ్రామంలో దాడి జరిగిన విషయం తెలుసుకున్న పలువురు పెద్దఎత్తున సదుం మండల కేంద్రానికి చేరుకోవడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. వారందరినీ వైఎస్సార్‌సీపీ నాయకులు సముదాయించడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది. ఎస్పీ మణికంఠ ఇక్కడకు చేరుకుని ఘటనపై ఆరా తీశారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా కేంద్ర బలగాలను రంగంలోకి దించారు.

ప్రచార యావతోనే..

సదుం మండలంలో సోమవారం ఉదయం నుంచీ ప్రచారం చేస్తున్న రామచంద్ర యాదవ్‌కు ఎక్కడా స్పందన లేకపోవడం, ఎవరైనా అడ్డు చెబితే ప్రచారం పొందాలన్న ఆశయం నెరవేరకపోవడంతో గ్రామస్తులను రెచ్చగొట్టి మరీ దాడులకు తెగబడ్డారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై ఎస్పీ మణికంఠ మాట్లాడుతూ.. ఈ ఘటనపై ఎవరూ ఫిర్యాదు ఇవ్వలేదని, బీసీవై అధినేత రామచంద్ర యాదవ్ ఎలాంటి అనుమతులు తీసుకోలేదని ఎస్పీ చెప్పారు.

గెలవలేక దుష్ప్రచారం!

- వంగా గీత జనసేనలో చేరుతోందంటూ తప్పుడు ప్రచారం
- ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తా: వంగా గీత



పిఠాపురం: జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిఠాపురంలో గెలుపు కోసం వక్రమార్గం పడుతున్నారు. ఇందులో భాగంగా.. జనసేన అల్లరి మూకలు కొందరు వైఎస్సార్‌సీపీ పిఠాపురం ఎమ్మెల్యే అభ్యర్థి వంగా గీతపై సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారాలకు దిగుతున్నారు. ఆమెకు సినీ నటుడు చిరంజీవి రాజకీయ భిక్ష పెట్టారని పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు చేయడం తెలిసిందే. ఈ నేపథ్యంలో చిరంజీవి పిఠాపురంలో ప్రచారానికొస్తే, గీత తన నామినేషన్ ఉపసంహరించుకుని జనసేనలో చేరుతున్నట్టు సోషల్ మీడియాలో ప్రచారం చేస్తూ కుటిల రాజకీయాలకు తెరలేపారు. వంగా గీత 1990 నుంచి ప్రత్యక్ష రాజకీయాల్లో ఉన్నారు. తొలుత టీడీపీలో నామినేటెడ్ పదవులు నిర్వహించిన ఆమె.. 1996 నుంచి నాటి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌గా ఎన్నికయ్యారు. అనంతరం రాజ్యసభ సభ్యురాలిగా, ఎమ్మెల్యేగా, లోక్‌సభ సభ్యురాలిగా ఓటమి ఎరుగని నాయకురాలిగా తన రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగించారు. ప్రజారాజ్యం పార్టీని చిరంజీవి 2008 ఆగస్టు 2న ప్రకటించారు. 2013లో తన పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేసి, ఆ పార్టీని నమ్ముకున్న వారిని నట్టేట ముంచారు. అలాంటి ప్రజారాజ్యం పార్టీ.. ఎప్పటి నుంచో రాజకీయాల్లో ఉన్న వంగా గీతకు రాజకీయ భిక్ష పెట్టిందంటూ సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు.

పథకం ప్రకారం కుట్ర

కాగా, ప్రజలందరూ వైఎస్సార్‌సీపీ వైపు ఉన్నారని, జగన్‌ను మళ్లీ సీఎంను చేసుకోవాలని కృత నిశ్చయంతో ఉన్నారని వంగా గీత చెప్పారు. ఓటమి భయంతోనే జనసేన నేతలు సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలకు దిగుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపసంహరణ గడువు అయిపోయాక నామినేషన్‌ను నేనెలా విత్‌డ్రా చేసుకుంటానని, ప్రజలను అయోమయానికి గురిచేయాలని పథకం ప్రకారమే ఇదంతా చేస్తున్నారని, ఎట్టి పరిస్థితుల్లోనూ వారిని వదిలే ప్రసక్తే లేదని, ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తున్నట్టు తెలిపారు. ఎన్ని కుయుక్తులు పన్నినా పిఠాపురంలో ఇప్పటికే తన గెలుపు ఖాయమైందని, దానిని ఎవరూ ఆపలేరని చెప్పారు.

జగన్ అధికారంలోకి వచ్చాక ఇసుక, మట్టి, మద్యం మాఫియాలు: షర్మిల

కొయ్యలగూడెం/కాకినాడ/ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక ఇసుక మాఫియా, మట్టి మాఫియా, మద్యం మాఫియా, డ్రగ్స్ మాఫియా పెరిగిపోయిందని, వేల టన్నుల డ్రగ్స్ రాష్ట్రంలోకి కంటైనర్లలో వస్తోందని పీసీసీ అధ్యక్షురాలు షర్మిల ఆరోపించారు. ఏలూరు జిల్లా కొయ్యలగూడెంలో సోమవారం ఆమె ప్రసంగించారు. అధికారంలోకి వచ్చాక మద్య నిషేధం చేస్తానని చెప్పిన జగన్.. మద్యాన్ని అమ్ముకుంటూ పాలన సాగిస్తున్నారని చెప్పారు. మూడు రాజధానులు అంటూ రాష్ట్రాన్ని మూడు ముక్కలాటగా చేశారని చెప్పారు. పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు పేరు ఇసుక బాలరాజు అన్నారు. ఆయనకు ఓటు వేయరని ఆయన భార్యకు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చారని ఆరోపించారు. కాకినాడ రోడ్‌షోలో మాట్లాడుతూ రాష్ట్ర విభజన జరిగి పదేళ్లు గడచినా ఏపీలో పట్టుమని పది పరిశ్రమలు కూడా ఏర్పాటు కాలేదన్నారు. రాజమహేంద్రవరం డీలక్స్ సెంటర్‌లో షర్మిల మాట్లాడుతూ వైఎస్సార్ ఏనాడూ బీజేపీని సమర్థించలేదని, గోద్రా ఘటనను ఖండిస్తూ ఉతికి ఆరేశారని చెప్పారు. మరి మణిపూర్ ఘటనపై జగన్ ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు.

ఒక్క క్లిక్ దూరంలో ఉద్యోగ అవకాశం

- మారిన ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ సెంటర్ల స్వరూపం
- ఆన్‌లైన్‌లో అభ్యర్థులు రిజిస్ట్రేషన్ చేసుకునే నూతన విధానం
- ప్రత్యేకంగా పోర్టల్‌ను అభివృద్ధి చేసిన ప్రభుత్వం
- నేషనల్ కెరీర్ సర్వీస్ పోర్టల్‌తో అనుసంధానం
- ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్‌లు మోడల్ కెరీర్ సెంటర్లుగా మార్పు



సాక్షి, అమరావతి: రాష్ట్రంలోని యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనలో ప్రభుత్వం పెద్ద ఎత్తున చర్యలు చేపడుతోంది. సాంకేతిక వ్యవస్థ వినియోగానికి పెద్ద పీటవేస్తూ ఉపాధి కార్యాలయాల (ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ సెంటర్లు) స్వరూపాన్ని పూర్తిగా మార్చేసింది. ఒకప్పుడు గంటల కొద్దీ క్యూలైన్లలో నిల్చుని అభ్యర్థులు విద్యార్హత వివరాలను ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్‌లో నమోదు చేసుకునే పరిస్థితి ఉండేది. కానీ, ఇప్పుడు ఒకే ఒక క్లిక్ ద్వారా కూర్చున్న చోటు నుంచి అత్యంత సులభంగా రిజిస్ట్రేషన్ చేసుకునేలా వెసులుబాటు తెచ్చింది. దీని కోసం ప్రత్యేక పోర్టల్ www.employment.ap.gov.inను అభివృద్ధి చేసింది. దీనిని నేషనల్ కెరీర్ సర్వీస్ పోర్టల్‌తో అనుసంధానం చేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలో ఉద్యోగ అవకాశాల వివరాలను యువతకు అందిస్తోంది.

మొత్తం 4.93 లక్షలకుపైగా రిజిస్ట్రేషన్లు

రాష్ట్రంలోని ప్రైవేటు కంపెనీల్లో ఉద్యోగాల ఖాళీల వివరాలు, వివిధ ప్రభుత్వ శాఖలు జారీ చేసిన నోటిఫికేషన్ల సమగ్ర వివరాలను ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్‌లో నమోదు చేసుకున్న యువతకు ఎప్పటికప్పుడు చేరవేస్తోంది. అభ్యర్థుల విద్యార్హతల ప్రకారం ఉద్యోగాల ఖాళీల వివరాలను ఫోన్ నంబర్, ఈమెయిల్‌కు పంపిస్తోంది. వీటితోపాటు ఉపాధి కల్పన శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే జాబ్ మేళాల సమాచారం అందిస్తూ యువతకు, సంస్థలకు వారధిలా నిలుస్తోంది. ఈ ఏడాది జనవరిలో కొత్త పోర్టల్ ప్రారంభించగా ఇప్పటి వరకు ఆన్‌లైన్‌లో 3,500 మంది నమోదు చేసుకున్నారు. మొత్తంగా చూస్తే 4.93 లక్షల మంది ఏపీలో యువత ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్‌లో నమోదయ్యారు. ప్రతి మూడున్నరేళ్లకు ఒకసారిగా రెన్యువల్, లాగిన్ ఐడీ ద్వారా ఎప్పటికప్పుడు వివరాల అప్‌డేట్ చేసుకునే వెసులుబాటు వెబ్‌సైట్ ద్వారానే కల్పిస్తోంది. ఒకప్పుడు ప్రభుత్వ ఉద్యోగానికి దరఖాస్తు చేసుకోవాలంటే ఎంప్లాయిమెంట్ నంబర్ తప్పనిసరి నిబంధన ఉండేది. ఇప్పటికీ పర్సన్ విత్ డిజెబులిటీస్ (పీడబ్ల్యూడీ) కేటగిరీ అభ్యర్థుల్లో ఆ నంబర్ ఉన్న వారికి ఉద్యోగాల భర్తీలో ప్రాధాన్యం దక్కుతోంది.

రూ.15 కోట్లతో మోడల్ కెరీర్ సెంటర్లు

రాష్ట్రంలోని 29 ఉపాధి కార్యాలయాలను రూ. 15 కోట్లతో మోడల్ కెరీర్ సెంటర్లుగా అభివృద్ధి చేస్తోంది. యువత అవసరాలకు తగ్గట్టుగా అధునాతన కంప్యూటర్ సెంటర్లను అందుబాటులోకి తెచ్చింది. కెరీర్ గైడెన్స్, ఎగ్జిబిషన్లు, ఔట్ రీచ్ ప్రోగ్రామ్స్, నైపుణ్య శిక్షణ కార్యక్రమాలకు నిలయంగా మోడల్ కెరీర్ సెంటర్లను నిర్వహిస్తోంది. ఇప్పటివరకు 12 ఉపాధి కార్యాలయాలను మోడల్ కెరీర్ సెంటర్లుగా తయారు చేసింది.

జాబ్ సీకర్‌గా నమోదు చేసుకోవాలి

రాష్ట్ర యువతకు జాతీయ, అంతర్జాతీయ ఉద్యోగ అవకాశాలు కల్పించేలా ఉపాధి, శిక్షణ శాఖ పని చేస్తోంది. పరిశ్రమలకు నైపుణ్యం కలిగిన మానవ వనరులను అందించేందుకు జాబ్ మేళాలను నిర్వహిస్తున్నాం. పదో తరగతి నుంచి ఉన్నత విద్య వరకు ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఎంప్లాయిమెంట్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలి. తద్వారా ఎప్పటికప్పుడు వారికి ఉద్యోగ సమాచారం అందుతుంది. ఆధార్‌కార్డు, ఫోన్ నంబర్ ఆధారంగా సులభంగా లాగిన్ అయి.. వివరాలు నమోదు చేస్తే సంబంధిత జిల్లా ఉపాధి కార్యాలయ అధికారులు వాటిని ధ్రువీకరించి ఎంప్లాయిమెంట్ నంబర్‌తో కార్డు మంజూరు చేస్తారు. ఇది మొబైల్ ఫోన్‌లోనూ చేసుకోవచ్చు.

– బి.నవ్య, డైరెక్టర్, ఉపాధి–శిక్షణ శాఖ



● ప్రియా ఛత్రి



● ఇంటి యజమాని రాశి సోమన్‌తో...

ప్రియమైన విజయం

రెండేళ్ల కిందట ... ప్రియా ఛత్రి ఒక నిస్సహాయ మహిళ. ఢిల్లీ, గుర్‌గావ్‌లో ఓ క్లినిక్ ముందు నిలబడి అగమ్యగోచరంగా ఉన్న భవిష్యత్తును ఊహించుకుంటూ కన్నీళ్ల పర్యంతమైంది. భర్త తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతున్నాడు. పరీక్ష చేసిన డాక్టరు రాసిచ్చిన మందుల చీటీ ఆమె చేతిలో ఉంది. చీటీ అనడం అలవాటైన మాట, కానీ ఆమె చేతిలో ఉన్నది మందుల జాబితా. ఆ మందులు వాడాలంటే తను, భర్త సంపాదిస్తున్న డబ్బు చాలదు. మందులకు ఖర్చు చేస్తే ఇల్లు గడవదు. ఇల్లు గడిస్తే వైద్యం అందదు. తనేమో నాలుగు ఇళ్లలో పనులు చేస్తుంది. భర్త సంజీత్ ఒక ప్రైవేట్ కంపెనీలో చిరుద్యోగి.



● భర్త సంజీత్‌తో కలిసి ప్యాకింగ్ చేస్తూ...

పశ్చిమ బెంగాల్ రాష్ట్రం సిలిగురి నుంచి బతుకుదెరువు కోసం దేశ రాజధాని బాట పట్టిన అనేక కుటుంబాల్లో ప్రియ కుటుంబం ఒకటి. ఇరవై నాలుగేళ్ల వయసులో జీవితం ఆమెకి పెట్టిన పరీక్ష అది. ఆ పరీక్షలో నెగ్గిన ప్రియ ఇప్పుడు సిలిగురిలో తోటి మహిళలకు రోల్ మోడల్ అయింది. ఇంతకీ ఆమె చేసిన పనేంటి అంటే... మనదేశంలో పండని పండ్లను, గింజలను ఇంటింటికీ చేర్చడమే. తాజాగా, నాణ్యంగా ఉన్న పండ్లను ఇస్తుందన్న విశ్వాసాన్ని చూరగొన్నది. ఇప్పుడు భార్యాభర్తలిద్దరూ వారి వారి పనులు చేసుకుంటూనే పండ్ల వ్యాపారం చేస్తూ నెలకు ముప్ఫైవేల రూపాయలు సంపాదిస్తున్నారు. ఇందుకు ఆమె పెట్టుబడి తన శ్రమ మాత్రమే. ఆమెకు అండగా నిలిచింది ఆమె పని చేస్తున్న ఇంటి యజమాని రాశి సోమన్ గొప్ప మనసు.

జీవితం పండింది

ప్రియ తన పండ్లు, గింజల వ్యాపారానికి తాను పని చేసే ఇళ్ల నుంచే కస్టమర్లను వెతుక్కుంది. తొలి ప్రయత్నంగా ఢిల్లీ మండి నుంచి పది అవకాడోలు తెచ్చింది. మూడు వందల ఆదాయం వచ్చింది. ''రాశి అక్క నాకు ఢిల్లీలోని ఆజాద్‌పూర్ మండీకి తీసుకెళ్లి చూపించింది. మన దేశంలో అరుదుగా లభించే పరదేశీ పండ్ల గురించి వివరించింది. సాధారణంగా ఒక పండు హోల్‌సేల్ మార్కెట్ నుంచి తినేవారి చేతికి వచ్చే మధ్యలో ఎన్నో చేతులు మారుతుంది. అనేక దఫాలు రవాణా అవుతుంది. పండ్ల దుకాణానికి చేరి పండ్లు కొనేవారికి అందేలోపు వాడిపోయేవి, కుళ్లిపోయేవి ఎన్నో. దుకాణదారులు ఆ నష్టాలను కూడా బాగున్న పండ్ల మీదనే రాబట్టుకోవాలి. నేను మండీ నుంచి కొనే గింజలు, పండ్లు తక్కువ మోతాదులో ఉంటాయి. అవి కూడా నా కస్టమర్లకు అవసరమైన పండ్లనే తెస్తాను. కాబట్టి నా దగ్గర నిల్వ ఉండవు. తెచ్చిన రోజే కస్టమర్లకు చేరుస్తాను. అలాగే నాణ్యమైన పండ్లను మాత్రమే తెస్తాను. ఏరోజుకారోజు తాజా పండ్లను తినే వెసులుబాటును కల్పిస్తున్నాను. కాబట్టి నా దగ్గర క్రమం తప్పకుండా పండ్లు తెప్పించుకునే వాళ్లు 250 మంది ఉన్నారు. అందరినీ ఒక వాట్సాప్ గ్రూప్‌లో చేర్చాను. వారానికి ఒకసారి తెప్పించుకునే వాళ్లు ఆదివారం రోజు గూగుల్ ఫార్మ్‌లో వాళ్లకు అవసరమైనవి తెలియచేస్తారు. గురువారం వాళ్లకు అందచేస్తాను. ఇవి కాకుండా తాజా పండ్లు రోజూ తెప్పించుకునే వాళ్లకు అలాగే అందిస్తున్నాను. పండ్ల దుకాణంలో దర కంటే చాలా తక్కువగా లభిస్తుండడంతో నా ప్రయత్నం విజయవంతమైంది. రెడ్ గ్లోబ్ గ్రేప్స్, బ్లూ బెర్రీ, మాండేరియన్స్, గోల్డెన్ కివీ, గ్రీన్ కివీ వంటి పండ్లతోపాటు వాల్‌నట్స్, ఫిగ్, విదేశీ ఖర్జూరాలు, హాజెల్‌నట్, క్రాన్ బెర్రీ, మంచి జీడిపప్పు, బాదం వంటివి 30 రకాలు అందిస్తున్నాను. నేను, సంజీత్ మా ఉద్యోగాలు చేసుకుంటూ ఈ వ్యాపారం చేస్తున్నాం. దీనిని వ్యాపారం, లాభాలు అనాలా లేక నేను అందిస్తున్న సర్వీస్‌కి లభిస్తున్న చార్జ్ అనాలో తెలియదు. కానీ నా పిల్లలు కూడా ప్యాకింగ్, డెలివరీ వంటి పనుల్లో సాయం చేస్తున్నారు. నాకు పద్దెనిమిదేళ్లకే పెళ్లయింది. దాంతో పదకొండవ తరగతితోనే చదువు ఆగిపోయింది. నాకున్న కొద్దిపాటి చదువుతో, నా శ్రమను పెట్టుబడి పెట్టాను. పెద్ద చదువులు చదివిన వాళ్ల కంటే తక్కువేమీ కాదని ఈ ఏడాది మహిళాదినోత్సవం రోజు నా గురించి పేపర్‌లో రాశారు. అంతా మా యజమాని రాశి అక్క సహాయమే'' అన్నది ప్రియా ఛత్రి.

జీవితం ప్రతి ఒక్కరికీ పరీక్షలు పెట్టి విజేతలుగా నిలబెట్టాలని చూస్తుంది. ఆ పరీక్షలో విజయవంతమైన వాళ్లు విజేతలుగా నిలుస్తారు. పరీక్ష నుంచి పారిపోయిన వాళ్లు పరీక్షతోపాటు జీవితేచ్ఛను కూడా పోగొట్టుకున్న పరాజితులుగా మిగులుతారు. ప్రియా ఛత్రి తన జీవితానికి తానే రక్షణ గొడుగు పట్టుకుంది.

ఆ ఆటలతో ఆ అద్భుతాలు

మార్పు



● ఆటలతో ఆరోగ్య విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అర్చన సిన్హా

పిల్లలు, ఆటలు, పాటలు ఒకే కుటుంబం. ఆటపాటలంటే పిల్లలకు బోలెడు ఇష్టం. ఆ ఇష్టాన్ని దృష్టిలో పెట్టుకొని పోషకాహారం నుంచి పరిసరాల పరిశుభ్రత వరకు ఎన్నో కాన్సెప్ట్‌లను ఆటల రూపంలో డిజైన్ చేసిన బెంగళూరుకు చెందిన నరిషింగ్ స్కూల్స్ ఫౌండేషన్(ఎన్‌ఎస్‌ఎఫ్) వారి కృషి వృథా పోలేదు. స్కూల్ గార్డెన్ నుంచి గ్రూప్ యాక్టివిటీస్‌లో చురుగ్గా పాల్గొనడం వరకు పిల్లల్లో ఎంతో సానుకూల మార్పు కనిపిస్తోంది...

ప్రభుత్వ పాఠశాలలకు వెళుతూ పిల్లల వయసు, ఎత్తు, బరువు... మొదలైన విషయాల ఆధారంగా బేస్ లైన్ సర్వేలు నిర్వహిస్తోంది ఎన్‌ఎస్‌ఎఫ్ ఫౌండేషన్. సర్వే ఫలితాల గురించి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు తెలియజేయడమే కాదు తగిన సూచనలు కూడా ఇస్తోంది. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల సమస్యలను అర్థం చేసుకోవడానికి ఈ సర్వే ఫలితాలు ఉపయోగపడుతున్నాయి.



'పారిశుధ్య ప్రాముఖ్యత, సరైన పౌష్టికాహారం గురించి పిల్లలకు సులభంగా అర్థమయ్యేలా టూల్ కిట్ ఆధారిత విధానానికి రూపకల్పన చేశాము. వారికి తగిన పరిజ్ఞానాన్ని అందించి ఆలోచనాపరులుగా మార్చడమే మా లక్ష్యం' అంటుంది ఎన్‌ఎస్‌ఎఫ్ కో–ఫౌండర్, సీయివో అర్చన సిన్హా.

పోషకాహారం, పారిశుధ్యంతో పాటు నవీన వ్యవసాయ పద్ధతుల గురించి పిల్లలకు అవగాహన పరిచే పదిహేను గేమ్స్‌తో కూడిన టూల్‌కిట్‌లను ఎన్‌ఎస్‌ఎఫ్ ఫౌండేషన్ ప్రభుత్వ పాఠశాలలకు అందిస్తోంది.

పోషకాహార లోపాల లక్షణాలను గుర్తించడానికి ఈ టూల్‌కిట్‌లలోని ఎనిమీ కార్డ్, అలాగే... ఈ లోపాలను పరిష్కరించడానికి సహాయపడే ఆహార వనరుల గురించి తెలుసుకోవడానికి ఫ్రెండ్ కార్డు పిల్లలకు ఉపయోగపడుతుంది.

వైకుంఠపాళిలోని పాములు, నిచ్చెనలతో కూడా పిల్లలు ఎన్నో విషయాలు తెలుసుకుంటారు.

జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండేవారి సత్ప్రవర్తనకు బహుమతులు, జంక్ ఫుడ్‌ను అమితంగా ఇష్టపడేవారికి ఈ ఆటలో శిక్షలు (పాముకాటు)లు ఉంటాయి. సబ్బు వాడకం వల్ల కలిగే ప్రయోజనాల గురించి పిల్లలకు అర్థమయ్యేలా చెప్పడానికి ఆకట్టుకునే కాన్సెప్ట్‌కు రూపకల్పన చేశారు.

టూల్‌కిట్స్ యాక్టివిటీల ద్వారా పిల్లలు స్కూల్ గార్డెన్‌లను పెంచుతున్నారు. వారికి ఇచ్చిన గైడ్‌బుక్‌లో వెజిటేబుల్ క్యాలెండర్, మొక్కల పెంపకానికి సంబంధించి స్టెప్-బై-స్టెప్ ఇన్ఫర్మేషన్ ఉంటుంది.

టూల్‌కిట్‌లు పిల్లలపై ఏ మేరకు ప్రభావం చూపాయి... అనే విషయంలో ఎప్పటికప్పుడు సర్వేలు చేస్తుంటుంది ఫౌండేషన్.

'పిల్లల ఆహారపుటలవాట్లపై టూల్‌కిట్స్ సానుకూల ప్రభావం చూపించడమే కాదు వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచాయి. గ్రూప్ యాక్టివిటీలలో చురుగ్గా పాల్గొనేలా చేస్తున్నాయి' అంటుంది ఒకిత ఎం అనే గృహిణి.

'ప్రభుత్వ పాఠశాలలతో పోల్చితే ప్రైవేట్ పాఠశాలల్లో సౌకర్యాలు మెరుగ్గా ఉండవచ్చు. అయితే ఊబకాయంలాంటి సమస్యలు ఉన్నాయి' అంటుంది అర్చన సిన్హా.

త్వరలో ప్రైవేట్ స్కూల్స్‌లోకూడా ఆన్‌లైన్ మాడ్యూల్ అందుబాటులోకి తీసుకు రానున్నారు.

'ఎన్‌ఎస్‌ఎఫ్' దేశవ్యాప్తంగా ఉన్న ఎన్నో ప్రభుత్వ పాఠశాలల్లో యాక్టివిటీ ప్రోగ్రామ్స్ నిర్వహించింది. వేలాదిమంది విద్యార్థులపై ఇవి సానుకూల ప్రభావం చూపుతున్నాయి.

అలా వచ్చిన ఆలోచనే... ఎన్‌ఎస్‌ఎఫ్



జర్నలిస్ట్‌గా కెరీర్ మొదలు పెట్టిన అర్చన సిన్హా ఆ తరువాత మేనేజ్‌మెంట్ అండ్ కన్సల్టింగ్‌లోకి వచ్చింది. సామాజికసేవా కార్యక్రమాలు అంటే మొదటి నుంచి ఇష్టం ఉన్న అర్చన 'అశోక ఇన్నోవేటర్స్ ఫర్ ది పబ్లిక్' అనే స్వచ్ఛంద సంస్థలో పనిచేసింది. ఒడిషాలోని గ్రామాలకు వెళ్లినప్పుడు అక్కడి మహిళలతో పౌష్టికాహారం గురించి మాట్లాడింది. అరుదుగా మాత్రమే వారు పౌష్టికాహారం గురించి పట్టించుకుంటున్నారు. పౌష్టికాహారం, పారిశుధ్యం గురించి వారికి అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని గుర్తించిన అర్చన 'నరిషింగ్ స్కూల్స్ ఫౌండేషన్'కు శ్రీకారం చుట్టింది.

అద్భుతం.. సజీవ సేద్యం..!

● గో ఆధారిత 'సజీవ సేద్య' పద్ధతిని ఆవిష్కరించిన గుజరాత్ వాసి మహేశ్ మహేశ్వరి ● ట్యూబ్ పద్ధతిలో అధిక కర్బనంతో కూడిన అడ్వాన్స్‌డ్ ద్రవ జీవామృతం, అధిక కర్బనంతో కూడిన ఎరువు, జీవన పురుగుమందుల ఉత్పత్తితో అద్భుత ఫలితాలు...
● మట్టిలోని సేంద్రియ కర్బన స్థాయిని ఒక్క ఏడాదిలోనే 6%కి పెరుగుతుందంటున్న మహేశ్ ● తాగు/సాగు నీటిని శుద్ధి చేయటం.. ఆవు దేహాన్ని శుద్ధి చేసి పొట్టలో సూక్ష్మజీవరాశిని పెంపొందించటం..
● నేలలో నుంచి 606 పురుగుమందులు, రసాయనాలను తొలి ఏడాదే నిర్మూలించవచ్చు ● తొలి ఏడాదిలోనే పంట దిగుబడులు తగ్గకపోగా పెరుగుతాయి.. ఏ కల్మషమూ లేని పోషకాల సాంద్రతతో కూడిన సేంద్రియ ఆహారోత్పత్తుల దిగుబడి సుసాధ్యమే!
● జీవ ఇంధనం ఉత్పత్తి, కార్బన్ క్రెడిట్స్ పొందటానికీ అవకాశం.. ఇవీ 'సజీవ సేద్య పద్ధతి'లో ముఖ్యాంశాలు...
మహేశ్ మహేశ్వరి 'మిరకిల్' కృషిపై 'సాక్షి సాగుబడి' ప్రత్యేక కథనం



● అహ్మదాబాద్‌లో చాలా ఎత్తు పెరిగిన సజీవ సేద్యం నేపియర్ గడ్డి



● నేపియర్ గడ్డితో తయారైన పెల్లెట్లు



● ద్రవ జీవామృతం తయారయ్యే ట్యూబ్

● జీవామృతం



● అధిక కర్బనంతో కూడిన ఎరువు



● ట్యూబ్ నుంచి బయటికి వస్తున్న జీవామృతం



● దేశీ ఆవుల డీటాక్స్ తర్వాత పేడ, మూత్రం నుంచి దుర్వాసన రాదు



● సజీవ సేద్యం వివరాలు చెబుతున్న సెజల్ మహేశ్వరి



● నీటిని శుద్ధి చేసే చిప్

మట్టిలో సత్తువను లేదా ఉత్పాదక శక్తిని కొలిచేందుకు ఒక సాధనం సేంద్రియ కర్బనం (సాయిల్ ఆర్గానిక్ కార్బన్– ఎస్.ఓ.సి.). సేంద్రియ కర్బనం మన భూముల్లో 0.2 నుంచి 0.5 మధ్యలో ఉందని అనేక అధ్యయనాల్లో తేలింది. ఈ భూముల్లో పండించిన ఆహారంలో పోషకాల సాంద్రత లోపించి, ఆ ఆహారం తిన్నవారికి పౌష్టికాహార లోపం వస్తోందని కూడా మనకు తెలుసు.

సేంద్రియ కర్బనం 1% కన్నా ఎక్కువ ఉంటే పంటలు బాగా పండటంతో పాటు చీడపీడల బెడద కూడా తగ్గుతుందని చెబుతారు. దీన్ని 2%కి పెంచుకోగలిగితే ఆ భూములు నిజంగా బంగారు భూములే అంటారు. పదేళ్లుగా శ్రద్ధాసక్తులతో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న అతికొద్ది మంది రైతులు తమ భూముల్లో సేంద్రియ కర్బనాన్ని 2% వరకు పెంచుకోగలగటం మనకు తెలిసిందే.

అయితే, ఒక్క ఏడాదిలోనే సేంద్రియ కర్బనాన్ని ఏకంగా 6 శాతానికి పెంచుకునే 'అద్భుత సజీవ సేద్య పద్ధతుల'ను కనిపెట్టామని అహ్మదాబాద్ (గుజరాత్) కు చెందిన మహేశ్ మహేశ్వరి అనే ఆవిష్కర్త ఘంటాపథంగా చెబుతున్నారు. రసాయనిక వ్యవసాయం నుంచి సేంద్రియ వ్యవసాయానికి మారే రైతులు తొలి ఏడాదిలోనే దిగుబడి పెంచుకునేందుకు ఈ పద్ధతులు తోడ్పడుతున్నాయని ఇప్పటికే 130 మంది రైతుల ద్వారా ఆచరణలో రుజువైందన్నారు.

అనేక ఏళ్ల క్రితం నుంచి తాము జరిపిన పరిశోధనల ఫలితంగా ఈ అద్భుత ఫలితాలు సాధిస్తున్నామని మిరకిల్స్ అగ్రి గ్రీన్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకులు మహేశ్ మహేశ్వరి, ఆయన సోదరి సెజెల్ మహేశ్వరి తెలిపారు.

అహ్మదాబాద్‌లోని స్వామి నారాయణ్ విద్యా సంస్థాన్ ఆవరణలోని వీరి పరిశోధనా వ్యవసాయ క్షేత్రాన్ని ఇటీవల సందర్శించిన 'సాక్షి సాగుబడి' ప్రతినిధితో వారు తమ 'సజీవ సేద్యం' గురించి ఎన్నెన్నో ఆసక్తికరమైన, ఆశ్చర్యకరమైన, ఆచరణాత్మకమైన, పరీక్షల్లో నిర్ధారిత అనుభవాలను పంచుకున్నారు.

వెన్ను కేన్సర్‌ను జయించి...

58 ఏళ్ల మహేశ్ మహేశ్వరి మెకానికల్ ఇంజనీర్, చార్టర్డ్ ఎకౌంటెంట్. ఐఐఎం అహ్మదాబాద్‌లో ఎంబీఏ పూర్తి చేశారు. 2011లో వెన్నుపూస కేన్సర్ బారిన పడిన ఆయన ఐదారేళ్లు మంచానికే పరిమితమయ్యారు. ఆ క్రమంలో జరిపిన అధ్యయనంలో వ్యవసాయ రసాయనాలతో కూడిన ఆహారం వల్ల కడుపులోని సూక్ష్మజీవరాశి (గట్ మైక్రోబ్స్) నశించటమే కేన్సర్ రావటానికి ఒక మూల కారణమని 2013–14లో గుర్తించారు. ఆ క్రమంలో కొన్నేళ్లపాటు జరిపిన పరిశోధనల ఫలితంగా కేన్సర్‌ను జయించి పునరుజ్జీవం పొందారు! అంతేకాకుండా.. మట్టిలో పేరుకుపోయిన వ్యవసాయక రసాయనాల అవశేషాలను వేగవంతంగా ఒకే సంవత్సరంలో నిర్మూలించటంతో పాటు, పోషకాల సాంద్రతతో కూడిన స్వచ్ఛమైన సేంద్రియ ఆహారోత్పత్తులను పండించుకునేందుకు వీలుకల్పించే అద్భుత ద్రవ, ఘన ఎరువులను.. బయో పెస్టిసైడ్స్‌ను ఆవిష్కరించారు.

తాగు/సాగు నీటిలో.. తినే ఆహారంలో పోషకాల సాంద్రత, సమగ్రతతో పాటు రసాయనిక అవశేషాలను పూర్తిగా నిర్మూలించటం ద్వారా ప్రజలకు పౌష్టికాహార, ఆరోగ్య భద్రత చేకూరుతుంది. రైతులకు ఆదాయ భద్రత లభిస్తుందని, గోశాలలకు ఆర్థిక స్వావలంబన చేకూరుతుందని అంటారు మహేశ్.

పురుగుమందుల అవశేషాలు ఏడాదిలోనే విచ్ఛిన్నం!

రసాయనిక వ్యవసాయం నుంచి సేంద్రియ వ్యవసాయం వైపు మారే రైతులకు గో ఆధారిత సజీవ సేద్య పద్ధతి చాలా సౌలభ్యంగా ఉంటుంది. ఈ పద్ధతిలో దేశీ ఆవును డీటాక్స్ చేసిన తర్వాత సూక్ష్మజీవరాశి పెరిగిన శుద్ధమైన పేడ, మూత్రం వాడుతాం. వీటితో తయారు చేసే సేంద్రియ ఎరువులో పంటల వేర్లు ఉపయోగించుకోవడానికి అనువైన రూపంలో ఉండే కర్బనం 30–40% అధికంగా ఉంది. మట్టిలో సేంద్రియ కర్బనాన్ని వెనువెంటనే 2%కి పెంచే సామర్థ్యం దీనికి ఉంది. హెచ్‌డిపిఇ ట్యూబ్ ద్వారా యాక్టివేటెడ్ కార్బన్ అడ్వాన్స్‌డ్ ద్రవ జీవామృతం క్రమం తప్పకుండా వాడుతూ ఉంటే సేంద్రియ కర్బనం ఏడాదిలో 6% వరకు పెరుగుతుంది. ట్యూబ్‌లో ఆవు పేడ, మూత్రంతో పాటు కూరగాయలు, పండ్ల వ్యర్థాలను కూడా వేస్తాం. అవి 30 రోజుల్లో పూర్తిగా కుళ్లిపోతాయి. నలకలు కూడా లేని శుద్ధమైన ద్రవజీవామృతం లభిస్తుంది. ఇందులో మొక్కలకు లభ్య రూపంలోని కర్బనం 15% వరకు ఉంటుంది. సాధారణ జీవామృతంలో 2–3% మాత్రమే ఉంటుంది.

ఎకరానికి రూ. 10 లక్షలు

లైవ్ వాటర్ బయో చిప్ ద్వారా టీడీఎస్ తగ్గించి, పిహెచ్ న్యూట్రల్ చేసి జీవవంతంగా మార్చిన నీటిని పంటలకు, పశువులకు అందిస్తున్నాం. జొన్న+సజ్జ కలిపి తయారు చేసిన నేపియర్ గడ్డి దిగుబడి సాధారణంగా ఎకరానికి ఏడాదికి 100–150 క్వింటాళ్లు వస్తున్నది. రైతుకు రూ. 2–4 లక్షల ఆదాయం వస్తోంది. మా పద్ధతి పాటిస్తే ఎకరానికి ఏడాదిలో 500–1,000 టన్నుల సేంద్రియ గడ్డి ఉత్పత్తి అవుతుంది. 20 అడుగుల ఎత్తు పెరుగుతుంది. ఇందులో 16% ప్రొటీన్, 7% కొవ్వు, 10% సుగర్ ఉంటుంది. ఆదాయం కనీసం ఎకరానికి ఏటా రూ.10 లక్షలు వస్తుంది. ఈ గడ్డిని కనీసం పదెకరాలు ఒకచోట సాగు చేస్తే.. పెలెట్లు తయారు చేయొచ్చు. పశువులకు, కోళ్లకు, చేపలకు దాణాగా వేయొచ్చు. ఈ పెల్లెట్లను బాయిలర్లలో బొగ్గుకు బదులు బయో ఇంధనంగా వాడొచ్చు. ఈ సేంద్రియ గడ్డి వల్ల, 12 రకాల హైడ్రోపోనిక్ మొలక గడ్డి మేపు వల్ల ఆవుల ఆరోగ్యం, పాల నాణ్యత, కొవ్వు శాతం గణనీయంగా పెరుగుతాయి. ఆవు నిర్వహణ ఖర్చు 70–80% తగ్గిపోతుంది. పాలివ్వని ఆవుల ద్వారా కూడా రైతులకు, గోశాలలకు ఆదాయం పెరుగుతుంది. సజీవ సేద్యం వల్ల రైతులకు ఎరువులు, పురుగుమందుల ఖర్చు మూడేళ్లలో దశలవారీగా 50% తగ్గుతుంది. మొదటి ఏడాది కూడా దిగుబడి తగ్గదు. దిగుబడి 3 ఏళ్లలో 50–75% పెరుగుతుంది. మట్టిలోని 606 రకాల రసాయనిక పురుగుమందుల అవశేషాలు మొదటి ఏడాదే విచ్ఛిన్నమైపోతాయి. నేల, పంట దిగుబడులు కూడా మొదటి ఏడాదిలోనే పూర్తి ఆర్గానిక్‌గా మారిపోతాయి. పౌష్టిక విలువలు మాత్రం మూడేళ్లలో దశలవారీగా ఏడాదికి 25% పెరుగుతుంది.



- మహేశ్ మహేశ్వరి, సజీవ సేద్యం ఆవిష్కర్త, అహ్మదాబాద్, గుజరాత్
(సెజెల్ మహేశ్వరి –97256 38432 హిందీ/ ఇంగ్లిష్)
miraclemoringa14@gmail.com

సాగుబడి

భరణి కార్తె : మే 10 వరకు

ప్రక్షాళన దేశీ ఆవుతోనే ప్రారంభం!

వ్యవసాయానికి, మన ఆహారానికి, మన నేలల ఆరోగ్యానికి దేశీ ఆవే కేంద్ర బిందువని మహేశ్ భావించారు. ఆవు పేడ, మూత్రం, పాలను జీవశక్తిమంతంగా, పోషకవంతంగా, రసాయన రహితంగా మార్చుకోవాలంటే.. ప్రక్షాళన ప్రక్రియను ఆవుతోనే ప్రారంభించాలి. ఆవు దేహంలో పేరుకుపోయిన పురుగుమందుల అవశేషాలను నిర్మూలించాలి. అందుకోసం ఆవు దేహాన్ని శుద్ధి చేయటం, ముఖ్యవనరైన నీటిని శుద్ధి చేసుకోవటంతో 'సజీవ సేద్యం' ప్రారంభమవుతుంది. ఆవు డీటాక్స్ ప్రక్రియకు 90 రోజులు పడుతుంది. ఆ తర్వాత పేడ, మూత్రం నుంచి దుర్వాసన రాదు. శుద్ధమైన దేశీ ఆవు పేడ, మూత్రంతో ప్రత్యేక పద్ధతిలో తయారు చేసుకునే అధిక కర్బనంతో కూడిన ద్రవ– ఘన ఎరువుల్లో జీవశక్తి, పోషకాలు, లభ్యస్థితిలోని కర్బనం అధిక పాళ్లలో ఉంటుంది. 40 రకాల ఔషధ మొక్కల రసాలతో తయారు చేసే బయో పెస్టిసైడ్స్ వాడకంతో అతి తక్కువ కాలంలోనే మట్టిని పూర్తిగా శుద్ధి చేసి జీవశక్తి నింపి పునరుజ్జీవింప చేసుకోవటంతో వ్యవసాయ–ఆహార వ్యవస్థను ఆసాంతం ప్రక్షాళన చేసే ఈ ప్రక్రియ పూర్తవుతుందని మహేశ్ విశదీకరించారు. ఇటువంటి స్వచ్ఛమైన ఆహారమే మనుషులకు, పశువులకు సంపూర్ణ ఆరోగ్యాన్ని ఇవ్వగలదని ఆయన అంటున్నారు.

ఎకోసెర్ట్ సర్టిఫికేషన్

మహేశ్ మహేశ్వరి తన ఆవిష్కరణలపై పేటెంట్‌కు దరఖాస్తు చేశారు. వీరు ఆవిష్కరించిన ద్రవ రూప, ఘనరూప ఎరువులకు, జీవన పురుగుమందులు ఫర్టిలైజర్ కంట్రోల్ ఆర్డర్ (ఎఫ్‌సిఓ) ప్రమాణాలకు తగినట్లుగా ఉన్నాయని భారత ప్రభుత్వం సర్టిఫై చేసింది. ఈ ఉత్పత్తులతో కూడిన సజీవ సేద్య పద్ధతికి అంతర్జాతీయ 'ఎకోసెర్ట్' సర్టిఫికేషన్ సైతం లభించటం విశేషం. ఈ సర్టిఫికేషన్‌కు 130 దేశాల్లో గుర్తింపు ఉంది.

నిర్వహణ: **పంతంగి రాంబాబు,** సాగుబడి డెస్క్



‘టాప్స్’లోకి దీపిక కుమారి

రెండేళ్ల తర్వాత భారత మహిళా స్టార్ ఆర్చర్, ‘ట్రిపుల్’ ఒలింపియన్ దీపిక కుమారికి టార్గెట్ ఒలింపిక్ పోడియం స్కీమ్ (టాప్స్)లో చోటు కల్పించారు. ఫామ్‌లో లేకపోవడంతో 2022 జనవరిలో కేంద్ర క్రీడా శాఖ దీపికను ‘టాప్స్’ నుంచి తొలగించింది. 2022 డిసెంబర్‌లో పాపకు జన్మనిచ్చిన దీపిక ఏడాదిపాటు ఆటకు దూరంగా ఉంది. ఈ ఏడాది జనవరిలో ఆసియా కప్ టోర్నీలో స్వర్ణంతో దీపిక పునరాగమనం చేసింది. ఆదివారం ముగిసిన ప్రపంచకప్ టోర్నీలో దీపిక రజత పతకం నెగ్గి సత్తా చాటుకుంది.

కెరీర్ బెస్ట్ రెండో ర్యాంక్‌లో జ్యోతి సురేఖ


ప్రపంచకప్ ఆర్చరీ స్టేజ్-1 టోర్నీలో మూడు స్వర్ణ పతకాలతో మెరిసిన ఆంధ్రప్రదేశ్ అమ్మాయి వెన్నం జ్యోతి సురేఖ తన కెరీర్ బెస్ట్ ర్యాంక్‌ను అందుకుంది. సోమవారం విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో సురేఖ కాంపౌండ్ వ్యక్తిగత విభాగంలో 299 పాయింట్లతో రెండో ర్యాంక్‌లో నిలిచింది. గత ర్యాంకింగ్స్‌లో సురేఖ మూడో ర్యాంక్‌లో ఉంది. మహిళల రికర్వ్ వ్యక్తిగత విభాగంలో దీపిక కుమారి 103 స్థానాలు ఎగబాకి 39వ ర్యాంక్‌కు చేరుకుంది. పురుషుల రికర్వ్ విభాగంలో ఆంధ్రప్రదేశ్ ప్లేయర్ ధీరజ్ 18వ ర్యాంక్‌లో ఉన్నాడు.




కోల్‌కతా అలవోకగా...

సొంత మైదానంలో మూడు రోజుల క్రితం 261 పరుగులు చేసి కూడా ఓడి షాక్‌కు గురైన కోల్‌కతా నైట్‌రైడర్స్ (కేకేఆర్) తర్వాతి మ్యాచ్‌లోనే తేరుకుంది. అదే ఈడెన్ గార్డెన్స్ మైదానంలో ఈసారి చక్కటి బౌలింగ్ ప్రదర్శనతో ప్రత్యర్థిపై పైచేయి సాధించింది. బౌలర్లు సమష్టిగా రాణించడంతో ఢిల్లీని తక్కువ స్కోరుకే పరిమితం చేసిన కేకేఆర్ ఆ తర్వాత పెద్దగా శ్రమ లేకుండా లక్ష్యాన్ని ఛేదించింది. మరోవైపు ఢిల్లీ గడ్డపై గత రెండు మ్యాచ్‌లు గెలిచి మళ్లీ దారిలో పడినట్లు కనిపించిన క్యాపిటల్స్ పేలవ బ్యాటింగ్‌తో తమ ఓటమికి బాట వేసుకుంది.

- నైట్‌రైడర్స్‌కు కీలక విజయం
- 7 వికెట్లతో ఓడిన ఢిల్లీ
- రాణించిన సాల్ట్, వరుణ్


ఫిల్ సాల్ట్


వరుణ్ చక్రవర్తి

కోల్‌కతా: పరుగుల వరద పారుతున్న ఐపీఎల్‌లో మరో చిన్న విరామం. తొలుత బ్యాటింగ్ చేసిన జట్టు స్వల్ప స్కోరుకే ఆట ముగించగా... ప్రత్యర్థి సులువుగానే లక్ష్యం చేరింది. సోమవారం జరిగిన మ్యాచ్‌లో కోల్‌కతా నైట్‌రైడర్స్ 7 వికెట్ల తేడాతో ఢిల్లీ క్యాపిటల్స్‌పై విజయం సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన ఢిల్లీ 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 153 పరుగులు చేసింది. స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ (26 బంతుల్లో 35 నాటౌట్; 5 ఫోర్లు, 1 సిక్స్) టాప్ స్కోరర్‌గా నిలవడం విశేషం. కోల్‌కతా లెగ్ స్పిన్నర్ ‘ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్’ వరుణ్ చక్రవర్తి 16 పరుగులిచ్చి 3 వికెట్లు తీసి ఢిల్లీని కట్టడి చేశాడు. అనంతరం కోల్‌కతా 16.3 ఓవర్లలో 3 వికెట్లకు 157 పరుగులు చేసి గెలిచింది. ఫిల్ సాల్ట్ (33 బంతుల్లో 68; 7 ఫోర్లు, 5 సిక్స్‌లు) అర్ధ సెంచరీ చేయగా... శ్రేయస్ అయ్యర్ (23 బంతుల్లో 33 నాటౌట్; 3 ఫోర్లు, 1 సిక్స్), వెంకటేశ్ అయ్యర్ (23 బంతుల్లో 26 నాటౌట్; 2 ఫోర్లు, 1 సిక్స్) నాలుగో వికెట్‌కు అభేద్యంగా 57 పరుగులు జోడించి మ్యాచ్‌ను ముగించారు.

సమష్టి వైఫల్యం...

స్టార్క్ వేసిన తొలి ఓవర్లో 3 ఫోర్లతో మొదలు పెట్టినా... పృథ్వీ షా (13) ఎక్కువసేపు నిలవలేదు. స్టార్క్ తర్వాతి ఓవర్లోనే వరుసగా 6, 4 కొట్టిన జేక్ ఫ్రేజర్ (12) తర్వాతి బంతికి వెనుదిరగడంతో ఢిల్లీకి ఆశించిన ఆరంభం లభించలేదు. షై హోప్ (6) విఫలం కాగా... హర్షిత్ ఓవర్లో 2 ఫోర్లు, సిక్స్ కొట్టిన అభిషేక్ పొరేల్ (18) కూడా జోరు కొనసాగించలేకపోయాడు. పవర్‌ప్లే ముగిసేసరికి ఢిల్లీ స్కోరు 67 పరుగులకు చేరింది. కెప్టెన్ రిషభ్ పంత్ (20 బంతుల్లో 27; 2 ఫోర్లు, 1 సిక్స్) కూడా తనదైన శైలిలో ఆడలేకపోవడంతో క్యాపిటల్స్ ఇన్నింగ్స్‌లో ఎలాంటి మెరుపులు కనిపించలేదు. 18 పరుగుల వద్ద తాను ఇచ్చిన సునాయాస క్యాచ్‌ను హర్షిత్ వదిలేయడంతో బతికిపోయిన పంత్ దానిని వాడుకోలేకపోయాడు. ఎనిమిది పరుగుల వ్యవధిలో పంత్, స్టబ్స్ (4), అక్షర్ (15) వెనుదిరగ్గా... 101/7 వద్ద ఢిల్లీ ఇన్నింగ్స్ ముగిసేలా కనిపించింది. అయితే కుల్దీప్ కొన్ని చక్కటి షాట్లతో చివరి వరకు నిలబడటంతో క్యాపిటల్స్ 150 పరుగులు దాటగలిగింది.

భారీ భాగస్వామ్యం...

ఛేదనలో తొలి బంతి నుంచే సాల్ట్ దూకుడు మొదలైంది. లిజాడ్ వేసిన మొదటి ఓవర్లో సాల్ట్ 2 ఫోర్లు, సిక్స్ బాదగా మొత్తం 23 పరుగులు వచ్చాయి. ఆపై 15 పరుగుల వద్ద సాల్ట్ ఇచ్చిన క్యాచ్‌ను లిజాడ్ వదిలేశాడు. ఖలీల్ ఓవర్లో 3 ఫోర్లు, సిక్స్ బాదిన సాల్ట్ 26 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. 6 ఓవర్లలో కేకేఆర్ 79 పరుగులు సాధించింది. అయితే అక్షర్ తన తొలి రెండు ఓవర్లలో ఓపెనర్లు ఇద్దరినీ అవుట్ చేయగా, రింకూ సింగ్ (11) విఫలమయ్యాడు. అయితే ‘అయ్యర్’ ద్వయం ఇబ్బంది లేకుండా ఆడి మరో 21 బంతులు మిగిలి ఉండగానే గెలిపించింది.

స్కోరు వివరాలు

ఢిల్లీ క్యాపిటల్స్ ఇన్నింగ్స్: పృథ్వీ షా (సి) సాల్ట్ (బి) అరోరా 13; జేక్ ఫ్రేజర్ (సి) వెంకటేశ్ (బి) స్టార్క్ 12; పొరేల్ (బి) హర్షిత్ 18; హోప్ (బి) అరోరా 6; పంత్ (సి) శ్రేయస్ (బి) వరుణ్ 27; అక్షర్ (బి) నరైన్ 15; స్టబ్స్ (సి) సాల్ట్ (బి) వరుణ్ 4; కుశాగ్ర (సి) సాల్ట్ (బి) వరుణ్ 1; కుల్దీప్ (నాటౌట్) 35; సలామ్ (సి) శ్రేయస్ (బి) హర్షిత్ 8; లిజాడ్ (నాటౌట్) 1; ఎక్స్‌ట్రాలు 13; **మొత్తం (20 ఓవర్లలో 9 వికెట్లకు) 153. వికెట్ల పతనం:** 1–17, 2–30, 3–37, 4–68, 5–93, 6–99, 7–101, 8–111, 9–140. **బౌలింగ్:** స్టార్క్ 3–0–43–1, అరోరా 4–0–29–2, హర్షిత్ 4–0–28–2, నరైన్ 4–0–24–1, వరుణ్ చక్రవర్తి 4–0–16–3, రసెల్ 1–0–10–0.

కోల్‌కతా నైట్‌రైడర్స్ ఇన్నింగ్స్: సాల్ట్ (బి) అక్షర్ 68; నరైన్ (సి) ఫ్రేజర్ (బి) అక్షర్ 15; రింకూ (సి) కుల్దీప్ (బి) లిజాడ్ 11; శ్రేయస్ (నాటౌట్) 33; వెంకటేశ్ (నాటౌట్) 26; ఎక్స్‌ట్రాలు 4; **మొత్తం (16.3 ఓవర్లలో 3 వికెట్లకు) 157. వికెట్ల పతనం:** 1–79, 2–96, 3–100. **బౌలింగ్:** లిజాడ్ 3–0–38–1, ఖలీల్ అహ్మద్ 3–0–28–0, సలామ్ 2.3–0–30–0, అక్షర్ పటేల్ 4–0–25–2, కుల్దీప్ 4–0–34–0.

ఐపీఎల్ పాయింట్ల పట్టిక

జట్టు	ఆ	గె	ఓ	పా	నె.ర.రే
రాజస్తాన్	9	8	1	16	0.694
కోల్‌కతా	9	6	3	12	1.096
చెన్నై	9	5	4	10	0.810
హైదరాబాద్	9	5	4	10	0.075
లక్నో	9	5	4	10	0.059
ఢిల్లీ	11	5	6	10	-0.442
గుజరాత్	10	4	6	8	-1.113
పంజాబ్	9	3	6	6	-0.187
ముంబై	9	3	6	6	-0.261
బెంగళూరు	10	3	7	6	-0.415

నోట్: ఆ-ఆడినవి, గె-గెలిచినవి, ఓ-ఓడినవి, పా-పాయింట్లు, నె.ర.రే-నెట్ రన్‌రేట్

ఐపీఎల్‌లో నేడు

లక్నో X ముంబై
వేదిక: లక్నో
రాత్రి 7: 30 గంటల నుంచి స్టార్ స్పోర్ట్స్, జియో సినిమా యాప్‌లో ప్రత్యక్ష ప్రసారం

పారిస్ ఒలింపిక్స్‌కు ఏడుగురు భారత షట్లర్లు


సింధు

న్యూఢిల్లీ: భారత బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు వరుసగా మూడో ఒలింపిక్స్‌లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించనుంది. 2016 రియో ఒలింపిక్స్‌లో రజతం, 2020 టోక్యో ఒలింపిక్స్‌లో కాంస్యం నెగ్గిన సింధు...ఈ ఏడాది జూలై-ఆగస్టులలో జరిగే పారిస్ ఒలింపిక్స్ కూడా అర్హత సాధించింది. సోమవారంతో ఒలింపిక్ క్వాలిఫయింగ్ గడువు ముగిసింది. భారత్ నుంచి ఏడుగురికి బెర్త్‌లు లభించాయి. నిబంధనల ప్రకారం పురుషుల, మహిళల సింగిల్స్‌లో టాప్-16లో నిలిచిన క్రీడాకారులకు ఒలింపిక్ బెర్త్‌లు అధికారికంగా ఖరారవుతాయి. ప్రస్తుతం సింధు 12వ ర్యాంక్‌లో ఉంది. పురుషుల సింగిల్స్‌లో భారత ఆటగాళ్లు ప్రణయ్ (9వ ర్యాంక్), లక్ష్య సేన్ (13వ ర్యాంక్) తొలిసారి ఒలింపిక్స్‌లో పోటీపడనున్నారు. పురుషుల డబుల్స్‌లో సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి రెండోసారి ఒలింపిక్స్‌కు అర్హత పొందారు. మహిళల డబుల్స్‌లో అశ్విని పొన్నప్ప-తనీషా క్రాస్టో జోడీకి ఒలింపిక్ బెర్త్ దక్కింది. అశ్వినికిది మూడో ఒలింపిక్స్‌కాగా, తనీషా తొలిసారి విశ్వ క్రీడల్లో పోటీపడనుంది.

క్వార్టర్ ఫైనల్లో భారత్

- ఇంగ్లండ్‌పై 5–0తో విజయం
- థామస్ కప్ బ్యాడ్మింటన్ టోర్నీ


చిరాగ్, సాత్విక్

చెంగ్డూ (చైనా): డిఫెండింగ్ చాంపియన్ భారత పురుషుల జట్టు థామస్ కప్ బ్యాడ్మింటన్ టీమ్ టోర్నీలో క్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లింది. గ్రూప్ ‘సి’లో సోమవారం జరిగిన రెండో లీగ్ మ్యాచ్‌లో భారత్ 5–0తో ఇంగ్లండ్‌ను చిత్తుగా ఓడించింది. తొలి మ్యాచ్‌లో ప్రణయ్ 21–15, 21–15తో హ్యారీ హంగ్‌పై గెలిచి భారత్‌కు 1–0తో శుభారంభం ఇచ్చాడు. రెండో మ్యాచ్‌లో సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి జోడీ 21–17, 19–21, 21–15తో బెన్ లేన్-సీన్ వెండీ జంటపై గెలిచి ఆధిక్యాన్ని 2–0కు పెంచింది. మూడో మ్యాచ్‌లో ప్రపంచ మాజీ నంబర్‌వన్, ఆంధ్రప్రదేశ్ ప్లేయర్ కిడాంబి శ్రీకాంత్ 21–16, 21–11తో నదీమ్ డాల్విపై నెగ్గడంతో భారత్ 3–0తో విజయాన్ని ఖరారు చేసుకుంది. నాలుగో మ్యాచ్‌లో అర్జున్-ధ్రువ్ కపిల జంట 21–17, 21–19తో రోరీ ఈస్టన్-అలెక్స్ గ్రీన్ ద్వయంపై గెలిచింది. చివరిదైన ఐదో మ్యాచ్‌లో కిరణ్ జార్జ్ 21–18, 21–12తో చోలన్ కేయాన్‌ను ఓడించడంతో భారత్ 5–0తో క్లీన్‌స్వీప్ చేసింది. గ్రూప్ తొలి మ్యాచ్‌లో భారత్ 4–1తో థాయ్‌లాండ్‌పై గెలుపొందింది. రేపు జరిగే చివరి లీగ్ మ్యాచ్‌లో భారత్ 14 సార్లు చాంపియన్ ఇండోనేసియాతో తలపడుతుంది. ఈ మ్యాచ్‌లో నెగ్గిన జట్టు గ్రూప్ టాపర్‌గా నిలుస్తుంది.

రచిన్, హెన్రీలకు తొలిసారి చోటు

టి20 ప్రపంచకప్‌కు న్యూజిలాండ్ జట్టు ఎంపిక

ఆక్లాండ్: వెస్టిండీస్, అమెరికాలలో జూన్‌లో జరిగే టి20 ప్రపంచకప్‌లో పాల్గొనే న్యూజిలాండ్ జట్టును సోమవారం ప్రకటించారు. ఓపెనర్ రచిన్ రవీంద్ర, బౌలర్ మ్యాట్ హెన్రీలు తొలిసారి టి20 ప్రపంచకప్ కోసం ఎంపికయ్యారు. గత ఏడాది భారత్ ఆతిథ్యమిచ్చిన వన్డే వరల్డ్‌కప్‌లో రచిన్ 10 మ్యాచ్‌లు ఆడి 3 సెంచరీలు, 2 అర్ధ సెంచరీలతో కలిపి మొత్తం 578 పరుగులు చేసి అందర్నీ ఆకట్టుకున్నాడు. 15 మంది సభ్యులతో కూడిన కివీస్ జట్టుకు నాలుగోసారి విలియమ్సన్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. గాయంతో ఐపీఎల్‌కు దూరమైన స్టార్ ఓపెనర్ కాన్వేను, సెంట్రల్ కాంట్రాక్టుకు దూరమైన సీమర్ బౌల్ట్‌ను ఈ మెగా ఈవెంట్‌కు ఎంపిక చేశారు. బౌల్ట్‌కిది ఐదో టి20 ప్రపంచకప్ కానుంది. ఈ టోర్నీలో కివీస్ ఆటగాళ్లు ధరించే కొత్త జెర్సీలను కూడా విడుదల చేశారు.


కొత్త జెర్సీలతో కివీస్ క్రికెటర్లు

న్యూజిలాండ్ జట్టు: విలియమ్సన్ (కెప్టెన్), కాన్వే, రచిన్ రవీంద్ర, మిచెల్, బ్రేస్‌వెల్, చాప్‌మన్, ఫిన్ అలెన్, గ్లెన్ ఫిలిప్స్, నీషమ్, బౌల్ట్, ఫెర్గూసన్, హెన్రీ, సాన్‌ట్నర్, ఇష్ సోధి, సౌతీ.

బ్యాచ్ ఓపెన్ స్క్వాష్ టోర్నీ విజేత వెలవన్

పారిస్: భారత స్క్వాష్ ప్లేయర్ వెలవన్ సెంథిల్ కుమార్ తన కెరీర్‌లో ఎనిమిదో ప్రొఫెషనల్ స్క్వాష్ అసోసియేషన్ (పీఎస్ఏ) టైటిల్‌ను సాధించాడు. పారిస్‌లో జరిగిన బ్యాచ్ ఓపెన్ చాలెంజర్ టోర్నీలో తమిళనాడుకు చెందిన 26 ఏళ్ల వెలవన్ విజేతగా నిలిచాడు. ఫైనల్లో ప్రపంచ 58వ ర్యాంకర్ వెలవన్ 11-6, 11-9, 11-6తో మెల్విల్ సియానిమానికో (ఫ్రాన్స్)పై గెలుపొంది ఈ ఏడాది తన ఖాతాలో తొలి టైటిల్‌ను జమ చేసుకున్నాడు. ఈ సంవత్సరం నాలుగు టోర్నీలలో పాల్గొన్న వెలవన్ రెండింటిలో క్వార్టర్ ఫైనల్ చేరి, మరో రెండింటిలో రెండో రౌండ్‌లో ఓడిపోయాడు.



సినిమా

షూటింగ్... పార్టీయింగ్...


ఎన్టీఆర్

ఎన్టీఆర్ ముంబైలో బిజీ బిజీగా ఉంటున్నారు. ఓ వైపు షూటింగ్‌లో పాల్గొంటూనే.. మరోవైపు బాలీవుడ్ స్టార్స్‌తో పార్టీల్లో సందడి చేస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నారు. ‘వార్ 2’ సినిమాతో బాలీవుడ్‌లో ఎంట్రీ ఇస్తున్నారు ఎన్టీఆర్. అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో హృతిక్ రోషన్, ఎన్టీఆర్ నటిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ ముంబైలో జరుగుతోంది. ఈ మూవీ చిత్రీకరణ కోసం అక్కడే ఉన్నారు ఎన్టీఆర్. ‘వార్ 2’ షూటింగ్‌లో బిజీ బిజీగా ఉంటున్న ఆయన పార్టీలనూ ఎంజాయ్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే ముంబైలోని ఓ హోటల్‌లో జరిగిన పార్టీలో సతీమణి లక్ష్మీ ప్రణతితో కలిసి పాల్గొన్నారు ఎన్టీఆర్. ఈ పార్టీలో బాలీవుడ్ హీరోలు హృతిక్ రోషన్, రణబీర్ కపూర్, హీరోయిన్ ఆలియా భట్, దర్శక-నిర్మాత కరణ్ జోహార్‌తో పాటు పలువురు సెలబ్రిటీలు సందడి చేశారు. పార్టీ జరుగుతున్న హోటల్ వద్దకి పెద్ద సంఖ్యలో ఫ్యాన్స్ తరలి వచ్చారు. ఎన్టీఆర్‌తో ఫొటోల కోసం వారు ఆసక్తిగా ఎదురు చూశారు. ఓ లేడీ ఫ్యాన్ అయితే.. ‘ఎన్టీఆర్ సార్.. ఈ రోజు నా బర్త్ డే.. మీతో సెల్ఫీ దిగాలని ఉంది’ అంటూ రిక్వెస్ట్ చేయడంతో.. ఆమెతో ఫొటో దిగారు ఎన్టీఆర్. ఇక హిందీలో ‘వార్ 2’తో పాటు తెలుగులో కొరటాల శివ దర్శకత్వంలో ‘దేవర’ సినిమా చేస్తున్నారు ఎన్టీఆర్.


కోవై సరళ, తమన్నా, రాశీ ఖన్నా, ఖుష్బూ, జాన్వీ నారంగ్

బాక్ సరికొత్త అనుభూతి ఇస్తుంది

- తమన్నా

‘‘‘బాక్’ మూవీ ట్రైలర్ చూస్తే సుందర్‌గారు ఎంత ప్రతిభ ఉన్న డైరెక్టరో తెలుస్తుంది. షూటింగ్‌లో చాలా ఎంజాయ్ చేస్తూ ఈ సినిమా చేశాం. సరికొత్త అనుభూతిని ఇచ్చే చిత్రం ఇది’’ అని హీరోయిన్ తమన్నా అన్నారు. సుందర్ .సి కీలక పాత్రలో నటించి, దర్శకత్వం వహించిన చిత్రం ‘అరణ్మనై 4’. తమన్నా, రాశీ ఖన్నా హీరోయిన్లుగా నటించారు. అవ్ని సినిమాక్స్‌పై ఖుష్బూ సుందర్, ఏసీఎస్ అరుణ్ కుమార్ నిర్మించారు. ఈ మూవీని ‘బాక్’ పేరుతో ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్ ఎల్ఎల్‌పీ తెలుగులో మే 3న రిలీజ్ చేస్తోంది. హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రీ రిలీజ్ వేడుకలో ఖుష్బూ సుందర్ మాట్లాడుతూ– ‘‘దక్షిణాదిలో నా సినిమా జర్నీ సురేష్ ప్రొడక్షన్ నుంచే మొదలైంది. ‘బాక్’ని తెలుగులో విడుదల చేస్తున్న సురేష్‌గారికి, జాన్వీకి థ్యాంక్స్. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన ఈ చిత్రం థియేటర్స్‌లో అదరగొడుతుంది’’ అన్నారు. ‘‘‘బాక్’లో హారర్, గ్లామర్, థ్రిల్, కామెడీ.. ఇలా అన్నీ ఉన్నాయి’’ అన్నారు రాశీ ఖన్నా. ‘‘ఈ మూవీని థియేటర్స్‌లో చూడండి.. ఎంజాయ్ చేస్తారు’’అన్నారు జాన్వీ నారంగ్. ‘‘చాలా కాలం తర్వాత ‘బాక్’తో తెలుగు ప్రేక్షకుల ముందుకు రావడం హ్యాపీ’’ అన్నారు కోవై సరళ.

చెన్నైకి గేమ్


రామ్‌చరణ్

చెన్నైలో ఆట మొదలెట్టనున్నారు హీరో రామ్ చరణ్. ఆయన హీరోగా శంకర్ దర్శకత్వం వహిస్తున్న పాన్ ఇండియా చిత్రం ‘గేమ్ చేంజర్’. ‘వినయ విధేయ రామ’ మూవీ తర్వాత రామ్‌చరణ్, కియారా అద్వానీ మరోసారి ‘గేమ్ చేంజర్’లో జోడీగా నటిస్తున్నారు. ‘దిల్’ రాజు, శిరీష్ నిర్మిస్తున్న ఈ చిత్రం తర్వాతి షెడ్యూల్ చెన్నైలో ప్రారంభం కానుందని సమాచారం. మే మొదటి వారంలో చెన్నైలో ప్రారంభం కానున్న ఈ షెడ్యూల్‌లో రామ్‌చరణ్, కియారా అద్వానీ, సునీల్, నవీన్ చంద్రలపై ప్రీ క్లైమాక్స్ సన్నివేశాలు తెరకెక్కించేందుకు ప్రణాళిక సిద్ధం చేశారట శంకర్. కొన్ని కామెడీ సన్నివేశాలతో పాటు యాక్షన్ సీన్స్ తెరకెక్కిస్తారట. రాజకీయ నేపథ్యంలో రూపొందుతున్న ఈ చిత్రంలో రామ్‌చరణ్ ద్విపాత్రాభినయం చేస్తున్నారని టాక్.


మీనా

అజిత్‌కి జోడీగా...


సిమ్రాన్


కోలీవుడ్‌లో ప్రస్తుతం హాట్ టాపిక్‌గా నిలిచిన వార్తల్లో అజిత్ ‘గుడ్ బ్యాడ్ అగ్లీ’ చిత్రానికి సంబంధించిన వార్త ఒకటి. అధిక్ రవిచంద్రన్ దర్శకత్వంలో తెలుగు నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని నిర్మించనుంది. ఈ చిత్రంలో శ్రీలీల హీరోయిన్‌గా నటించనున్నారనే వార్త ప్రచారంలో ఉన్న సంగతి తెలిసిందే. తాజాగా సిమ్రాన్, మీనా పేర్లు వినిపిస్తున్నాయి. ఈ ఇద్దరూ అతిథి పాత్రల్లో కాదు.. అజిత్ సరసన హీరోయిన్లుగా నటిస్తారని టాక్. ‘గుడ్ బ్యాడ్ అగ్లీ’లో అజిత్ మూడు పాత్రల్లో కనిపిస్తారట. మూడు పాత్రలకు ముగ్గురు హీరోయిన్లు ఉంటారని, శ్రీలీల, సిమ్రాన్, మీనాతో అజిత్ జతకడతారని చెన్నై కోడంబాక్కమ్ అంటోంది. ఈ వార్త నిజమైతే దాదాపు రెండు దశాబ్దాల తర్వాత సిమ్రాన్, మీనా అజిత్‌తో మళ్లీ స్క్రీన్ షేర్ చేసుకున్నట్లు అవుతుంది. ‘అవళ్ వరువాళా (1998), వాలి’ (1999) వంటి విజయవంతమైన చిత్రాల్లో అజిత్ సరసన నటించారు సిమ్రాన్. అలాగే అజిత్‌కి జోడీగా ‘సిటిజెన్ (2001), విలన్’ (2002) వంటి చిత్రాల్లో నటించారు మీనా. ఇప్పుడు మళ్లీ ఈ హీరో సరసన సిమ్రాన్, మీనా నటిస్తే దాదాపు రెండు దశాబ్దాలకు ఈ కాంబినేషన్ కుదిరినట్లు అవుతుంది. మేలో ఈ చిత్రం షూటింగ్‌ని ఆరంభించాలనుకుంటున్నారని సమాచారం. సో... అజిత్ సరసన శ్రీలీల, సిమ్రాన్, మీనా నటించనున్నారా? అనేది త్వరలో తెలిసిపోతుంది.

మహేశ్‌బాబు సినిమాలో...

మహేశ్‌బాబు హీరోగా రాజమౌళి దర్శకత్వంలో ఓ చిత్రం రూపొందనున్న విషయం తెలిసిందే. ఈ చిత్రంలో ఓ కీలక పాత్రకు సిమ్రాన్‌ని ఎంపిక చేశారని సమాచారం. గతంలో ‘యువరాజు’ (2000) చిత్రంతో మహేశ్‌బాబు-సిమ్రాన్ జంటగా నటించిన సంగతి తెలిసిందే. ఇన్నేళ్ల తర్వాత ఈ ఇద్దరూ స్క్రీన్ షేర్ చేసుకోనున్నారనే వార్త ప్రచారంలో ఉంది. అయితే హీరో-హీరోయిన్‌గా కాదని, సిమ్రాన్‌ది అతిథి పాత్ర అని భోగట్టా. త్వరలో ఈ చిత్రానికి సంబంధించిన విశేషాలను రాజమౌళి ప్రకటించనున్నారట. మరి.. సిమ్రాన్ ఈ ప్రాజెక్ట్‌లో ఉన్నారా? లేదా అనే ప్రశ్నకు అప్పుడు సమాధానం దొరుకుతుంది.


ఆనంద్ దేవరకొండ

కోమాలోనే అంతరిక్షంలోకి..!



‘ప్రాజెక్ట్ హేల్ మేరీ’ పోస్టర్

అతనో స్కూల్ టీచర్. ఆ తర్వాత వ్యోమగామిగా మారతాడు. ఓ ఘటనతో కోమాలోకి వెళ్లిపోతాడు. అతను కోమా నుంచి మేల్కొనేసరికి అంతరిక్షంలో ఉంటాడు. అయితే జ్ఞాపక శక్తి కోల్పోతాడు. తన ముందున్న లక్ష్యం ఏంటి? అంతరిక్షంలోకి ఏ కారణం చేత పంపబడ్డాడు? తన మిషన్ ఏంటో అర్థం అయ్యాక అంతకు ముందు తాను పొందిన శాస్త్రీయ శిక్షణ సహాయంతో ఇతర సభ్యులతో కలిసి ఆ మిషన్‌ని ఎలా ఛేదించాడు? అనే కథాంశంతో రూపొందుతున్న హాలీవుడ్ చిత్రం ‘ప్రాజెక్ట్ హేల్ మేరీ’. ర్యాన్ గోస్లింగ్ హీరోగా ఫిల్ లార్డ్, క్రిస్టోఫర్ మిల్లర్ దర్శకత్వం వహిస్తున్న చిత్రమిది. ఆండీ వీర్ రాసిన పాపులర్ నవల ‘ది మార్షియన్’ ఆధారంగా ‘ప్రాజెక్ట్ హేల్ మేరీ’ రూపొందుతోంది. ఈ చిత్రం వచ్చే ఏడాది మార్చి 20న విడుదల కానుంది. అంతరిక్ష సాహస ప్రయాణం నేపథ్యంలో రూపొందుతున్న ఈ చిత్రం ఓ విజువల్ వండర్‌లా ఉంటుందని హాలీవుడ్ అంటోంది. ఇక... ఈ చిత్రం విడుదలయ్యే వారాంతంలో ఇప్పటికి వేరే భారీ చిత్రాల విడుదల ఖరారు కాకపోవడం ‘ప్రాజెక్ట్ హేల్ మేరీ’కి ఓ ప్లస్ పాయింట్ అని హాలీవుడ్ ట్రేడ్ భావిస్తోంది.

మేలో గణేశా

‘బేబి’ వంటి బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత ఆనంద్ దేవరకొండ హీరోగా నటిస్తున్న చిత్రం ‘గం.. గం.. గణేశా’. ఉదయ్ శెట్టి దర్శకుడిగా పరిచయమవుతున్న ఈ సినిమాలో ప్రగతి శ్రీవాస్తవ, కరిష్మా హీరోయిన్లుగా నటిస్తున్నారు. కేదార్ సెలగంశెట్టి, వంశీ కారుమంచి నిర్మిస్తున్నారు. ఈ చిత్రాన్ని మే 31న విడుదల చేయనున్నట్లు ప్రకటించి, కొత్త పోస్టర్‌ని విడుదల చేశారు మేకర్స్. ‘‘సరికొత్త కంటెంట్‌తో ఈ వేసవిలో అన్ని వర్గాల ప్రేక్షకులను మా చిత్రం ఎంటర్‌టైన్ చేయనుంది’’ అని చిత్రయూనిట్ పేర్కొంది. ఈ చిత్రానికి కెమెరా: ఆదిత్య జవ్వాది, సంగీతం: చేతన్ భరద్వాజ్, సహ నిర్మాత: అనురాగ్ పర్వతనేని.

సర్‌ప్రైజ్ అవుతారు


మణికంఠ

‘‘యూనిక్ సస్పెన్స్ థ్రిల్లర్‌గా రూపొందిన చిత్రం ‘ప్రసన్న వదనం’. ఫేస్ బ్లైండ్‌నెస్ కాన్సెప్ట్‌తో రూపొందింది. అన్ని వర్గాల ప్రేక్షకులు సర్‌ప్రైజ్ అయ్యే కంటెంట్ మా మూవీలో ఉంది’’ అని నిర్మాత జేఎస్ మణికంఠ అన్నారు. సుహాస్ హీరోగా, పాయల్ రాధాకృష్ణ, రాశీ సింగ్ హీరోయిన్లుగా నటించిన చిత్రం ‘ప్రసన్న వదనం’. డైరెక్టర్ సుకుమార్ వద్ద అసోసియేట్‌గా చేసిన అర్జున్ వైకే దర్శకత్వం వహించారు. జేఎస్ మణికంఠ, టీఆర్ ప్రసాద్ రెడ్డి నిర్మించిన ఈ చిత్రం మే 3న విడుదలవుతోంది. జేఎస్ మణికంఠ మాట్లాడుతూ– ‘‘కలర్ ఫోటో, ఫ్యామిలీ డ్రామా’ చిత్రాలకు సహ నిర్మాతగా చేశాను. అర్జున్ చెప్పిన ‘ప్రసన్న వదనం’ కథ నచ్చడంతో ఈ ప్రాజెక్ట్ మొదలైంది. మా మూవీకి తమిళంలో పెద్ద సంస్థ నుంచి ఆఫర్ వచ్చింది. డబ్బింగా? రీమేక్ చేయాలా? అనేది చర్చిస్తున్నాం’’ అన్నారు.

పెళ్లంటే ఆ ఒక్కటీ అడక్కు అంటాడు

‘‘మా సినిమాలో హీరోని పెళ్లెప్పుడు? అని అందరూ అడుగుతుంటారు. అప్పుడు ఆయన చెప్పే సమాధానమే ‘ఆ ఒక్కటీ అడక్కు’. ఈ మూవీలోని వినోదం, భావోద్వేగాలు ప్రేక్షకుల మనసులను హత్తుకునేలా ఉంటాయి’’ అని డైరెక్టర్ మల్లి అంకం అన్నారు. ‘అల్లరి’ నరేశ్, ఫరియా అబ్దుల్లా జంటగా నటించిన చిత్రం ‘ఆ ఒక్కటీ అడక్కు’. రాజీవ్ చిలక నిర్మించిన ఈ సినిమా మే 3న విడుదలవుతోంది. మల్లి అంకం మాట్లాడుతూ– ‘‘ఈవీవీ సత్యనారాయణగారి హిట్ మూవీ ‘ఆ ఒక్కటీ అడక్కు’. అయితే ఆ సినిమాకి, మా కథకు సంబంధం లేదు. పెళ్లి చుట్టూ ఎలాంటి భావోద్వేగాలుంటాయి? కొందరు ఆ ఎమోషన్స్‌ని ఎలా క్యాష్ చేసుకుంటారు? వంటి అంశాలను వినోదాత్మకంగా, ఎమోషనల్‌గా కనెక్ట్ అయ్యేలా ప్రెజెంట్ చేశాం. పెళ్లి సంబంధాల విషయంలో ఎంత జాగ్రత్తగా ఉండాలో చూపించాం’’ అన్నారు.


మల్లి అంకం

సాక్షి బిజినెస్
మంగళవారం
30-4-2024

స్టాక్ మార్కెట్లు

దేశీ సూచీలు		
సెన్సెక్స్ ▲	941	74,671
నిఫ్టీ ▲	223	22,643

విదేశీ సూచీలు (సోమ రాత్రి 11.30 గంటలకు)

సూచీ	విలువ		మార్పు
నాస్‌డాక్	16,004	▲	75
డోజోన్స్	38,401	▲	162
ఎఫ్‌టీఎస్‌ఈ 100	8,147	▲	7
డాక్స్	18,118	▼	43
షాంఘై	3,113	▲	24
నికాయ్	37,935	▲	306

•అమెరికా •బ్రిటన్ •జర్మనీ •చైనా •జపాన్

బులియన్ రూ.లలో

ముంబై	
బంగారం (99.9 స్వచ్ఛత)	72,373
బంగారం (99.5 స్వచ్ఛత)	72,083
వెండి (కేజీ)	81,128

ఫారెక్స్ రేట్లు రూ.లలో

			కొనుగోలు	అమ్మకం
$	యూఎస్ డాలర్		81.84	85.13
£	బ్రిటన్ పౌండ్		102.36	106.93
€	యూరో		87.44	91.55
¥	జపాన్ ఎన్ (100)		43.00	64.00
AUS	ఆస్ట్రేలియా డాలర్		52.71	56.97
S$	సింగపూర్ డాలర్		59.29	63.53
SAR	సౌదీ రియాల్		21.37	22.91
UAE D	యూఏఈ దిర్హామ్		21.85	23.62
¥	చైనా యువాన్		10.39	12.39

అధిక చార్జీల రిఫండ్

ఆర్థిక సంస్థలకు ఆర్‌బీఐ ఆదేశం



ముంబై: కొన్ని బ్యాంకులు, ఆర్థిక సంస్థలు వడ్డీ విధింపు విషయంలో అసమంజస విధానాలను పాటిస్తుండటంపై ఆందోళన వ్యక్తం చేసిన రిజర్వ్ బ్యాంక్ .. దిద్దుబాటు చర్యలు తీసుకోవాల్సిందిగా వాటిని ఆదేశించింది. అలా అధికంగా వసూలు చేసిన వడ్డీలు, చార్జీలను కస్టమర్లకు తిరిగివ్వాలని ఒక సర్క్యులర్‌లో సూచించింది. పలు నియంత్రిత సంస్థలను (ఆర్‌ఈ) పరిశీలించిన మీదట వడ్డీ విషయంలో కొన్ని సంస్థలు అసమంజస విధానాలు పాటిస్తున్నాయని గుర్తించినట్లు ఆర్‌బీఐ తెలిపింది. కొన్ని ఆర్‌ఈలు వాస్తవంగా రుణాన్ని విడుదల చేసిన తేదీ నుంచి కాకుండా రుణాన్ని మంజూరు చేసిన తేదీ నుంచి లేదా రుణ ఒప్పందం కుదుర్చుకున్న తేదీ నుంచి వడ్డీ విధిస్తున్నాయని పేర్కొంది.

అల్ట్రాటెక్ సిమెంట్ లాభం 35 శాతం అప్ ..

- క్యూ4లో రూ. 2,259 కోట్లు
- ఆదాయం రూ. 20,418 కోట్లు; 9.5 శాతం వృద్ధి



న్యూఢిల్లీ: గత ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికంలో సిమెంట్ దిగ్గజం అల్ట్రాటెక్ సిమెంట్ లాభం (కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన) 35 శాతం ఎగిసి రూ. 2,259 కోట్లుగా నమోదైంది. ఆదాయం 9.5 శాతం పెరిగి రూ. 20,418 కోట్లకు చేరింది. ఇంధన, ముడివనరుల వ్యయాలు తగ్గడం, నిర్వహణ సామర్థ్యాలు మెరుగుపడటం, అమ్మకాలు పెరగడం తదితర అంశాలు సంస్థ సానుకూల పనితీరుకు దోహదపడ్డాయి. అంతక్రితం ఆర్థిక సంవత్సరం క్యూ4లో లాభం రూ. 1,670 కోట్లు కాగా ఆదాయం రూ. 18,662 కోట్లుగా నమోదైంది. తాజాగా మార్చి క్వార్టర్‌లో వ్యయాలు సుమారు 7 శాతం పెరిగి రూ. 17,381 కోట్లకు చేరాయి. కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన అమ్మకాల పరిమాణం 11 శాతం వృద్ధి చెంది 35.08 మిలియన్ టన్నులకు (ఎంటీ) చేరింది. దేశీయంగా విక్రయాలు 11 శాతం వృద్ధి చెందగా, సామర్థ్యాలను వినియోగం 98 శాతంగా ఉంది. మరోవైపు, పూర్తి ఆర్థిక సంవత్సరానికి గాను కంపెనీ నికర లాభం 38 శాతం వృద్ధి చెంది రూ. 5,073 కోట్ల నుంచి రూ. 7,004 కోట్లకు చేరింది. ఆదాయం 12 శాతం పెరిగి రూ. 71,525 కోట్లుగా నమోదైంది.

సోమవారం అల్ట్రాటెక్ షేరు బీఎస్‌ఈలో సుమారు 3 శాతం పెరిగి రూ. 9,984 వద్ద ముగిసింది.

పీఎన్‌బీ హౌసింగ్ ఫైనాన్స్
ఆదాయం రూ. 1,806 కోట్లు



న్యూఢిల్లీ: మార్చితో ముగిసిన గత ఆర్థిక సంవత్సర నాలుగో త్రైమాసికంలో పీఎన్‌బీ హౌసింగ్ ఫైనాన్స్ లాభం 57 శాతం వృద్ధి చెంది రూ. 444 కోట్లకు చేరింది. అంతక్రితం క్యూ4లో ఇది రూ. 283 కోట్లు. ఇక సమీక్షాకాలంలో ఆదాయం రూ. 1,628 కోట్ల నుంచి రూ. 1,806 కోట్లకు పెరిగింది. మరోవైపు నికర వడ్డీ ఆదాయం 7 శాతం పెరిగి రూ. 632 కోట్లుగా నమోదైంది. నికర వడ్డీ మార్జిన్ మాత్రం 3.74 శాతం నుంచి 3.65 శాతానికి తగ్గింది. స్థూల మొండిబాకీలు (ఎన్‌పీఏ) 3.83 శాతం నుంచి 1.5 శాతానికి తగ్గగా, నికర ఎన్‌పీఏలు 0.95 శాతానికి పరిమితమయ్యాయి. నిర్వహణలోని అసెట్స్ పరిమాణం (ఏయూఎం) 7 శాతం వృద్ధితో రూ. 71,243 కోట్లకు చేరింది. పూర్తి ఆర్థిక సంవత్సరానికి గాను సంస్థ లాభం 44 శాతం పెరిగి రూ. 1,046 కోట్ల నుంచి రూ. 1,508 కోట్లకు ఎగిసింది. మొత్తం ఆదాయం రూ. 6,492 కోట్ల నుంచి రూ. 7,024 కోట్లకు చేరింది.

ఇన్వెస్ట్‌కార్ప్ చేతికి ఎన్‌ఎస్‌ఈఐటీ



ముంబై: డిజిటల్ టెక్నాలజీ సేవల్లో ఉన్న ఎన్‌ఎస్‌ఈఐటీని బహ్రెయిన్‌కు చెందిన ఇన్వెస్ట్‌కార్ప్‌నకు విక్రయిస్తున్నట్టు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్‌ఎస్‌ఈ) సోమవారం ప్రకటించింది. డీల్ విలువ రూ.1,000 కోట్లు. క్యాపిటల్ మార్కెట్స్, బీమా, బ్యాంకింగ్ రంగ సంస్థలకు ఆధునిక డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, సైబర్‌సెక్యూరిటీ సేవలను ఎన్‌ఎస్‌ఈఐటీ అందిస్తోంది. కీలక వ్యాపార విభాగాలపై ఫోకస్ చేసేందుకే ఎన్‌ఎస్‌ఈఐటీని విక్రయిస్తున్నట్టు ఎన్‌ఎస్‌ఈ ఎండీ, సీఈవో ఆశిష్ కుమార్ చౌహాన్ ఈ సందర్భంగా తెలిపారు.

కోడిగుడ్లు (హోల్‌సేల్-నెక్ / 100కు రూ.లలో)

30-4-2024 ఫామ్ ధర...

విశాఖ	400-00
చిత్తూరు	453-00
ఈస్ట్, వెస్ట్ గోదావరి	355-00
విజయవాడ	355-00
రిటైల్ ధర (డజను)	48.00
హైదరాబాద్	355-00
వరంగల్	357-00
రిటైల్ ధర	4.15

జీవితకాల గరిష్టానికి ఇన్వెస్టర్ల సంపద


రూ. 406 లక్షల కోట్లకు చేరిక

- బుల్ బ్యాక్ ర్యాలీ నేపథ్యం
- బ్యాంకులు, ఫైనాన్స్ షేర్లకు డిమాండ్

ముంబై: స్టాక్ సూచీల నష్టాలు ఒకరోజుకు పరిమితమయ్యాయి. సెన్సెక్స్, నిఫ్టీలు సోమవారం ఒక శాతానికి పైగా లాభపడ్డాయి. అంచనాలకు మించి క్యూ4 ఆర్థిక ఫలితాల ప్రకటనతో బ్యాంకులు, ఫైనాన్స్ రంగాల షేర్లలో భారీ కొనుగోళ్లు నెలకొన్నాయి. ప్రపంచ ఈక్విటీ మార్కెట్లలోని సానుకూలతలు కలిసొచ్చాయి. క్రూడాయిల్ ధరలు దిగిరావడం, ఇరాన్-ఇజ్రాయెల్ ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టడం, డాలర్ ఇండెక్స్ బలహీనత వంటి అంశాలు సెంటిమెంట్‌ను బలపరిచాయి. ఫలితంగా సెన్సెక్స్ 941 పాయింట్లు పెరిగి 74,671 వద్ద నిలిచింది. నిఫ్టీ 223 పాయింట్లు బలపడి 22,643 వద్ద నిలిచింది.

సెన్సెక్స్ పరుగుతో ఇన్వెస్టర్ల సంపదగా భావించే బీఎస్‌ఈలోని కంపెనీల మొత్తం మార్కెట్ విలువ రూ.2.48 లక్షల కోట్లు పెరిగి జీవితకాల గరిష్టం రూ.406 లక్షల కోట్ల వద్ద స్థిరపడింది. ఈ సూచీలోని 30 షేర్లలో హెచ్‌సీఎల్ టెక్(- 6%), ఐటీసీ (-0.44%), విప్రో(-0.37%), బజాజ్‌ఫిన్‌సర్వ్(-0.10%) మాత్రమే నష్టపోయాయి. ఆసియా మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు అందుకున్న సూచీలు లాభాలతో మొదలయ్యాయి. ట్రేడింగ్ ప్రారంభం నుంచి ఇన్వెస్టర్లు కొనుగోళ్లకు ఆసక్తి చూపడంతో స్థిరంగా ముందుకు కదిలాయి. ఒక దశలో సెన్సెక్స్ 941 పాయింట్లు ఎగసి 74,671 వద్ద, నిఫ్టీ బలపడి 236 పాయింట్లు దూసుకెళ్లి 22,656 వద్ద ఇంట్రాడే గరిష్టాలను అందుకున్నాయి. ఐటీ, ఆటో, రియల్టీ మినహా అన్ని రంగాల షేర్లకు కొనుగోళ్ల మద్దతు లభించింది. బీఎస్‌ఈ మిడ్, స్మాల్ సూచీలు వరుసగా 0.79%, 0.07% చొప్పున రాణించాయి.

ఆల్‌టైం హైకి బ్యాంక్ నిఫ్టీ: ఐసీఐసీఐ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, ఎస్‌బీఐ బ్యాంక్, పీఎస్‌బీ షేర్లు ఇంట్రాడేలో ఏడాది గరిష్టానికి చేరుకోవడంతో ట్రేడింగ్‌లో బ్యాంక్ నిఫ్టీ సైతం 49,474 వద్ద ఆల్‌టైం హైని నమోదు చేసింది. చివరికి 1,223 పాయింట్ల లాభంతో 49,424 వద్ద ముగిసింది. మొత్తం ఈ సూచీలో 12 షేర్లలో ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్(3.30%), బంధన్ బ్యాంక్(0.20%) మాత్రమే నష్టపోయాయి.



ఐసీఐసీఐ బ్యాంక్@రూ.8 లక్షల కోట్లు

క్యూ4లో నికర లాభం 18% వృద్ధితో ఐసీఐసీఐ బ్యాంకు షేరుకు డిమాండ్ నెలకొంది. బీఎస్‌ఈలో 4.5%పెరిగి రూ.1,159 వద్ద ముగిసింది. ట్రేడింగ్‌లో 5% ఎగిసి రూ.1,163 వద్ద ఏడాది గరిష్టాన్ని తాకింది. మార్కెట్ విలువ రూ.36,555 కోట్లు పెరిగి రూ.8 లక్షల కోట్లపైన రూ.8.14 లక్షల కోట్లకు చేరింది క్యాపిటలైజేషన్ పరంగా రూ.8 లక్షల కోట్లు దాటిన అయిదో కంపెనీగా నిలిచింది.

ఏపీలో కోరమాండల్ ప్లాంటు నిర్మాణం ప్రారంభం



హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: ఎరువుల తయారీ దిగ్గజం కోరమాండల్ ఇంటర్నేషనల్ ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడ వద్ద ఏర్పాటు చేస్తున్న ఫాస్ఫరిక్ యాసిడ్-సల్ఫ్యూరిక్ యాసిడ్ కాంప్లెక్స్ ఫెసిలిటీ నిర్మాణ పనులను ప్రారంభించింది. రెండేళ్లలో ప్రాజెక్టు పూర్తి చేయనున్నట్టు కంపెనీ సోమవారం ప్రకటించింది. ఈ ఫెసిలిటీ కోసం రూ.1,000 కోట్లకుపైగా పెట్టుబడి చేస్తున్నట్టు కోరమాండల్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ అరుణ్ అలగప్పన్ వెల్లడించారు. రోజుకు 650 టన్నుల తయారీ సామర్థ్యంతో ఫాస్ఫరిక్ యాసిడ్ ఉత్పత్తి కేంద్రం రానుంది. అలాగే రోజుకు 1,800 టన్నుల సామర్థ్యంగల సల్ఫ్యూరిక్ యాసిడ్ ప్లాంటు సైతం కొలువుదీరనుంది. కాకినాడ ప్లాంటు దిగుమతి చేసుకుంటున్న యాసిడ్ అవసరాల్లో ప్రతిపాదిత కేంద్రం సగానికిపైగా భర్తీ చేస్తుందని.. ఎరువుల తయారీకి కావాల్సిన ఫాస్ఫరిక్ యాసిడ్ స్థిరంగా సరఫరా చేస్తుందని సంస్థ తెలిపింది. ప్రాజెక్టు కోసం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల నుండి పెట్టుబడి మద్దతును కూడా కంపెనీ అన్వేషిస్తోంది. ఇది ఎరువుల తయారీలో ఉపయోగించే కీలక ముడి పదార్థాలకు సరఫరా భద్రతను నిర్ధారిస్తుందని సంస్థ భావిస్తోంది. కాగా, కాకినాడ వద్ద ఉన్న కోరమాండల్ ప్లాంటు ఫాస్ఫటిక్ ఫెర్టిలైజర్ తయారీలో దేశంలో రెండవ అతిపెద్దది. సామర్థ్యం 20 లక్షల టన్నులు. దేశవ్యాప్తంగా తయారవుతున్న నత్రజని, ఫాస్ఫరస్, పొటాషియం (ఎన్‌పీకే) ఆధారిత ఎరువుల పరిమాణంలో కోరమాండల్ కాకినాడ ప్లాంటు వాటా 15 శాతం ఉంది.

7.49 లక్షల నుంచి మహీంద్రా ఎక్స్‌యూవీ 3ఎక్స్‌వో



హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: వాహన తయారీ దిగ్గజం మహీంద్రా అండ్ మహీంద్రా కాంపాక్ట్ ఎస్‌యూవీ ఎక్స్‌యూవీ 3ఎక్స్‌వో భారత మార్కెట్లో విడుదల చేసింది. ధర ఎక్స్‌షోరూంలో రూ.7.49 లక్షల నుంచి ప్రారంభం. 18 వేరియంట్లలో లభిస్తుంది. ఎక్స్‌యూవీ300 స్థానంలో మరిన్ని హంగులను జోడించి ఈ మోడల్‌ను కంపెనీ ప్రవేశపెట్టింది. 1.2 లీటర్ టర్బో పెట్రోల్ ఇంజన్‌తో 6 స్పీడ్ మాన్యువల్, 6 స్పీడ్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్‌తో లభిస్తుంది.

మేఘా ఇంజనీరింగ్‌కు రూ.8,000 కోట్ల ప్రాజెక్ట్

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: మౌలిక రంగ నిర్మాణ సంస్థ మేఘా ఇంజనీరింగ్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (ఎంఈఐఎల్) తాజాగా కర్ణాటక ప్రభుత్వం నుంచి 2,000 మెగావాట్ల శరావతి పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్రాజెక్టు దక్కించుకుంది. ప్రాజెక్టు వ్యయం రూ.8,000 కోట్లు. నిర్మాణం పూర్తి అయితే దేశంలో అతిపెద్ద పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంటుగా ఇది నిలుస్తుందని కంపెనీ సోమవారం తెలిపింది. ఈ ప్రాజెక్టును చేజిక్కించుకోవడం కోసం లార్సెన్ అండ్ టూబ్రో (ఎల్‌అండ్‌టీ) వంటి సంస్థలు సైతం బిడ్డింగ్‌లో పాల్గొన్నాయి. కాగా, శరావతి పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్రాజెక్టు కోసం కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వ కేపీసీఎల్ చేపట్టిన టెండర్ల ప్రక్రియకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టును ఎల్‌అండ్‌టీ ఆశ్రయించినప్పటికీ చుక్కెదురైంది.

భవిత

విద్య, ఉద్యోగ సమాచారం

తెలంగాణలో 150 సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) పోస్టులు

తెలంగాణ హైకోర్టు తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ పరిధిలోని జూనియర్ విభాగంలో సివిల్ జడ్జి పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» మొత్తం పోస్టుల సంఖ్య: 150
» అర్హత: గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి న్యాయశాస్త్రంలో బ్యాచిలర్ డిగ్రీ ఉత్తీర్ణులవ్వాలి. మూడేళ్ల పాటు అడ్వకేట్ లేదా ప్లీడర్‌గా ప్రాక్టీస్ చేసి ఉండాలి. తెలంగాణ జ్యుడిషియల్ నియమ నిబంధనల ప్రకారం నిర్దేశించిన అర్హతలు కలిగి ఉండాలి.
» వయసు: అభ్యర్థులు కనిష్టంగా 23 ఏళ్లు, గరిష్టంగా 35 ఏళ్ల వయసు కలిగి ఉండాలి. ఆయా కేటగిరీ వర్గాల వారికి వయోసడలింపు నిబంధనలు వర్తిస్తాయి.
» వేతనం: నెలకు రూ. 77,840 నుంచి 1,36,520
» ఎంపిక విధానం: స్క్రీనింగ్ టెస్ట్(కంప్యూటర్ బేస్డ్ టెస్ట్), రాతపరీక్ష, వైవా-వాయిస్ టెస్ట్ ఆధారంగా ఎంపికచేస్తారు.
» స్క్రీనింగ్ టెస్ట్ పరీక్ష కేంద్రాలు: హైదరాబాద్, వరంగల్, కరీంనగర్, ఖమ్మం.
» దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
» ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేది: 17.05.2024
» స్క్రీనింగ్ టెస్ట్ హాల్‌టికెట్ డౌన్‌లోడ్: 08.06.2024
» స్క్రీనింగ్ పరీక్ష తేది(కంప్యూటర్ ఆధారిత పరీక్ష): 16.06.2024.
» వెబ్‌సైట్: https://tshc.gov.in

నైపర్ జేఈఈ-2024

గువాహటిలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (నైపర్).. జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్(జేఈఈ)-2024 ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న నైపర్ క్యాంపస్‌లలో మాస్టర్స్ ప్రోగ్రామ్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.

» నైపర్ క్యాంపస్‌లు: అహ్మదాబాద్, గువాహటి, హాజీపూర్, హైదరాబాద్, కోల్‌కతా, రాయ్‌బరేలి, ఎస్ఏఎస్ నగర్.
» మొత్తం సీట్ల సంఖ్య: 990
» కోర్సుల వివరాలు: మాస్టర్ ఆఫ్ సైన్స్(ఫార్మసీ), మాస్టర్ ఆఫ్ టెక్నాలజీ(ఫార్మసీ), మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్(ఫార్మసీ).
» అర్హత: బీఫార్మసీ/ఎంఎస్సీ/బీఈ, బీటెక్/ఎంబీబీఎస్/బీవీఎస్సీ/బీడీఎస్‌తో పాటు జీప్యాట్/గేట్/నెట్/ఇతర జాతీయ ఫెలోషిప్ ఉత్తీర్ణత సాధించి ఉండాలి.
» ఎంపిక విధానం: ఉమ్మడి ప్రవేశ పరీక్ష, గ్రూప్ డిస్కషన్, కౌన్సిలింగ్, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఆధారంగా ఎంపికచేస్తారు.
» తెలుగు రాష్ట్రాల్లోని పరీక్ష కేంద్రాలు: హైదరాబాద్, విజయవాడ.
» దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
» ఆన్‌లైన్ దరఖాస్తు ప్రారంభతేది: 25.04.2024.
» ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేది: 24.05.2024
» పూర్తి వివరాలకు వెబ్‌సైట్: https://niperguwahati.ac.in/niperjee

ఐఐఎం ఇండోర్-ఐఐటీ ఇండోర్‌లో ఎంఎస్సీలో ప్రవేశాలు

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్(ఐఐఎం), ఇండోర్; ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఐఐటీ), ఇండోర్.. సంయుక్తంగా డేటా సైన్స్ అండ్ మేనేజ్‌మెంట్‌లో ఎంఎస్సీ కోర్సులో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతున్నాయి.

» అర్హత: మొదటి శ్రేణిలో బీటెక్/ బీఈ /బీఎస్/బీఫార్మసీ/బీఆర్కిటెక్చర్ /బీడీఈఎస్/బీఎఫ్‌టెక్/నాలుగేళ్ల బీఎస్సీ/ఎంఎస్సీ/ఎంబీఏ/ఎంబీఏ ఉత్తీర్ణులవ్వాలి. క్యాట్/గేట్/జీమ్యాట్/జీఆర్ఈ/జామ్ టెస్ట్ క్వాలిఫై అయి ఉండాలి.
» ఎంపిక విధానం: డీమ్యాట్ పరీక్ష ద్వారా.
» దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా.
» ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేది: 10.06.2024
» డీమ్యాట్ (డేటా సైన్స్ అండ్ మేనేజ్‌మెంట్ ఆప్టిట్యూడ్ టెస్ట్): 23.06.2024.
» వెబ్‌సైట్: https://msdsm.iimi.ac.in. https://msdsm.iiti.a.in.

ఎన్‌హెచ్‌పీసీ, మండిలో 57 అప్రెంటిస్‌లు

మండి (హిమాచల్‌ప్రదేశ్)లోని నేషనల్ హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ కార్పొరేషన్ (ఎన్‌హెచ్‌పీసీ).. వివిధ విభాగాల్లో అప్రెంటిస్ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» మొత్తం ఖాళీల సంఖ్య: 57
» ఖాళీల వివరాలు: ఐటీఐ అప్రెంటిస్-39, డిప్లొమా అప్రెంటిస్-13, గ్రాడ్యుయేట్ అప్రెంటిస్-05.
» శిక్షణ వ్యవధి: ఏడాది.
» ట్రేడులు: ఫిట్టర్, ఎలక్ట్రీషియన్, డ్రాఫ్ట్స్‌మ్యాన్, సర్వేయర్, ప్లంబర్, సివిల్, సీవోపీఏ, ఎలక్ట్రికల్, జీఎన్ఎం, నర్సింగ్, హోటల్ మేనేజ్‌మెంట్, ఫార్మసిస్ట్.
» అర్హత: సంబంధిత విభాగంలో ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ ఉత్తీర్ణులవ్వాలి.
» వయసు: 18 నుంచి 30 ఏళ్ల మధ్య ఉండాలి.
» ఎంపిక విధానం: ఐటీఐ/డిప్లొమా/గ్రాడ్యుయేషన్ మార్కులు, ఇంటర్వ్యూ, డాక్యుమెంట్ వెరిఫికేషన్ ఆధారంగా ఎంపికచేస్తారు.
» దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా.
» ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేది: 30.04.2024
» వెబ్‌సైట్: https://www.nhpcindia.com

» ఎన్‌సీఈటీ-2024 నోటిఫికేషన్ విడుదల
» నాలుగేళ్ల ఇంటిగ్రేటెడ్ బీఈడీ ప్రోగ్రామ్‌లో ప్రవేశాలు
» ఐఐటీలు, నిట్‌లు వంటి ప్రముఖ ఇన్‌స్టిట్యూట్స్‌లో బీఈడీకి మార్గం

ఇంటర్‌తో.. ఇంటిగ్రేటెడ్ బీఈడీ

టీచర్ కొలువు సొంతం చేసుకోవాలని.. ఉపాధ్యాయ వృత్తిలో స్థిరపడాలని కోరుకునే వారు బీఈడీలో చేరతారు. సాధారణంగా బీఈడీలో చేరాలంటే.. బ్యాచిలర్ డిగ్రీ ఉత్తీర్ణులవ్వాలి. కాని ఇప్పుడు ఇంటర్మీడియెట్‌తోనే బీఈడీలో ప్రవేశం పొందే అవకాశం అందుబాటులోకి వచ్చింది. ఐఐటీలు, ఎన్ఐటీలు, ఆర్ఐఈలు, సెంట్రల్ యూనివర్సిటీలు వంటి ప్రతిష్టాత్మక ఇన్‌స్టిట్యూట్స్.. నాలుగేళ్ల ఇంటిగ్రేటెడ్ బీఈడీ ప్రోగ్రామ్ అందిస్తున్నాయి. దీనికి మార్గం.. నేషనల్ కామన్ ఎంట్రన్ టెస్ట్ (ఎన్‌సీఈటీ)! ఇటీవల ఎన్‌సీఈటీ-2024కు నోటిఫికేషన్ వెలువడింది. ఈ నేపథ్యంలో.. నాలుగేళ్ల ఇంటిగ్రేటెడ్ బీఈడీ కోర్సు ప్రత్యేకతలు, దరఖాస్తుకు అర్హతలు, ఎంపిక విధానం, ప్రవేశ పరీక్ష తదితర వివరాలు..

నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్(ఎన్‌సీటీఈ) నిపుణుల కమిటీ సిఫార్సుల మేరకు.. నాలుగేళ్ల ఇంటిగ్రేటెడ్ బీఈడీని ప్రారంభించారు. వీటిలో ప్రవేశానికి ఉద్దేశించిన ఎంట్రన్స్ టెస్ట్.. ఎన్‌సీఈటీ (నేషనల్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్). ప్రస్తుతం దేశంలో నాలుగేళ్ల ఇంటిగ్రేటెడ్ బీఈడీని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలోని ప్రముఖ యూనివర్సిటీలు, ఇన్‌స్టిట్యూట్స్‌తోపాటు ఉపాధ్యాయ విద్యకు ప్రతిష్టాత్మకంగా భావించే రీజనల్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ ఎడ్యుకేషన్ కూడా అందిస్తున్నాయి. వీటితోపాటు దేశంలోని ప్రముఖ ఇంజనీరింగ్ విద్యాసంస్థలైన ఐఐటీలు, ఎన్ఐటీలు కూడా ఈ కోర్సు అందించేందుకు సిద్ధమయ్యాయి. వీటన్నింటిలో ప్రవేశానికి అర్హత పరీక్ష ఎన్‌సీఈటీని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహిస్తోంది.

64 ఇన్‌స్టిట్యూట్స్.. 6,100 సీట్లు

- ఎన్‌సీఈటీ స్కోర్ ఆధారంగా ప్రస్తుతం దేశవ్యాప్తంగా 64 ఇన్‌స్టిట్యూట్‌లు నాలుగేళ్ల ఇంటిగ్రేటెడ్ బీఈడీలో ప్రవేశం కల్పిస్తున్నాయి. వీటిలో మొత్తం 6,100సీట్లు అందుబాటులో ఉన్నాయి.
- తెలుగు రాష్ట్రాలకు సంబంధించి.. తెలంగాణలో మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీలో బీఏ-బీఈడీ (50 సీట్లు), బీఎస్సీ-బీఈడీ (50 సీట్లు), బీకాం -బీఈడీ (50 సీట్లు); గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్-లక్సెట్టిపేట మంచిర్యాలలో బీఏ-బీఈడీలో 50 సీట్లు, నిట్-వరంగల్‌లో బీఎస్‌సీ-బీఈడీ (50 సీట్లు) ఉన్నాయి.
- ఆంధ్రప్రదేశ్‌లో జాతీయ సంస్కృత విద్యాలయం-తిరుపతిలో.. బీఏ బీఈడీలో 50 సీట్లు; డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ యూనివర్సిటీ -ఎచ్చెర్లలో బీఏ-బీఈడీలో 50 సీట్లు; బీఎస్సీ-బీఈడీలో 50 సీట్లు అందుబాటులో ఉన్నాయి.

ఎన్ఐటీలు, ఐఐటీల్లోనూ

ఎన్‌సీఈటీ ద్వారా ఇంటిగ్రేటెడ్ బీఈడీ కోర్సుల్లో ప్రవేశం కల్పించే ఇన్‌స్టిట్యూట్స్‌లో.. సాంకేతిక విద్యకు కేరాఫ్‌గా భావించే ఎన్ఐటీలు, ఐఐటీలు కూడా ఉండడం విశేషం. ఎన్ఐటీ-కాలికట్, ఎన్ఐటీ-వరంగల్, ఎన్ఐటీ-పుదుచ్చేరి, ఎన్ఐటీ-అగర్తల, ఎన్ఐటీ-తిరుచిరాపల్లితోపాటు ఐఐటీ-భువనేశ్వర్, ఐఐటీ జోథ్‌పూర్, ఐఐటీ -రోపార్‌లలో బీఎస్సీ-బీఈడీ ప్రోగ్రామ్‌లో 50 సీట్లు చొప్పున అందుబాటులో ఉన్నాయి.

అర్హతలు

ఇంటర్మీడియెట్ ఉత్తీర్ణులై ఉండాలి. బీఎస్సీ-బీఈడీ అభ్యర్థులు ఎంపీసీ గ్రూప్‌తో, బీకాం-బీఈడీ ఉత్తీర్ణులు సీఈసీ గ్రూప్‌తో ఉత్తీర్ణత సాధించి ఉండాలి.

నాలుగు విభాగాల్లో.. ఎన్‌సీఈటీ

- నాలుగేళ్ల ఇంటిగ్రేటెడ్ బీఈడీ ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి నిర్వహించే ఎన్‌సీఈటీ పరీక్షను నాలుగు విభాగాల్లో నిర్వహించనున్నారు. .
- విభాగం-1: ఈ విభాగంలో రెండు లాంగ్వేజ్‌ల నుంచి ప్రశ్నలు ఉంటాయి. ఒక్కో లాంగ్వేజ్‌లో 23 ప్రశ్నలు అడుగుతారు. వీటిలో అభ్యర్థులు 20 ప్రశ్నలకు సమాధానం ఇవ్వాల్సి ఉంటుంది. అభ్యర్థులు ఎన్‌టీఏ పేర్కొన్న లాంగ్వేజ్‌లలో ఏవైనా రెండు లాంగ్వేజ్‌లను ఎంచుకోవాల్సి ఉంటుంది.



- విభాగం-2: డొమైన్ సంబంధిత సబ్జెక్ట్: ఈ విభాగంలో మొత్తం 26 డొమైన్ సబ్జెక్ట్‌లు ఉంటాయి. అభ్యర్థులు తమ ఆసక్తికి అనుగుణంగా మూడు డొమైన్ సబ్జెక్ట్‌లను ఎంచుకోవాల్సి ఉంటుంది. ఒక్కో సబ్జెక్ట్ నుంచి 28 ప్రశ్నలు చొప్పున అడుగుతారు. వీటిలో 25 ప్రశ్నలకు సమాధానం ఇవ్వాల్సి ఉంటుంది.
- విభాగం-3: జనరల్ టెస్ట్: ఈ విభాగంలో 28 ప్రశ్నలు అడుగుతారు. 25 ప్రశ్నలకు సమాధానం ఇవ్వాలి.
- విభాగం-4: టీచింగ్ ఆప్టిట్యూడ్: ఈ విభాగంలో 23 ప్రశ్నలుంటాయి. 20 ప్రశ్నలకు సమాధానం ఇవ్వాలి.
- పరీక్ష పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో కంప్యూటర్ బేస్డ్ టెస్ట్‌గా జరుగుతుంది. ప్రశ్నలన్నీ ఆబ్జెక్టివ్ విధానంలోనే ఉంటాయి. పరీక్ష వ్యవధి మూడు గంటలు
- మొత్తంగా అభ్యర్థులు 160 ప్రశ్నలకు సమాధానం ఇవ్వాల్సి ఉంటుంది.
- ఒక్కో ప్రశ్నకు నాలుగు మార్కులు కేటాయించారు. నెగిటివ్ మార్కుల నిబంధన ఉంది.ప్రతి తప్పు సమాధానానికి ఒక మార్కు తగ్గిస్తారు.

ప్రవేశాలకు ప్రత్యేక దరఖాస్తు

ఎన్‌సీఈటీ స్కోర్ ద్వారా నాలుగేళ్ల ఇంటిగ్రేటెడ్ బీఈడీ ప్రోగ్రామ్‌లో ప్రవేశం పొందాలనుకునే వారు.. సంబంధిత యూనివర్సిటీలు/ఇన్‌స్టిట్యూట్స్‌కు ప్రత్యేకంగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఆ తర్వాత దశలో సదరు యూనివర్సిటీలు.. వచ్చిన దరఖాస్తులు, అభ్యర్థుల స్కోర్లను బేరీజు వేసి సీట్ల కేటాయింపు చేస్తాయి.

ముఖ్య సమాచారం

- దరఖాస్తు విధానం: ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
- ఆన్‌లైన్ దరఖాస్తు చివరి తేదీ: 2024, ఏప్రిల్ 30
- ఆన్‌లైన్ దరఖాస్తు సవరణ: 2024, మే 2-4
- ఎన్‌సీఈటీ పరీక్ష తేదీ: 2024, జూన్ 12
- అడ్మిట్ కార్డ్ డౌన్‌లోడ్: పరీక్ష తేదీకి మూడు రోజుల ముందు నుంచి
- పూర్తి వివరాలకు వెబ్‌సైట్: www.nta.ac.in, https://ncet.samarth.ac.in

బెస్ట్ స్కోర్‌కు మార్గమిలా

లాంగ్వేజ్ టెస్ట్

అభ్యర్థులు రెండు లాంగ్వేజ్‌లకు హాజరుకావాల్సి ఉంటుంది. కాబట్టి హాజరు కావాల్సిన లాంగ్వేజ్ టెస్ట్‌లలో మెరుగైన స్కోర్‌కు అభ్యర్థులు తాము ఎంచుకున్న లాంగ్వేజ్‌లకు సంబంధించి గ్రామర్, కాంప్రహెన్షన్, వాక్య నిర్మాణం, సాహిత్యం వంటి అంశాలపై దృష్టి పెట్టాలి. అదే విధంగా ప్రెసిస్ రైటింగ్, ప్యాసేజ్ రీడింగ్ ప్రిపరేషన్‌తోపాటు ప్రశ్నలను సాధన చేయాలి.

డొమైన్ స్పెసిఫిక్ సబ్జెక్ట్

సంబంధిత సబ్జెక్ట్‌ల కోసం ఎన్‌సీఈఆర్‌టీ 12వ తరగతి పుస్తకాలను అధ్యయనం చేయాలి. ఇంటర్మీడియెట్,పదో తరగతి స్థాయి అకడమిక్ పుస్తకాలపై పట్టు సాధించాలి. అభ్యర్థులు తాము ఎంచుకున్న సబ్జెక్ట్‌లలోని ముఖ్యమైన ఫార్ములాలు, అప్లికేషన్స్, సిద్ధాంతాలు, నిర్వచనాలు, భావనలపై దృష్టి పెట్టాలి. ముఖ్యంగా బీఎస్సీ బీఈడీ అభ్యర్థులు సైన్స్, మ్యాథ్స్‌లలోని ముఖ్యమైన కాన్సెప్ట్‌లను నేర్చుకోవాలి.

జనరల్ టెస్ట్

హిస్టరీ, జాగ్రఫీ, పొలిటికల్ సైన్స్, ఎకనామిక్స్ పుస్తకాలను చదవాలి. కరెంట్ ఈవెంట్స్‌పై అవగాహన ఏర్పరచుకోవాలి. అదే విధంగా క్వాంటిటేటివ్ రీజనింగ్, జనరల్ మెంటల్ ఎబిలిటీ, న్యూమరికల్ ఎబిలిటీ, లాజికల్ అండ్ అనలిటికల్ రీజనింగ్ అంశాల్లో రాణించడానికి అర్థ గణిత అంశాలు, కోడింగ్ -డీకోడింగ్, బ్లడ్ రిలేషన్స్, సీటింగ్ అరేంజ్‌మెంట్, టైమ్ అండ్ డిస్టెన్స్, టైమ్ అండ్ వర్క్, నంబర్ సిస్టమ్స్‌పై అవగాహన పొందాలి.

టీచింగ్ ఆప్టిట్యూడ్

విద్యా దృక్పథాలు, పెడగాజీ, చైల్డ్ డెవలప్‌మెంట్, శిశు వికాసం వంటి అంశాలపై దృష్టి పెట్టాలి. పెడగాజికి సంబంధించి సహిత విద్య, శిశువు విద్యా ప్రణాళిక, బోధన పద్ధతులు, మూల్యాంకనం-నాయకత్వం- గైడెన్స్- కౌన్సెలింగ్ గురించి అధ్యయనం చేయాలి. ఎడ్యుకేషన్‌కు సంబంధించిన చట్టాలపై పూర్తి అవగాహన పొందాలి. పెడగాజీలోని భావనలు, సిద్ధాంతాలు, నిబంధనలను విశ్లేషిస్తూ అధ్యయనం చేస్తే.. ఏ కోణంలో ప్రశ్న అడిగినా సమాధానం ఇచ్చే సన్నద్ధత లభిస్తుంది. అదే విధంగా నూతన విద్యా విధానం-ఉద్దేశాలపై అవగాహన పెంచుకోవాలి.

క్లుప్తంగా...

ఏపీలో స.హ.చట్టం అమలు భేష్

- జాంబియా దేశ దౌత్యవేత్త డాక్టర్ సుమాలి గుడ్ ఫ్రే



మాట్లాడుతున్న డాక్టర్ సుమాలి గుడ్ ఫ్రే

మంగళగిరి: ఆంధ్రప్రదేశ్‌లో సమాచార హక్కు చట్టం అమలు అద్భుతంగా ఉందని జాంబియా దేశ దౌత్యవేత్త, మానవ హక్కుల కమిషనర్ డాక్టర్ సుమాలి గుడ్ ఫ్రే అన్నారు. చినకాకాని ఎన్ఆర్ఐ జంక్షన్‌లోని రాష్ట్ర సమాచార హక్కు చట్టం కార్యాలయాన్ని సోమవారం సందర్శించారు. సమాచార హక్కు చట్టం కమిషనర్లు శామ్యూల్ జోనాథన్, ఐలాపురం రాజా, డాక్టర్ చావలి సునీల్ స్వాగతం పలికారు. అనంతరం రాష్ట్రంలో సమాచార హక్కు చట్టం అమలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సుమాలి మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ సంస్థ నుంచి ప్రతి పౌరుడు సమాచారం పొందేందుకు సమాచార హక్కు చట్టాన్ని రూపొందించారని వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుత ప్రభుత్వం అమలు చేస్తున్న విద్య, వైద్యం, మౌలిక వసతులు, సంక్షేమ పథకాలను జాంబియాలో అమలు చేసేందుకు కృషి చేస్తామన్నారు. చాలా కాలంగా ఇండియాకు, జాంబియాకు బలమైన స్నేహబంధముందన్నారు. ప్రపంచంలో భారతదేశం ఒక బలమైన ప్రజాస్వామ్యదేశమని కొనియాడారు.

ఏపీఆర్‌సెట్‌కు సర్వం సిద్ధం

- మే 2 నుంచి 5వరకు పరీక్షలు
- 17 పరీక్షా కేంద్రాలు... 10వేల మంది అభ్యర్థులు



తిరుపతి సిటీ: రాష్ట్రంలోని పలు వర్సిటీలలో పీహెచ్‌డీ కోర్సుల్లో ప్రవేశం కొరకు నిర్వహించే ఏపీఆర్‌సెట్-2023-24 పరీక్షకు సర్వం సిద్ధం చేసినట్లు కన్వీనర్ ప్రొఫెసర్ బి.దేవప్రసాదరాజు తెలిపారు. తిరుపతి ఎస్వీయూలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. వచ్చేనెల 2వతేదీ నుంచి 5వ తేదీ వరకు ఆర్‌సెట్ ప్రవేశపరీక్ష నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉదయం 9గంటల నుంచి 11వరకు, మధ్యాహ్నం 2.30గంటల నుంచి 4.30వరకు పరీక్ష రెండు సెషన్స్‌లో నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఇప్పటికే అభ్యర్థులు హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకున్నారని తెలిపారు. 10వేల మందికిపైగా హాజరయ్యే పరీక్షకు తెలంగాణలోని హైదరాబాదులో ఒక సెంటర్, ఏపీలో అన్ని ప్రధాన నగరాల్లో 16 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశామని చెప్పారు. మే 20వతేదీ నాటికి ఫలితాలను విడుదల చేసి, జూన్‌లో ఇంటర్వ్యూలు చేపడతామని వివరించారు. ఈ సమావేశంలో ప్రొఫెసర్ కుసుమ హరినాథ్ పాల్గొన్నారు.

యూజీసీ నెట్ పరీక్ష తేదీ మార్పు

జూన్ 18న నిర్వహించనున్నట్లు చైర్మన్ ప్రకటన

సాక్షి, అమరావతి: జాతీయ అర్హత పరీక్ష (యూజీసీ నెట్) నిర్వహణ తేదీని జూన్ 18కి మార్పు చేసినట్టు యూజీసీ చైర్మన్ మామిడాల జగదీశ్ కుమార్ తన 'ఎక్స్' ఖాతాలో సోమవారం ప్రకటించారు. ముందుగా ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం జూన్ 16న ఓఎంఆర్ పద్ధతిలో పరీక్ష జరగాల్సి ఉందని పేర్కొన్నారు. అదే రోజు యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమినరీ పరీక్ష ఉండటంతో అభ్యర్థుల నుంచి వచ్చిన వినతుల మేరకు పరీక్ష తేదీని మార్పు చేసినట్టు వివరించారు.

ఆన్‌లైన్‌లో మోడల్ స్కూల్ ఎంట్రన్స్ ఫలితాలు

సాక్షి, అమరావతి: రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 164 ఏపీ ఆదర్శ (మోడల్) పాఠశాలల్లో ఆరో తరగతిలో ప్రవేశం కోసం నిర్వహించిన పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు పాఠశాల విద్యాశాఖ కమిషనర్ సురేష్‌కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. మొత్తం 31,376 మంది విద్యార్థులు హాజరు కాగా, వారి మార్కులను వెబ్‌సైట్‌లో ఉంచినట్లు పేర్కొన్నారు. అడ్మిషన్ల కోసం తల్లిదండ్రులు మార్కుల లిస్టుతో సంబంధిత మోడల్ స్కూల్‌లో సంప్రదించాలని ఆయన సూచించారు. ప్రవేశ పరీక్ష ఫలితాల కోసం https://cse.ap.gov.in/ లేదా https://apms.apcfss.in/StudentLogin.do వెబ్‌సైట్‌లో చూడాలని విజ్ఞప్తి చేశారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

ఏపీటీడీసీజేఏసీ వినతి

సాక్షి, అమరావతి: ఏపీ పర్యాటకాభివృద్ధి సంస్థలో పెండింగ్ ఉన్న ఉద్యోగుల దీర్ఘకాల సమస్యలను సత్వరం పరిష్కరించాలని కోరుతూ ఏపీటీడీసీ ఉద్యోగుల జేఏసీ సభ్యులు కోరారు. ఈ సందర్భంగా సోమవారం ఏపీటీడీసీ ఈడీ (ఆపరేషన్స్)పద్మావతికి వినతిపత్రం అందజేశారు. కాంట్రాక్టు ఉద్యోగుల సర్వీసులను క్రమబద్ధీకరించడంతో పాటు, మ్యాన్‌పవర్ ఉద్యోగులను కాంట్రాక్టులోకి మార్చి హెచ్ఆర్ అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఏపీటీడీసీ యూనిట్లను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించకుండా సంస్థ సొంతంగా నిర్వహించేలా స్టాఫ్‌ను బలోపేతం చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. జేఏసీ చైర్మన్‌శివారెడ్డి, కన్వీనర్ పవన్‌కుమార్, కో-చైర్మన్ గంగరాజు, ప్రెసిడెంట్ వీరారెడ్డి తదితరులున్నారు.

డాక్టర్ చదువూ బాబుకు వ్యాపారమే!

అత్యధిక ప్రైవేట్ మెడికల్ కాలేజీలకు బాబు అనుమతి

నాడు వైద్యవిద్యకు ఫీజుల భారం ● జగన్ ప్రభుత్వంలోనే రుసుముల తగ్గింపు..

ఫీజులు తగ్గించిన సీఎం జగన్...

2019లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కొలువుదీరాక సీఎం వైఎస్ జగన్ ఉన్నత విద్యా వ్యవస్థలో సంస్కరణలు చేపట్టారు. ఈ క్రమంలోనే టీడీపీ ప్రభుత్వంలో గణనీయంగా పెంచిన ఎంబీబీఎస్, మెడికల్ పీజీ ఫీజులను తగ్గించారు. అప్పటి వరకూ రూ.25 లక్షలున్న పీజీ బీ కేటగిరీ ఫీజును రూ.8 లక్షలకు తగ్గించారు. ఎంబీబీఎస్ ఫీజులనూ తగ్గించారు. పీజీ జాయిన్ అయిన విద్యార్థులకు స్టైఫండ్ రూపంలో కోర్సు పూర్తయ్యే సరికి రూ.6 లక్షల వరకూ వస్తోంది. ఈ వెసులుబాటుతో సామాన్య విద్యార్థులకూ బీ కేటగిరీ సీట్లు అందుబాటులోకి వచ్చినట్లయింది.

కోర్టుకెళ్లిన నారాయణ...

సీఎం జగన్ ప్రభుత్వం ఫీజు తగ్గించడాన్ని సవాల్ చేస్తూ టీడీపీకి చెందిన మాజీ మంత్రి నారాయణకు చెందిన నారాయణ మెడికల్ కాలేజీ కోర్టుకు వెళ్లింది. ఒక్కసారిగా అంత పెద్ద ఎత్తున ఫీజులు ఎలా పెంచుతారని కళాశాల యాజమాన్యం తీరు పట్ల కోర్టు సైతం విస్మయం వ్యక్తం చేసింది. ప్రభుత్వ నిర్ణయాన్ని సమ్మతిస్తూ హైకోర్టు తీర్పును వెల్లడించింది. ఆ తీర్పును సవాల్ చేస్తూ నారాయణ మెడికల్ కాలేజీ సుప్రీంకోర్టుకు వెళ్లింది. సుప్రీంకోర్టు పిటిషనర్‌కు చీవాట్లు పెట్టింది. వైద్య విద్య అంటే వ్యాపారం కాదని గుర్తుంచుకోవాలని హెచ్చరించడమే కాకుండా రూ.5 లక్షల జరిమానానూ విధించింది.

- ఫీజుల తగ్గింపును సవాలు చేసిన నారాయణకు కోర్టు మందలింపు...జరిమానా
- సాక్షి ఇంటర్వ్యూలో ఏపీ మెడికోస్ పేరెంట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు



సాక్షి, అమరావతి: వైద్య విద్యను డిమాండ్ ఉన్న వ్యాపార వస్తువుగా పరిగణించిన వ్యక్తి మాజీ సీఎం చంద్రబాబు నాయుడని ఏపీ మెడికోస్ పేరెంట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు విమర్శించారు. రాష్ట్రానికి అత్యధిక కాలం సీఎంగా పనిచేశానని చెప్పుకునే ఆయన, రాష్ట్రంలో అత్యధిక ప్రైవేట్ వైద్య కళాశాలలకు అనుమతులు ఇచ్చి వైద్య విద్యా వ్యాపారాన్ని ప్రోత్సహించారన్నారు. 2019లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలో వచ్చాక వైద్య విద్యకు ప్రాధాన్యం పెరిగిందన్నారు. గతంతో పోలిస్తే వైద్య విద్యా రంగంలో అనేక మార్పులు వచ్చాయన్నారు. ప్రభుత్వ వైద్య రంగంలో రాష్ట్రంలో వచ్చిన మార్పులను డాక్టర్ ఆలా 'సాక్షి'తో పంచుకున్నారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే ఇలా..

సామాన్యులకు వైద్య విద్య దూరం...

ఉమ్మడి రాష్ట్రంలో నేదురుమల్లి జనార్ధన రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో నాలుగు ప్రైవేట్ కళాశాలలకు అనుమతులు ఇస్తే మేం అప్పట్లో నిరసన ఉద్యమాలు చేశాం. వైద్య విద్యను ప్రైవేట్ పరం చేసి వ్యాపారం చేయవద్దని పోరాటం చేశాం. మా పోరాటానికి అప్పట్లో చంద్రబాబు మద్దతిచ్చారు. తీరా ఆయన సీఎం అయ్యాక రాష్ట్రంలో ప్రభుత్వ రంగంలో కాకుండా ప్రైవేట్ వైద్య కళాశాలలను ప్రోత్సహించారు. మరోవైపు 2014లో ఆయన సీఎం అయ్యాక సామాన్య విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసేలా చర్యలు తీసుకున్నారు. అప్పటి వరకూ రాష్ట్రంలో బీ కేటగిరీ ఎంబీబీఎస్ ఫీజు రూ.2.50 లక్షలుగా ఉండగా, అమాంతం ఆ ఫీజులను పెంచారు. బీ కేటగిరీ పోస్ట్ గ్రాడ్యుయేషన్ (పీజీ) మెడికల్ ఫీజును రూ.5 లక్షల నుంచి రూ.25 లక్షలకు పెంచారు. ఇది సామాన్య విద్యార్థులకు ఎంతో నష్టం చేసింది.

బీసీ విద్యార్థులకు ద్రోహం...

వైద్య, విద్యా ప్రవేశాల్లో జనరల్ కేటగిరీ నుంచి సీటు సాధించిన రిజర్వుడు విద్యార్థి.. తన రిజర్వేషన్ కోటాలో మెరుగైన కళాశాలను ఎంచుకుంటే ఆ ఖాళీ అయిన సీటును అదే రిజర్వేషన్ కేటగిరీ విద్యార్థితో నింపాలని జీవో 550 చెబుతోంది. ఈ జీవోను చంద్రబాబు ప్రభుత్వం అమలు చేయలేదు. ఈ చర్యతో వెయ్యి మంది బీసీ విద్యార్థులు నష్టపోయారు. జీవో అమలుపై మేం సుప్రీం కోర్టు వరకూ పోరాటం చేశాం. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పాటయ్యాక కోర్టు మార్గదర్శకాల ప్రకారం ఆరుగురు ఉన్నతాధికారులతో కమిటీ వేశారు. ఆ కమిటీ నివేదిక ప్రకారం దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేనట్టుగా వైద్య విద్యా ప్రవేశాల్లో పారదర్శక విధానాన్ని ప్రవేశపెట్టారు. వన్ టైమ్ ఆల్ ఆప్షన్ విధానాన్ని ప్రవేశపెట్టి బీసీలతో, పాటు మెరిట్ విద్యార్థులకు ఎంతో మేలు చేశారు. పీజీ ప్రవేశాల్లో జీవో-550ను అమలు చేయాలని మేం కోర్టుకు వెళ్లగా, తమకు ఎటువంటి అభ్యంతరం లేదని స్పష్టం చేసి, ఈ ప్రవేశాల కోసం ప్రత్యేకంగా జీవో జారీ చేసి, అమలు చేస్తున్నారు. కరోనా సమయంలో సైతం ఏ ఒక్క విద్యార్థికీ నష్టం జరగకుండా అడ్మిషన్లు చేపట్టారు. భవిష్యత్‌లో వైద్య విద్యా ప్రవేశాల్లో ఉత్పన్నమయ్యే సమస్యల పరిష్కారానికి నిపుణులతో కూడిన పర్యవేక్షణ కమిటీని ఏర్పాటు చేస్తే బాగుంటుందని భావిస్తున్నాను.

బీసీలకు తొలిసారి వీసీ పదవి...

సామాజిక న్యాయం అమలులో భాగంగా సీఎం జగన్ ప్రభుత్వం డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య విశ్వవిద్యాలయం వీసీగా తొలిసారి బీసీ వర్గాలకు అవకాశం కల్పించింది. బీసీ వర్గానికి చెందిన డాక్టర్ శ్యాంప్రసాద్‌ను విశ్వవిద్యాలయం వీసీగా నియమించింది. విశ్వవిద్యాలయ చరిత్రలోనే ఈ నియామకం తొలిసారి. రాజకీయ, సామాజిక, ఆర్థికంగా అట్టడుగు వర్గాల అభ్యున్నతికి పెద్దపీట వేశారు. ఇది ఎంతో శుభపరిణామం. జగన్ ప్రభుత్వం ప్రభుత్వాస్పత్రుల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చింది.

సీఎంపై హత్యాయత్నం కేసు నిందితుడి వాంగ్మూలం సేకరణపై తీర్పు మే 29కి వాయిదా

సాక్షి ప్రతినిధి, విజయవాడ: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై హత్యాయత్నం కేసులో నిందితుడు వేముల సతీష్‌కుమార్ వాంగ్మూలాన్ని న్యాయవాది సమక్షంలో సేకరించాలని దాఖలైన పిటిషన్‌పై తీర్పును విజయవాడ నాలుగో అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టు న్యాయాధికారి మే 29వ తేదీకి వాయిదా వేశారు. 164 స్టేట్‌మెంట్ రికార్డ్‌పై పోలీసులు గతంలోనే న్యాయస్థానాన్ని ఆశ్రయించిన విషయం తెలిసిందే. ఇప్పటికే నిందితుడు సతీష్ రిమాండ్ ఖైదీగా ఉండటంతో అతడి న్యాయవాదులు ఈ వాంగ్మూలం సేకరణపై గడువు కోరారు. దీంతో న్యాయాధికారి తీర్పును నెలరోజులు వాయిదా వేశారు.

బీటెక్ రవి, సునీత వ్యాజ్యాల విచారణ నుంచి తప్పుకున్న ధర్మాసనం

సాక్షి అమరావతి: సీబీఐ కోర్టు ముందు పెండింగ్‌లో ఉన్న మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు గురించి మాట్లాడవద్దంటూ కడప జిల్లా కోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను సవాల్ చేస్తూ టీడీపీ నేత బీటెక్ రవి, వైద్యురాలు సునీత దాఖలు చేసిన వ్యాజ్యాల విచారణ నుంచి మరో ధర్మాసనం తప్పుకుంది. న్యాయమూర్తులు జస్టిస్ ఉప్మాక దుర్గాప్రసాదరావు, జస్టిస్ జగడం సుమతి ధర్మాసనం ఈ వ్యాజ్యాల విచారణ నుంచి తప్పుకుంటున్నట్టు ప్రకటించింది. తదుపరి ఆదేశాల నిమిత్తం వీటిని ప్రధాన న్యాయమూర్తి ముందు ఉంచాలని రిజిస్ట్రీని ఆదేశించింది. ఈ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు విషయంలో టీడీపీ అధినేత చంద్రబాబు, పీసీసీ అధ్యక్షురాలు షర్మిల, వివేకా కుమార్తె సునీత, జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ తదితరులు చేస్తున్న దుష్ప్రచారంపై వైఎస్సార్‌సీపీ కడప జిల్లా కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన కడప కోర్టు ఈ కేసు సీబీఐ కోర్టు ముందు పెండింగ్‌లో ఉందని, అందువల్ల ఆ కేసు గురించి ఎవరూ మాట్లాడవద్దంటూ ఇటీవల మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. దీనిని సవాల్ చేస్తూ బీటెక్ రవి, సునీత హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ఈ వ్యాజ్యాలు ఇటీవల జస్టిస్ శేషసాయి ధర్మాసనం ముందు విచారణకు రాగా.. విచారణ నుంచి ధర్మాసనం తప్పుకున్న విషయం తెలిసిందే. దీంతో ఈ వ్యాజ్యాలు తాజాగా జస్టిస్ దుర్గాప్రసాద్ ధర్మాసనం ముందు విచారణకు వచ్చాయి. అయితే.. ఈ ధర్మాసనం కూడా విచారణ నుంచి తప్పుకుంటున్నట్టు ప్రకటించింది.

సునీల్‌యాదవ్ బెయిల్ పిటిషన్‌పై తీర్పు రిజర్వు

సాక్షి, హైదరాబాద్: తనకు వ్యతిరేకంగా ఎలాంటి ఆధారాలు లేకున్నా దాదాపు 32 నెలలుగా జైల్లో ఉంచడం రాజ్యాంగ సహజ న్యాయసూత్రాలకు విరుద్ధమని, బెయిల్ మంజూరు చేయాలని వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో నిందితుడు సునీల్ యాదవ్ దాఖలు చేసిన పిటిషన్‌పై తీర్పును తెలంగాణ హైకోర్టు రిజర్వు చేసింది. తనకు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ ఆయన మరోసారి హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. ఈ పిటిషన్‌పై జస్టిస్ కె.లక్ష్మణ్ సోమవారం మరోసారి విచారించారు. సీబీఐ తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. 'వివేకా హత్యకు వినియోగించిన గొడ్డలిని కాలువలో పడేశారన్నది సునీల్‌పై ప్రధాన ఆరోపణ. అదే నిజమైతే.. ఇప్పటివరకు ఆ ఆయుధం ఎందుకు దొరకలేదు. గూగుల్ టేక్ అవుట్ ఆధారంగా నిందితుడిని జైలు లో ఉంచటం సుప్రీంకోర్టు తీర్పుల ఉల్లంఘనే..'అని సునీల్‌యాదవ్ న్యాయవాది గతవారమే వాదించారు. ఇరుపక్షాల వాదనలు పూర్తికావడంతో న్యాయమూర్తి తీర్పును రిజర్వు చేశారు.

బడ్జెట్ పాఠశాలల మనుగడ సీఎం జగన్ చలవే..

- గుర్తింపు రెన్యువల్ వ్యవధి ఎనిమిదేళ్లకు పెంపు
- ఆన్‌లైన్ అనుమతులతో ఉపశమనం
- సీఎం జగన్‌కు రుణపడి ఉంటాం.. వైఎస్సార్‌సీపీకే మా మద్దతు
- ఏపీ బడ్జెట్ ప్రైవేట్ పాఠశాలల జేఏసీ కన్వీనర్ పేరిరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న భీమనాథం పేరిరెడ్డి తదితరులు

గుంటూరు ఎడ్యుకేషన్ : పేద, మధ్య తరగతి విద్యార్థులు చదువుతున్న ప్రైవేటు బడ్జెట్ పాఠశాలలకు మేలు చేసిన వైఎస్సార్‌సీపీకే తాము మద్దతు ఇస్తున్నట్లు ఏపీ బడ్జెట్ ప్రైవేటు పాఠశాలల జేఏసీ కన్వీనర్ భీమనాథం పేరిరెడ్డి వెల్లడించారు. గుంటూరులోని ఓ హోటల్లో సోమవారం మీడియాతో మాట్లాడుతూ బడ్జెట్ పాఠశాలల మనుగడకు సీఎం జగన్ విశేషంగా కృషి చేశారని తెలిపారు. ప్రైవేటు పాఠశాలలకు గుర్తింపు రెన్యువల్ కోసం మూడేళ్లుగా ఉన్న వ్యవధిని ఎనిమిదేళ్లకు పెంచడం ద్వారా ప్రభుత్వం.. పాఠశాలల యాజమాన్యాలకు పెద్ద ఉపశమనాన్ని కలిగించిందన్నారు. గుర్తింపు కోరుతూ ప్రతిపాదనలను ఆన్‌లైన్‌లో పంపే విధానాన్ని ప్రవేశపెట్టడం ద్వారా డీఈవో కార్యాలయాలతో పాటు అధికారుల చుట్టూ తిరిగే అవసరం లేకుండా చేశారని, సీఎం జగన్‌కు తాము రుణపడి ఉంటామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో అమలు పరుస్తున్న సిలబస్, కరికులమ్‌ను యథావిధిగా అమలు చేయడంతో పాటు బడ్జెట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల పిల్లలకు, ఉపాధ్యాయుల పిల్లలకు జగనన్న అమ్మఒడి ద్వారా ఆర్థిక ప్రయోజనాన్ని కల్పించడం పేద, మధ్య తరగతి కుటుంబాలకు ఆసరాగా నిలిచిందని చెప్పారు.

కార్పొరేట్, రాజకీయ తొత్తులుగా జేఏసీలు

కార్పొరేట్, రాజకీయ శక్తుల చేతుల్లో తొత్తులుగా మారిన కొంత మంది జేఏసీల పేరుతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేస్తున్న ప్రకటనలతో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలకు ఎలాంటి సంబంధం లేదని పేరిరెడ్డి స్పష్టం చేశారు. ఏపీ అన్ ఎయిడెడ్ జూనియర్ కళాశాలల మేనేజ్‌మెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు బండ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ నాడు-నేడు ద్వారా ప్రభుత్వం తెచ్చిన సంస్కరణలతో ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు అభివృద్ధి పథంలో పయనిస్తున్నాయని, ఇంగ్లిష్ మీడియం, ఐఎఫ్‌పీలు, ట్యాబ్‌లతో సీఎం వైఎస్ జగన్ విద్యారంగాన్ని దేశంలోనే అగ్రస్థాయిలో నిలిపారని కొనియాడారు. 17 మెడికల్ కళాశాలలను స్థాపించడం ద్వారా పేద విద్యార్థులకు మెడికల్ చదువులను అందుబాటులోకి తెస్తున్నారని, ప్రభుత్వ ఉద్యోగుల వయో పరిమితిని 44 ఏళ్లకు పెంచడం ద్వారా నిరుద్యోగులకు అండగా నిలిచారని కొనియాడారు. సమావేశంలో ప్రైవేటు స్కూల్ టీచర్స్ సంఘ నాయకులు ఎం.సురేష్, కె.కోటిరెడ్డి పాల్గొన్నారు.

జగన్‌ది జనం మేనిఫెస్టో

- మేనిఫెస్టోపై ప్రజలకు నమ్మకం కలిగించిన నేత సీఎం జగన్
- జగన్‌ది పేదల మేనిఫెస్టో.. బాబుది పెత్తందార్ల మేనిఫెస్టో
- 'రాజకీయ పార్టీల మేనిఫెస్టోలు-అమలు-సాధ్యాసాధ్యాలు'పై సదస్సులో మేధావులు



సదస్సులో మాట్లాడుతున్న పి.విజయబాబు, పాల్గొన్న మేధావులు

సాక్షి, అమరావతి: పొలిటికల్ మేనిఫెస్టో అంటే ప్రజలను మభ్యపెట్టే ఒక చిత్తుప్రతిలా కాకుండా పవిత్ర గ్రంథంగా భావించి దాన్ని తు.చ. తప్పకుండా అమలుచేసిన దేశంలో ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని వివిధ రంగాలకు చెందిన మేధావులు అభిప్రాయపడ్డారు. సీఎం వైఎస్ జగన్‌ది ప్రజల మేనిఫెస్టో అని ప్రశంసించారు. ఏపీ ఎడిటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వీవీఆర్ కృష్ణంరాజు ఆధ్వర్యంలో 'రాజకీయ పార్టీల మేనిఫెస్టోలు అమలు-సాధ్యాసాధ్యాలు' అనే అంశంపై సోమవారం విజయవాడలో రాష్ట్రస్థాయి సదస్సు జరిగింది. ఏపీ ఇంటలెక్చ్యువల్స్ సిటిజన్స్ ఫోరం అధ్యక్షుడు పి.విజయబాబు మాట్లాడుతూ 99శాతం వాగ్దానాలను అమలుచేసిన ఏకైక సీఎం వైఎస్ జగన్ అని చెప్పారు. సీఎం జగన్‌ను చూసిన తర్వాత దేశంలో మొదటిసారి ప్రజలకు మేనిఫెస్టో అంటే నమ్మకం ఏర్పడిందని తెలిపారు. చంద్రబాబు 52పేజీల మేనిఫెస్టోలో ఇచ్చి వాగ్దానాలను అమలుచేయలేక దానిని పూర్తిగా మాయం చేశారని చెప్పారు. కానీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కేవలం రెండు పేజీల మేనిఫెస్టోతో రాష్ట్ర చరిత్రను మార్చేశారని ప్రశంసించారు. ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి తన పాలన నచ్చితేనే ఓట్లు వేయాలని అడుగుతున్న సీఎం జగన్ ఆత్మవిశ్వాసాన్ని మెచ్చుకోవాల్సిందేనని ఏపీఎస్ఆర్‌టీఎస్ ప్రెసిడెంట్ వెంకట్ మేడపాటి అన్నారు. టీడీపీ 2014లో అమలుకు సాధ్యం కాని హామీలు ఇచ్చి, అధికారం రాగానే వాటిని తుంగలో తొక్కిందని, రాజధాని నిర్మాణం పేరుతో హంగులు, ఆర్భాటాలకుపోయి రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిన ఘనత చంద్రబాబుదేనని ఓపెన్ మైండ్స్ అధ్యక్షుడు డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి అన్నారు. విద్య, ఆరోగ్య రంగాలకు సంబంధించిన హామీలను నూటికి నూరు శాతం సీఎం జగన్ అమలు చేశారని మారుతి మహిళా సొసైటీ అధ్యక్షురాలు సునీత లక్కంరాజు తెలిపారు. పేదలకు వైద్యాన్ని అందుబాటులోకి తెచ్చిన సీఎం వైఎస్ జగన్ అని హోప్ విన్ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ షమ సుల్తానా అన్నారు. చంద్రబాబుది పెత్తందారుల అజెండా అయితే జగన్‌ది ప్రజల అజెండా అని ఆంధ్ర అడ్వొకేట్ ఫోరం చైర్మన్ బి.అశోక్ కుమార్ అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో అడ్వొకేట్ గోపాల కృష్ణ, నాయీబ్రాహ్మణ సంఘం రాష్ట్ర కార్యదర్శి తుళ్లూరు సూరిబాబు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో భారీగా చేరికలు



కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నజీర్ అహ్మద్‌కు వైఎస్సార్‌సీపీ కండువా వేస్తున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి



అన్నమయ్య జిల్లాలో టీడీపీ సీనియర్ నేతలు నాగరాజు, మహేశ్వరీలను పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యే



గన్నవరంలో పార్టీలో చేరిన ఫిషరీస్ సంఘం సభ్యులతో వల్లభనేని వంశీమోహన్



అఖిలభారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడిని పార్టీలోకి ఆహ్వానిస్తున్న ప్రభుత్వ విప్ ఉదయభాను

సాక్షి, నెట్‌వర్క్: కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నజీర్ అహ్మద్ వైఎస్సార్ జిల్లా కేంద్రమైన కడప గుర్రాలగడ్డలో ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డి, డిప్యూటీ సీఎం అంజద్‌బాషా, మేయర్ సురేష్ బాబు సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. నంద్యాల జిల్లా ఉయ్యాలవాడలో ఎమ్మెల్యే కాటసాని సమక్షంలో 50 టీడీపీ కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. కృష్ణా జిల్లాలోని నారేపాలెం, సాలెంపాలెంకు చెందిన టీడీపీ, జనసేన నుంచి 150 కుటుంబాలు ఎమ్మెల్యే అభ్యర్థి సింహాద్రి రమేష్‌బాబు సమక్షంలో పార్టీలో చేరాయి. గుంటూరులో టీడీపీ సీనియర్ నేత అట్లాస్ రహంతుల్లా, టీడీపీ, జనసేనలకు చెందిన 50 మందితో కలిసి రాజ్యసభ ఎంపీ, వైఎస్సార్ సీపీ రీజనల్ కోఆర్డినేటర్ ఆళ్ల అయోధ్యరామిరెడ్డి, ఎమ్మెల్యే ముస్తఫా, ఎమ్మెల్యే గిరి, తూర్పు నియోజకవర్గ అభ్యర్థి నూరిఫాతిమా సమక్షంలో పార్టీలో చేరారు. ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేటలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు కుంభం వెంకటేశ్వరరావు ఎమ్మెల్యే సామినేని ఉదయభాను సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. కృష్ణా జిల్లాలోని ఉంగుటూరు, గన్నవరం మండలాలకు చెందిన 15 మత్స్య సంఘాలకు చెందిన 500 మంది, ఎస్సీ కాలనీకి చెందిన 100 మంది యువకులు, గన్నవరం మండలంలోని దావాజిగూడెం టీడీపీ మాజీ ఎంపీటీసీ కంభంపాటి సాంబశివరావు నేతృత్వంలో 20 మంది టీడీపీని వీడి ఎమ్మెల్యే అభ్యర్థి వల్లభనేని సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. అన్నమయ్య జిల్లా బి.కొత్తకోటలో మంత్రి పెద్దిరెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి సమక్షంలో టీడీపీ సీనియర్‌నేతలు వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరిలో మాజీ సర్పంచ్ ఇసరయ్య గారి నాగరాజు దంపతులు, బి.కొత్తకోట మాజీ జెడ్పీటీసీ కంచి రెడ్డప్పరెడ్డి, మాజీ కో-ఆప్షన్ సభ్యులు చికెన్ మహబూబ్ బాషా, బురకాయలకోట మస్తాన్, తెలుగు యువత జిల్లా కార్యదర్శి కె.మహేష్, పలువురు ముస్లింలు ఉన్నారు. ఏలూరు జిల్లా కైకలూరులో టీడీపీకి చెందిన 200 మంది ముస్లిం యువత ఎమ్మెల్యే డీఎన్నార్, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ సమక్షంలో పార్టీలో చేరారు.

కాపుల్ని మోసం చేసింది పవన్, చంద్రబాబే

- వాళ్లిద్దర్నీ రాజకీయాల నుంచి తరిమేస్తేనే రాష్ట్రానికి మేలు
- కాపుల సంక్షేమానికి జగన్ ప్రభుత్వం రూ.34 వేలకోట్లు ఖర్చుచేసింది
- వైఎస్సార్‌సీపీ నేత పోతిన మహేష్



సాక్షి, అమరావతి: రాష్ట్రంలో కాపుల్ని నిలువునా మోసం చేసింది పవన్, చంద్రబాబేనని, వాళ్లిద్దర్నీ రాజకీయాల నుంచి తరిమేస్తేనే రాష్ట్రానికి మేలు జరుగుతుందని వైఎస్సార్‌సీపీ నేత పోతిన మహేష్ చెప్పారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. కాపులకు వీళ్లిద్దరూ ఏం చేశారో, ఎలా మోసం చేశారో ఆ సామాజికవర్గంలోని పెద్దలందరికీ తెలుసన్నారు. కాపులను ఓటుబ్యాంకుగా మార్చి చంద్రబాబుకు కాపుజాతిని తాకట్టుపెట్టడం ద్వారా జనసేనను పసుపుసేనగా మార్చేందుకు చంద్రబాబు ఇంటిముందు కట్టిపడేసిన కుక్కలా విశ్వాసం చూపెడుతున్నాడే తప్ప.. పవన్‌కళ్యాణ్ ఏరోజూ కాపులకు మేలుచేసేలా మాట్లాడలేదని చెప్పారు. ప్యాకేజీ ఉంటేనే ఆయన రాష్ట్రం వైపు చూస్తాడని, ప్యాకేజీ లేకుంటే ఇటు వైపు ఎప్పుడూ చూడడని పేర్కొన్నారు. ఆయన ఇంకా ఏమన్నారంటే.. పవన్ వారాహి ఎక్కి చంద్రబాబుకు భజన చేయడం, బాకా ఊదడమే పనిగా పెట్టుకున్నాడు. టీడీపీ పల్లకీ మోయడానికి ఎందుకంత శ్రమిస్తున్నాడు? దీనికి వెనుకనున్న రహస్యం, కారణాలను ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత పవన్‌పై ఉంది.

కాపుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిన పవన్

పవన్‌కళ్యాణ్ తీరుకు కాపు సామాజికవర్గం తీవ్రంగా కలత చెందుతోంది. ఆయన ఎదగడు. కాపుల్లో ఏ ఒక్కర్ని ఎదగనీయడు. పవన్ తీరుతో కాపు సామాజికవర్గం తీవ్రంగా నష్టపోతోంది. ఆత్మగౌరవం దెబ్బతింటోంది. పవన్.. ఏరోజైనా కాపు రిజర్వేషన్ల గురించి చంద్రబాబుతో ఒక్కమాటైనా మాట్లాడావా? కాపు సామాజికవర్గ యువత తినీతినక తమ జేబుల్లోని డబ్బులు జనసేన కోసం విరాళాలుగా ఇస్తుంటే.. ఆ సామాజికవర్గం కోసమో, ఆ యువత కోసమో ఏరోజైనా నోరెత్తావా? కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభాన్ని అవమానించినా, ఆయన కుటుంబం పట్ల దారుణంగా ప్రవర్తించినా పల్లెత్తుమాట మాట్లాడలేదు. కాపుజాతి అభ్యున్నతి కోసం ముద్రగడ, హరిరామజోగయ్య ఎన్ని లేఖలు రాసినా స్పందించలేదు. పవన్ జీవితంలో ఏదీ పర్మినెంట్ కాదు.. అన్నీ టెంపరరీనే. కాకినాడ జనసేన ఎంపీ అభ్యర్థి ఉదయ్‌శ్రీనివాస్ ఇంజినీరింగ్ చదవలేదని, ఆయనపై ఎన్నో లుక్‌అవుట్ నోటీసులున్నాయని, విదేశాల్లో చాలా మోసాలు చేశారని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతున్నా పవన్‌కళ్యాణ్ ఎందుకు స్పందించడం లేదు. విదేశాల్లో మోసాలు చేసి లుక్ అవుట్ నోటీసులు ఉన్న వ్యక్తిని పక్కనబెట్టుకుని ప్రజల గురించి మాట్లాడే అర్హత నీకు లేదు.

జనసేనను వీడిన వారంతా కాపులే

జనసేన పార్టీని కాపులు మాత్రమే వదిలిపోవడానికి కారణమేంటి? ఒకరిద్దరు కాదు. పదులసంఖ్యలో కీలకంగా పనిచేసిన కాపు నాయకులు ఎందుకు పార్టీని వీడాల్సివచ్చింది? వారిలో తమిళనాడు ప్రభుత్వ చీఫ్‌సెక్రటరీగా పనిచేసిన ఆర్.ఆర్.రామ్మోహన్‌రావు, జె.డి.లక్ష్మీనారాయణ, చింతాల పార్థసారథి, మాదాసు గంగాధరం, ముత్తంశెట్టి కృష్ణారావు, ఆకుల చంద్రశేఖర్ ఉన్నారు. కాపునేతలందర్నీ పార్టీనుంచి బయటకు పంపారంటే.. దాని వెనుకున్న కుట్ర ఏంటి? చంద్రబాబు ఆదేశాలతో మీకు బ్రోకర్‌గా ఉన్న నాదెండ్ల మనోహర్ పంపాడా? లేదంటే చంద్రబాబు ఆదేశాలతోనే నువ్వు బయటకు పంపావా? సమాధానం చెప్పాలి. 2019 మేనిఫెస్టోలో ఏటా రూ.2 వేల కోట్ల చొప్పున ఐదేళ్లలో కాపుల కోసం రూ.10 వేలకోట్లు కేటాయిస్తామని హామీ ఇచ్చిన సీఎం వైఎస్ జగన్.. ఆ హామీ కంటే మిన్నగా డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా రూ.34 వేలకోట్లు కాపుల కోసం ఖర్చు పెట్టారు. కాపులకు మేలు చేసింది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమేనని గర్వంగా చెబుతున్నాం. మీ దొంగకూటమి కేటాయించిన సీట్ల కంటే ఎక్కువ సీట్లు కాపులకు కేటాయించారు. కాపుల పట్ల సీఎం వైఎస్ జగన్‌కున్న చిత్తశుద్ధి గురించి ఇంతకంటే వేరే చెప్పనవసరం లేదు.

కిరాయి మూకల నాయకుడిగా చంద్రబాబు

మాటమీద నిలబడే వ్యక్తిగా సీఎం వైఎస్ జగన్‌ను ప్రజలు ఆదరిస్తున్నారు. దాన్ని జీర్ణించుకోలేక ఫ్రస్టేషన్‌కు గురై చంద్రబాబు ఇష్టానుసారం నోరుపారేసుకుంటున్నాడు. మొన్న రాళ్లతో కొట్టాలంటూ ఉసిగొల్పాడు. నిన్నటికి నిన్న జగన్ నిన్ను చంపితే నీ పరిస్థితేంటి? అని బెదిరిస్తున్న తీరు చూస్తుంటే ఓటమి తప్పనిసరనే ఫ్రస్టేషన్‌తో కిరాయిమూకల నాయకుడిగా హింసను ప్రేరేపిస్తున్నట్టు అర్థమవుతోంది. చంద్రబాబు కిరాయి గూండాలకు బాస్‌గా, సుపారీ ఇచ్చి హత్యలు చేయించే గ్యాంగ్‌స్టర్‌గా మాట్లాడుతున్నాడు. పేదలకు అండగా ఉన్న సీఎం జగన్‌ను ఏదేదో చేస్తామంటున్న ఈ ముఠానాయకులు రాష్ట్రానికి చాలా ప్రమాదకరం.

Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Published at Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, NTR District - 520 007 (AP) and Printed at Jagati Publications Limited, Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, NTR District - 520 007 (AP)., Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. 0866-2547436 Fax: No. 0866-2547433. RNI Reg No. APTEL/2008/23794.

• బయటే దాబు.. లోపల బాబ్బాబు!

రెండు నాల్కల చంద్రం



బీజేపీ పెద్దలతో సమావేశాల్లో ఏం చెప్పినా 'ఎస్ బాస్'

- అన్నిటికీ తల ఊపి.. చచ్చీచెడీ పొత్తు
- బయట మాత్రం దాంబికాలు.. పొత్తుకు వాళ్లే పిలిచారని వ్యాఖ్య
- అన్ని రాష్ట్రాలూ ల్యాండ్ టైట్లింగ్ చట్టం తేవాలన్నది కేంద్రమే
- ఆ చట్టం ఇంకా అమల్లోకి రాకముందే బాబు బ్యాచ్ దుష్ప్రచారం
- ఆ చట్టం ద్వారా ప్రభుత్వం భూములు లాక్కుంటోందంటూ విషం
- మరి ఆ చట్టాన్ని తెమ్మన్న బీజేపీతో జట్టు కట్టడమెందుకు బాబూ?
- స్టీల్ ప్లాంటు ప్రయివేటీకరణకే కట్టుబడి ఉన్నామంటున్న బీజేపీ
- ఆ పార్టీతో కూటమి గట్టి.. అలా జరగనివ్వబోమంటూ బాబు బడాయి
- ప్రత్యేక హోదాపైనా ఇంతే.. అది ముగిసిన అధ్యాయమన్న బీజేపీ
- ప్యాకేజీ తీసుకుని మరీ.. ఎన్నికల ముందు నారా నోట హోదా మాట
- దాన్ని మేనిఫెస్టోలో చేర్పించగలరా? అని ప్రశ్నిస్తే మాత్రం మౌనం
- ముస్లిం రిజర్వేషన్లను తొలగిస్తామని స్పష్టంగా చెబుతున్న కమలం
- ఆ ప్రస్తావన వచ్చినపుడు బాబు మాత్రం మౌనం
- తమతో అన్నింటికీ బాబు అంగీకరించారని బీజేపీ స్పష్టీకరణ
- అంటే.. బాబు లోపల అంగీకరించి, బయట బడాయికి పోతున్నాడనేది తేటతెల్లం
- ఈ వైఖరులతో మరోసారి బయటపడ్డ బాబు బ్రాండ్.. మోసం

సాక్షి, ప్రత్యేక ప్రతినిధి : చంద్రబాబుతో తమకు అన్ని అంశాల్లోనూ సెటిల్‌మెంట్ కుదిరిందని, అన్నీ పరిష్కారమయ్యాయని పీయూష్ గోయల్ స్పష్టంగా చెప్పారు. తమ అజెండాతో చంద్రబాబు ఏకీభవించినట్లు ఆయన స్పష్టంగా చెప్పారు. మరి ల్యాండ్ టైట్లింగ్ చట్టాన్ని ప్రతిపాదించిన బీజేపీతో ఏకీభవించి.. ఆ చట్టాన్ని ఇక్కడ వ్యతిరేకిస్తున్నారంటే ఏంటర్థం? ఆ పార్టీతో కలిసి పోటీ చేస్తూ ఆ చట్టాన్ని రద్దు చేస్తాననటం ఎవరిని మోసం చేయడానికి? ఇది దుర్మార్గం కాదా? ప్రత్యేక హోదా ముగిసిందని చెబుతున్న బీజేపీతో జట్టు కట్టి.. లేదు లేదు ప్రత్యేక హోదా సాధిస్తామని చెబుతున్న చంద్రబాబు

-మిగతా IIIలో

మరిన్ని పేజీల కోసం క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి

ఒకే భూమిపై ఒకరికి తెలియకుండా మరొకరి వద్ద రుణాలు తీసుకోవటం.. ఒకరికి మించి ఎక్కువ మందికి విక్రయించడం వంటి మోసాలకు తావు లేకుండా.. భూ వివాదాలకు శాశ్వత పరిష్కారంగా 'ల్యాండ్ టైట్లింగ్ చట్టం' తేవాలని ఎన్డీఏ ప్రభుత్వం చెబుతోంది. అన్ని రాష్ట్రాలూ ఈ మేరకు చట్టాలు చేయాలని సూచిస్తోంది. ఇందులో లోపాలను పరిహరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఈ దిశగా ముందడుగు వేసింది. ఈ చట్టాన్ని చేసి గెజిట్ విడుదల చేసింది. దీనికి సంబంధించిన నియమ నిబంధనలింకా విడుదల కాలేదు. రాష్ట్రంలో భూముల రీసర్వే జరుగుతోంది. ఇది పూర్తయితేనే ఆ చట్టాన్ని ముందుకు తీసుకెళ్లడానికి అవకాశం ఉంటుంది. ఇదీ వాస్తవం. అయితే ఈ చట్టం ఇంకా అమల్లోకి రాక ముందే.. అమల్లోకి వచ్చేసినట్లు, ప్రభుత్వం అందరి భూములనూ దోచుకుంటోందంటూ చంద్రబాబు, ఆయన అనుకూల మీడియా జుగుప్సాకరమైన ప్రచారం మొదలెట్టింది. చంద్రబాబు ఇంకాస్త ముందుకెళ్లి.. తను అధికారంలోకి వస్తే గనక నెల రోజులు తిరక్కుండానే ఈ చట్టాన్ని రద్దు చేసేస్తానని చెబుతున్నాడు. ఒక వైపు బీజేపీతో కలిసి పోటీ చేస్తూ.. ఎన్డీఏ కూటమిని చూసి ఓటేయండని చెబుతూ.. మరోవైపు ఎన్డీఏ ప్రభుత్వం తెచ్చిన చట్టాన్ని ఎలా రద్దు చేస్తావు చంద్రబాబూ? మరి బీజేపీతో విభేదిస్తున్నపుడు ఆ విషయం బయటకు ఎందుకు చెప్పటం లేదు? కూటమి అంతా ఒకటే అని ఎందుకీ అబద్ధాలు? ఓట్ల కోసం నువ్వు ఏం మాట్లాడుతున్నావో.. ఎంతకు దిగజారిపోతున్నావో తెలుస్తోందా?

బీజేపీ




విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రయివేటీకరిస్తాం. ఇప్పటికీ మా వైఖరి అదేనని న్యాయస్థానాల సాక్షిగా బీజేపీ చెబుతోంది. ఈ మధ్యే రాష్ట్ర హైకోర్టులో అఫిడవిట్ వేసి మరీ... విశాఖ స్టీల్‌పై తమ వైఖరి ఏమాత్రం మారలేదని స్పష్టంగా చెప్పింది.

టీడీపీ

బీజేపీతో కలిసి పోటీ చేస్తున్న చంద్రబాబు నాయుడు మాత్రం.. విశాఖ స్టీల్ ప్లాంటు ప్రయివేటీకరణ జరగనివ్వనని బయట బహిరంగ సభల్లో చెబుతున్నాడు. ఈయనకు తోడు మరో భాగస్వామిగా ఉన్న దత్తపుత్రుడు పవన్ కల్యాణ్ సైతం ప్రయివేటీకరణ జరగనివ్వనని హూంకరిస్తున్నాడు. మరి ఆ మాట బీజేపీతో చెప్పించవచ్చు కదా? మీ మేనిఫెస్టోలో పెట్టవచ్చు కదా? ఎందుకీ దగుల్బాజీ మాటలు? ఇంకెన్నాళ్లు ఈ మోసపు బతుకులు?

బీజేపీ



ముస్లింలు ఆర్థికంగా బాగా వెనకబడి ఉన్నారని గ్రహించిన దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి.. వారిని బీసీల్లో చేర్చి 4 శాతం రిజర్వేషన్లను కల్పించారు. నాటి నుంచీ అవి కొనసాగుతున్నాయి. కానీ బీజేపీ మాత్రం మతపరమైన రిజర్వేషన్లకు తాము వ్యతిరేకమంటోంది. తాము గనక అధికారంలోకి వస్తే.. ఈ రిజర్వేషన్లను తొలగిస్తామని బీజేపీ అగ్ర నేతలు ఇప్పటికే స్పష్టంగా చెప్పారు.

టీడీపీ

బీజేపీతో కూటమి గట్టి పోటీ చేస్తున్న చంద్రబాబు నాయుడు తాను ముస్లిం రిజర్వేషన్లకు వ్యతిరేకమని చెప్పటం లేదు. ఆ విషయాన్ని ఎప్పటికప్పుడు దాటవేస్తూ... పక్క దోవ పట్టిస్తూ... ప్రచారాన్ని లాగించేస్తున్నాడు.

బీజేపీ



తాము కేంద్రంలో మూడోసారి అధికారంలోకి రాగానే ముస్లింలకు వర్తించేలా ఉమ్మడి పౌర స్మృతి (సీసీసీ)ని తీసుకు వస్తామని బీజేపీ చెబుతోంది.

టీడీపీ

దీనిపైనా చంద్రబాబు దాటవేతనే అనుసరిస్తున్నాడు. బీజేపీతో కలిసి పోటీ చేస్తూ.. వాళ్లతో అధికారం పంచుకుంటానని చెబుతున్న చంద్రబాబు వాళ్ల అజెండాతో తాను ఏకీభవిస్తున్నట్లు చెప్పటం లేదెందుకు? ఎన్నాళ్లీ మోసం? రెండు నాల్కలతో ఎందరిని మభ్యపెడతారు?

బీజేపీ




ప్రత్యేక హోదా ముగిసిపోయిన అధ్యాయమని, ఇక దాని గురించి ప్రస్తావించే అవకాశం గానీ, అవసరం గానీ లేదని బీజేపీ పదేపదే చెబుతోంది. ఈ మధ్యే రాష్ట్రానికి వచ్చిన కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ సైతం... ప్రత్యేక హోదా అనేది ముగిసిన అధ్యాయమన్నారు. ఈ హోదాకు తగ్గట్లుగా ప్రత్యేక ప్యాకేజీని గతంలోనే చంద్రబాబు నాయుడు తీసుకున్నారని, కనక దీనిపై ఆయన తమను అడిగే పరిస్థితి లేదని చెప్పారు.

టీడీపీ

సిగ్గూ, మర్యాదా అన్నీ వదిలేసిన చంద్రబాబు నాయుడు.. ఇప్పటికీ ప్రత్యేక హోదా గురించి మాట్లాడుతున్నారు. తాము గెలిస్తే రాష్ట్రానికి బీజేపీ సాయంతో ప్రత్యేక హోదాను సాధిస్తామని మళ్లీ మళ్లీ చెబుతున్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ.. ప్రత్యేక హోదా ముగిసిన అధ్యాయమని చెబుతుంటే... సాక్షాత్తు ప్యాకేజీ తీసుకున్న చంద్రబాబు మళ్లీ ప్రత్యేక హోదా గురించి మాట్లాడుతుండటం ఎవరి చెవుల్లో పువ్వులు పెట్టడానికి? పోనీ ప్రత్యేక హోదా అంశాన్ని, మేనిఫెస్టోలో పెట్టగలవా చంద్రబాబూ?


గుసగుస

నమ్మకం లేద్దొరా!



వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టో నవరత్నాలు 2.0పై సామాన్యులతోపాటు మేధావులు, ఉద్యోగ వర్గాల నుంచి మంచి స్పందన వస్తోంది. సీఎం జగన్ చెప్పాడంటే.. చేస్తాడంతే.. అన్న నమ్మకాన్ని మరింతగా పెంచింది. ఇక మిగిలింది 'పొత్తుల'మేనిఫెస్టో. అయితే రచ్చబండ దగ్గరైనా.. సామాజిక మాధ్యమాల్లోనైనా దీని కోసం కనీస స్పందన లేని దుస్థితి. ఇదే ఆ పార్టీల పెద్దల్ని కలవర పెడుతోందట. టీడీపీ సూపర్ 6 హామీలను ఎవరూ దేఖట్లేదు. దీంతో సూపర్ 7.. సూపర్ టెన్ అంటూ హామీలను పెంచుకుంటూ పోతున్నా.. ప్రజలెవరూ నమ్మట్లేదు. ఇప్పుడు ఉమ్మడిగా హామీలు గుప్పించేందుకు సిద్ధమయ్యారు. ప్రధాని మోదీ చేతుల మీదుగా మేనిఫెస్టో విడుదల చేద్దామన్న ప్రయత్నాలకు పీఎంవో గండి కొట్టిందట. దీంతో మాకు నమ్మకం లేద్దొరా..! అంటూ సోషల్‌మీడియా చెడుగుడు ఆడుకుంటోంది.

ఏడ దొరికార్రా..



గాడిద సంగీతానికి ఒంటె ఆశ్చర్యపడితే, ఒంటె అందానికి గాడిద మూర్ఛపోయిందన్న చందంగా ఉంది.. జనసేన వ్యవహారం. అధినేత పవన్ చదివింది టెన్త్.. చెప్పేది ఇంటర్.. డిప్లమా, ఎమ్మెస్సీ.. ఎట్సెట్రా. అధినేతే అలా ఉంటే.. అభ్యర్థి మరెలా ఉంటారు? అందుకే కాకినాడ జనసేన ఎంపీ అభ్యర్థి తంగెళ్ల ఉదయ్‌శ్రీనివాస్ కూడా తనను తాను ఇంజినీరింగ్ పూర్తి చేసినట్లు తెగ చెప్పేసుకున్నారు. అతి రహస్యం బట్టబయలన్నట్లు.. అఫిడవిట్‌లో ఈయనది ఇంటర్ బ్యాచేనని తేలింది. మరోవైపు దుబాయ్‌లో ఆర్థిక మోసాలు చేసి, ఇండియాకు పారిపోయి వచ్చినట్లు బయటపడింది. దీనిపై జనసేన బాధితురాలు ఆకుల జయకల్యాణి విమర్శలు పవన్ అభిమానుల చెవులకు చిల్లులు పెడుతున్నాయట. ఏడ దొరికిన సంతరా.. అంటూ వాపోతున్నారు.





బిందువే సిరుల సింధువు

- వలస బతుకులను మార్చేసిన నీటి బిందువు.. సూక్ష్మ సేద్యంతో గెలిచిన 'పోళ్లోపల్లి'
- కరవు నేలలో సిరుల సాగు
- దశాబ్దాల వెతలకు శాశ్వత విముక్తి
- సొంతూరిలో లక్షలార్జిస్తున్న అన్నదాతలు.. గ్రామంలో ప్రతి తలుపు తట్టిన సంక్షేమం
- ఇలా రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో ఊళ్లలో మార్పు

సాక్షి, అమరావతి : అన్నమయ్య జిల్లా చిట్వేల్ మండలం పోళ్లోపల్లి రైతులను వర్షాభావం ఏళ్ల తరబడి పట్టి పీడించింది. అక్కడి రైతులు రాగి, సజ్జలు, ఉలవలు, అలసందలు, పెసర, మినుములు, పొద్దు తిరుగుడు మినహా ఇతర పంటలను సాగు చేయరు. కరవు కాటకాల వల్ల ఆరు తడి పంటలు సైతం ఏనాడూ పూర్తిగా చేతికందని దుస్థితి. గత్యంతరం లేక బతుకుదెరువు కోసం కొందరు కువైట్‌కు మరికొందరు పొరుగు రాష్ట్రాలకు వలస వెళ్లారు. దశాబ్దాల పాటు ఊళ్లో యువకులెవరూ కానరాని విచిత్రం ఆ ఊరి సొంతం. ఈ గ్రామంలో 1,800 కుటుంబాల్లో 134 మంది రైతులుండేవారు. సేద్యం కలిసిరాక 100 మందికి పైగానే గ్రామం నుంచి వలస వెళ్లారు. అప్పో సప్పో చేసి సేద్యం చేసే వారి సంఖ్య 30కి మించి ఉండేదికాదు. ఇదంతా ఒకప్పటి మాట. ఇప్పుడా గ్రామంలో మోటారు సైకిల్ లేని ఇల్లు లేదు. ప్రతి పదిళ్లకూ ఒక కారు ఉంది. పిల్లలు ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళుతున్నారు. ఒకప్పుడు ఈ ఊరి యువకులకు పిల్లనివ్వడానికే సంకోచించేవారు. ఇప్పుడు సంబంధాలు కుదుర్చుకోవడానికి పోటీ పడుతున్నారు. ఎందుకింత మార్పు అంటే..? సంక్షేమం ఆ గ్రామంలో ప్రతి తలుపూ తట్టింది. సేద్యంలో ఆ ఊరు గెలిచింది. సేద్యం లాభదాయకంగా మారి వలసలకు పగ్గాలు వేసింది. వేసిన పంటలు చేతికందుతున్నాయి. పెట్టుబడి పదింతలు మిగులుతోంది. పోళ్లోపల్లి రూపురేఖలను బిందుసేద్యం మార్చేసింది.

ఒకప్పుడు అక్కడ పంటలకు నీటితడులు పెట్టేందుకు రాత్రనకా, పగలనకా చెలగ పార చేత పట్టుకుని పొలాల్లోనే కాపురాలు పెట్టేవారు. మోటారు కరెంటు కోసం కళ్ల కాయలు కాచేలా ఎదురు చూసేవారు. పంటలు పండించడానికి ఇంటిల్లిపాదీ కష్టపడే వారు. ఇప్పుడు పగటి పూటే 9 గంటల పాటు నిరాటంకంగా ఉచిత విద్యుత్తు అందుతుండడంతో నీటి తడుల కోసం బెంగలేకుండా పోయింది. కావాల్సినంత నీరందుతోంది. సూక్ష్మ సేద్యానికి సంక్షేమం తోడవడంతో వలస వెళ్లిన వారిలో నూటికి 90 మంది తిరిగి స్వగ్రామం బాటపట్టారు. ప్రస్తుతం ఆ గ్రామంలో రైతుల సంఖ్య 230కి పెరిగింది. ఒకప్పుడు సొంత పొలాలనే ఖాళీగా వదిలేసిన రైతులు ఇప్పుడు పక్క ఊళ్లోని పొలాలనూ కౌలుకు తీసుకుని సిరుల పంటలు పండిస్తున్నారు. 90 శాతం సబ్సిడీ (రూ.1.50 కోట్లు)తో నూరు శాతం విస్తీర్ణం (280 ఎకరాలు)లో బిందు పరికరాలను అమర్చుకున్నారు. బొప్పాయి, అరటి, జామ, సీతాఫలం.. ఇలా వివిధ రకాలను సాగు చేస్తూ లక్షలు గడిస్తున్నారు.

కువైట్ నుంచి 90 శాతం స్వగ్రామానికి..

30 ఏళ్ల తర్వాత మళ్లీ వ్యవసాయం..



పోళ్లోపల్లికి చెందిన రైతు ఆనాల నరసింహులు 1989లో వ్యవసాయం భారమై బతుకుదెరువు కోసం కువైట్ వెళ్లాడు. అక్కడ పడరాని పాట్లు పడి, సరైన సంపాదన లేక కుంగిపోయాడు. 2019లో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక సూక్ష్మసేద్యంతో రైతులు లాభాలార్జిస్తున్నారని తెలిసి, నాలుగేళ్ల క్రితం గ్రామానికి తిరిగొచ్చి రెండెకరాల్లో నిమ్మ, 1.5 ఎకరాల్లో చీనీ వేశారు. నిమ్మ కాపు ప్రారంభమైన రెండేళ్లలోనే రూ.2.50 లక్షల ఆదాయం వచ్చింది. డ్రిప్ కోసం 2022లో ఆర్బీకేలో దరఖాస్తు చేసుకుంటే, సిఫార్సులతో పని లేకుండా 90 శాతం సబ్సిడీపై 3.5 ఎకరాల్లో రూ.62,934 విలువైన పరికరాలను అమర్చారు. పగటి పూట 9 గంటల ఉచిత విద్యుత్, డ్రిప్ ఇరిగేషన్‌తో సాగు సాఫీగా సాగుతోంది. కువైట్‌కు తిరిగి వెళ్లాలన్న ఆలోచన విరమించుకుని 30 ఏళ్ల తర్వాత మళ్లీ వ్యవసాయం చేపట్టిన నరసింహులు లాభాలు గడిస్తున్నారు. రైతు భరోసా, సున్నావడ్డీ, ఆసరా, జగనన్న విద్యాదీవెన, వసతిదీవెన లాంటి పథకాల ద్వారా ఆయన కుటుంబం లబ్ధి పొందింది. ఇద్దరు కుమార్తెలకు పెళ్లిళ్లు చేయగా, కొడుకును కార్పొరేట్ కళాశాలలో చదివిస్తున్నట్లు ఎంతో ఆనందంగా చెప్పారాయన

సంక్షేమంతో గ్రామానికి రూ.7 కోట్లు

వైఎస్సార్ రైతు భరోసా, పంటల బీమా, పంట నష్టపరిహారం, పంట రుణాలు, సున్నా వడ్డీ రాయితీ వంటి రైతు సంక్షేమ పథకాలతో పాటు అమ్మఒడి, చేయూత, ఆసరా లాంటి డజనుకు పైగా సంక్షేమ పథకాల రూపంలో గ్రామస్తులు రూ.7 కోట్లకు పైగా లబ్ధి పొందారు. ఫలితంగా వారిలో కొనుగోలు శక్తి పెరిగి

-మిగతా IIIలో

నల్లమలకూ ఓ వీరప్పన్!

- నల్లమల కలపపై ఒకప్పటి టీడీపీ నేత గొడ్డలి వేటు
- అక్రమ రవాణాతో రూ.వేల కోట్లకు పడగలు
- ఎదురించిన వారంతా చెరువుల్లో చేపలకు ఆహారం
- నాటుసారాతో పేద కుటుంబాల ఉసురు తీసిన చరిత్ర
- తరచూ పార్టీలు మారుతూ ఊసరవెల్లి నైజం
- తండ్రికి తగ్గ తనయగా ఆ నేత కుమార్తె అ'రాజకీయం'
- ప్రస్తుతం టీడీపీ అభ్యర్థిగా డబ్బులు వెదజల్లుతున్న వైనం

విలువైన కలపను టోకుగా కాజేశాడా నేత.. నల్లమల వీరప్పన్‌గా పేరుమోశాడాయన.. నాటుసారా వ్యాపారంలో అందెవేసిన చేయి.. తన సారా వ్యాపారానికి అడ్డొచ్చిన వారి అంతు చూడడానికి సైతం వెనుకాడనంత దౌర్జన్యపరుడు.. ఈ అక్రమాలన్నిటితో రూ.వేల కోట్లను అనతికాలంలోనే ఆర్జించి.. తన దోపిడీ సామ్రాజ్యాన్ని బలపరుచుకున్న నేత.. అక్కడి జనాన్ని తన కంటి చూపుతో శాసించారు. సారా వ్యతిరేకోద్యమం ముమ్మరంగా రాష్ట్రంలో ఊపేస్తే.. అప్పటి ఈ టీడీపీ నేత నియోజకవర్గంలో ఒక్కరు కూడా ఈయనకు వ్యతిరేకంగా గొంతెత్తడానికి సాహసించలేకపోయారంటే జనాన్ని ఎంతగా భీతిగొలిపారో అర్థం చేసుకోవచ్చు. తుదకు తన అక్రమాలకు మద్దతిచ్చే టీడీపీలో చేరారు.. అదొక్కటే కాదు.. అవకాశవాదంతో ఏ ఎండకా గొడుగు పడుతూ బీజేపీ, కాంగ్రెస్ పార్టీల్లోనూ చేరారు.. ఈ నేత నీడన పెరిగిన ఆయన తనయ ప్రస్తుతం టీడీపీ లోక్‌సభ అభ్యర్థిగా బరిలో ఉన్నారు.

సాక్షి, టాస్క్‌ఫోర్స్: ఆ పేరు వింటే చాలు నల్లమల వీరప్పన్ గుర్తుకు వస్తారు. కొన్నేళ్ల కిందట నల్లమల అడవిని అడ్డాగా చేసుకుని తన వ్యాపారాన్ని సాగించారు. కలప చెట్లను ఇష్టానుసారం నరికి హైదరాబాద్‌కు తరలించి రూ. వేల కోట్లు సంపాదించారు. తనకు ఎదురుమాట్లాడితే వారి పని అంతే. అడ్డుకుందామని యత్నించిన అధికారులను నయానో భయానో లొంగదీసుకుని తన వ్యాపారాన్ని సాగించారు. అంగబలానికి తోడు అర్థబలం తోడవడంతో ఆయన అక్రమార్జనకు అడ్డే లేకుండా పోయింది.

తండ్రి రాజకీయ అండతో...: తండ్రి రాజకీయ అండతో ఈ నేత విచ్చలవిడిగా సంపాదించారు. జూపాడుబంగ్లా, పగిడ్యాల, మిడుతూరు, ఓర్వకల్లు మండలాల్లో సొంతంగా సారా అంగళ్లు తెరిచారు. పల్లెలకు సారాను పరిచయం చేశారు. సారా వల్ల అనేక వందల కుటుంబాలు రోడ్డున పడ్డాయి. సారా అంగళ్లను తమ గ్రామాల్లో తొలగించాలని మహిళలు పెద్ద ఎత్తున ఉద్యమాలు చేసినా, తన అంగబలంతో వాటిని

-మిగతా IIIలో

వీళ్లా అభ్యర్థులు?



ఊరూరా కళ్లెదుటే మార్పు



'ప్రభుత్వ ఆస్పత్రులు బాగుండవని చాలా మంది అనుకుంటారు. మా బాపట్ల ప్రభుత్వాస్పత్రిని చూస్తే ఆ ఆలోచన కచ్చితంగా మారిపోతుంది. ఆపరేషన్ థియేటర్స్‌లో కూడా అత్యాధునిక ఎక్విప్‌మెంట్, అప్పుడే పుట్టిన చిన్నారుల కోసం ఇన్ఫాంట్ స్పెషల్ ఐసీయూ, సొంత ఆక్సిజన్ ప్లాంట్ కూడా ఏర్పాటు చేశారు. నాకు తెలిసి ఆ సౌకర్యం చాలా ప్రైవేటు ఆస్పత్రులకు ఇప్పటికీ లేదు' అంటున్నారు సినీ దర్శకుడు, రచయిత కోన వెంకట్. చిన్న చిన్న గ్రామాల్లో కూడా హెల్త్ క్లినిక్స్, రూపురేఖలు మారిపోయిన పాఠశాలలు, డిజిటల్ బోధన కళ్లెదుటే కనిపిస్తోందని స్పష్టం చేస్తున్నారు. కళ్లెదుటే ఇంత మార్పునకు కారణం ముమ్మాటికీ సీఎం జగనే అని నొక్కి చెబుతున్నారు.

-IIIలో

II సాక్షి జాతీయం ఎలక్షన్ 2024

మంగళవారం ఏప్రిల్, 30

స్టేట్ స్కాన్

కాంగ్రెస్, ఆప్... మిత్రభేదం



అవీ.. ఇవీ...



- అత్యంత వృద్ధ ప్రధానిగా మొరార్జీ దేశాయ్ రికార్డుకెక్కారు. ఆయన 81 ఏళ్ల 23 రోజుల వయసులో ప్రధాని అయ్యారు.
- యువ ప్రధాని రికార్డు రాజీవ్‌గాంధీది. 40 ఏళ్ల 72 రోజుల వయసులో ఆయన పదవి చేపట్టారు.
- ప్రధానిగా సుదీర్ఘకాలం కొనసాగింది జవహర్‌లాల్ నెహ్రూ. 6,130 రోజుల పాటు పీఎంగా ఉన్నారు.
- అతి స్వల్ప కాలం ప్రధానిగా ఉన్నది గుల్జారీలాల్ నందా. 1964లో నెహ్రూ మరణానంతరం 13 రోజులు తాత్కాలిక ప్రధానిగా పని చేశారు. అనంతరం 1966లో లాల్‌బహదూర్ శాస్త్రి మృతి అనంతరం కూడా మరో 13 రోజుల పాటు తాత్కాలికంగా ప్రధాని బాధ్యతలు నిర్వర్తించారు.
- లోక్‌సభకు అత్యధికసార్లు నెగ్గింది సీపీఐ నేత ఇంద్రజిత్ గుప్తా. ఆయన 11 సార్లు ఎన్నికై మొత్తం 37 ఏళ్ల పాటు లోక్‌సభకు ప్రాతినిధ్యం వహించారు.
- కేంద్ర మంత్రిగా అత్యధిక కాలం పని చేసిన రికార్డు స్వరణ్‌సింగ్‌ది. ఆయన ఏకంగా 23 ఏళ్ల పాటు ఏకబిగిన మంత్రిగా కొనసాగారు. 1952లో నెహ్రూ తొలి ప్రభుత్వంలో మంత్రి మొదలైన స్వరణ్‌సింగ్ ఇన్నింగ్స్ 1975లో ఇందిర హయాం దాకా కొనసాగింది!
- స్వతంత్ర భారత చరిత్రలో తొలి ఓటరుగా హిమాచల్ ప్రదేశ్‌లోని కల్పకు చెందిన శ్యామ్ శరణ్ నేగి రికార్డులకెక్కారు. 1951–52 తొలి లోక్‌సభ ఎన్నికల్లో ఓటేసిన తొలి వ్యక్తి ఆయనే.

పంజాబ్‌లో ఒంటరి పోరు | గట్టి పోటీ ఇస్తున్న బీజేపీ

పోరాటాల పురిటి గడ్డగా పేరొందిన పంజాబ్‌లో ఎన్నికల పోరు ఎప్పుడూ హై ఓల్టేజ్‌లో ఉంటుంది. కాంగ్రెస్, శిరోమణి అకాలీదళ్ (ఎస్‌ఏడీ)లను గత అసెంబ్లీ ఎన్నికల్లో ఊడ్చిపారేసిన ఆమ్ ఆద్మీ పార్టీ లోక్‌సభ ఎన్నికల్లోనూ దుమ్ము రేపే ప్రయత్నంలో ఉంది. జాతీయ స్థాయిలో ఇండియా కూటమి భాగస్వాములైన ఆప్, కాంగ్రెస్ పంజాబ్‌లో మాత్రం విడిగా పోటీ చేస్తూ పరస్పరం తలపడుతుండటం విశేషం. గత లోక్‌సభ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు కొల్లగొట్టిన కాంగ్రెస్ ఈసారీ సత్తా చాటాలని చూస్తోంది. అకాలీ–బీజేపీలతో కూడిన ఎన్డీఏ కూటమికి ఆ ఎన్నికల్లో అంతంత ఫలితాలే వచ్చాయి. రైతు ఉద్యమం నేపథ్యంలో బీజేపీకి అకాలీ కటీఫ్‌తో పంజాబ్‌లో ఈసారి పార్టీలన్నీ ఒంటరి పోరాటమే చేస్తున్నాయి...

- సాక్షి, నేషనల్ డెస్క్

పంజాబ్ ఎన్నికల్లో కొన్నేళ్లుగా అనూహ్య మార్పులు చోటుచేసుకుంటున్నాయి. 2019 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ మొత్తం 13 చోట్లా ఒంటరి పోరాటం చేసి ఏకంగా 8 స్థానాలు చేజిక్కించుకుంది. అకాలీదళ్ 10, బీజేపీ మూడు చోట్ల పోటీపడ్డా చెరో రెండు సీట్లతో సరిపెట్టుకున్నాయి. 2014 లోక్‌సభ ఎన్నికల్లో అనూహ్యంగా 4 సీట్లు కొల్లగొట్టిన కేజ్రీవాల్ పార్టీ అన్నిచోట్లా పోటీ చేసి ఒక్క స్థానానికే పరిమితమైంది. ఆ తర్వాత పంజాబ్‌లో రాజకీయాలు సమూలంగా మారిపోయాయి. 2020లో మోదీ సర్కారు వ్యవసాయ సంస్కరణ చట్టాలపై వ్యతిరేకంగా పంజాబ్‌లో వ్యతిరేకత తారస్థాయిలో వ్యక్తమైంది. ఆ దెబ్బకు 2022 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్, అకాలీదళ్ కుదేలయ్యాయి. సరికొత్త రాజకీయాల వాగ్దానంతో ఆప్ అధికారాన్ని తన్నుకుపోయింది.

బీజేపీకి మళ్లీ 'రైతు' గండం...

హస్తినతో పాటు దేశాన్నీ కుదిపేసిన సాగు చట్టాల వ్యతిరేక ఉద్యమ సారథులు పంజాబ్ రైతులే. వారి ఆగ్రహ ప్రభావం ఎక్కడ తమపై పడుతుందోననే ఆందోళనతో అకాలీదళ్ 2020లో బీజేపీతో తెగదెంపులు చేసుకున్నా లాభం లేకపోయింది. సుర్జీత్ సింగ్ బర్నాలా, ప్రకాశ్ సింగ్ బాదల్ వంటి దిగ్గజాల సారథ్యంలో వెలుగు వెలిగిన పార్టీ ఇప్పుడు పంజాబ్‌లో ఎదురీదుతోంది. తాజాగా మరోసారి రైతులు 'చలో ఢిల్లీ' అంటూ ఆందోళనల బాట పట్టడం పంజాబ్‌లో బీజేపీకి విషమ పరీక్షగా మారింది. ప్రచారంలోనూ కమలనాథులకు రైతుల నుంచి నిరసనల సెగ బాగానే తగులుతోంది. అభివృద్ధి నినాదం, మోదీ ఫ్యాక్టర్‌తోనే తదితరాలనే నమ్ముకుని బీజేపీ ఒంటరి పోరాటం చేస్తోంది.



పోలింగ్ తేదీ: జూన్ 1

సర్వేల సంగతేంటి..

పంజాబ్ రైతుల తాజా ఆందోళనలు బీజేపీపై ప్రభావం చూపవచ్చని సర్వేలు అంచనా వేస్తున్నాయి. 13 సీట్లలో ఆప్, కాంగ్రెస్‌లకే చెరో సగం దక్కవచ్చని లెక్కలేస్తున్నాయి. బీజేపీకి 2, అకాలీదళ్‌కు ఒక సీటు రావచ్చని కొన్ని సర్వేలు అంటున్నాయి.

కెప్టెన్ అమరీందర్ తన పంజాబ్ లోక్ కాంగ్రెస్‌ను 2022లో బీజేపీలో విలీనం చేశారు. కాంగ్రెస్ నుంచి సస్పెన్షన్‌కు గురైన ఆయన భార్య ప్రణీత్ కౌర్ కూడా బీజేపీ తీర్థం పుచ్చుకోవడం విశేషం. లూధియానా కాంగ్రెస్ ఎంపీ రవ్‌నీత్ సింగ్ బిట్టూ కూడా బీజేపీలో చేరి పార్టీ టికెట్‌పై అక్కడి నుంచే పోటీ చేస్తున్నారు.

చిన్న రాష్ట్రమే అయినా ఐకే గుజ్రాల్, మన్మోహన్ సింగ్ రూపంలో పంజాబ్ ఏకంగా ఇద్దరు ప్రధానులను అందించింది. వారి జన్మస్థలాలు దేశ విభజనతో ప్రస్తుత పాకిస్తాన్‌లోని పంజాబ్‌లోకి వెళ్లిపోయాయి. పాక్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ జన్మస్థలమేమో మన పంజాబ్‌లో ఉండటం విశేషం.



కేజ్రీవాల్‌ను జైల్లో పెట్టినా ఆయన సిద్ధాంతాలను అరెస్టు చేయగలరా!? దేశవ్యాప్తంగా ఆయనకు మద్దతు పలుకుతున్న లక్షలాది కేజ్రీవాల్‌లను ఏ జైల్లో పెడతారు? కేజ్రీవాల్ వ్యక్తి కాదు, భావజాలం. మోదీ సర్కారు వేధింపులను ఇండియా కూటమి కలిసికట్టుగా ఎదుర్కొంటుంది. బీజేపీ భారతీయ జుమ్లా పార్టీగా మారింది.

- ఎన్నికల ర్యాలీలో పంజాబ్ సీఎం భగవంత్ మాన్

కలి'విడి'గా కాంగ్రెస్, ఆప్...

పంజాబ్‌లో నవ్‌జోత్‌సింగ్ సిద్ధూ, కెప్టెన్ అమరీందర్ సింగ్ వర్గ పోరు కాంగ్రెస్‌ను తీవ్రంగా దెబ్బతీసింది. సిద్ధూకు పీసీసీ చీఫ్ పదవి కట్టబెట్టిన అధిష్టానం పార్టీ వీర విధేయుడైన కెప్టెన్‌కు పొమ్మనకుండా పొగబెట్టింది. దాంతో ఆయన వేరుకుంపటి పెట్టుకున్నారు. పర్యవసానంగా రెండేళ్లకే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు తల బొప్పికట్టింది. 117 సీట్లకు ఏకంగా 92 చోట్ల గెలిచి ఆప్ ప్రభంజనం సృష్టించింది. ఢిల్లీ ఆవలా దుమ్ము రేపగలమని నిరూపించింది. ఆప్ నేత భగవంత్ మాన్ సీఎం అయ్యారు. జాతీయ స్థాయిలో కాంగ్రెస్ సారథ్యంలోని ఇండియా కూటమితో జట్టుకట్టిన ఆప్ పంజాబ్‌లో మాత్రం పొత్తుకు ససేమిరా అంది. దాంతో కాంగ్రెస్, ఆప్ విడిగానే పోటీ చేస్తున్నాయి. గతంలో రైతుల పోరాటానికి దన్నుగా నిలిచిన ఆ పార్టీలకు ఎన్నికల ముందు మళ్లీ రైతులు ఆందోళనలకు దిగడం కలిసి రానుంది. కనీస మద్దతు ధరకు చట్టబద్ధత వంటి రైతుల డిమాండ్లను కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో చేర్చడం విశేషం. 6 న్యాయాలు, 25 గ్యారంటీలనూ విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్తోంది. కార్పొరేట్లతో బీజేపీ కుమ్మక్కు, అధిక ధరలు, నిరుద్యోగం వంటి అంశాలనూ గట్టిగా ప్రచారం చేస్తోంది.

కేజ్రీవాల్ అరెస్టు ఆప్‌కు ప్లస్సా, మైనస్సా!

ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో లోక్‌సభ ఎన్నికల ముందు కేజ్రీవాల్‌ను ఈడీ అరెస్టు చేయడం సంచలనంగా మారింది. బీజేపీ కక్షగట్టి విపక్ష నేతలను జైల్లో పెడుతోందంటూ ఇండియా కూటమి దేశవ్యాప్తంగా మూకుమ్మడి ఆందోళనలకు దిగింది. తొలుత కాస్త తడబడ్డ ఆప్ నేతలు ప్రచారంలో జోరు పెంచారు. 'జైల్ కా జవాబ్ ఓట్ సే' (జైల్లో పెట్టినందుకు ఓటుతో జవాబిద్దాం) నినాదంతో దూసుకెళ్తున్నారు. కేజ్రీవాల్ భార్య సునీత ప్రచార బరిలో దిగడంతో ఆప్ కార్యకర్తల్లో ఉత్సాహం పెరిగింది. ఏమైనా ఎన్నికల ముంగిట అధినేత అందుబాటులో లేకపోవడం ఆప్‌కు ఇబ్బందికరమేనని కొందరంటుండగా, ఆప్‌కు సానుభూతి కలిసొస్తుందని పరిశీలకులు అంచనా వేస్తున్నారు.

ఓటేస్తే మజూరీలో రాయితీ

ఛత్తీస్‌గఢ్‌లో బంపర్ ఆఫర్

రాయ్‌పూర్: ఓటేస్తే రెస్టారెంట్లు డిస్కౌంట్ ఇవ్వడాన్ని నోయిడాలో చూశాం. బెంగళూరులో అయితే ఏకంగా ఫ్రీ బీర్ ప్రకటించారు! ఈ జాబితాలో తాజాగా ఛత్తీస్‌గఢ్ చేరింది. అయితే ఇందులో కాస్త వెరైటీ ఉంది! ఓటేసి వేలికి నీలి రంగు సిరా చూపిస్తే బంగారం తయారీ ధరలను (మజూరీ) తగ్గిస్తామని రాష్ట్ర వాణిజ్య మండలి ప్రకటించింది. దాంతోపాటు పలు ఇతర ఉత్పత్తులపైనా రాయితీ ఇవ్వాలని నిర్ణయించింది. వివిధ సంస్థల నిర్వాహకులు కూడా ఇందుకు అంగీకరించారు. చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ అమర్ పర్వానీ నేతృత్వంలో కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ గౌరవ్ కుమార్ సింగ్ సమావేశమై ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఓటేసిన వారికి తమ ఉత్పత్తుల కొనుగోలుపై ఫర్నిచర్ అసోసియేషన్ 10 శాతం, టెక్స్‌టైల్ ట్రేడర్స్ అసోసియేషన్ 10 శాతం, రాయ్‌పూర్ ఆప్టికల్ అసోసియేషన్ 15 శాతం, ప్లైవుడ్ అసోసియేషన్ 5 శాతం, బులియన్ అసోసియేషన్ 15 శాతం రాయితీ ప్రకటించాయి. ఛత్తీస్‌గఢ్‌లో 11 లోక్‌సభ స్థానాలకు గాను ఏడింటికి మే 7న మూడో విడతలో పోలింగ్ జరగనుంది.



మేం మారమంతే!

బెంగళూరులో ఓటింగ్ అంతంతే

ఈసీ ఎన్ని ప్రయత్నాలు చేసినా, హోటళ్ల మొదలుకుని బార్ల దాకా ఎందరు ఎన్ని ఆకర్షణీయమైన ఆఫర్లిచ్చినా బెంగళూరు ఓటర్లు మాత్రం మారలేదు. నగరంలో ఎప్పుడూ పోలింగ్ తక్కువగా నమోదవుతుండటంతో ఈసారి ఓటర్లను పోలింగ్ బూతులకు రప్పించేందుకు ఎన్నో వ్యాపార సంస్థలు యథాశక్తి ప్రయత్నించాయి. ఓటేస్తే భారీ డిస్కౌంట్ ఆఫర్లు ప్రకటించాయి. ఒక హోటల్ ఉచిత దోసెలు, మరో సంస్థ ఉచిత బీర్, ఇంకొన్ని మిల్క్‌షేక్ తదితరాలపై 30 శాతం డిస్కౌంట్, వండర్‌లా వంటి రిసార్టులు ఎంట్రీ ఫీజుపై 15 శాతం తగ్గింపు వంటివి ఇచ్చాయి. కానీ ఇవేమీ బెంగళూరువాసులను కదిలించలేకపోయాయి. ఏప్రిల్ 26న కర్నాటకవ్యాప్తంగా 14 లోక్‌సభ స్థానాలకు పోలింగ్ జరగడం తెలిసిందే. మొత్తమ్మీద 69.23 శాతం మంది ఓటేస్తే బెంగళూరులో మాత్రం 54 శాతం మించలేదు. బెంగళూరు సెంట్రల్‌లో 52.81 శాతం, బెంగళూరు నార్త్‌లో 54.42 శాతం, బెంగళూరు సౌత్‌లో 52.15 శాతం పోలింగ్ నమోదైంది. బెంగళూరు రూరల్‌లో 67.29 శాతం ఓటు హక్కు నమోదవడం విశేషం!

- సాక్షి, నేషనల్ డెస్క్



పెద్ద నోట్ల రద్దు. దేశవ్యాప్తంగా బ్యాంకులు, ఏటీఎంల ముందు జనం బారులు. వస్తు సేవల పన్ను (జీఎస్టీ)తో యావద్దేశం ఒకే మార్కెట్‌గా మారిన వైనం. సామాన్యులు, వ్యాపారస్తులు, చిన్న పరిశ్రమలను తీవ్ర ఇబ్బందుల పాలు చేసిన రెండు నిర్ణయాలు. అయినా వాటి ఉద్దేశాన్ని ప్రజలకు వివరించడంలో మోదీ సఫలమయ్యారు. ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపడమే గాక దేశ ఆర్థిక పురోగతి కోసం దూర దృష్టితో కఠిన నిర్ణయాలు తీసుకున్నారు. డిజిటైజేషన్‌కు ఊతమిచ్చారు. దాంతో 2019 లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలు మోదీ ప్రభుత్వాన్ని మరింత మెజారిటీతో ఆశీర్వదించారు. కాంగ్రెస్ వరుసగా రెండోసారి ప్రధాన ప్రతిపక్ష హోదా కూడా సాధించలేకపోయింది...

- సాక్షి, నేషనల్ డెస్క్

మోదీ 2.0

2019లో బీజేపీకి మరింత మెజారిటీ

మరోసారి కాంగ్రెస్ పేలవ ప్రదర్శన

బీజేపీతో నేరుగా తలపడుతున్న రాష్ట్రాలు మినహా మిగతా చోట్ల ప్రాంతీయ పార్టీలతో కాంగ్రెస్ పొత్తు పెట్టుకుంది. కశ్మీర్, బిహార్, తమిళనాడు, మహారాష్ట్ర, కర్ణాటక, జార్ఖండ్, కేరళల్లో వాటితో సీట్ల సర్దుబాటు చేసుకుంది. యూపీలో ఎవరూ ఊహించని విధంగా బీఎస్పీ, ఎస్పీ కలసి పోటీ చేశాయి! విపక్షాలు ఎన్ని ప్రయత్నాలు చేసినా, మళ్లీ ఎన్డీఏదే అధికారమన్న మెజారిటీ ఒపీనియన్ పోల్స్ అంచనాలే నిజమయ్యాయి. బీజేపీ బలం 282 నుంచి 303కు పెరిగింది! ఓట్ల శాతం కూడా 31 నుంచి 37.3 శాతానికి పెరిగింది. ఎన్డీఏకు 353 మంది ఎంపీలు సమకూరారు. కాంగ్రెస్ 44 సీట్ల నుంచి కనాకష్టంగా 52 దాకా ఎగబాకింది.

పెద్ద నోట్ల రద్దు

2016 నవంబర్ 8 రాత్రిని దేశ ప్రజలు ఎన్నిటికీ మర్చిపోలేరు! ప్రధాని మోదీ టీవీ ముందుకొచ్చి రూ.500, రూ.1,000 నోట్లను రద్దు చేస్తున్నట్టు సంచలనాత్మక ప్రకటన చేశారు. నల్లధనం, నకిలీ నోట్ల ఏరివేత, ఉగ్రవాదులకు నిధుల సరఫరాను అరికట్టే లక్ష్యంతో తీసుకున్న ఈ నిర్ణయానికి మద్దతివ్వాలని కోరారు. వాటి స్థానే కొత్త రూ.500తో పాటు రూ.2,000 నోట్లు తేనున్నట్టు చెప్పారు. నిర్ణీత గడువులోపు పాత నోట్లను మార్చుకునేందుకు బ్యాంకులు, ఏటీఎంల ముందు బారులు తీరి పడ్డ ఇక్కట్లు అన్నీ ఇన్నీ కావు! ఇంతా చేసి... రూ.15.41 లక్షల కోట్ల విలువైన రూ.500, రూ.1,000 నోట్లను రద్దు చేయగా దాదాపుగా ఆ మొత్తమంతా (రూ.15.3 లక్షల కోట్లు) తిరిగి బ్యాంకుల్లోకి రావడం గమనార్హం.

గతం

జీఎస్టీ

2017 దాకా ఒకే ఉత్పత్తి, ఒకే సేవపై దేశవ్యాప్తంగా రకరకాల ధరలుండేవి. రాష్ట్రానికో రీతిలో వ్యాట్, ఎక్సైజ్ సుంకాలు దీనికి కారణం. రాష్ట్రాల స్థాయిలో పన్నుల ఎగవేతా ఎక్కువగా ఉండేది. వీటికి పరిష్కారంగా దేశవ్యాప్తంగా ఒకే మార్కెట్, ఒకే పన్ను సంకల్పంతో మోదీ సర్కారు 2017 జూలై 1 నుంచి జీఎస్టీని అమల్లోకి తెచ్చింది. తొలుత పెద్దగా ప్రభావం కనిపించకున్నా కొన్నేళ్లుగా పన్నుల ఆదాయం భారీగా పెరుగుతోంది.

విశేషాలు...

- ఎన్నికలకు కేవలం రెండు నెలల ముందు 2019 ఫిబ్రవరి 14న జమ్మూ కశ్మీర్లోని పుల్వామాలో జరిగిన జైషే ఉగ్ర సంస్థ దాడిలో ఏకంగా 40 మంది జవాన్లు ప్రాణాలు విడిచారు. దీనికి మోదీ సర్కారు సర్జికల్ స్ట్రయిక్స్‌తో బదులిచ్చింది. పాక్‌లోని బాలాకోట్‌లోని ఉగ్ర స్థావరాలను మన వాయుసేన విమానాలు బాంబులతో నేలమట్టం చేశాయి. ఈ ఉదంతం బీజేపీకి బాగా కలిసొచ్చింది.
- ప్రజాస్వామ్య వ్యవస్థలను ఎన్డీఏ సర్కారు ధ్వంసం చేస్తోందన్న విమర్శలు కాంగ్రెస్, ఇతర విపక్షాలకు పెద్దగా లాభించలేదు. ప్రతి పేద మహిళకు ఏడాదికి రూ.72,000, ఇల్లులేని వారందరికీ ఇంటి స్థలం, ఉచిత వైద్య పరీక్షలు, ఔషధాలు, ఉచిత వైద్యం వంటి కాంగ్రెస్ హామీలను జనం పట్టించుకోలేదు.
- సీబీఐ, కాగ్ వంటి ప్రతిష్టాత్మక సంస్థలన్నీ కాంగ్రెస్ హయాంలోనే నిర్వీర్యమయ్యాయని, విపక్షాలవి కుటుంబ రాజకీయాలని, కాంగ్రెస్‌లో అంతర్గత ప్రజాస్వామ్యమే లేదని మోదీ చేసిన విమర్శలు ప్రజలను ఆకట్టుకున్నాయి.

17వ లోక్‌సభలో పార్టీల బలాబలాలు

(మొత్తం సీట్లు 543)

పార్టీ	స్థానాలు
బీజేపీ	303
కాంగ్రెస్	52
డీఎంకే	24
వైఎస్సార్‌సీపీ	22
టీఎంసీ	22
శివసేన	18
జేడీ(యూ)	16
బిజూ జనతాదళ్	12
బీఎస్పీ	10
టీఆర్ఎస్	9
స్వతంత్రులు	51
ఇతరులు	4

కరిగిన కల నుంచి లేచిన అల

మేనకా గాంధీ. సైనిక కుటుంబంలో పుట్టిన ఆమె జీవితమంతా పోరాటాలమయమే. ప్రధాని ఇందిర ఇంటి కోడలయ్యారు. కానీ కళ్లముందు కన్పించిన బంగారు భవిష్యత్తు చూస్తుండగానే కరిగిపోయింది. భర్త హఠాన్మరణంతో అంతా తలకిందులైంది. అయితే.. అత్తపై తిరగబడాల్సి వచ్చినా, రెండేళ్ల పసిబాబుతో అత్తింటికి శాశ్వతంగా దూరమైనా డీలా పడలేదు. ఒంటరిగానే రాజకీయాల్లో రాణించారు. బీజేపీలో చేరిన గాంధీ కుటుంబీకురాలిగా సంచలనం సృష్టించారు...

- సాక్షి, నేషనల్ డెస్క్

భర్త మరణంతో...

సంజయ్‌తో మేనక వైవాహిక బంధానికి ఆరేళ్లకే నూరేళ్లు నిండాయి. 1980లో భర్త విమాన ప్రమాదంలో మరణించే నాటికి మేనకకు కేవలం 23 ఏళ్లు. కొడుకు వరుణ్ 100 రోజుల పసికందు! భర్త ప్రాతినిధ్యం వహించిన అమేథీ లోక్‌సభ స్థానం ఉప ఎన్నికలో పోటీ చేయాలనుకున్నారు. అందుకామె వయసు చాలలేదు. రాజ్యాంగ సవరణ చేసి ఎన్నికల్లో పోటీకి కనీస వయసును తగ్గించాల్సిందిగా ప్రధాని అయిన తన అత్తగారు ఇందిరను కోరారు. ఆమె ఒప్పుకోలేదు. బావ రాజీవ్ అమేథీ నుంచి భారీ మెజారిటీతో గెలిచారు. మరుసటేడు 1982లో సంజయ్ అనుచరులు లక్నోలో ఏర్పాటు చేసిన భేటీలో మేనక పాల్గొని ప్రసంగించారు. దీన్ని తనపై తిరుగుబాటుగా ఇందిర భావించారు. లండన్ పర్యటన నుంచి తిరిగొస్తూనే కోడలిపై కన్నెర్రజేశారు. ఇంటినుంచి వెళ్లిపొమ్మన్నారు. మనవడు వరుణ్‌ను తనతోనే ఉంచుకునేందుకు విఫలయత్నం చేశారు. 1982 మార్చిలో రెండేళ్ల కొడుకును వెంటబెట్టుకుని అత్తింటిని శాశ్వతంగా వదిలి వెళ్లారు మేనక.

పరిచయం



సొంత పార్టీ.. బీజేపీ తీర్థం...

1983లో అక్బర్ అహ్మద్‌తో కలిసి రాష్ట్రీయ సంజయ్ మంచ్‌ను స్థాపించారు మేనక. ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన ఎన్నికల్లో ఐదు అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేసి నాలుగింటిని గెలుచుకున్నారు! 1984 సార్వత్రిక ఎన్నికల్లో అమేథీలో రాజీవ్‌పై పోటీ చేసి ఓడిపోయారు. తర్వాత పార్టీని జనతాదళ్‌లో విలీనం చేశారు. ఆ పార్టీ జనరల్ సెక్రటరీగా పనిచేశారు. 1989లో జనతాదళ్ టికెట్‌పై పిలిభిత్ నుంచి లోక్‌సభకు ఎన్నికవడమే గాక కేంద్ర మంత్రి కూడా అయ్యారు. 1996లో అక్కణ్నుంచే స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేశారు. 1998లో రెండోసారి గెలిచారు. 1999లో బీజేపీలో చేరారు. వాజ్‌పేయి ప్రభుత్వంలో మంత్రిగా చేశారు. 2014లో మోదీ ప్రభుత్వంలో మహిళా, శిశు సంక్షేమ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో సుల్తాన్‌పూర్ నుంచి గెలుపొందారు. ఈసారీ అక్కణ్నుంచే బరిలో ఉన్నారు. పిలిభిత్‌కు మేనక ఆరుసార్లు ప్రాతినిధ్యం వహించారు. తర్వాత అక్కణ్నుంచి వరుణ్ రెండుసార్లు గెలిచారు.

ప్రేమ, పెళ్లి, ఎడబాటు..

మేనక 1956 ఆగస్టు 26న జన్మించారు. తల్లిదండ్రులు లెఫ్టినెంట్ కల్నల్ తర్లోచన్ సింగ్ ఆనంద్, అమర్‌దీప్. లారెన్స్ స్కూల్, లేడీ శ్రీ రామ్ కాలేజీలో చదివారు. జవహర్‌లాల్ నెహ్రూ వర్సిటీలో జర్మన్ అభ్యసించారు. కాలేజీ రోజుల్లో అందాల పోటీల్లో గెలుపొందారు. బాంబే డైయింగ్ మోడల్‌గా కూడా చేశారు. 1973లో సంజయ్ గాంధీని ఓ పార్టీలో కలిశారు. రెండేళ్ల ప్రేమ తర్వాత పెళ్లి చేసుకోవాలనుకున్నారు. ప్రధాని కొడుకుతో సంబంధం అనగానే మేనక కుటుంబం సంకోచించినా ఇందిర మాత్రం ఈ బంధాన్ని సాదరంగా స్వాగతించారు. అలా 1974లో సంజయ్‌తో పెళ్లయింది. 1980లో వరుణ్ పుట్టాడు. తొలుత ఫిరోజ్ అని తాత పేరు పెట్టగా దానికి వరుణ్ అని ఇందిర చేర్చారు.

జంతు ప్రేమికురాలిగా..

మేనక చేయి తిరిగిన రచయిత్రి, కాలమిస్ట్. జంతు హక్కుల కార్యకర్త. 1992లో పీపుల్ ఫర్ యానిమల్స్ (పీఎఫ్ఏ)ని స్థాపించారు. ఇది దేశంలో అతిపెద్ద జంతు సంక్షేమ సంస్థల్లో ఒకటి. కేంద్రంలో జంతు సంక్షేమ శాఖను సృష్టించి, దానికి మంత్రిగా కూడా పనిచేశారు. బహిరంగ ప్రదర్శనలకు జంతువుల వాడకాన్ని నిషేధిస్తూ చట్టం తెచ్చారు. కాస్మటిక్స్, ఆహార ఉత్పత్తులపై శాకాహారం, మాంసాహారం అని లేబుల్ చేయడాన్ని తప్పనిసరి చేశారు. జంతువులు, పర్యావరణం పట్ల ఆమె నిబద్ధతకు అంతర్జాతీయ గుర్తింపు లభించింది. పలు ప్రతిష్టాత్మక అవార్డులు వరించాయి.

- సాక్షి, నేషనల్ డెస్క్

ఇడుగో **నవరత్నాల వెలుగులు**



సర్కారు ఊతంతో పూల బాట

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో మునీశ్వరి కుటుంబానికి కలిగిన లబ్ధి	
వైఎస్సార్ ఆసరా	రూ.68,000
వైఎస్సార్ చేయూత	రూ.75,000
జగనన్న విద్యాదీవెన	రూ.28,000
వసతి దీవెన	రూ.20,000
అమ్మ ఒడి	రూ.30,000
సున్న వడ్డీ	రూ.2,250
పింఛన్ కానుక	రూ.96,000
మొత్తం	రూ.3,19,250

నవరత్నాల పేరుతో రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిరుపేదల జీవితాల్లో వెలుగు రేఖలు నింపుతున్నాయి. లక్షలాది మంది జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయి. తిరుపతి జీవకోనలోని రాఘవేంద్ర నగర్‌కు చెందిన వెంకటేష్, మునీశ్వరి కుటుంబమే ఇందుకు నిదర్శనం. వెంకటేష్ 2019కి ముందు భవన నిర్మాణ సెంట్రింగ్ కార్మికుడిగా పనిచేస్తూ చాలీ చాలని ఆదాయంతో కుటుంబాన్ని పోషిస్తుండేవారు. పని దొరికిన రోజు వచ్చే కూలి రూ.400తో ఆ కుటుంబంలోని ఆరుగురు జీవించాల్సి వచ్చేది. ఆయన భార్య మునీశ్వరి గృహిణి. వారికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు. ముగ్గురు పిల్లలను చదివించేందుకు ఆర్థికంగా



ప్లాస్టిక్ పూల తోరణాలను తయారు చేస్తున్న మునీశ్వరి, ఉపాధి పొందుతున్న మహిళలు

ఇబ్బందులు పడేవారు. గత ప్రభుత్వంలో రేషన్ కార్డు తప్ప ఎలాంటి పథకాలు అందలేదు. మునీశ్వరి అత్తమ్మకు పింఛన్ కూడా వచ్చేది కాదు. జన్మభూమి కమిటీల చుట్టూ కాళ్లరిగే లా తిరిగినా ఫలితం లేకపోయింది. పిల్లలను చది వించగలమా అనే బెంగతో ఉండేవారు. 2019లో వైఎస్ జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెట్టిన నవరత్నాలతో ఆ కుటుంబానికి భరోసా లభించింది. వైఎస్సార్ ఆసరా, జగనన్న తోడు, ముగ్గురు పిల్లలకు జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన, ఫీజు రీయింబర్స్‌మెంట్, అమ్మ ఒడి, కుటుంబంలోని మునీశ్వరి అత్తమ్మకు వృద్ధాప్య పింఛన్ లభిస్తోంది. ప్రస్తుతం ఒక కుమార్తె ఇంజినీరింగ్ పూర్తి చేసింది, మరో కుమార్తె డిగ్రీ పూర్తి చేసింది. వీరిద్దరూ ప్రైవేటు సంస్థలో ఉద్యోగం చేస్తున్నారు. కూలిపని మానేసి చెన్నై నుంచి ముడిసరుకు తెప్పించుకుని గృహాలకు ప్లాస్టిక్ పూల తోరణాలు, దేవుని చిత్రపటాలకు అవసరమైన పలు రకాల రంగులతో మాలలు, ప్లాస్టిక్ పూలతో షోకేజ్ డెకరేషన్ బొకేలు తయారు చేస్తూ మరో ఆరు మంది మహిళలకు ఉపాధి కల్పిస్తున్నారు. **–తిరుపతి సిటీ**

తలసరి ఆదాయం పెరిగింది



గతంలో నిరుపేద మహిళలు కూలి పనులు చేసుకుంటూ లేదా ఇళ్లల్లో పనిచేసుకుంటూ కుటుంబాన్ని పోషించేవారు. పిల్లలను చదివించలేక పోవడంతో వారు షాపుల్లో పనులు చేసుకుంటూ మంచి భవిష్యత్తు కోల్పోయి జీవితాలను సర్వనాశనం చేసుకునేవారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, నవరత్నాలు పేదల పాలిట వరాలుగా మారాయి. వారి జీవన ప్రమాణాలు పెరిగాయి. తలసరి ఆదాయం పెరిగింది. ఇది కాదనలేని నిజం. అమ్మ ఒడి, ఫీజురియింబర్స్‌మెంట్, విద్యాదీవెన, వసతి దీవెనతో పేద పిల్లలు కూడా ఉన్నత చదువులు చదువుతున్నారు.

–జి సవరయ్య, రిటైర్డ్ ఎకనమిక్స్ ప్రొఫెసర్ ఎస్వీ యూనివర్సిటీ, తిరుపతి

మీకు తెలుసా?

గడచిన ఐదేళ్లలో రాష్ట్రంలో కొత్తగా రూ. **8171.39** కోట్ల పెట్టుబడులతో పలు పరిశ్రమలు ప్రారంభమయ్యాయి.

ఈ పరిశ్రమల ద్వారా ప్రత్యక్షంగా ఉపాధి పొందినవారి సంఖ్య **12,652**



ఎన్టీఆర్ ప్రభంజనంలోనూ స్వతంత్రుడిదే విజయం

రాష్ట్రంలో 1982లో ఎన్టీఆర్ టీడీపీ స్థాపించాక 1983లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీ ప్రభంజనం సృష్టించింది. 294 స్థానాలకు 202 స్థానాల్లో విజయకేతనం ఎగురవేసింది. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 14 అసెంబ్లీ స్థానాలుండగా 13 స్థానాల్లో టీడీపీ అభ్యర్థులు కాంగ్రెస్ అభ్యర్థులను ఓడించారు. ఒక్క తంబళ్లపల్లెలో మాత్రం టీడీపీ ఓటమిపాలైంది. ఆ ఎన్నికల్లో తంబళ్లపల్లెలో కాంగ్రెస్ తరఫున ఆవుల మోహన్‌రెడ్డి, టీడీపీ తరఫున ఏవీ ఉమాశంకర్‌రెడ్డి బరిలో నిలిచారు. అప్పట్లో టీఎన్ కుటుంబానికి కాంగ్రెస్ టికెట్ దక్కకపోవడంతో టీఎన్ శ్రీనివాసులరెడ్డి ఇండిపెండెంట్‌గా పోటీ చేశారు. ఈయన ధాటికి ఎన్టీఆర్ ప్రభంజనం పనిచేయలేదు. టీడీపీ–కాంగ్రెస్ అభ్యర్థులను ఓడించిన శ్రీనివాసులురెడ్డి ఏకంగా 24,179 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.

రిజిస్టర్డ్ పార్టీలకు రిజర్వుడు గుర్తులు

సాధారణంగా రిజిస్టర్డ్ పార్టీలకు ప్రత్యేకంగా గుర్తులను రిజర్వు చేయరు. కానీ కొన్ని రకాల అర్హతలున్న రిజిస్టర్డ్ పార్టీలకు రిజర్వుడు గుర్తులు ఇస్తుంటారు. అసెంబ్లీ, పార్లమెంటులో సిట్టింగ్ ఎమ్మెల్యే/ఎంపీ లేదా కనీసం 15 మంది ఎంపీటీసీలు/ముగ్గురు జెడ్పీటీసీలు, లేదా మున్సిపల్ కార్పొరేషన్లలో కనీసం 15 మంది వార్డు మెంబర్లు ఉండే రిజిస్టర్డ్ పార్టీలకు రిజర్వుడు గుర్తులను రాష్ట్ర ఎన్నికల సంఘం కేటాయిస్తుంది. జాతీయ, రాష్ట్ర పార్టీగా గుర్తింపు సాధించలేకపోయిన పార్టీలను రిజిస్టర్డ్ పార్టీలుగా పరిగణిస్తారు. కొత్తగా స్థాపించిన పార్టీ ఒక రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో కనీసం పది స్థానాల్లో పోటీ చేయాలి. 50 కంటే తక్కువ నియోజకవర్గాలున్న రాష్ట్రాల్లో అయితే కనీసం ఐదు స్థానాల్లో పోటీ చేయాలి. 20 కంటే తక్కువ లోక్‌సభ స్థానాలు ఉంటే కనీసం రెండు నియోజకవర్గాల్లో పోటీ చేసి ఉండాలి.



ఒక స్థానానికి రెండు ఓట్లు !

ఏదైనా నియోజకవర్గానికి ఎంపీ అయినా, ఎమ్మెల్యే అయినా ఒక్కరే ఉంటారు. ఆ నియోజకవర్గం మొత్తానికి ఆ ఒక్కరే ప్రాతినిధ్యం వహిస్తారు. కానీ ఒక్క నియోజక వర్గానికి ఒకేసారి ఇద్దరు ఎంపీలు ఉన్న విషయం మీకు తెలుసా? మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన మొదట్లో ఎన్నికల ప్రక్రియ, రాజకీయ పరిస్థితులు చాలా సంక్లిష్టంగా ఉండేవి. ఎస్సీ, ఎస్టీలు ఎక్కువగా ఉన్న నియోజక వర్గాలను వారికే రిజర్వ్ చేయాలన్న డిమాండ్లు వచ్చాయి. అయితే అందుకు కొన్ని వర్గాల నుంచి అభ్యంతరాలు వచ్చాయి. అలాంటి నియోజకవర్గాల్లో ఒక జనరల్ ఎంపీ, ఒక రిజర్వేషన్ ఎంపీ పోటీ చేసేలా అవకాశం కల్పించారు. స్వాతంత్ర్యం తర్వాత జరిగిన తొలి రెండు సాధారణ ఎన్నికల్లో ఇలానే కొనసాగింది. 1961 తరువాత ఈ తీరు మారింది.

రాజా.. రాణి.. అప్పట్లో అదో రికార్డు..





ప్రస్తుత ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గంలో భార్యాభర్తలు ఎమ్మెల్యేగా గెలిచి 70వ దశకంలోనే చరిత్ర సృష్టించారు. 1972లో ముక్త్యాల గ్రామానికి చెందిన వాసిరెడ్డి రామగోపాలకృష్ణ మహేశ్వర ప్రసాద్(ముక్త్యాల రాజా) అప్పటి ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రేపాల బుచ్చిరామయ్య శ్రేష్టిపై పోటీ చేసి గెలుపొందారు. 1974లో ఆయన మరణానంతరం భార్య వాసిరెడ్డి రాజ్యలక్ష్మమ్మ (ముక్త్యాల రాణి) కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లి ఎమ్మెల్యేగా ఎన్నికై నాలుగేళ్లపాటు ఎమ్మెల్యేగా కొనసాగారు. అప్పట్లోనే నియోజకవర్గ చరిత్రలో భార్యాభర్తలు ఎమ్మెల్యేగా గెలుపొందిన ఘనత జగ్గయ్యపేటకు దక్కింది. – జగ్గయ్యపేట

రెండు నాల్కల చంద్రం

▶ మొదటి పేజీ తరువాయి

మోసగాడు కాదా? స్టీల్ ప్లాంటును ప్రయివేటీకరించే విషయంలో తమ వైఖరి మారలేదని స్పష్టంగా చెబుతున్న బీజేపీతో కూటమి గట్టి పోటీ చేస్తూ.. ప్రయివేటీకరణను అడ్డుకుంటామని చెబుతున్న బాబు మాటలు అసలు ఒక్క శాతమైనా నమ్మేట్టున్నాయా? ముస్లిం రిజర్వేషన్లు తీసేస్తామని, ఉమ్మడి పౌరస్మృతి తెస్తామని స్పష్టంగా చెబుతున్న బీజేపీతో కలిసి పోటీ చేస్తూ.. వాటిపై దాటవేత వైఖరి అనుసరిస్తుండటం బాబు దివాలాకోరు తనానికి పరాకాష్ట కాదా? అయినా చంద్రబాబును మోస్తున్న అను'కుల' మీడియాకు గానీ, పచ్చ ముఠాకు గానీ సిగ్గుందని అనుకోగలమా? బీజేపీతో పొత్తు కోసం ఢిల్లీ చుట్టూ తిరిగి.. పార్టీ పెద్దల అపాయింట్‌మెంట్లు దొరక్కపోయినా పడిగాపులు కాసి... చచ్చీ చెడీ, శరణు శరణు అంటూ వేడుకుని మరీ పొత్తు పెట్టుకున్న వ్యవహారం యావత్తు ప్రజానీకం చూసిందే. కానీ పొత్తు కుదుర్చుకుని ఢిల్లీ నుంచి వచ్చాక చంద్రబాబు ఏమన్నాడో తెలుసా? ''వాళ్లు అడిగితే మేం పొత్తు పెట్టుకున్నాం'' అని. అదీ చంద్రబాబు ట్రేడ్ మార్కు.



జగన్ మళ్లీ సీఎం కావడం రాష్ట్రానికి అవసరం

- గ్రామాల్లో నిజమైన అభివృద్ధి ఇప్పుడే కనిపిస్తోంది
- సర్కారు బడుల రూపు రేఖలే మారిపోయాయి
- బడిపిల్లలకు ఇచ్చే మధ్యాహ్న భోజనంతో పాటు అన్నీ నాణ్యమైనవే...
- అత్యాధునిక ఎక్విప్‌మెంట్స్‌తో ఆస్పత్రుల్లో సరికొత్త సేవలు
- పూర్తి సౌకర్యాలతో రూపుదిద్దుకున్న పేదలకిచ్చిన ఇళ్ల కాలనీలు
- ఇవి నేను స్వయంగా గమనించిన విషయాలు
- సాక్షితో సినీ దర్శక, రచయిత కోన వెంకట్



'చెడు త్వరగా ప్రచారంలోకి వస్తుంది. అది వినడానికి కూడా ఎక్కువ మంది ఇష్టపడతారు. మంచి చెబితే ఏదో ఆశించి భజన చేస్తున్నాం అంటారు. అంటే అనుకోనీయండి. కానీ నిజం చెప్పకపోవడం అంటే అబద్ధాన్ని ప్రోత్సహించడమే అని నా అభిప్రాయం. అందుకే నేను నిజాలు చెబుతున్నాను' అంటున్నారు సినీ దర్శక, రచయిత కోన వెంకట్. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మారుమూల గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధిని స్వయంగా పరిశీలించి, వాటి గురించి ససాక్ష్యంగా వరుసగా ట్వీట్స్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సాక్షితో ఆయన తన అనుభవాలను పంచుకున్నారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే.. –సత్యార్థ్

బాపట్ల జిల్లా కర్లపాలెం మండలంలోని మారుమూల గణపవరం అనే గ్రామంలో ప్రభుత్వ పాఠశాలను సందర్శించా. అక్కడి పిల్లలతో కలిసి నిమ్మకాయ పులిహోర తిన్నా. రాగిజావ తాగా. ఉచితం అంటే ఎలా ఉంటాయో అని మనం అనుకుంటాం. కానీ మన అంచనాలన్నీ తప్పని అక్కడ ఆహారం తిన్నాక స్పష్టమైంది. అక్కడి విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో వడ్డించే పదార్థాలు ఎంతో రుచికరంగా ఉన్నాయి. అంతేకాదు ట్యాబ్స్, స్కూల్ బ్యాగ్స్, యూనిఫామ్స్, షూ, సాక్స్... అన్నీ నాణ్యమైనవే ఇచ్చారు. పాఠశాల వాతావరణం బాగుంటే సానుకూల ఫలితాలు వస్తాయి కదా... అదే ఇప్పుడు కనిపిస్తోంది. మేం చదువుకున్నప్పుడు ఇలాంటి వసతులు, సౌకర్యాలు ఉంటే మరింత బాగా రాణించేవాళ్లం కదా అనిపించింది. టీచర్లు, సిబ్బంది కూడా కొత్త ఉత్సాహంతో కనిపించారు. నాకు ఎంత ఆనందం కలిగిందంటే అప్పటికప్పుడు ఆ టీచర్లు అందరికీ శాలువాలు తెప్పించి సన్మానించాను.

పల్లెలకు చికిత్స

ప్రభుత్వ ఆస్పత్రులు.. అదీ మారుమూల గ్రామంలో ఎలా ఉంటాయో అనే దానిపై మనం ఒక మైండ్ సెట్‌తో ఉంటాం. అయితే మా బాపట్ల ప్రభుత్వాస్పత్రిని చూస్తే ఆ ఆలోచన కచ్చితంగా మారిపోతుంది. ఆపరేషన్ థియేటర్స్‌లో కూడా అత్యాధునిక ఎక్విప్‌మెంట్, అప్పుడే పుట్టిన చిన్నారుల కోసం ఇన్ఫాంట్ స్పెషల్ ఐసీయూ. అంతేకాదు.. సొంత ఆక్సిజన్ ప్లాంట్ కూడా ఏర్పాటు చేశారు. నాకు తెలిసి ఆ సౌకర్యం చాలా ప్రైవేటు ఆస్పత్రులకు ఇప్పటికీ లేదు. నేను వచ్చింది ప్రభుత్వ ఆస్పత్రికా, లేక కార్పొరేట్ ఆస్పత్రికా అన్న ఆశ్చర్యం కలిగింది. కొన్నేళ్ల క్రితం వరకూ గర్భిణులు సైతం డెలివరీల కోసం చీరాల, తెనాలి అంటూ పొరుగూళ్లకు వెళ్లాల్సి వచ్చేది. ఇప్పుడిక ఆ సమస్య లేదు. ఇక మరో మారుమూల ఉన్న కొత్త నందాయపాలెం అనే చిన్న గ్రామంలో విలేజ్ హెల్త్ క్లినిక్ చూశా. అదీ అద్భుతం అనే చెప్పాలి. ఆ హెల్త్ క్లినిక్‌లో ల్యాబ్ కూడా పెట్టారు. అక్కడికక్కడ రక్త పరీక్షలు, బీపీ, షుగర్ టెస్టులు చేస్తూ మందులు ఇస్తున్నారు. అక్కడ సేవలందించే డాక్టర్స్ విశ్రాంతి తీసుకోవడానికి క్వార్టర్స్ కూడా ఏర్పాటు చేశారంటే ఎంత పక్కా ప్రణాళికతో ఈ విలేజ్ క్లినిక్స్‌ని డిజైన్ చేశారో ఆలోచించండి.



నా కళ్లు నేనే నమ్మలేనంత గొప్పగా ఇళ్లు



పేదలకిచ్చిన ఇళ్లను గమనించడానికి మాకు సమీపంలో ఉన్న జగనన్న కాలనీలను సందర్శించా. చెబుతుంటే అతిశయోక్తిలా ఉంటుందేమో. హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో ఉన్న విల్లా కమ్యూనిటీలాగా అనిపించింది. అది కూడా ఎక్కడో ఊరికి దూరంగా విసిరేసినట్టు కట్టిన కాలనీ కాదు. బాపట్ల ఎంట్రన్స్‌లో హైవే పక్కనే కట్టించి ఇచ్చారు. కేవలం ఇళ్లు ఇవ్వడమే కాదు చక్కగా, పరిశుభ్రంగా అన్ని వసతులతో నిర్వహిస్తున్నారు. అక్కడ తాపీ పనిచేసే ఒక ముస్లిం కుటుంబంతో పాటు అనేక మందితో ముచ్చటించినప్పుడు వాళ్ల కళ్లల్లోని ఆనందాన్ని చూస్తే పేదలకు ఇంతకన్నా మేలు చేసే ప్రభుత్వం ఉంటుందా? అనిపించింది. ఎందుకంటే వాళ్ల జీవితంలో ఇలాంటి ఇళ్లు కట్టుకోవడం అసాధ్యం. నాకు కూడా అలాంటి చోట ఒక ఇల్లు ఉంటే బాగుండు అన్నంత బాగుంది.



రోడ్లపై జరుగుతోంది దుష్ప్రచారమే...

రహదారుల విషయంలో కూడా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంపై దుష్ప్రచారం జరుగుతోంది. దీనిని నిర్ధారించుకోవడానికి నేను మా ఊరి చుట్టుపక్కల రహదారుల్ని సర్వే చేశాను. అదంతా అబద్ధమేనని తేలింది. మీరు నమ్ముతారా? మా బాపట్లకి అవుటర్ రింగ్ రోడ్ కూడా ఉంది. ఇక గ్రామ సెక్రటేరియట్స్, రైతు భరోసా కేంద్రాలు కూడా త్వరలో సందర్శిస్తాను. ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న మంచిని కనపడనీయకుండా, వినపడనీయకుండా చేయాలనే ఆలోచనతో విపక్షాలు, జగన్ శత్రువులు కుట్ర చేస్తున్నారు. నేను రాష్ట్రం మంచి కోరుకునే ఆంధ్రప్రదేశ్ పౌరుడ్ని. వృత్తి, వ్యాపకాల రీత్యా నేనెక్కడ స్థిరపడినా నా ఊరు బాగుపడుతుంటే ఆ ఊరంటే ప్రేమ ఉన్న నేనెందుకు గర్వంగా చెప్పుకోకూడదు? ఎవరేమనుకున్నా సరే.. నాకు కనపడిన మంచిని ప్రజలతో పంచుకుంటా.

చిత్తశుద్ధి ఉన్న సీఎం గెలవాలి...

వైఎస్సార్‌సీపీయా... బీజేపీయా... కాదు. పేదల సంక్షేమం పట్ల చిత్తశుద్ధి ఉన్న జగన్ లాంటి ముఖ్యమంత్రి ఈ రాష్ట్రానికి చాలా అవసరం. ఆయనకు ఆ అవసరం లేకపోవచ్చు. నాన్న వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లాలని తప్ప మరో కోరిక ఉండకపోవచ్చు. కానీ ఆయన సీఎంగా ఉండడం, మళ్లీ గెలవడం ఈ రాష్ట్రానికి... ముఖ్యంగా పేదలకు అవసరం. ఇలాంటి పాలన నిజంగా పేదలకు ఓ వరం.

బిందువే సిరుల సింధువు

▶ మొదటి పేజీ తరువాయి

పల్లె రూపురేఖలు మారాయి. సూక్ష్మసేద్యంతో ప్రభుత్వం తోడుగా నిలబడడంతో నాలుగేళ్లలో సుమారు రూ.1,500 కోట్లతో 6 లక్షల ఎకరాల్లో బిందు, తుంపర పరికరాలను అమర్చుకుని 2.25 లక్షల మంది రైతులు ప్రయోజనం పొందారు.

ఐదేళ్లలో రాష్ట్రంలో 7.33 లక్షల ఎకరాలకు విస్తరణ

రాష్ట్రంలో 12 లక్షల మంది రైతులు 34.70 లక్షల ఎకరాల్లో బిందు, 12.98 లక్షల ఎకరాల్లో తుంపర సేద్యం చేస్తున్నారు. రాష్ట్రంలో మరో 28 లక్షల ఎకరాలు బిందు, తుంపర సేద్యానికి అనువైనదిగా ప్రభుత్వం గుర్తించింది. ఈ ఐదేళ్లలో 7.33 లక్షల ఎకరాలను కొత్తగా సాగులోకి తీసుకొచ్చి 2.60 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూర్చింది. సబ్సిడీ రూపంలో రూ.2,669.85 కోట్లు జమ చేసింది. సూక్ష్మ సేద్యం కోసం బాబు ఐదేళ్ల పాలనలో రూ.2786.19 కోట్లు ఖర్చు చేస్తే జగన్ ప్రభుత్వం ఈ ఐదేళ్లలో బాబు ఎగ్గొట్టిన రూ.800.16 కోట్ల బకాయిలతో సహా రూ.3469.81 కోట్లు ఖర్చు చేసింది. గత ప్రభుత్వంలో సిఫార్సులున్న వారికే పరికరాలు ఇచ్చేవారు. గత ఐదేళ్లలో జగన్ ప్రభుత్వంలో అర్హతే కొలమానంగా అడిగిన ప్రతి రైతుకు సిఫార్సులకు తావులేకుండా, కుల, రాజకీయ పక్షపాతం లేకుండా అర్హులందరికీ పరికరాలిచ్చారు. రైతులు తమ వాటా చెల్లించిన 15 రోజుల్లోగానే నేరుగా వారి క్షేత్రాలకు పరికరాలను తీసుకెళ్లి మరీ అమర్చారు. ఈ పథకం కింద లబ్ధి పొందే ఎస్సీ, ఎస్టీ రైతులకు మేలు చేసేందుకు తుంపర, బిందు పరికరాలపై కేంద్రం విధించే 12 శాతం జీఎస్టీలో 50 శాతం రూ.60 కోట్లకు పైగా జీఎస్టీ భారాన్ని రైతుల తరపున ప్రభుత్వం భరించింది.

రైతులకు రూ.1,034 కోట్ల పెట్టుబడి ఆదా

సూక్ష్మసేద్యంలో గతేడాది జాతీయ స్థాయిలో ఐదవ స్థానంలో ఉన్న ఏపీ ఈ ఏడాది 4వ స్థానంలో నిలిచింది. దేశంలోనే అత్యుత్తమ 20 జిల్లాల్లో ఐదు జిల్లాలు(ప్రకాశం, అనంతపురం, వైఎస్సార్, అన్నమయ్య, శ్రీ సత్యసాయి) ఏపీకి చెందినవే. బిందు, తుంపర సేద్యంపై ఆర్బీకేల ద్వారా, ఆర్బీకే చానల్ ద్వారా రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. ఎరువుల యాజమాన్యం, విద్యుత్ ఆదా, కూలీల ఖర్చు, నీటి ఆదాలపై విస్తృత ప్రచారం చేస్తున్నారు. ఈ పథకం విస్తరణ ద్వారా 36,650 టన్నుల ఎరువులు, 11,383 లక్షల యూనిట్ల విద్యుత్, 110 టీఎంసీల నీరు ఆదా కాగా, రైతులకు రూ.1,034 కోట్ల కూలీల ఖర్చు మిగిలిందని గుర్తించారు.

కువైట్‌ను వీడి కన్నతల్లి ఒడికి..



పోశ్లపల్లికి చెందిన సంగరాజు చంద్రశేఖర్‌రాజు సేద్యం కలిసి రాకపోవడంతో 17 ఏళ్ల క్రితం కువైట్ వెళ్లి అక్కడే ఉంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. మూడేళ్ల క్రితం గ్రామానికి తిరిగి వచ్చిన ఆయన 90 శాతం ప్రభుత్వ సబ్సిడీతో డ్రిప్ ఏర్పాటు చేసుకున్నారు. 2.5 ఎకరాల్లో పచ్చ అరటి సాగు చేశారు. రూ.1.50 లక్షలు వ్యయం కాగా , రూ.6 లక్షల ఆదాయం వచ్చింది. మరో పది ఎకరాలు కౌలుకు తీసుకుని అమృతపాణి, సుగంధ అరటి, డ్రాగన్ ఫ్రూట్ సాగు చేస్తున్నారు. రైతు భరోసా సహా వివిధ సంక్షేమ పథకాల ద్వారా రూ.2.56 లక్షలు అందాయి. 'ఇద్దరు పిల్లలను కార్పొరేట్ విద్యాసంస్థల్లో చదివిస్తున్నా. ఇక సేద్యం వదిలి పెట్టను. ఊళ్లోనే దర్జాగా జీవిస్తా'..నంటూ ధీమాగా చెబుతున్నారాయన.

పిల్లలకు కార్పొరేట్ చదువులు..



వ్యవసాయం కలిసిరాక కువైట్ వెళ్లిన నా భర్త సుబ్బరాజు మూడేళ్ల కిందట సొంతూరొచ్చారు. 5 ఎకరాల్లో తైవాన్ జామ, మరో 5 ఎకరాల్లో అరటి, బొప్పాయి సాగు చేపట్టాం. ప్రభుత్వ సబ్సిడీతో ఫారం పాండ్‌తో పాటు 90 శాతం సబ్సిడీపై రూ.1.30 లక్షల విలువైన డ్రిప్ పరికరాలు తీసుకున్నా. జామకు రూ.3 లక్షలు ఖర్చు చేస్తే రూ.15 లక్షల ఆదాయం వచ్చింది. మరో 8 ఎకరాలు కౌలుకు తీసుకుని అమృతపాణి జి–9 రకాన్ని వేశాం. రైతు భరోసా, సున్నా వడ్డీ, అమ్మఒడి, ఆసరా వంటి పథకాల ద్వారా రూ.1.13 లక్షల ఆర్థిక సాయం అందింది. బిందు సేద్యంతో పాటు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు తోడవడంతో అమ్మాయిని వైఎస్సార్ జిల్లా ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటీలోనూ, ఇద్దరు కుమారులను కార్పొరేట్ విద్యాసంస్థల్లో చదివిస్తున్నా. **–ఉమ్మలరాజు సుజాత**

పిల్లలను మోడల్ స్కూల్‌లో చదివిస్తున్నా..



4.5 ఎకరాల్లో డ్రిప్ పరికరాల కోసం దరఖాస్తు చేస్తే 90 శాతం సబ్సిడీపై 2.61 లక్షల విలువైన డ్రిప్ పరికరాలు అమర్చారు. కోలియోసిస్ అనే మెడిసిన్ ప్లాంటేషన్ చేశా. ఎకరాకు సగటున రూ.15 వేలు ఖర్చు చేశా. రూ.2.80 లక్షల ఆదాయం వచ్చింది. డ్రిప్‌తో 5 ఎకరాలు కౌలుకు తీసుకుని నిమ్మ వేశా. రూ.లక్ష పెట్టుబడి పెడితే రూ.6 లక్షలు ఆదాయం తీశాను. సంక్షేమ పథకాల ద్వారా రూ.1.91 లక్షల మేర లబ్ధి పొందా. ఫలితంగా పిల్లలను మోడల్ స్కూల్‌లో చదివిస్తున్నా. బిందు సేద్యంతో వ్యవసాయం లాభసాటిగా మారింది. సంక్షేమ ఫలాలు అందడంతో నిశ్చింతగా జీవిస్తున్నా. **–మందా సుధాకర్**

సమాజంలో గౌరవం పెరిగింది..



దినసరి కూలీగా పనిచేస్తూ ఐటీఐ చదువుకున్నా. ఉద్యోగం పేరిట మోసపోవడంతో కూలి పనిచేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నా. నాకున్న 4 ఎకరాలకు 90 శాతం సబ్సిడీపై రూ.2 లక్షల విలువైన డ్రిప్ పరికరాలు సమకూర్చుకున్నా. బొప్పాయిలో మేలైన రెడ్ లేడీ రకం సాగు చేశా. ఏడాదిలో రూ.15 లక్షల ఆదాయం వచ్చింది. రైతుభరోసా, ఈబీసీ నేస్తం, సున్నా వడ్డీ, ఆసరా పథకాల ద్వారా రూ.65 వేల వరకు లబ్ధి పొందాం. ఆర్థిక పరిస్థితి మెరుగుపడడంతో సమాజంలో గౌరవం పెరిగింది. **–పందేటి కృష్ణమరాజు**

ఫలిస్తున్న సీఎం జగన్ కృషి



ఉద్యాన హబ్‌గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దాలన్న సంకల్పంతో రాష్ట్రంలో సూక్ష్మ సేద్యానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యమిస్తున్నారు. చంద్రబాబు ఎగ్గొట్టిన రూ.800 కోట్ల బకాయిలను చెల్లించడమే కాకుండా ఐదేళ్లలో రూ.2,670 కోట్ల సబ్సిడీ చెల్లించాం. 7.33 లక్షల ఎకరాలకు విస్తరించగలిగాం. **–కాకాణి గోవర్ధన్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి**

నల్లమలకూ ఓ వీరప్పన్!

▶ మొదటి పేజీ తరువాయి

అణచివేశారు. 1989లో రాష్ట్ర వ్యాప్తంగా సారాకు వ్యతిరేకంగా ఉద్యమాలు నడిచాయి. మహిళలు పెద్ద ఎత్తున ఉద్యమంలో పాల్గొన్నారు. రోడ్ల మీదకి వచ్చి తమ కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తున్న సారా రక్కసిని పారదోలాలని రాష్ట్రమంతటా నినదించారు. ఒక్క నందికొట్కూరు నియోజకవర్గంలో మాత్రమే సారా ఉద్యమం చేయాలంటే గజగజ వణకాల్సిన పరిస్థితిని ఈ నేత సృష్టించారు. ఉద్యమం చేస్తే తమను ఏం చేస్తారోనన్న భయం నియోజకవర్గ ప్రజలను వెంటాడింది. ఉద్యమం పెద్ద ఎత్తున ఎగసిపడిన రోజుల్లోనూ స్థానికంగా మాత్రం సారా వ్యాపారం విచ్చలవిడిగా సాగిపోయింది.

రూ.కోట్లలో విభేదాలతో బయటకు...

1993లో ముఖ్యమంత్రిగా ఉన్న కోట్ల విజయభాస్కరరెడ్డితో సారా కాంట్రాక్టు విషయంలో ఈ నేతకు విభేదాలు వచ్చాయి. తన సారా వ్యాపారానికి సహకరించడంలేదన్న కోపంతో ఆయన టీడీపీలో చేరి 1994లో నందికొట్కూరు నుంచి పోటీ చేసి గెలుపొందారు. అక్షరాస్యత పెద్దగా లేని నాటి రోజుల్లో అమాయక ప్రజలను తన రాజకీయ లబ్ధి కోసం ఈ నేత వాడుకున్నారన్న విమర్శలూ ఉన్నాయి. ఫ్యాక్షన్ రాజకీయాలు చేపట్టి ఎంతో మంది మహిళల పుస్తెలు తెంపిన ఘన చరిత్ర ఈయనదేనన్న ఆరోపణలు ఉన్నాయి.

కేసులు..

వ్యక్తిని అక్రమంగా నిర్బంధించడంతో ఆయనపై ఐపీసీ 341 కింద నియోజకవర్గంలో కేసు నమోదైంది. ఐపీసీ 143, 188, 149 సెక్షన్ల కింద కేసులు నమోదయ్యాయి.

తండ్రి వారసత్వాన్ని కొనసాగిస్తున్న తనయ

తండ్రికి తానేమీ తక్కువకాదన్నట్లుగా ఆయన తనయ వ్యవహరిస్తున్నారు. బీజేపీ నుంచి రాజకీయ అరంగేట్రం చేసిన ఈమె నోరు తెరిస్తే చాలు అవతలి వ్యక్తి హడలిపోవాల్సిందేనన్న విమర్శలు ఉన్నాయి. నందికొట్కూరు నియోజకవర్గం కొత్తపల్లెలో ఈమెపై క్రిమినల్ కేసు నమోదైంది. దళిత వ్యక్తిని దూషించడంతో పాటు దాడి చేయడంతో కేసు నమోదైంది. ప్రస్తుతం ఈమె టీడీపీ తరఫున లోక్ సభకు పోటీ చేస్తున్నారు.

రెండోసారి ఎన్నికవడంతో....

- 1999 ఎన్నికల్లోనూ ఎమ్మెల్యేగా గెలుపొందడంతో ఆ నేత ఆగడాలు శృతిమించాయి. నల్లమల అడవిని చెరబట్టి అటవీ సంపదను కొల్లగొట్టారు. విలువైన కలపను ఇతర ప్రాంతాలను రవాణా చేసి రూ.కోట్లు గడించారు. అటవీ అధికారులను బెదిరించి విలువైన కలప చెట్లను హైదరాబాద్, చెన్నై, బెంగళూరు తదితర ప్రాంతాలకు తరలించి రూ.వేల కోట్లు సంపాదించారు. ఆ నేత ఇంటిలో, హైదరాబాద్‌లోని హోటల్లో ఎక్కడ చూసినా విలువైన కలప కళాఖండాలు కనిపిస్తాయని ఉమ్మడి కర్నూలు ప్రజలందరికీ తెలుసు. బీడీల కట్టలు కట్టి అమ్ముకునే నిరుపేదల రక్తం తాగారని ఆయనపై ఆరోపణలు ఉన్నాయి. కార్మికుల నుంచి కారుచౌకగా బీడీ కట్టలను కొనుగోలు చేసి తాను మాత్రం ఎక్కువ రేటుకు విక్రయించి లాభాలు గడించారు. ఆ నేతకు వ్యతిరేకంగా మాట్లాడినా, ఆయన ఆగడాలను ప్రశ్నించినా వారికి భూమ్మీద నూకలు చెల్లినట్లే. ఈ నేతకు విలేకరులంటే అలుసు. అప్పట్లో విలేకరుల సమావేశాలంటూ పిలిచి కుర్చీలు కూడా వేసేవారు కాదు. పాత్రికేయులు నిలుచునే ఆయన చెప్పేది నోట్ చేసుకోవాల్సిన పరిస్థితి ఉండేది. జిల్లా కేంద్రాలలో ఉండే ముఖ్య ప్రతినిధి వస్తే మాత్రమే కుర్చీ వేసేవారు.
- 2004లో పోటీ చేసి ఓడిపోయిన తర్వాత ఈ నేత వరుసగా పార్టీలు మారారు. కొద్ది రోజులు రాయలసీమ పరిరక్షణ సమితి పేరుతో హడావుడి చేశారు. బీజేపీ, టీడీపీ, కాంగ్రెస్ ఇలా అన్ని పార్టీల్లోకి ఆయన వెళ్లొచ్చారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీతో అంటకాగుతూ ఊసరవెల్లి రాజకీయాలు సాగించిన ఘనత దక్కుతుంది.

జగన్ పాలనలో ఆనందంగా ప్రజలు



నాకు ఊహ తెలిసినప్పటి నుంచి చాలా మంది సీఎంలను చూశాను. ప్రస్తుత సీఎం జగన్‌మోహన్‌రెడ్డిలా నిత్యం ప్రజల ఆనందం కోసం పరితపించే నేత మరొకరు లేరు. జగన్ పాలనలో అన్ని వయసుల వారు, వర్గాల వారు సుఖ సంతోషాలతో ఉన్నారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందరికీ సమాన స్థాయిలో అందుతున్నాయి. వృద్ధులు, వికలాంగులు తదితర పింఛన్ లబ్ధిదారులకు ఇళ్ల వద్దే పింఛన్లు అందించడం చాలా గొప్ప విషయం. ఇలాంటి సీఎం మళ్లీ మళ్లీ గెలవాలి.

– కటకం చంద్రరావు, వెలుగుబంద, రాజానగరం, తూర్పుగోదావరి

మీరూ స్పందించండి

పబ్లిక్ వాయిస్

ఎన్నికల గురించి మీరేం అనుకుంటున్నారు.. గత ప్రభుత్వానికి, ప్రస్తుత ప్రభుత్వానికి మధ్య తేడా ఏమిటి? పట్టణ ప్రాంతాల్లో ఓటింగ్ శాతం పెరగాలంటే మీ సూచనలేంటి? అభివృద్ధికి మీరిచ్చే నిర్వచనం ఏమిటి? ప్రజలకు, రాజకీయ పార్టీలకు మీరేమైనా చెప్పాలనుకుంటున్నారా? ఇలా ఎన్నికలకు సంబంధించి ఏ అంశంపై అయినా సరే మీ అభిప్రాయాలను **73867 92224** నంబర్‌కు మీ ఫొటో సహా వాట్సాప్ ద్వారా పంపిస్తే ప్రచురిస్తాం.

98 క్వాలిఫైడ్స్ బతుకుల్లో వెలుగులు



రాష్ట్రంలో 4,072 మంది 1998 క్వాలిఫైడ్ టీచర్స్ జీవితాల్లో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వెలుగులు నింపారు. అప్పటి సీఎం చంద్రబాబు కట్ ఆఫ్ మార్క్స్ పేరిట ప్రతిభకు పాతరేసి మాకు అన్యాయం చేశారు. క్యారీ ఫార్వర్డ్ పోస్టులు ఇవ్వకుండా మోసం చేశారు. కోర్టులు చెప్పినా వినకుండా మా జీవితాల్ని అంధకారంలోకి నెట్టారు. పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు జగన్ మా కుటుంబాల్లో ఆనందం నింపారు. సాక్షర భారత్ కో ఆర్డినేటర్లకూ న్యాయం చేశారు. మళ్లీ ఈ ప్రభుత్వమే రావాలని మా ఆకాంక్ష.

– రంపా రాజమోహనరావు, 98 క్వాలిఫైడ్స్ మండల కో ఆర్డినేటర్, బొబ్బిలి



పూర్తయిన పోలవరం స్పిల్‌వే

గండికోటలోకి బిరబిరా కృష్ణమ్మ

గాలేరు–నగరిలో అంతర్భాగంగా అవుకు వద్ద రెండు సొరంగాలను చేపట్టారు. ఇందులో ఒక సొరంగం దివంగత సీఎం వైఎస్ హయాంలోనే పూర్తయింది. రెండో సొరంగాన్ని సీఎం వైఎస్ జగన్ పూర్తి చేశారు. రెండు సొరంగాలను రూ.567.94 కోట్లతో పూర్తి చేసి.. నవంబర్ 30, 2023న సీఎం వైఎస్ జగన్ జాతికి అంకితం చేశారు. ప్రస్తుత డిజైన్ మేరకు గాలేరు–నగరి కాలువ ద్వారా 20 వేల క్యూసెక్కులను విడుదల చేశారు. శ్రీశైలానికి కనిష్ఠంగా వరద వచ్చే రోజుల్లోనే గాలేరు–నగరిపై ఆధారపడ్డ ప్రాజెక్టులను నింపేలా వరద కాలువ సామర్థ్యాన్ని 30 వేల క్యూసెక్కులకు పెంచడంతో పాటు అవుకు వద్ద మూడో సొరంగం పనులను చేపట్టారు. ఈ పనులకు ఇప్పటికే రూ.934 కోట్లు ఖర్చు చేశారు. మూడో సొరంగమూ దాదాపు పూర్తయింది. దాంతో శ్రీశైలానికి కనిష్ఠంగా వరద వచ్చే రోజుల్లోనే వరద కాలువ ద్వారా 30 వేల క్యూసెక్కులు తరలించి.. గండికోట, పైడిపాలెం, వామికొండ, సర్వారాయసాగర్, చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లను నింపడానికి మార్గం సుగమం చేశారు. తద్వారా 2.60 లక్షల ఎకరాలకు కొత్తగా సాగునీరందించనున్నారు. తద్వారా 1.31 లక్షల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించడంతో పాటు 20 లక్షల మందికి తాగునీరందించనున్నారు.

- కుప్పానికి కృష్ణా జలాలు..: హంద్రీ–నీవా సుజల స్రవంతి పథకంలోని పుంగనూరు బ్రాంచ్ కెనాల్‌లో అంతర్భాగంగా కుప్పం బ్రాంచ్ కెనాల్ పనులను రూ.560.29 కోట్లతో సీఎం వైఎస్ జగన్ పూర్తి చేసి, ఫిబ్రవరి 26న జాతికి అంకితం చేశారు. కుప్పం బ్రాంచ్ కెనాల్ ద్వారా కుప్పం, పలమనేరు నియోజకవర్గాల్లో 110 చెరువులు నింపి, 6,300 ఎకరాలకు సాగునీరు, 4.02 లక్షల మందికి తాగునీరందించనున్నారు. కుప్పం నియోజకవర్గానికి 1989 నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న చంద్రబాబు అవినీతికి పాల్పడటం వల్ల కుప్పం బ్రాంచ్ కెనాల్‌ను పూర్తి చేయలేక చేతులెత్తేస్తే.. జగన్ పూర్తి చేయడం అబ్బురం...అపూర్వం.



కుప్పానికి కృష్ణా జలాల ప్రవాహం

లక్ష్యాన్ని సాధించలేని వారే సాకులు వెతుక్కుంటారు. కార్యసాధకులకు సాకులు అడ్డురావు. అవకాశాలను అన్వేషించి మరీ లక్ష్యాలను సాధిస్తారు. ఇందులో మొదటి తరహా వ్యక్తి చంద్రబాబు అయితే రెండో తరహా నేత సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి. పద్నాలుగేళ్లు సీఎంగా పని చేశానని గొప్పలు చెప్పుకుంటూ.. తన కుప్పం నియోజకవర్గానికే నీటిని తెచ్చుకోలేని దౌర్భాగ్యం చంద్రబాబుది. ఐదేళ్ల పాలనలో మూడేళ్లలోనే ఆరుప్రాజెక్టులు పూర్తి చేసి, మరో ఆరు ప్రాజెక్టులను దాదాపుగా పూర్తి చేసిన జలరుషి సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి. చంద్రబాబు పాలనంతా కరవు మయం. ఏటా కరవు మండలాల ప్రకటన. ప్రభుత్వ సాయం అందక రైతుల హాహాకారాలు. 2019లో వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చిన వెంటనే కరోనా విపత్తు రెండేళ్ల పాటు కర్కశంగా ఆర్థిక స్థితిని కుదేలు చేసినప్పటికీ, జగన్ ప్రభుత్వం సాకులు వెతుక్కోలేదు. జన సంక్షేమమేపరమావధి అనుకున్నారు. మూడేళ్ల వ్యవధిలోనే ప్రాజెక్టుల్లో నీటి ఉరవడిని మదుల్లోకి మళ్లించిన ఖ్యాతి జగన్‌కు మాత్రమే దక్కుతుంది.

సు జలాంధ్ర.. ఫలాంధ్ర..

మూడేళ్లలోనే ఆరు సాగునీటి ప్రాజెక్టులు పూర్తి

- ✔ 6 రిజర్వాయర్లలో గరిష్టస్థాయిలో నీటి నిల్వ
- ✔ ఏటా కోటి ఎకరాలకు సాగునీరిస్తున్న సీఎం వైఎస్ జగన్
- ✔ ప్రణాళికాబద్ధంగా సాగునీటి ప్రాజెక్టుల పూర్తి
- ✔ పెన్నా డెల్టా జీవనాడులు సంగం, నెల్లూరు బ్యారేజ్‌ల పూర్తి
- ✔ లక్కవరం ఎత్తిపోతలతో కర్నూలు, నంద్యాల జిల్లాలు సస్యశ్యామలం
- ✔ అవుకు రెండో టన్నెల్ పూర్తి
- ✔ గాలేరు–నగరి వరద కాలువ ద్వారా 20 వేల క్యూసెక్కులు
- ✔ కుప్పానికి కృష్ణా జలాల తరలింపు
- ✔ వెలిగొండ జంట సొరంగాల పూర్తి
- ✔ పోలవరం ప్రాజెక్టు పూర్తి దిశగా అడుగులు



– ఆలమూరు రాంగోపాల్‌రెడ్డి, సాక్షి, అమరావతి

సాక్షి, అమరావతి: రాష్ట్ర సాగునీటిరంగంలో నవచరిత్రను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లిఖించారు. కరోనా మహమ్మారి ప్రభావం.. లాక్ డౌన్‌ల దెబ్బతో దాదాపు రెండేళ్ల పాటు దేశంలో ఎక్కడా ప్రాజెక్టుల పనులు చేయలేని పరిస్థితి. ప్రపంచంలో అన్ని దేశాల ఆర్థిక వ్యవస్థలను కరోనా మహమ్మారి దెబ్బతీసింది. ఆర్థిక ఇబ్బందుల్లోనూ సాగునీటి ప్రాజెక్టుల పనులను సీఎం వైఎస్ జగన్ పరుగులెత్తించారు. కేవలం మూడేళ్లలోనే ఆరు ప్రాజెక్టులను పూర్తి చేసి జాతికి అంకితం చేశారు. మరో ఆరు ప్రాజెక్టులను దాదాపుగా పూర్తి చేశారు. దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న నిర్వాసితుల సమస్యలను పరిష్కరించడం ద్వారా.. బ్రహ్మంసాగర్ మట్టికట్టలకు డయాఫ్రమ్ వాల్ వేసి లీకేజీలకు అడ్డుకట్ట వేయడం ద్వారా మొత్తం 6 రిజర్వాయర్లలో పూర్తి స్థాయి నీటిని నిల్వ చేశారు. యాజమాన్య పద్ధతుల ద్వారా ఖరీఫ్, రబీ సీజన్లకు కలిపి ఏటా కోటి ఎకరాలకు నీళ్లందించడం ద్వారా రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేశారు.



నెల్లూరు బ్యారేజ్

దశాబ్దాల కల సాకారం

ప్రకాశం, నెల్లూరు, వైఎస్సార్ జిల్లాల్లో దుర్భిక్ష ప్రాంతాల ప్రజల దశాబ్దాల కల వెలిగొండ. ఆ ప్రాజెక్టును 2005లో మహానేత వైఎస్ చేపట్టి పనులు పరుగులు పెట్టించారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన చంద్రబాబు సర్కార్ అవినీతికి పాల్పడటంతో వెలిగొండ పనులు పడకేశాయి. జగన్ అధికారంలోకి వచ్చాక వెలిగొండ ప్రాజెక్టులో మొదటి సొరంగంలో మిగిలిన 2.833 కి.మీ. పనులను 2021, జనవరి 13 నాటికే పూర్తి చేశారు. రెండో సొరంగంలో మిగిలిన 7.698 కి.మీ. పనులను పూర్తి చేసి.. రెండు సొరంగాలను మార్చి 6న జాతికి అంకితం చేశారు. ఇప్పటికే ఫీడర్ చానల్, నల్లమలసాగర్ పూర్తయ్యాయి. శ్రీశైలానికి వరద వచ్చిన వెంటనే సొరంగాల ద్వారా నల్లమలసాగర్‌కు నీటిని తరలించనున్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా 4.47 లక్షల ఎకరాలకు సాగునీరు, 15.25 లక్షల మందికి తాగునీరు అందించనున్నారు. వెలిగొండతో ప్రకాశం జిల్లా రూపురేఖలు సమూలంగా మారిపోనున్నాయి.

చరిత్రలో మహోజ్వల ఘట్టం

వైఎస్ జగన్ సీఎంగా బాధ్యతలు చేపట్టాక.. సాగునీటి ప్రాజెక్టులను ప్రణాళికాయుతంగా చేపట్టి, పూర్తి చేస్తున్నారు. 2019, మే 30 నుంచి ఇప్పటి వరకూ పోలవరంతోపాటు సాగునీటి ప్రాజెక్టుల పనులకు రూ.35,268.05 కోట్లు ఖర్చు చేశారు. ప్రాజెక్టులపై పెట్టిన ప్రతి పైసాను సద్వినియోగమయ్యేలా జాగ్రత్తలు తీసుకుని.. రైతులకు అందించారు.

పెన్నా డెల్టా సుభిక్షం

జల యజ్ఞంలో భాగంగా మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి చేపట్టిన పెన్నా డెల్టాకు జీవనాడులైన సంగం, నెల్లూరు బ్యారేజీలలో మిగిలిన పనులను సీఎం వైఎస్ జగన్ రూ.216.88 కోట్లు వెచ్చించి పూర్తి చేసి.. 2022, సెప్టెంబరు 6న జాతికి అంకితం చేశారు. తండ్రి ప్రారంభించిన బ్యారేజీల పనులను తనయుడు పూర్తి చేసి, జాతికి అంకితం చేయడాన్ని సాగునీటిరంగ చరిత్రలో మహోజ్వలఘట్టంగా అధికారవర్గాలు అభివర్ణిస్తున్నాయి. పెన్నా డెల్టాలో 4.83 లక్షల ఎకరాలకు సమర్థంగా నీళ్లందించడమే కాకుండా ఆ రెండు బ్యారేజ్ కమ్ బ్రిడ్జిల ద్వారా రవాణా సౌకర్యాలను మెరుగుపర్చారు. పెన్నా నదీ పరివాహక ప్రాంత ప్రజలను వరద ముప్పు నుంచి తప్పించారు. నెల్లూరు నగరంతోపాటు పెన్నా డెల్టా ప్రజల తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించారు.

జలాశయాల్లో పూర్తి స్థాయిలో నీటి నిల్వ

గండికోట, చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, సోమశిల, కండలేరులలో నిర్వాసితులకు పునరావాసం కల్పించకపోవడం వల్ల వాటిలోనూ పూర్తి స్థాయిలో నీటిని నిల్వ చేయలేని దుస్థితి. సీఎం వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చాక గండికోట నిర్వాసితులకు రూ.వెయ్యి కోట్లతో, చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్వాసితులకు రూ.250 కోట్లతో పునరావాసం కల్పించారు. ఆ తర్వాత గండికోటలో 26.85 టీఎంసీలు, చిత్రావతిలో పది టీఎంసీలు నిల్వ చేస్తున్నారు. తెలుగుగంగ ప్రధాన కాలువ, లింక్ కెనాల్‌కు రూ.580 కోట్లతో లైనింగ్ చేయడం ద్వారా సకాలంలో వెలిగోడు, బ్రహ్మంసాగర్‌ను నింపడానికి సీఎం వైఎస్ జగన్ మార్గం సుగమం చేశారు. బ్రహ్మంసాగర్ మట్టికట్టకు లీకేజీల వల్ల 2019 వరకూ కేవలం నాలుగైదు టీఎంసీల నీటినైనా నిల్వ చేయలేని దుస్థితి. సీఎం వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చాక బ్రహ్మంసాగర్ మట్టికట్టకు డయాఫ్రమ్‌వాల్ నిర్మించి.. లీకేజీలకు అడ్డుకట్ట వేసి.. పూర్తి స్థాయిలో అంటే 17.74 టీఎంసీలు నిల్వ చేస్తున్నారు.



నీటితో కళకళలాడుతున్న పులిచింతల

బాబు జమానా అవినీతి ఖజానా

కడలిపాలవుతోన్న నదీ జలాలను బంజరు భూములకు మళ్లించి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయడమే లక్ష్యంగా మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి జలయజ్ఞం చేపట్టారు. ఉమ్మడి రాష్ట్రంలో ఒకే సారి రూ.లక్ష కోట్ల వ్యయంతో 84 ప్రాజెక్టులను చేపట్టారు. అప్పట్లోనే 23 ప్రాజెక్టులను పూర్తి చేసి జాతికి అంకితం చేశారు. మిగతా 40 ప్రాజెక్టుల్లో(పోలవరం, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి) మిగిలిన పనులను కేవలం రూ.17,368 కోట్లతో పూర్తి చేస్తానని 2014, జూలై 28న విడుదల చేసిన శ్వేతపత్రంలో అప్పటి సీఎం చంద్రబాబు ప్రకటించారు. జూన్ 8, 2014 నుంచి మే 29, 2019 వరకూ సాగునీటి ప్రాజెక్టులకు రూ.68,293.94 కోట్లను ఖర్చు చేశారు. పోలవరం, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, పట్టిసీమ, పురుషోత్తపట్నం మినహా మిగతా 40 జలయజ్ఞం ప్రాజెక్టులకు రూ.41,833.12 కోట్లు ఖర్చు చేశారు. శ్వేతపత్రంలో చెప్పిన దానికంటే రూ.24,465.12 కోట్లు అధికంగా ఖర్చు చేసినా ఒక్కటంటే ఒక్క ప్రాజెక్టును పూర్తి చేయలేకపోయారు. దీన్ని బట్టి చూస్తే.. సాగునీటి ప్రాజెక్టుల్లో చంద్రబాబు ఏ స్థాయిలో దోపిడీ చేశారన్నది అర్థం చేసుకోవచ్చు.

నీటిపారుదల రంగ చరిత్రలో రికార్డు

కృష్ణా డెల్టా వరదాయిని పులిచింతల ప్రాజెక్టును మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి నిర్మించారు. గత ప్రభుత్వం నిర్వాసితులకు పునరావాసం కల్పించకపోవడం వల్ల 2019 వరకూ పూర్తి నీటి నిల్వ 45.77 టీఎంసీలను నిల్వ చేయలేని దుస్థితి. జగన్ అధికారంలోకి వచ్చాక కొద్ది రోజుల్లోనే నిర్వాసితులకు పునరావాసం కల్పించి 2019 ఆగస్టులోనే పులిచింతలలో 45.77 టీఎంసీలను నిల్వ చేసి.. కృష్ణా డెల్టాలో రెండో పంటకూ నీళ్లందించడానికి మార్గం సుగమం చేశారు.



అవుకు రెండవ టన్నెల్ ప్రారంభం సందర్భంగా పరిశీలిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి

కోటి ఎకరాలకు జలధారలు

విభజన తర్వాత 2014 నుంచి 2019 మధ్య


ఐదేళ్లూ దుర్భిక్షంతో రాష్ట్ర రైతులు, ప్రజలు తల్లడిల్లిపోయారు. సీఎం వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చాక సమృద్ధిగా వర్షాలు కురుస్తున్నాయి. ఫలితంగా కృష్ణా, గోదావరి, పెన్నా, వంశధార, నాగావళి, ఏలేరు తదితర నదులలో నీటి లభ్యత పెరిగింది. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని రీతిలో ప్రతి ఏటా ఖరీఫ్, రబీలలో కలిపి ఏటా కోటి ఎకరాలకు జగన్ నీళ్లందించారు. ఆయకట్టుకు సమృద్ధిగా నీళ్లందించడంతో భారీ ఎత్తున రైతులు పంటలు సాగుచేశారు. రికార్డు స్థాయిలో ధాన్యపు దిగుబడులు సాధించి రాష్ట్రాన్ని మళ్లీ దేశ ధాన్యాగారం (రైస్ బౌల్ ఆఫ్ ఇండియా)గా సీఎం వైఎస్ జగన్ నిలిపారు. వాతావరణ మార్పుల వల్ల కృష్ణా నదికి వరద రోజులు తగ్గిన నేపథ్యంలో.. శ్రీశైలం ప్రాజెక్టుకు వరద వచ్చే రోజుల్లో దానిపై ఆధారపడ్డ రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో ప్రాజెక్టులను నింపేలా కాలువల ప్రవాహ సామర్థ్యాన్ని పెంచే పనులను సీఎం వైఎస్ జగన్ చేపట్టారు. ఆ పనులు శరవేగంగా సాగుతున్నాయి.

శరవేగంగా పోలవరం

రాష్ట్ర ప్రజల దశాబ్దాల స్వప్నం పోలవరాన్ని మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి సాకారం చేస్తూ జలయజ్ఞంలో భాగంగా చేపట్టి.. ప్రాజెక్టు పనులను పరుగులెత్తించారు. విభజన తర్వాత అధికారంలోకి వచ్చిన చంద్రబాబు కమీషన్ల కక్కుర్తితో పోలవరంలో విధ్వంసం సృష్టించారు. వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చాక.. అప్రోచ్ చానల్, స్పిల్ వే, స్పిల్ చానల్, పైలట్ చానల్, ఎగువ, దిగువ కాఫర్ డ్యామ్‌లను పూర్తి చేసి 2021, జూన్ 11నే గోదావరి వరద ప్రవాహాన్ని స్పిల్ వే మీదుగా 6.1 కి.మీ. పొడవునా మళ్లించారు. చంద్రబాబు అవినీతితో ఈసీఆర్ఎఫ్ డ్యామ్ నిర్మాణ ప్రాంతంలో ఏర్పడిన అగాధాలను పూడ్చి యథాస్థితికి తెచ్చే పనులను వేగవంతం చేశారు. దెబ్బతిన్న డయాఫ్రమ్ వాల్‌పై కేంద్ర జలసంఘం స్పష్టత ఇచ్చాక.. ఆ పనులు పూర్తి చేసి.. ఆ తర్వాత ఈసీఆర్ఎఫ్ డ్యామ్‌ను పూర్తి చేసే దిశగా అడుగులు వేస్తున్నారు. ప్రాజెక్టును శరవేగంగా పూర్తి చేసి.. ఆయకట్టుకు నీళ్లందించి.. జాతికి అంకితం చేయనున్నారు.

వలసలకు అడ్డుకట్ట

హంద్రీ–నీవా సుజల స్రవంతి ప్రధాన కాలువ నుంచి లక్కవరం ఎత్తిపోతల ద్వారా నీటిని ఎత్తిపోసి కర్నూలు, నంద్యాల జిల్లాల్లో పశ్చిమ మండలాల్లో 77 చెరువులను నింపడం ద్వారా పది వేల ఎకరాలను సస్యశ్యామలం చేసే లక్కవరం ఎత్తిపోతల పథకాన్ని రూ.224.31 కోట్లు వెచ్చించి సీఎం వైఎస్ జగన్ పూర్తి చేసి సెప్టెంబరు 18, 2023న జాతికి అంకితం చేశారు. సాగు, తాగునీటి సమస్యను పరిష్కరించడం ద్వారా నంద్యాల, కర్నూలు జిల్లాల్లోని పశ్చిమ మండలాల్లో వలసలకు అడ్డుకట్ట వేశారు.



హంద్రీనీవా ప్రాజెక్టు

కోనసీమలా రెండు పంటలు



బ్రహ్మంసాగర్ మట్టికట్టకు లీకేజీల వల్ల గతంలో ఎన్నడూ మూడు నాలుగు టీఎంసీలు కూడా నిల్వ చేసిన దాఖలాలు లేవు. తెలుగుగంగ ఆయకట్టుకు సాగునీటి మాట దేవుడెరుగు కనీసం తాగడానికి కూడా నీళ్లు దొరికేవి కావు. బ్రహ్మంసాగర్ ఉన్నా ఏం ప్రయోజనం లేదని బాధపడేవాళ్లం. వైఎస్ జగన్ సీఎం అయ్యాక బ్రహ్మంసాగర్ లీకేజీలకు డయాఫ్రమ్ వాల్ వేసి అడ్డుకట్ట వేసి.. పూర్తి సామర్థ్యం మేరకు 17.85 టీఎంసీలను నిల్వ చేస్తున్నారు. దాంతో కోనసీమ తరహాలో ఆయకట్టులో రెండు పంటలకు సమృద్ధిగా నీళ్లందుతున్నాయి. తెలుగుగంగ ప్రాజెక్టు ఫలాలు నిజంగా రైతులకు అందుతున్నది ఇప్పుడే.

– పోచంరెడ్డి రఘురాంరెడ్డి, సోమిరెడ్డిపల్లి, బ్రహ్మంగారిమఠం మండలం, వైఎస్సార్ జిల్లా.

సంగం బ్యారేజ్‌తో కష్టాలు తీరాయి



బ్రిటీష్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన సంగం ఆనకట్ట శిథిలమవడంతో ఆయకట్టుకు సక్రమంగా నీళ్లందేవి కావు. పెన్నా డెల్టాను సస్యశ్యామలం చేసేందుకు 2004లో మహానేత వైఎస్ నాడు సంగం బ్యారేజ్ పనులు చేపట్టారు. 2009 వరకూ పనులు శరవేగంగా సాగాయి. మహానేత వైఎస్ మరణించాక బ్యారేజ్ పనులు పడకేశాయి. వైఎస్ జగన్ సీఎం అయ్యాక పనులు పూర్తి చేసి సమృద్ధిగా నీళ్లందిస్తున్నారు. దాంతో నాకున్న 13 ఎకరాలతోపాటు 40 ఎకరాలను కౌలుకు తీసుకుని వరి సాగు చేస్తున్నాను.

– మల్లవరం రామకృష్ణ, పడుగుపాడు, కోవూరు మండలం



సంగం బ్యారేజ్